# తూర్పు గోదావరి జిల్లా

# పల్లెపాటలు

## పరిశీలన


పరిశోధన
యస్. ప్రకాశరావు

పర్యవేక్షణ
డా॥ యస్. శరజ్జ్యోత్స్నారాణి


హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి

తెలుగులో డాక్టరేట్ కోసం

సమర్పించబడిన సిద్ధాంత గ్రంథం

1999

Department of Telugu
School of Humanities
University of Hyderabad
P.O.CENTRAL UNIVERSITY
HYDERABAD - 500 046.

30 , June, 1999

# CERTIFICATE

This is to certify that I, N.Prakash Rao, have carried out of research embodied in the present thesis for the full period prescribed under Ph.D. ordinances of the University. My topic of the Ph.D. programme is "THOORPU GODAVARI ZILLA PALLE PAATALU - PARISEELANA".

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of research Degree of any University.

Signature of the Supervisor

(N.PRAKASH RAO)
Ph.D. Reg. No.93HTPH05

Dean, School of Humanities
DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad,
Hyderabad-500 134.

Head, Department of Telugu
Dr R. SRIHARI
Professor and Head
Department of Telugu
University of Hyderabad
Central University Post
HYDERABAD-500 134

# కృతజ్ఞతలు

నన్ను శ్రద్ధతో ఉన్నత చదువులు చదివించిన

అమ్మమ్మ, అమ్మ, తాతయ్యలకు –

నేను సిద్ధాంత గ్రంథం రాయడంలో అనునిత్యం ప్రోత్సహిస్తూ పర్యవేక్షకులుగా ఉండి పరిశోధనామార్గాన్ని సుగమం చేసి నన్ను తమ్ముడిలా ఆదరించిన గురువులు డా॥ యస్. శరజ్జ్యోత్స్నా రాణి గారికి –

పరిశోధనా సమయంలో నన్ను ప్రోత్సహించి తమ అమూల్యమైన సలహాలిచ్చిన శాఖాధ్యక్షులు [illegible] ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు గారికి –

[illegible]

[illegible] ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారికి, ఆచార్య సి. ఆనందారామం గారికి డా॥ మలిగొండ వీరభద్రయ్య గారికి, డా॥ పి. రామనరసింహం గారికి, డా॥ యన్. యస్. రాజు గారికి, డా॥ జి. అరుణ గారికి –

భవానీ శంకర్, మూర్తి, కిషన్ గార్లకు –

నా అభివృద్ధిని ఆకాంక్షించే అమ్మా, నాన్నలు

కోటేశ్వరి, ఇమ్మానుయేలు లకు –

ఎప్పటికప్పుడు తమ అమూల్యమైన సలహాలనిస్తూ, వెన్నుతట్టి బాధ్యతను గుర్తుచేసి ప్రోత్సహించే అన్నయ్య సుగుణరావు గారికి -

నేను ఈ స్థాయికి ఎదగడానికి తోడ్పడి, సదా నా అభివృద్ధిని కాంక్షించే అన్నయ్య భీమారావు గారికి, మేజిస్ట్రేటు శ్రీ గౌతమ్ ప్రసాద్ గారికి -

అనుక్షణం నాలో ఉత్సాహాన్ని కల్గించి నాకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆదరించిన అన్నయ్యలు డా॥ కేశవకుమార్, ఆనందకుమార్, షాలెమ్ రాజు, ప్రసన్నకుమార్ కన్నే, కె.ఎ. స్వామి, కట్టా రవి, విజయభాస్కర్, సుధాకర్, ఎమ్.సి.కె. మూర్తి, సి.హెచ్ తాతారావు, ఆర్.విజయ్, అనిల్, నరేందర్, నారాయణరెడ్డిలకు -

బావగారు బత్తుల శ్రీనివాస్ గారికి,

ఎప్పుడూ తమ అమూల్యమైన సలహాలనిస్తూ సహకరించే సహృదయులు డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ వేంకటేశ్వరరావు గారికి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా॥ కె.వై. రత్నం గారికి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ చంద్రగణపతి గారికి, సూపర్‌వైజర్ శ్రీ రాజారెడ్డి గారికి, నాగన్న గారికి -

నేనంటే అత్యంత అభిమానాన్ని కురిపిస్తూ పరిశోధనా గ్రంథాన్ని చక్కగా వ్రాసిన బావగారు రాజు, చెల్లాయి నీరజ, తమ్ముడు శేఖర్, భద్రాచలం శ్రీనివాస్, తమ్ముడు రవీంద్రలకు –

తొలి పరిచయం నాటి నుండి నా అభివృద్ధిని కాంక్షించే మిత్రులు, మహమ్మద్, బ్రైనార్డ్, ఇస్తారి, శేషగిరి, రమేష్, చందర్, సత్య, హేమంత్, జయచంద్ర, భాస్కర్, పార్థసారథిలకు –

తమ్ముళ్ళు రాజశేఖర్, నారాయణ, విజయానంద రాజు, సాంబశివరావు, శంకర్, భూషణ్, మహేశ్వర రాజు, రత్నాకర్, కరుణాకర్, దార్లదాస్, అజంత, బాబు, సుకుమార్, జంకుపాక అప్పారావు, ధర్మారావులకు –

మరియు పద్మజ, స్నేహ, శోభ, లతలకు –

నాకేమి కావలసినా లేదనకుండా సహాయాన్ని అందించిన నవయుగ బుక్ షాపు యజమానులు శ్రీ ఆంజనేయులు, సుబ్బరాజు, వేణుగార్లకు-

పరిశోధనకు ఫెలోషిప్ ఇచ్చి ప్రోత్సహించిన యు.జి.సి. వారికి, విశ్వవిద్యాలయ అధికారులకు, పరిపాలనా విభాగం వారికి –

గేయాల సేకరణలో సహాయ సహకారాలందించిన ఎం.ఆర్‌సి శ్రీ జి. శంకరుడు గారికి, రాజమండ్రి గౌతమి గ్రంథాలయ సిబ్బందికి, తమ్ముడు కుమార స్వామికి, జానపద గాయకులకు మరియు జానపదులకు

నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలుపుకుంటున్నాను.

— యస్. ప్రకాశరావు.

# నా మాట

జానపద సాహిత్య విద్యార్థికి ఆ సాహిత్యం మీద అభిమానం మాత్రమే కాదు, అన్నింటికంటే ఎక్కువ సహనం అవసరం. ఎందుకంటే జానపద గేయాలు సేకరించడం చాలా కష్టంతో కూడుకున్న పని. ఇది నా క్షేత్ర పర్యటనలో గమనించిన ముఖ్యాంశం. స్వయంగా నేను పడిన కష్టాలే ఇందుకు నిదర్శనం. గ్రామాల్లో రైతుకి వ్యవసాయం ఎలాంటిదో జానపద సాహిత్య విద్యార్థికి కూడా ఈ క్షేత్ర కార్యక్రమము లాంటిది. ఏ విధంగానైతే రైతు ఆకుమడి వేసి పంట ప్రారంభించి ఆ పంట చేతికి వచ్చే వరకూ కృషి చేస్తాడో, అంతకంటే ఎక్కువగా జానపద సాహిత్య విద్యార్థి జానపద రంగంలో కృషి చేయవలసి ఉంటుంది. అప్పుడే కృషికి తగిన ఫలితం లభిస్తుంది. ఆశయం నెరవేరుతుంది.

నేను నా పరిశోధనకు ఎన్నుకొన్న అంశం "తూర్పు గోదావరి జిల్లా పల్లె పాటలు - పరిశీలన" ఈ అంశాన్ని నేను ఎందుకు ఎంచుకున్నానంటే మా గ్రామం "పాలమూరు పాడు" అనే చిన్న పల్లెటూరు. చిన్నప్పుడే అక్కడ చదువుకొన్నాను. చదువుకొనే రోజుల్లో ముఖ్యంగా సెలవు రోజుల్లో మా అమ్మమ్మతో పొలం పనికి వెళ్ళేవాడిని.

మా అమ్మమ్మతో పాటు పొలంలో స్త్రీలంతా చక్కని రాగాలాపనతో పాటలు పాడుతుంటే విని చాలా ఆనందించే వాడిని. నిజంగా సిసలైన జాతి జీవనం చూడాలంటే పల్లెలకే పోవాలి. పట్టణాలలో ఉన్న కల్మషాలు పల్లెటూళ్ళలో అంతగా ఉండవు. కల్లా కపటం లేని బ్రతుకులతో పరస్పరం సాయం చేసుకునే బుద్ధులతో అన్నయ్య, మామయ్య, అత్తయ్య, వదిన, చిన్నమ్మ మొదలైన వరసలతో పల్లె అంతా ఒక కుటుంబంగా కనపడుతుంది. పల్లెటూరి వారి హాస్యాలు, సరసాలు, ప్రోత్సాహాలు అన్నీ అమాయక ధోరణిలో ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తూ ఉంటాయి. ఈ విషయాలన్నీ పల్లె పాటలలో ప్రత్యక్షంగా కన్పిస్తాయి. తికమకలు లేని వరుసలతో సులభంగా బోధపడే మాటలతో, అందరికీ అందుబాటులో ఉండే భావాలతో ఒక చక్కని ధోరణిలో ఈ 'పల్లె పాటలు' ఉంటాయి. అందుకే నేను ఈ 'పల్లె పాటలు' అంశాన్ని ఎంచుకున్నాను.

పనికీ - పాటకు సంబంధం ఉంటుంది. ఆ విషయాన్ని శ్రమను మరచిపోవడం కోసం పాటలేనిదే జానపదులు పనిచేయలేరన్న నిజాన్ని నాకు అనుభవం లోకి తెచ్చింది మా అమ్మమ్మ.

మా అమ్మమ్మ కష్టజీవి. కూలీగా వెళ్ళినప్పుడు ఊడ్పులు, కలుపులు, కోతలు, కుప్ప నూర్పిళ్ళు మొదలైన వ్యవసాయ పనుల్లో ప్రధాన గాయనిగా జానపద గేయాలను అమ్మమ్మ ఎంతో చక్కగా పాడుతుండేది. ఆమెతో పాటు ఆ చేలో ఉన్న మిగిలిన వారంతా రాగాలు తీస్తుండేవారు. వారంతా పాడుతున్న పాటల్ని ఆ చేను గట్టు మీద కూర్చుని నేను చాలా ఆసక్తిగా వినేవాడిని. ఆ విధంగా అమ్మమ్మ పాడిన పాటలే ఈనాడు నా హృదయం పై చెరగని ముద్ర వేసుకున్నాయి. అంతేగాకుండా మాది పల్లెటూరు అవ్వడం వల్ల ప్రతి ఏడాదీ దేవతల సంబరాలు చేస్తుండేవారు. ఆ సంబరానికి గారడీ, కోలాటం, ఎలుగుబంటలాట, అమ్మవారి పాటలు ఉండేవి. ఆ సంబరాల్లో గారడీవారు కాళ్ళకు గజ్జెలు కట్టుకుని పాటలు పాడుతుండే అవి నన్నెంతగానో ఆకట్టుకునేవి. పురుషులు కూడా మంచి రాగాలాపనతో కుప్ప నూర్పిళ్ళు, కోలాటం సమయాల్లో పాటలు పాడుతుండేవారు. ఆనాటి ఆలోచనయే 'తూర్పు గోదావరి జిల్లా స్త్రీల పాటల' పై పరిశోధన చేసి ఎం.ఫిల్ సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించగా, డాక్టరేట్ గురించి మొత్తం జిల్లాలోని స్త్రీ పురుషుల భేదం లేకుండా పల్లెపాటలు అనే అంశాన్ని తీసుకొనేలా చేసింది.

సాధారణంగా జానపదులు నాగరికులు లాగా సామాజిక నియమాల పట్ల సుశిక్షితులు కారు. చాటుమాటు పసేమిరా పనికిరావు. ఏ మాట చెప్పాలన్నా ముఖం మీద అనేస్తుంటారు. మనసుల్లో ఉన్నదేదో కుండబద్దలు కొట్టినట్లు చెప్పేస్తుంటారు. అందుకే సుతి మెత్తని హాస్యం, సున్నితమైన శృంగారం వారి మనసుకి పట్టదు. సూటిగా, ఘాటుగా ఉంటే తప్ప వాళ్ళు సంతృప్తి చెందరు. ఇదంతా నా క్షేత్రపర్యటనలో నేను గమనించాను.

నేను ఈ పాటలను సేకరించేందుకు చాలా ప్రయాసపడ్డాను. నేను ఏ గ్రామాన్ని సందర్శించినా ఆ గ్రామంలో ఉండే జానపదులు పాటలు పాడేందుకు సిగ్గుపడటం గమనించాను. ఇంకొందరైతే 'మేము ముసలి వాళ్ళం అయిపోయాం బాబూ... పాటల్ని మరచిపోయాం' అంటూ సమాధానమిచ్చేవారు. చివరికి ఆ గ్రామ పెద్దల్ని సైతం కలిసి వారితో నేను వచ్చిన పని వివరించగా వారికి తెలిసిన కొంతమందిని తీసుకొచ్చేవారు. చివరికి వారందర్ని బ్రతిమలాడగా చాలా సమయం తీసుకుని రెండు మూడు పాటలు పాడుతూ ఉండేవారు. అదే పరిస్థితి నాకు ప్రతిచోటా

ఎదురవుతుండేది.

ఆ విధంగా నేను పాటల సేకరణ కోసం జిల్లాలోని మారుమూల ప్రాంతాలన్నీ తిరుగుతూ పాటలు పాడండని అడిగి టేపురికార్డరు గంటలకొద్దీ వారి ముందు పెట్టినా ఒక పదం కూడా వారి నోటినుండి వెలువడేది కాదు. అట్లాంటి పరిస్థితుల్లో సమయం అంతా వృథా అయిపోతుందన్న ఆలోచన కల్గిన వెంటనే వాళ్ళకేమైనా డబ్బులిస్తే పాడతారేమో అనే భావన నాలో కలిగి అక్కడక్కడా కొంతమందికి డబ్బులివ్వడం జరిగింది. మరికొన్ని సందర్భాల్లో తప్పనిసరై మీరు పాడిన పాటల్ని రేడియోలో వస్తాయని, ఆ రేడియో కేంద్రం వారు మీ పాటలను ప్రసారం చేసి మీకు డబ్బులు పంపిస్తారని అబద్ధం చెప్పేవాడిని. ఆ మాటలకు కొందరు డబ్బులకు ఆశపడి ఊరిలో వారిని పిలుచుకొస్తూ ఉండేవారు. దాదాపు చాలా మంది నా ప్రక్కనే గుమిగూడి కూర్చుని చక్కని రాగాలాపనతో రాత్రి పదిగంటలైనా సరే పాటలు పాడుతుండేవారు. అప్పటికే సమయం మించిపోతుందని నాకు అన్పించేది. కానీ వాళ్ళను పాడడం ఆపేయండని అంటే బాధపడతారేమోనని అందరూ పాడేవరకూ చాలా ఓపికతో ఉండేవాడిని.

ఏమైతేనేమి వివిధ గ్రామాలలోని జానపదుల సహకారం వల్ల మొత్తం మీద క్షేత్ర పరిశ్రమ వల్ల పాటలను సేకరించి క్షేత్ర పర్యటన పూర్తి చేశాను.

జానపదుల పాటల్లో మధ్యతరగతి స్త్రీలు పాడే పాటలు అర్థాలు స్పష్టంగా తెలిసేవి. వారు పాట పాడుతూ ప్రతి పాటకూ అర్థాన్ని విప్పి చెప్పేవారు. అందువల్ల వారి ఉచ్చారణ కూడా స్పష్టంగా ఉండి రాసుకోవడానికి సులభంగా ఉండేది. కాని శ్రామిక స్త్రీలు పాడిన పాటలలోని అర్థాలు నిజంగా వారికే తెలియవు. అటువంటప్పుడు ప్రతి పాటకీ మళ్ళీ మళ్ళీ అర్థాలు అడిగి పాడించేసరికి చాలా సమయం తీసుకునేది. ఏది ఏమైనప్పటికీ జానపద సాహిత్య విద్యార్థికి క్షేత్ర పర్యటన ప్రస్తుత పరిస్థితుల్లో ఒక సాహసం లాంటిదనే చెప్పాలి. ఈ విధంగా నేను శ్రమకోర్చి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న గ్రామాలలోని పాటలను సేకరించి నా సిద్ధాంత గ్రంథంలో పొందుపరిచాను.

ఈ పరిశోధనాంశం ముఖ్యంగా పల్లెలలో నివసించే వారికి సంబంధించినది. జనపదాల్లో నివసించు వారు జానపదులు.

జనపదం, జానపదులు అనేవి సంస్కృత శబ్దాలు. తెలుగులో వానిని పల్లె, పల్లీయులు అంటారు. పల్లెల్లో ఒక ఇంటి సమస్య, ఒక మనిషి బాధ నలుగురిలోనూ చర్చనీయాంశమవుతుంది. పల్లెలో ఉండే జానపదులు ఒకరికి ఒకరు మాటసాయమో, చేతిసాయమో చేసుకుంటారు. ఈ విషయాన్ని నేను నా క్షేత్ర పర్యటనలో గమనించాను. పట్టణాల్లో పూర్తి బాధ్యత వ్యక్తిదే అవుతుంది. సమస్యల రాపిడిలో ఆ వ్యక్తి నలిగిపోవాలే గాని బాధను పంచుకునే తోడు దొరకడం కష్టం. అదే పల్లెల్లో అయితే అందరూ కలిసి మెలిసి ఉంటూ ఒకరి కష్టాలను మరొకరు అర్థం చేసుకోగలరు. "పల్లెపట్టులే మన ప్రగతికి ఆయువుపట్టులు" అన్న నినాదాలు ఎంతగా వినిపించినా పల్లె పట్టు సడలుతోంది. ఈ పల్లెవాసులంతా పట్టణాలకు తరలిపోతూ ఉంటుంటే జానపద గేయాల సేకరణ కూడా కొంత కష్టంతో కూడుకున్న పని అవుతుంది. జానపద సాహిత్యంలో గేయసాహిత్యమనేది ఒక ప్రత్యేక శాఖ. దీని యొక్క ప్రధాన ఉప-శాఖయే "పల్లెపాటలు". ఈ శాఖ మిగిలిన శాఖల కన్నా విశాలమైనది. ఈ శాఖలో పల్లెటూరి వారి జీవనమంతా అల్లుకుని ఉంటుంది.

ఎందుకంటే పల్లెను పెట్టని కోట, బ్రతుకు బాట, కవిత్వపు మూట ఈ పల్లెపాటలు. అటువంటి పల్లెపదాలలో ప్రతిబింబించిన ప్రజాజీవన దర్శనమే ఈ పల్లెపాటలు.

మన జాతీయ జీవనానికి అద్దపు ప్రతిబింబమే ఈ జానపద సాహిత్యం. ఇటువంటి బ్రతుకే కవిత్వం, కవిత్వమే బ్రతుకు అయిన పల్లె పదాలలో పల్లెటూరి వారి యొక్క జీవనాన్ని దర్శింపచేయడమే ఈ పరిశోధన ధ్యేయం.

తూర్పు గోదావరి జిల్లాలోని జానపద సాహిత్యానికి సంబంధించి కీ.శే. నేదునూరి గంగాధరం గారు, ఎల్లోరా గారు, డా॥ పి. ఆపదరావు గారు, డా॥ రిష్ట్లా లక్ష్మీనరసమ్మ ప్రభృతులు జిల్లా జానపద సాహిత్యంపై పరిశోధన జరిపినారు. కానీ ఆ జిల్లా పల్లెపాటలపై ప్రత్యేకించి ఎవ్వరూ కూడా ఇంతవరకూ పరిశోధన చేసినట్లు తెలియలేదు. నేను ఆ జిల్లా నివాసిననుటచే పల్లెల్లోని పరిస్థితినంతా తెలిసినవాడిననుటచే జిల్లా మారుమూల గ్రామాలైన ప్రతి గ్రామానికి పాటల సేకరణకు కష్టపడి రాత్రి, పగలనక తిరిగి పాటలను సేకరించాను.

ఈ పాటలను గమనిస్తే, జానపదుల హృదయం నుండి జాలువారిన జానపద గేయాలలో వారి జీవనవిధానం ప్రతిబింబిస్తుంది. ఆయా ప్రాంతాలలో నివశించే స్త్రీపురుషులు పాడుతున్న ప్రతిపాట కూడా ప్రజా జీవనంలోని ప్రతి సంఘటనను తలపిస్తుంది. ఈ పాటలను సేకరించడంలో ఎప్పటికప్పుడు సహాయసహకారాలు అందించిన మా గురువర్యులు డా॥ ఎస్. శరత్ జ్యోత్స్నారాణి గారు అందించిన ప్రోత్సాహం మరవలేనిది. ఈ విధంగా ప్రతిపల్లెలోనూ జానపదుల యొక్క మనస్తత్వాన్ని సమగ్రంగా శాస్త్రీయంగా పరిశీలించి సేకరించిన పాటల ఆధారంగా వాటిని ఏడు అధ్యాయాలుగా విభజించడం జరిగింది.

మొదటి ప్రకరణంలో "తూర్పుగోదావరి జిల్లా చరిత్ర - జానపద సంస్కృతి" కి సంబంధించిన జిల్లా భౌగోళిక స్వరూపం, దాని చరిత్ర, చారిత్రక, రాజకీయంగా జిల్లాకు గల ప్రాముఖ్యం, జిల్లా సాహిత్య చరిత్రకు సంబంధించిన సాహితీవేత్తలు వారి వారి యొక్క కృషి, జిల్లాలో జానపద సంస్కృతికి ఉన్న స్థానం మొదలైన అంశాలను స్థూలంగా వివరించడం జరిగింది.

'రెండవ ప్రకరణం' లో "జానపద విజ్ఞానం - ఆంధ్ర జానపదులు" కి సంబంధించిన జానపద సాహిత్యాన్ని, దానికి గల స్థానం, గేయ లక్షణాలు, జానపద సాహిత్యాన్ని ఏయే ప్రాంతాలలో ఏ విధంగా పిలుస్తారు, అక్కడ దానికున్న ప్రాధాన్యతను వివరించడంతో పాటు, ఆంధ్ర జానపదులె-వరు, వారు ఏయే ప్రాంతాలలో ఏయే కళారూపాలను ప్రదర్శిస్తారు అనే అంశాలను వివరించాను.

'మూడవ ప్రకరణం' లో "తూర్పు గోదావరి జిల్లా కుటుంబ జీవనం"లో కుటుంబ సంబంధాలు పరస్పర మానవ సంబంధాలకు సంబంధించిన పాటలలో పారమార్థిక గీతాలు, బాంధవ్య గీతాలు, పిల్లలకు సంబంధించిన పాటలు, వివాహ సమయాల్లో పాడుకునే పాటలు, ఖాళీగా ఉన్న సమయాల్లో పాడుకునే హాస్యపు పాటలు విషాదకర పరిస్థితులలో ఉన్న కరుణ కరుణ రస గేయాల ద్వారా కుటుంబ జీవన విధానం ఏ విధంగా ఉందనేది వివరించడం జరిగింది.

'నాల్గవ ప్రకరణం' లో తూర్పు గోదావరి జిల్లాలో చారిత్రక గేయాలకు సంబంధించిన చారిత్రక గాథలు, గ్రామదేవతల పుట్టుపూర్వోత్త

-రాలు, లక్ష్మీదేవి, శ్రీరాముడు, కృష్ణుడు, ఆంజనేయ స్వామి గ్రామాలలో చేసే సంబరాల గురించి జాతరలు మరియు పౌరాణిక గాథలు గురించి ~~ఈ~~ అధ్యాయంలో వివరించడం జరిగింది.

'అయిదవ ప్రకరణం' లో "తూర్పు గోదావరి జిల్లా శృంగార గేయాలు" ను సంబంధించి శృంగార గేయాలున్న స్థానాన్ని, శృంగారాన్ని లాక్షణికులు ఏ యే విధంగా పిలిచారు, జానపదుల శృంగార గీతాలను ఏయే సందర్భాలలో పాడుతూ ఉంటుంటారు, అంతేగాకుండా శృంగార గీతాలకు తెలుగు సాహిత్యంలో గల స్థానం ఇత్యాది అంశాలను వివరించాను.

'ఆరవ ప్రకరణం' లో "తూర్పుగోదావరి జిల్లా గిరిజన గేయాలు" లో జిల్లాలో గిరిజనులు ఎక్కడెక్కడ ఏయే ప్రాంతాలలో ఏయే తెగలు ఉన్నారు, వారి యొక్క ఆచార వ్యవహారాలు, అలంకారాలు, సాంఘిక జీవనం, సాంస్కృతిక జీవనం, సమాజంలో వారికున్నటువంటి స్థానం మొదలైన అంశాల గురించి వివరించాను.

'ఏడవ ప్రకరణం' లో తూర్పు గోదావరి జిల్లాలో గల జానపదుల భాషా విశేషాలను గురించి వివరించాము. ఈ జిల్లాలో జానపదుల యాస, ఇతర జిల్లాలతో పోల్చితే వీరి భాషకున్న తేడా, వాడుకలో లేని కొన్ని పదాలు ఇత్యాది అంశాలు గురించి స్థూలంగా వివరించడం జరిగింది.

ఈ విధంగా జానపద విజ్ఞానం మీద పరిశోధన చేయడం ఒక పరిశోధకుడిగా నా ప్రాంతీయ జానపద గేయాలకు సేవ చేశానన్న తృప్తి నాకు ఉంది.

# విషయసూచిక


I. తూర్పుగోదావరి జిల్లా చరిత్ర - జానపద సంస్కృతి. పు: 1 - 16

i) భౌగోళిక చరిత్ర

ii) ప్రస్తుత చరిత్ర

iii) చారిత్రక, రాజకీయ చరిత్ర

iv) సాహిత్య చరిత్ర

v) జానపద సంస్కృతి

II. జానపద విజ్ఞానం - ఆంధ్ర జానపదులు 17 - 31

III. తూర్పు గోదావరి జిల్లా - కుటుంబ జీవనం 32 - 124

i) పారమార్థిక గీతాలు

ii) బాంధవ్య గీతాలు

iii) పిల్లల పాటలు -58

iv) వేడుక పాటలు

v) వేషపు పాటలు

vi) కన్నీటి పాటలు

IV. తూర్పు గోదావరి జిల్లా - చారిత్రక గేయాలు 125 - 150

V. తూర్పు గోదావరి జిల్లా - శృంగార గేయాలు 151 - 199

VI. తూర్పు గోదావరి జిల్లా - గిరిజన గేయాలు 200 - 242

i) మతం - పూజావిధానం

ii) విశ్వాసాలు

iii) ఆచారాలు

iv) పండుగలు

v) వివాహం

vi) వినోదాలు - విలాసాలు - ఆటలు

vii) అలంకరణ

VII. తూర్పు గోదావరి జిల్లా - జానపదుల భాషా విశేషాలు. 243 - 258

ఉపయుక్త గ్రంథ సూచిక 259 - 264

# మొదటి అధ్యాయము

## తూర్పుగోదావరి జిల్లా చరిత్ర-
## జానపద సంస్కృతి



ఒరిస్సా
డొంకరాయి
విశాఖపట్టణం జిల్లా
ఖమ్మం జిల్లా
అడ్డతీగల
రంపచోడవరం
తుని
ప్రత్తిపాడు
కోరుకొండ
జగ్గంపేట
పిఠాపురం
పెద్దాపురం
రాజమండ్రి
కాకినాడ
ధవళేశ్వరం
మండపేట
రామచంద్రపురం
బంగాళాఖాతం
యానాం
ముమ్మిడివరం
అమలాపురం
రాజోలు
పశ్చిమ గోదావరి జిల్లా

**భౌగోళికచరిత్ర:** ఆంధ్రరాష్ట్రంలో తూర్పుగోదావరిజిల్లా అత్యధిక భౌగోళికవిస్తీర్ణం కలిగి ఆర్థికంగా, సాంఘికంగా సర్వతోముఖాభివృద్ధి సాధించింది. చిరకాలంగా ఈప్రాంతం చారిత్రక రాజకీయ సాహిత్య సాంస్కృతిక రంగాల్లో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ జిల్లా కోస్తా తీరాన ఉన్న ఏడు జిల్లాలలో ఒకటి. గోదావరి నదికి తూర్పుదిశగా ఉన్నందున తూర్పుగోదావరి జిల్లా అనిపేరు వచ్చింది. ఈజిల్లా 16° 30', 18° ఉత్తర అక్షాంశరేఖలకు 81° 30', 82° 30' తూర్పురేఖాంశాలకు మధ్య ఉంది. దీనికి తూర్పు దక్షిణాల్లో బంగాళాఖాతం, పశ్చిమాన పశ్చిమగోదావరి జిల్లా, ఉత్తరాన మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు ఎల్లలుగా ఉన్నాయి.

ఈ జిల్లాలోని అమలాపురం, రాజోలు, కొత్తపేట తాలూకాల్లో మొత్తం ప్రదేశాన్ని, కాకినాడ, రామచంద్రపురం, రాజమండ్రి తాలూకాల్లో కొంత భాగాన్ని డెల్టాప్రాంతంగా పరిగణిస్తారు. జిల్లా ఉత్తరభాగానికి చేరి ఉన్న కొండలలో ఆవరింపబడిన ప్రాంతమంతటినీ ఏజన్సీ ప్రాంతం అంటారు. జిల్లా వైశాల్యంలో సుమారు సగభాగం తూర్పుకనుమల కింద ఉంది. తూర్పుకనుమలు జిల్లాకు ఉత్తరం వైపు గోదావరి నదివరకు వ్యాపించి ఉన్నాయి. అమలాపురం, కొత్తపేట, రాజోలు

ప్రాంతాన్ని కోనసీమ అని పిలుస్తారు. సతతహరితంగా కొబ్బరితోటలతో అనేక కాలువలతో ఈప్రాంతం నిత్యనూతనంగా కన్పిస్తుంది.

1991 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో అత్యధిక జనాభా గల జిల్లాలలో ఇది మొదటిది. 10,870 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోనూ, అయిదు రెవెన్యూడివిజన్లు 59 రెవెన్యూ మండలాలు, 57 మండల ప్రజాపరిషత్తులు, 1355 గ్రామాల ఉన్నాయి. జిల్లాలో వ్యవసాయంపై ఎకువగా ఆధారపడి ఉంటారు. గోదావరి నది పరివాహక ప్రాంతంగా ఉండటంవల్ల పంటలు బాగా పండుతాయి. రాష్ట్రంలో వరిపండించటంలో తూర్పుగోదావరి జిల్లా రెండవ స్థానాన్ని ఆక్రమించింది. ఈ జిల్లా అభివృద్ధికి ప్రధాన సాధనంగా నిలిచిన ధవళేశ్వరం ఆనకట్ట 1872లో పూర్తికావటంతో అంతకుముందు కరువు కాటకాలకు నిలయమైన ఈప్రాంతం సస్యశ్యామలంగా మారిపోయింది. ఉభయగోదావరి జిల్లాలను కలుపుతూ 1900 సంవత్సరంలో గోదావరినదిపై బ్రిడ్జినిర్మాణంతో రవాణాకు గొప్పఅవకాశం కలిగింది. ఇది తూర్పున కలకత్తా, దక్షిణంలో మద్రాసును కలుపుతూ ఉన్న రైలుమార్గం. అదేవిధంగా జిల్లాలోని ముఖ్యపట్టణమైన రాజమండ్రిని కలుపుతూ రోడ్డుమార్గం ఉంది. ఇవి జిల్లా పారిశ్రామికంగానూ వ్యాపారం తదితర రంగాలలోనూ

అభివృద్ధి చెందడానికి దోహదపడినాయి. రవాణా అభివృద్ధి చెందడంతోపాటు ఈ జిల్లాకు మిగిలిన దేశప్రాంతాలతో సన్నిహితసంబంధాలు ఏర్పడటానికి ఈ రోడ్డు రైలుమార్గాలు ముఖ్యకారణాలుగా నిలిచాయి.

## ప్రస్తుతచరిత్ర:

ఈనాటి ప్రగతికి మూలమైన ఆధునికీకరణకు దోహదంచేసిన విద్య, వార్తాపత్రికలు, రవాణాసౌకర్యాలు, గ్రంథాలయాలు మొదలైన రంగాలలో ఈ జిల్లా ప్రముఖస్థానాన్ని ఆక్రమించింది. జిల్లాలోని ముఖ్యపట్టణాలైన కాకినాడ పారిశ్రామిక కేంద్రంగా, రాజమండ్రి వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందడమేకాక విద్యాసంస్కృతుల నిలయాలుగా కూడ ఉన్నాయి. ఈ జిల్లాలో ఆధునిక నాగరికత కలిగిన 17 పట్టణాలు కూడ కలవు.

తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలను కలిపే రోడ్ కమ్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణముతో రవాణాభివృద్ధికి ఇది మరొక ప్రముఖసాధనంగా నిలిచి ఆధునికనాగరికత మరింత త్వరితగతిని ముందుకు పోవటానికి దోహదంచేస్తుంది. పొగాకువంటి వ్యాపారపంటల అభివృద్ధితోపాటు, వ్యవసాయఉత్పత్తులను ఆధారంచేసుకుని పరిశ్రమలు విస్తరించడం జరుగుతుంది. సినిమా రంగపు పెట్టుబడులు, చిన్న పరిశ్రమలస్థాపన జిల్లాలోని సాంస్కృతిక, సాహిత్య సంస్థలు వాటి కార్యకలాపాలు జిల్లాను అన్ని రంగాలలోను అభివృద్ధి పరుస్తున్నాయి.

## చారిత్రక, రాజకీయ చరిత్ర :

ఈజిల్లా రాజకీయ చరిత్రను పరిశీలిస్తే ఈప్రాంతం మౌర్యులతో ప్రారంభమైంది. వారి తర్వాత కళింగమును పాలించిన ఛేది వంశస్థుల వశంకాగా, తర్వాత శాతవాహనులకు క్రీ.పూ. 3 వశతాబ్దంలో రాజ్యభాగమైంది. ఈజిల్లాలో బౌద్ధమతం ఎక్కువగా వ్యాప్తిలో ఉండేది. ఈజిల్లాలోని పిఠాపురంను మహేంద్రుడను రాజు పరిపాలించేవాడు. క్రీ.శ 7వ శతాబ్దంలో పశ్చిమచాళుక్యులు పిఠాపుర దుర్గాన్ని ఆక్రమించుకున్నారు. కుబ్జవిష్ణువర్ధనుడు పిఠాపురాన్ని రాజధానిగా చేసి ఆంధ్రదేశాన్ని పాలించాడు. క్రీ.శ 10వ శతాబ్దంలో తూర్పుచాళుక్యులలో మొదటిచాళుక్యుడు. చాళుక్యభీమవరమనే పట్టణాన్ని నిర్మించాడు. ఈయన తర్వాత రాజమహేంద్రుడు పరిపాలించాడు. కాబట్టి ఈనగరానికి రాజమహేంద్రవరం అనిపేరు వచ్చింది. తర్వాత వెలనాటిచోళులు, కాకతీయులు, రెడ్డిరాజులు, కళింగగజపతులు, విజయనగరరాజులు, గోల్కొండ నవాబులు పాలించారు. 17వ. శతాబ్దంలో ఈజిల్లాలో ఇంగ్లీషువారికి ఫ్రెంచివారికి 'చందుర్తి' వద్ద యుద్ధం జరిగింది. 1766లో ఇంగ్లీషువారు ఈజిల్లాను మచిలీపట్నం సలహాసంఘం పాలనక్రింద ఉంచారు. ఆతర్వాత కలక్టరేటు పాలనవచ్చి కాకినాడ, రాజమండ్రి కలక్టరేటులుగా విభజింపబడింది

క్రీ.శ 1925 లో కాకినాడ కార్యస్థానంగా గోదావరిజిల్లా ఏర్పడింది. ద్రాక్షారామాన్ని 'దక్షిణకాశి'గా పిలుస్తారు. ఆంధ్రసాహిత్యపరిషత్తు కూడ కాకినాడలో ఉంది.

## సంక్షిప్త సాహిత్యచరిత్ర:

పై రాజకీయచరిత్రతో ముడిపడిన భాషాసాహిత్యచరిత్రను క్లుప్తంగా పరిశీలించవలసి ఉంది. ఈ జిల్లాలో లభ్యమైన తెలుగుశిలాశాసనాలు తామ్రశాసనాలు పరిపాలకులు సాహిత్యవ్యాసంగానికిచ్చిన చేయూతను తెలియచేయడమేగాక ఆనాటి సాహితీవిలువలకు వాటికవే సాక్ష్యాలుగా ఉన్నాయి. తెలుగు కవిత్వ ఆరంభదశ క్రీ.శ. ఆరవశతాబ్ది అని గుర్తింపబడినా 11వ శతాబ్దంలో నన్నయ భారతాంధ్రీకరణం వరకు ఉత్తమకావ్యరచన ఏమికనపడదు. రాజరాజేంద్రుని ఆస్థానకవియైన నన్నయ తెలుగులో తొలిగ్రంథంగా వెలువరించిన మహాభారతరచన ఇతర రచనలకు మార్గదర్శి అయింది. 12వ శతాబ్దికి చెందిన మల్లికార్జున పండితారాధ్యుడు ద్రాక్షారామానికి చెందినవానిగా సాహిత్యచరిత్రకారులు పేర్కొంటారు.

ప్రబంధ పూర్వయుగంగా చెప్పబడే క్రీ.శ 1400-1500 మధ్యకాలంలో రాజమహేంద్రవరం సాహిత్యపీఠంగా వెలసిల్లింది. ఈ ప్రాంతంలో సాహితీసంపద 15-18 శతాబ్దుల మధ్య అత్యున్నతస్థాయిని అందుకుంది. ఎంతోమంది సాహిత్యవేత్తలు ఈకాలంలో సాహిత్యక్షేత్రాభివృద్ధికి

కృషిచేసారు. కావ్యాలంకారచూడామణికర్త విన్నకోట పెద్దన, ఏనుగలక్ష్మణ కవి మొదలగువారు ఈప్రాంతంవారే. గొప్పసంస్కృతవిద్వాంసుడు జగన్నాథ పండితరాయలు మొగలుచక్రవర్తి ఆస్థానంలో నివసించాడు. ఈయన ముంగండ నివాసి. ఈయన రసగంగాధరం, గంగాలహరి, భామినీ-విలాసాదులు మొదలైన గ్రంధాలు రచించారు.

19వ శతాబ్ది తొలినాళ్ళలో జంటకవులుగా ప్రసిద్ధులైన తిరుపతి వేంకటకవుల్లో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు ఈజిల్లా కిందించిన ప్రముఖుల్లో ఒకరు. దివాకర్ల తిరుపతిశాస్త్రిగారితో కలిసి వీరు ప్రదర్శించి ప్రచారంచేసిన అవధానకవితారీతి ప్రజల్లో కవిత్వంపట్ల నూతన ఉత్సాహం కల్గించింది. వారి పాండవోద్యోగ విజయాలు ప్రజల్లో పొందిన ఆదరణ వల్ల ప్రజల సంభాషణలస్థాయికి వచ్చిన వాటి సారళ్యం అర్థం అవుతుంది. ఈరచనలవల్ల ఎందరో ఆధునిక కవులు ప్రభావితులైనారు. ఈజిల్లాకుచెందిన జంటకవులుగా లబ్ధప్రతిష్ఠులైన దేవులపల్లి సోదరకవులు వోలేటి పార్వతీశం, బాలాంత్రపు వెంకటరావుగారు ఈజిల్లాలో బాగా ప్రసిద్ధులు. వీరు ప్రమదావనం వంటి మౌళికరచనలనేకాక అనేక అనువాదాలు కూడ వ్రాసారు. కావ్యకుసుమావళి, ఏకాంతసేవ వీరిద్దరి రచనలు. వీరు భావకవితాశాఖలో చెప్పుకోదగ్గవారు.

ఆధునికయుగంలో సంఘసంస్కరణకోసం సాహిత్యాన్ని వినియోగించి వివిధ సాహిత్య ప్రక్రియలను చేపట్టి కృషి చేసిన మహామనీషి కందుకూరి వీరేశలింగం పంతులుగారు. గద్యతిక్కనగా పేరుపొందిన వీరేశలింగం పంతులుగారు ఆధునిక వచన వాఙ్మయంలో వ్యాసం, నాటకం, జీవితచరిత్ర, నవల అనే అంశాలు అనేకశాఖలుగా విస్తరింపచేసారు. 1875లో వావిలాల వాసుదేవశాస్త్రి జూలియస్‌సీజర్ నాటకాన్ని తెలుగులోకి అనువదించి తెలుగులో ఆంగ్లనాటకానువాదానికి శ్రీకారం చుట్టారు. చిలకమర్తి లక్ష్మీనరసింహం, శ్రీపాద సుబ్రమణ్యశాస్త్రి, హాస్యబ్రహ్మ భమిడిపాటి, ముళ్ళపూడి వెంకటరమణ, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, పద్యరచనలో ప్రసిద్ధులైన డాక్టర్ జ్ఞానానందకవి ఈ జిల్లాకు చెందినవారే.

వింజమూరి వెంకట రత్నమ్మ, కొటికలపూడి సీతమ్మ, హిందూసుందరి పత్రిక నడిపిన బాలాంత్రపు శేషమ్మ, 'వైతాళికులలో కనబడే రచయిత్రి చావలి బంగారమ్మ రచయిత్రి విదుషీమణి అయిన ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, వేదుల మీనాక్షి మొదలగువారు ఈజిల్లాకు చెందిన రచయిత్రులు. భావకవులైన కవికొండల సహదేవ సూర్యప్రకాశరావు, అడ్డేపల్లి. రామమోహనరావు, వేదుల. సత్యనారాయణ శాస్త్రి ప్రభృతులు,

మార్క్సిస్టు దృక్పథంతో అభ్యుదయకవిత్వాన్ని వెలువరించిన అవంత్స-సోమసుందర్ వంటివారు ఈప్రాంతంవారే.

ఈ విధంగా కవులకు, నాటకకర్తలకు, రచయితలకు నిలయమైన ఈ ప్రాంతంలో సాహితీ సేవకులకు, పోషకులకు, పిపాసులకు కూడ కొదువలేదు. జిల్లాలో సాహిత్యకేంద్రంగా పేరొందదగిన రాజమండ్రిలో దక్షిణాదిన పేరెన్నికగన్న గౌతమీ ప్రాంతీయగ్రంథాలయం చాలకాలంగా చాలమంది సాహితీమిత్రులకు సాహిత్యాభివృద్ధికి కూడలిగా ఉన్నది. రాష్ట్రంలోని ఏడవ ప్రాంతీయ గ్రంథాలయమైన దీనిలో 1997 డిసెంబరు నాటికి దాదాపు 58,600 గ్రంథాలు, 400 తాళపత్ర గ్రంథాలు, 14వ శతాబ్దానికి చెందిన 6 తామ్రపత్రాలు ఇంకా వివిధ పత్రికలు ఉన్నాయి. జిల్లాలో లిఖితసాహిత్యంతోపాటు మౌఖిక సాహిత్యం కూడ అనంతంగా ఉంది. స్వర్గీయనేదునూరి గంగాధరం గారు జానపద సాహిత్యంలో చేసినకృషి ఎనలేనిది. అనేక వ్యయ-ప్రయాసలకోర్చి జానపదసాహిత్యాభిమానిగా ఈయన సేకరించిన మిన్నేరు, మున్నీరు, సెలయేరు తదితర సంకలనాలుగా అచ్చువేసి మౌఖికసాహిత్యాన్ని లిఖితసాహిత్య పరిధిలోకితెచ్చి పరిచయంచేసారు. వీరి సేకరణలో ఈప్రాంతపు జానపద సాహితిసంపద ఇతర ప్రాంతాల్లోని

పలువురి జానపద సాహిత్యాభిమానుల, పరిశోధకుల దృష్టిని ఆకర్షించింది.

## జానపద సంస్కృతి :

సాహిత్యంలో మౌఖిక లిఖిత సంప్రదాయాలు రెండూ పరస్పర ప్రభావాలు ప్రసరింపచేసుకుంటూనే కొన్ని ప్రత్యేకతలను కూడ కనబరుస్తున్నాయి. ఈ రెండు భిన్న మార్గాలకు ఆశ్రయమైన వ్యక్తుల సమూహాల సంస్కృతిలో కూడ పరస్పరం ప్రభావాలతో కొంత విభిన్నత కన్పిస్తుంది. మౌఖిక సంప్రదాయంలో సాహిత్యాన్ని సృజిస్తూ, పోషిస్తూ వచ్చే జానపదుల సంస్కృతిని మొత్తం జాతి సంస్కృతిలో ఒక ప్రముఖ విభాగంగా గుర్తించవచ్చు. దేశం మొత్తం మీద నిరక్షరాస్యత అధికంగా ఉండటం, వీరిలో వ్యవసాయం, ఇతర వృత్తుల మీద ఆధారపడి జీవించే అధిక సంఖ్యాకులు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండటంతో లిఖిత సాంప్రదాయానికి భిన్నమైనది మౌఖిక సంప్రదాయం. అదే విధంగా వాటికి ఆశ్రయమైన రెండు సమూహాలు స్పష్టంగా కన్పిస్తాయి. ఈ కారణంచేతనే వీటిని ప్రధాన సమూహాలుగా గుర్తించి చెప్పడం జరిగింది.

లిఖిత సంప్రదాయాల్ని అధికంగా అనుసరించే వర్గంలో కూడ వ్యక్తిగతమైన, వంశగతమైన, వర్గగతమైన,

జాతిగతమైన మౌఖికసంప్రదాయాలు ఉండడానికి అవకాశం ఉందనే సత్యం గుర్తించినప్పుడు వారిని కూడ 'జానపదులు'గా గుర్తించవచ్చు. జానపద శబ్దాన్ని సంప్రదాయకంగా గ్రామీణులు, నిరక్షరాస్యులైన పల్లెప్రజలు అనే అర్థంలో వాడడంవల్ల గ్రామీణేతరులు కూడ దీనిలో చేరడం మొదట్లో కొంత వింతగా అన్పించినా ఆధునిక జానపద విజ్ఞానాధ్యయన పరిశోధనా పరిధి దృష్ట్యా వారుకూడ జానపదులుగానే చెప్పవచ్చు.

మౌఖిక సాహిత్యానికి సంబంధించిన సృజనాత్మక రచనలలో పాటలు, కథలు, పురాణగాథలు మొదలైన సాహిత్యమంతా ఎకుడవగా గ్రామీణప్రాంతాల్లోనే కన్పిస్తుంది. గోదావరిజిల్లాకు సంబంధించి ఈమౌఖిక సాహిత్య సంప్రదాయాల్ని అధికంగా పోషించే జానపదులలోని ఉత్సవాలు, పండుగలు, జాతరలు ఈజిల్లాలో ప్రధానంగా ఉంటాయి. తూర్పుగోదావరిజిల్లాలో గ్రామీణసంస్కృతి ఎకుడవగా కన్పిస్తుంది ప్రతిగ్రామంలోను మిగిలిన దేవతల ఆలయాలతో పాటుగా ఒకగ్రామదేవత ఆలయం ఉండటం సహజం. ఈ ఆలయాలలో ఎకుడవగా బ్రాహ్మ- ణేతరులు పూజారులుగా ఉంటారు. ఈ పూజారిత్వం వంశపారం- పర్యంగా వస్తుంటుంది. గ్రామదేవతల ఉత్సవాలు పండుగలుగా

జరుపుకోవడం జరుగుతుంటుంది. ఈ ఉత్సవాలలో వివిధ జానపద కళారూపాలను ప్రదర్శిస్తారు. పండుగ, జాతర కళారూపాల ప్రదర్శన మొదలైనవన్నీ సమాహారంగా కలగలిసి కన్పిస్తాయి.

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం తాలూకా ముక్తేశ్వరంలో జనవరి 15వ రోజున జరిగే ప్రభలతీర్థం రుద్ర, వీరభద్ర దేవతలను తృప్తిపరచడానికి చేసే ఉత్సవంగా చెబుతారు. ఈ విధంగా జరపడంవల్ల వర్ష శీతాకాలాల్లో వచ్చే వ్యాధుల నుండి దేవతలు రక్షిస్తారని జానపదుల నమ్మకం. ఇక్కడ గణాచారి గరగలు నెత్తిమీద పెట్టుకుని ఇంటింటికి వెళ్ళే ఆచారం ఉంది. అమలాపురం తాలూకా టి. కొత్తపల్లిలో జరిగే ముత్యాలమ్మ జాతర గ్రామస్థులు సంవత్సరానికి ఒకసారి జరుపుతారు. ఈ సందర్భంలో తోలుబొమ్మలాటని ప్రజల వినోదం కోసం ప్రదర్శిస్తారు.

రామచంద్రపురం దగ్గర పెనుమళ్ళ గ్రామంలో మఱుగుడులమ్మ జాతర చైత్రశుద్ధ పాడ్యమినుండి పౌర్ణమి వరకు 15 రోజులు జరుగుతుంది. ఈ దేవత ఆలయానికి చాకళ్ళు, కమ్మర్లు పూజారులుగా ఉంటారు. అంతర్వేదిలో 'నృసింహస్వామి' సోదరిగా చెప్పబడే 'అశ్వరూఢాంబిక' అనే నామాంతర్యం ఉన్న 'గుర్రాలక్క

గ్రామదేవతకు కూడ ఉత్సవం చేస్తారు. వేట్లపాలెంలో మిగిలిన శివాలయం, రామాలయాలతోపాటు భేతాళుని మానవరూపాన్ని మలచి ఉంచిన శిలయం ఉంది. భేతాళుని ఉత్సవం అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి దశమి వరకు జరుగుతుంది. ఈ ఉత్సవంలో బుట్టబొమ్మల ప్రదర్శన, వివిధ దేవతల, జంతువుల రూపాలు ధరించి కళాకారులు ప్రదర్శనలో పాల్గొనడం మొదలైనవి ఉంటాయి. ఆవిధంగానే ఆవిధంగానే కాకినాడలో జరిగే నూకాలమ్మ తీర్థం ఫాల్గుణశుద్ధ పాడ్యమి, విదియ రెండు రోజులు జరుగుతుంది. కొత్తపేట మండలం వానపల్లిలో జరిగే పల్లాలమ్మ అమ్మవారి తీర్థానికి కూడ బాగా పేరుంది. పెద్దాపురంలో మరిడమ్మ జాతర జ్యేష్ఠ బహుళ అమావాస్య నుండి ఆషాఢ బహుళ అమావాస్య వరకు మూడు రోజులు చేస్తారు. ఇందులో కోలాటం, నృత్యం, శారీరక ప్రదర్శనలు, కర్రలతో ప్రదర్శనలు, గరగలతో ఊరేగింపులు గ్రామీణ ప్రాంతాల వాద్యాలైన డప్పుల ప్రదర్శన జరుగుతాయి. ఈ ఆలయంలో ఆసాదివారు పూజారులుగా ఉంటారు.

గ్రామదేవతల ఉత్సవాలలో గరగనృత్యాలు ఒక ప్రత్యేక ప్రదర్శన. జాతరలలో గరగనృత్యాల ప్రదర్శనలకు వాద్యసహకారాన్నిచ్చే డప్పుల వాద్యం కూడ ప్రముఖ కళారూపం. ఈ వాద్య కళాకారులు

తాళ్ళరేవు మండలంలోని కోలంక, కాపులపాలెం, పల్లిపాలెం, నామవాని పాలెం మరియు కోనసీమలోని అంబాజీపేట, నేదునూరు, ముక్కామల, కొంకుదురు, ముక్తేశ్వరం మొదలైన గ్రామాల్లో ఎక్కువగా ఉన్నారు. వీరు ఇక్కడే తరతరాలుగా ఈ కళను పోషించుకుంటూ వస్తున్నారు. ఇటువంటిదే మరొక కళారూపం కొమ్ముబూరలు. ఇది గ్రామదేవతల జాతరలలోను, గరగల నృత్యంలోను, వివిధ రకాల గొల్లల పండగల్లోనూ కళాకారులు వీటిని ఊదుతూ తమ కళను ప్రదర్శిస్తారు. అమ్మవారి సంబరాలకు, జాతరకు వాయించే మరోవాద్యం రుంజివాద్యాలు కంచు, ఇత్తడిలోహాలతో తయారుచేసిన ఖాళీ గుల్లకి మేకతోలు కప్పి దీనినొక వాద్యవిశేషంగా రూపొందించడం దీనిలోని ప్రత్యేకత. ఈ కళాకారులు ఎక్కువగా కోనసీమ ప్రాంతంలోనే ఉన్నారు.

పండుగ సమయాల్లోనేకాక మిగిలిన రోజుల్లో కూడా ప్రదర్శించే ఇతర జానపద కళారూపాలు కూడా ఈజిల్లాలో అధికంగానే ఉన్నాయి. వాటిలో శైవసంబంధమైనదిగా కన్పించే వీరనాట్యం- వీరభద్రుని, శివుని కొలువుల్లో ప్రదర్శిస్తూ ఉంటారు. దీనిని దాదాపు పదిహేనుమంది వెలుగుతూ ఉన్న కాగడాలతో ప్రదర్శిస్తారు. 'ఆకపదం' అనేది రామచంద్రపురం దగ్గర పసలపూడి గ్రామంలో

ప్రసిద్ధి చెందిన కళారూపం. ఇందులో గొల్లసుద్దుల దరువులు కూడా ఉంటాయి. విశిష్టమైన కళారూపం పగటివేషాలు. బొమ్మలాట, తోలు-బొమ్మలాటలు సంవత్సరానికి ఒకసారి ప్రదర్శిస్తే ఆగ్రామానికి ఏఅరిష్టం రాదనే నమ్మకం జానపదుల్లో గాఢంగా ఉంది.

డప్పువాద్యాల సహాయంతో ప్రదర్శించే పులివేషం, దసరా, సంక్రాంతి పండుగలకి, ఏరువాక సమయాల్లోనూ కళాకారులు ప్రదర్శిస్తారు. ఇంకా కొమ్మదాసరులు, గంగిరెద్దులవారు, చెంచువాళ్ళు మొదలైన వారెందరో ఎన్నో కళారూపాలను ప్రదర్శిస్తూ ఉన్నారు. మరొకప్పు రాజమండ్రి సుప్రసిద్ధ యాత్రాస్థలంగా ప్రసిద్ధి చెందింది. పవిత్రగోదావరి నది ఈపట్టణాన్ని పునీతం చేస్తుంది. పన్నెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే గోదావరి పుష్కరాలు దేశం నలుమూలల నుంచి లక్షలాదిమంది యాత్రికులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. గోదావరి పుష్కరం ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈసమయంలో గోదావరి నదిలో స్నానంచేస్తే పుణ్యంలభిస్తుందని హిందువులు భావిస్తారు. అందువల్ల పుష్కరం సమయంలో రాజమండ్రికి భారతదేశంలోని ప్రాముఖ్యత లభిస్తోంది.

సౌందర్యాలగని కోనసీమ. చూపుల్ని కట్టిపడేసే అందాలు మైమరపింపజేసే ప్రకృతి కోనసీమకు పెట్టని ఆభరణాలు. జిల్లాలో కోనసీమకు విశిష్టస్థానం ఉంది. సినీ ప్రముఖులు కోనసీమను 'అపరహాలీవుడ్'గా వర్ణిస్తారు. ఒకవైపు బంగాళాఖాతం, మూడువైపులా గౌతమి, వశిష్ఠ జీవనదుల మధ్యలో నాలుగు ముక్కలు చేస్తూ వైనతేయ, వృద్ధగౌతమి పాయలతో సస్యశ్యామలంగా కన్పించే కోనసీమ పర్యాటకులకు ఆహ్లాదాన్ని కల్గిస్తుంది. సముద్రతీరంలో 'వైట్‌హౌస్' వశిష్ఠానది సాగర సంగమ ప్రాంతాన స్పష్టంగా కన్పించే అన్నాచెల్లెళ్ళ గట్టు, ఓడలరేవు, కొమరగిరి పట్నంలాటు కూడ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయి. అంతర్వేది నుండి యానాందాకా తీరప్రాంతం పొడవునా బీచ్‌రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నారు. ముమ్మిడివరంలోని బాలయోగి తపోస్థలం, అప్పనపల్లిలోని శ్రీ బాలబాలాజీ ఆలయంలకు భక్తులు ఎక్కువగా వస్తుంటారు. గోదావరినదీ తీరాన్న అయినవిల్లి పుణ్యక్షేత్రంలోని సిద్ధి వినాయకునికి నారికేళస్వామి అభీష్టవరదాయుడని ప్రసిద్ధి ఉండడంతో దేశం నలుమూలలనుంచి భక్తులు వస్తుంటారు. ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ జగన్మోహిని కేశవస్వామివారు జాతీయస్థాయిలో ప్రసిద్ధి పొందింది.

ఆవిధంగానే మురమళ్ళలో భద్రకాళీ వీరేశ్వరస్వామి ఆలయానికి అప్పనపల్లిలోని బాలతిరుపతిగా పేరుగాంచిన శ్రీబాలబాలాజీ ఆలయం జిల్లాకే పేరుపొందినవి. ఈవిధంగా తూర్పుగోదావరి జిల్లా జానపద సంస్కృతిలో కళారూపాలు, ఆచారవ్యవహారాలు జాతి సంస్కృతిని ప్రతిబింబిస్తుంటాయి.

# రెండవ అధ్యాయము

## జానపద విజ్ఞానం -
## ఆంధ్ర జానపదము

భారతదేశం గ్రామసీమలకు పుట్టినిల్లు. ఒకరైతు ఉదయాన్నే లేస్తేగాని నాగలిసాగదు. ఒకతల్లి తన చల్లని చూపులతో జోలపాట పాడితేగాని పసిపాప ఉగ్గుపాలను త్రాగదు. ఈవిధంగా మన దేశంలో ప్రతిచోటా గ్రామసీమల్లో సంస్కృతి ప్రతిబింబిస్తుంటుంది.

జనపదం అనగా పల్లెటూరు. పల్లెటూళ్ళలో నివసించేవారు జానపదులు. జానపదగేయం సాధారణంగా జానపదుల ఒకభావంలో పొంగిపోయినప్పుడో, నిమగ్నమైనపుడో, కోపంగాని, శాంతంగాని ఆ జానపదుని ఆవేశింపచేసినపుడు ఒకగేయం హృదయంలో వెలువడును. హృదయం నుండి వెలువడిన ఈగేయమే జానపదగీతంగా రూపొందుతుంది. ఈజానపదగీతాన్ని ఇంగ్లీషులో 'FOLK SONG' అంటారు. ఈపదము "Volkslied" అను జర్మన్ పదానికి అనువాదం. జానపదగీతాల్లో భాష సరళమై భావాన్ని ప్రస్ఫుటింప చేస్తుంది. గీతమంతా ఒకేభావంతో ఉంటుంది. ఆగేయం వ్యక్తిగత భావాన్ని వెలువరించినా దాని భావం చాల అర్థాలను కలిగి ఉంటుంది. జానపదులు సందర్భానుగుణంగా పాటలు పాడుతుంటారు. వారిలో సంతోషం పొంగిపొర్లినపుడు ఉల్లాసవంతమైన పాటలు పాడుతుంటారు. దు:ఖసమయంలో కరుణారసపాటలు పాడుతుంటారు. వీరు పాటలు పాడుతున్నపుడు వింటే ఎంతటి కఠినహృదయుడైనా కరగక మానడు.

సమయానుకూల వర్ణన గేయంలో ప్రధానాంశంగా ఉన్న లలితాంశాలు హృదయాన్ని ఆకర్షింపజేస్తాయి. కాని వర్ణనకు ప్రాధాన్యం ఉండదు భావం యొక్క అనుభూతే ప్రధానంగా ఉంటుంది.

ప్రకృతి సంగీతమయం. కోయిల కువకువలు, సెలయేరుల సరిగమ ధ్వనులు, నదీనద ప్రవాహాలు, పసిపాపల కిలకిలలు మొదలైనవన్నీ ప్రకృతి మాత పాడే జోలపాటలు. ఆ పాటలలోని ఆనందం, ఆ ఆనందంలో తన్మయత్వం, ఆ తన్మయత్వంలో జానపదునికి రసానందం కలుగుతుంది. ఆనందానుభూతిలో మైమరచిపోతూ జీవితరహస్యాన్ని సాగించడం జానపదునికి అలవాటే. జానపదగేయాలన్నీ సంగీతప్రధానంగా హృదయాన్ని హత్తుకొని ఉండడం వల్ల గ్రామప్రాంతాల్లో జానపదగీతాలు వారి నోళ్ళలో ప్రతిరోజూ నానుతూ ఉంటాయి.

ఆంధ్రసాహిత్యప్రపంచంలో జానపదసాహిత్యానికి ఒక ప్రత్యేక స్థానముంది. ఎందుకంటే అతి ప్రాచీనమైనటువంటి ఋగ్వేదము, ఉపనిషత్తులు, జాతకకథలు, బృహత్కథ లలో 'జానపదం' అనే మాటలు కన్పిస్తున్నాయి. వాటిలో జనపదం అంటే ప్రదేశం, దేశం, జనసమూహం అనే అర్థాలలో వ్యవహరింపబడుతుంది.

ఈ జానపదసాహిత్యాన్ని వివిధ పండితులు వివిధ పేర్లతో పిలిచారు.

శ్రీనాథుడు గ్రామికగేయాలలో చేరదగిన జాజర పాటల్ని విన్నాడు. క్రీడాభిరామంలో సింహాసన ద్వాత్రింశికలో, భీమేశ్వర పురాణంలో, దశకుమార చరిత్రలో, కుమారసంభవం, ఆంధ్రభాగవతంలోనూ వివిధ జానపదగేయాల[1] ప్రసక్తి ఉంది. జ్ఞానపదవిజ్ఞానం ఒకవిజ్ఞాన సర్వస్వం. సకల శాస్త్రాలకు తల్లిలాంటిది. వీటిలో ముఖ్యంగా నృశాస్త్రం (Anthropology) జానపద విజ్ఞానానికి అత్యంత సన్నిహిత సంబంధం కలదిగా కన్పిస్తుంది. జానపదుల వాఙ్మయంలో జానపదులయొక్క విజ్ఞానమంతా చేరుతుంది. దీనిలో జానపద కథావాఙ్మయం, మూఢ విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు, పొడుపు కథలు, సామెతలు వినోదాలు వేడుకలు మొదలైనటువంటి చాల విషయాలు చేరుతూ ఉంటాయి.

మానవుని ప్రాచీన సంస్కృతికి ప్రతిబింబం జానపదవిజ్ఞానం. ఇలాంటి జానపద విజ్ఞానాన్ని రిచర్డ్.ఎమ్.డార్సన్(Richard M. Dorson) అయిదు విభాగాలుగా విభజించారు. అవి

1. మౌఖిక జానపద సాహిత్యము (Oral Folk Literature)
2. సాంఘిక జానపద ఆచారాలు (Social Folk customs)
3. వస్తు సంస్కృతి (Material culture)

---

1. గంగాధరం, నేదునూరి ; జానపదగేయ వాఙ్మయ వ్యాసావళి. పుట-5

4. జానపద కళలు (Folk Arts)

5. జానపదుల భాష (Folk Language)

జానపద సాహిత్యమంతా మౌఖిక ప్రచారం ద్వారానే ఎకువ ప్రాచుర్యాన్ని పొందింది. జానపదకవిత్వం దేశికవిత్వానికి చెందింది అయినప్పటికీ కూడా శిష్ట దేశి కవిత్వాలు రెండూ జానపద సాహిత్యపు విభిన్న రూపాలే.

## జానపద గేయలక్షణం - ఉత్పత్తి :

జానపదగేయ లక్షణములను గురించి తెలుసుకునే ముందు దాని పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే పద్యంకంటే ముందుగా పదము (పాట - గేయము - గీతము) పుట్టిందని చాలమంది పండితుల అభిప్రాయం. వారి అభిప్రాయం ప్రకారం సంతోషం కలిగినపుడు మానవుడు చిందులువేస్తూ కూనిరాగాలాపనతో సామాన్యపదకవిత్వం ప్రారంభిస్తాడు. కాని సంసృత పదములతో ఉన్న పద్యాలను మొదలు- పెట్టలేడు కదా. అందుచేతనే సాహిత్యవేత్తలు పద్యంకన్నా పదమే ముందు పుట్టిందని ఏకీభవించారు. అదే విధంగా 'మన భాషలోనూ ప్రథమంగా పదసాహిత్యం జన్మించి ఉంటుంది'[2]. నాగరికత ప్రారంభంలో నాట్యం పుట్టింది మనుషులు పగలంతా కష్టపడి రాత్రి ఒకచోట ఉల్లాసంగా

---

2. రామరాజు, బిరుదురాజు ; తెలుగు జానపదగేయసాహిత్యం, పుట-17.

కాలం గడిపేటపుడు నాట్యం ప్రారంభమవుతుంది. క్రమక్రమంగా కూనిరాగం బయటబడేరుతుంది. ఆ తర్వాత మనుష్యుల్లో మాట బయటికి అనేటప్పుడు లయ ఏర్పడుతుంది. ఆ శబ్దజాలము పాట అవుతుంది. మనుషులు పనిచేసేటప్పుడు కష్టం కనబడకుండా ఉండటంకోసం అప్రయత్న పూర్వకంగా కూనిరాగాలు తీయడం ప్రారంభిస్తుంటారు. అటువంటి అనాగరిక జనహృదయంనుండి వెలువడినదే జానపదగీతం అవుతుంది. ఈ విషయమ్మై పాశ్చాత్య విమర్శకుల ఏమన్నారో గమనిద్దాం.

"Opposed to that memorial and prophetic dreamer on the peak there is seen, in the primitive stages of poetry and in certain survivals, a throng of people without skill to read or write, without ability to project themselves in to the future or to compare themselves with the past or even to range their experience with the experience of other communities, gathered in vested mood and, by loud song perfect rhythem and energitic dance expressing their feelings over an event of quite local origin, present appeal and common interest."[3]

3. The popular Ballad : F.B. Gummere.

జానపదగేయ ఉత్పత్తి విషయమై పాశ్చాత్య పండితులలో చాలా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొందరు ఏకకర్తృత్వమని మరికొందరు పండితులు సామూహిక కర్తృత్వమని బలపరచి సిద్ధాంతీకరించిరి. "Thus grimmis famous Apophthem a folk song Composes itself is not after all a piece of misty emotionalism but represents the hard commonsense facts of the Case"[4] అని పండితులు తీర్మానించారు. దీని సారాంశమేమంటే ఆదిమ మానవుడు సుఖమో దుఃఖమో అనుభవించునపుడు అతని ఉద్విగ్న హృదయం నుండి లయాన్వితమైన గేయమో, గేయపాదమో వెలువడుతుంది. అదే ఇతరుల నోటపడి తిరిగి పెరిగి స్వయంభువుగా ఉండునని అనుకోవచ్చును.

## జానపదగేయ లక్షణములు :

1. జానపదగేయమునకు ఒక ప్రత్యేకమైన కవి ఉండడు :
2. జానపదగేయమునకు పరిణత స్వరూపం లేదా నియమిత స్వరూపం లేకపోవుట.
3. జానపదగేయ రచనాకాలం చెప్పడం కష్టం

---

4. The Encyclopaedia Britannica ; Ralf Vaughan Williams.

4. జానపదగేయాలు సహజశైలిని కలిగి ఉంటాయి.

5. జానపదగేయాలు పాడుకొనుటకు వీలుగా ఉంటాయి.

6. జానపద సాహిత్యం మౌఖిక ప్రచారాన్నే ఉంటుంది.

7. జానపద గేయాలు ఆశురచనలు

8. జానపద గేయాలు పునరావృతమవుతుంటాయి.

9. జానపదగేయాలు జనసామాన్య పరిచిత వస్తుకమగుట.

భావకవిత్వం వలే పల్లెపాటలందు కూడా రసాత్మకమైన గుణం ఉంటుంది. రసప్రతీతి యందు ఈ రెండు కవిత్వాలు ఒకదానికొకటి పోటీపడుతుంటాయి. జానపదగేయాలను రెండు రకాలుగా విభజించవచ్చును. అందులో మొదటివి సామాన్యగేయాలు కాగా రెండవ గేయాలు విశేషగేయాలు. సామాన్యగేయాలలో సాధారణంగా ప్రణయం ఇతివృత్తం కలిగి ఉంటుంది. ఈ పాటలు ప్రణయ సందేశాన్ని అందిస్తాయి. విశేషగేయాలు వ్యక్తినిబట్టి సమయానుకూలంగా వివాహసమయాల్లో ఉత్సవసమయాల్లో పాడుతుంటారు. ఇటువంటి జానపదగేయాలు భారతదేశంలో ఏప్రాంతంలో చూసినా కనిపిస్తుంటాయి. పశ్చిమబెంగాల్‌లోని కూచ్‌బహార్' ప్రకృతి సౌందర్య నిలయం. డార్జిలింగ్, జయంతి పర్వతశ్రేణుల మధ్య సౌందర్య సీమగా కూచ్‌బహార్ ఊయలలూగుతుంటుంది. అక్కడి

ప్రజలు ప్రకృతిలో రాగాలతీస్తూ అనురాగాన్ని పెంపొందించుకుంటారు. కుషాను, విషహరి అనే జానపదగేయాలు చాల ప్రసిద్ధిపొందాయి. ఈ కుషాను గీతాలు రామాయణానికి సంబంధించిన గీతాలు. విషహరిగీతాలు పురాణ గీతాలుగా వర్ణిస్తారు. 'అవధ్' ప్రాంతంలో ఋతువులను అనుసరించి అనేక గేయాలుంటాయి. చౌమాసా, బారామాసా, దివాలీ, హోలి, ఫాగ్, ధమార్, ఫూజా, బటగవని, లోడి మొదలైన జానపదగేయాలు వినడానికి వినసొంపుగా ఉంటాయి. సోహిల్ గీతాన్ని పిల్లలు పుట్టినప్పుడు పాడుతారు.

ఉత్కళ ప్రాంతం జానపదగేయాలకు పేరుగాంచింది. హిమబోలి అనే గేయాన్ని యుక్తవయస్సులో ఉన్న బాలికలు పాడుతుంటే శరీరం పులకరిస్తుందంటుంటారు. పర్వత కన్యలు ప్రణయ గీతాలను, రసకేలి గీతాలను, మాలి, సంపర, డుమాల, గౌడజాతి స్త్రీలు పాడుతుంటే స్వర్గీయ అనుభూతి కలుగుతుందని అంటారు. చోటానాగపూర్‌లోని 'ఉరా' ంయువతులు జానపదగీతాలు పాడుతుంటుంటే చనిపోయినవారిని మేల్కొలిపే శక్తి వారిలో ఉందా అన్నట్లు అనిపిస్తుందట. పంజాబు ప్రాంతంలోని గిద్దానృత్యం చూడముచ్చటగా, మనోహరంగా ఉంటుంది. ఈవిధంగా భారతదేశంలో జానపదసాహిత్యం ఒక ప్రత్యేకస్థానాన్ని అన్ని ప్రాంతాల్లోనూ సంపాదించుకుంది.

# ఆంధ్ర జానపదములు

# ఆంధ్రజానపదులు :

ఆంధ్రదేశం జానపదగేయాలకు ప్రసిద్ధి చెందింది. ఆంధ్రజానపదులు ఒక ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు కలవారు. వారికి విశిష్టమైన జానపద విజ్ఞానం ఉంది. ఆంధ్ర, తెలుగు అనే రెండు పదాలు ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. ఈ రెండింటిలో ఆంధ్రశబ్దం జాతిపరంగా భాషాపరంగా, దేశపరంగా అనేక దశాబ్దాల నుంచి వాడుకలో ఉంది. ఆంధ్రులు అత్యధిక సంఖ్యలో నివసిస్తూ ప్రాచీనకాలం నుంచి ఆంధ్రభూమిగా పేరు పొందిన ప్రదేశం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌గా అవతరించింది. ఆంధ్రులు గంగానది తీరంలో ఉండేవారని కొన్ని గ్రంథాలు చెబుతున్నాయి. ఐతరేయ బ్రాహ్మణకాలానికి వింధ్య ప్రాంతంలో ఉండిన ఆంధ్రుల తర్వాత నేటి ఆంధ్రదేశాన్ని తమ నివాసంగా చేసుకున్నారు. ఆంధ్ర జానపదుల ప్రధానవృత్తి వ్యవసాయం. ఆంధ్రజానపదులలో అనేక కులాలు, జాతులు ఉన్నాయి. జానపద విజ్ఞానానికి, వివిధ కుల మత వర్గాల వారికి ఒకొక్కసారి ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆదిమ జాతులను గురించి ముందు చెప్పుకోవాలి. బోయలు గురించి మన ప్రాచీనకావ్యాలలో చెప్పబడింది. పల్నాటి వీరచరిత్రలో బాలచంద్రునితో దెబ్బతిని పారిపోయిన వారిలో బోయవారు ఉన్నారని ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి.

జానపద వృత్తి గాయకుల్లో రెండురకాలవారున్నారు. పూర్వ కాలంలో రాజులు తమ ఆస్థానంలో వంశకీర్తనం కోసం, శౌర్యగానంకోసం కొంతమంది గాయకుల్ని పోషించేవారు. వీరి తర్వాత బ్రాహ్మణులలో విప్రవినోదులు, క్షత్రియులకు భట్రాజులు, వైశ్యులకు వీరముష్టులు, ఇతరులకు పిచ్చికుంట్లు ఆశ్రితులయ్యారు. వీరేగాక తరతరాల నుంచి జానపద కవిత్వగానంతో పొట్టపోషించుకుంటూ జానపదసాహిత్యాన్ని భద్రంగా రక్షిస్తూ వస్తున్న గాయక భిక్షుకులు ఎందరో ఉన్నారు. తరాలనాటి సంస్కృతిని ప్రతిబింబించే సాహిత్యాన్ని పరిరక్షించే మహనీయులుగా జానపద వృత్తిగాయకుల్ని పేర్కొనవచ్చు.

జానపద వృత్తిగాయకులు చాల వరకు దేశదిమ్మరులే. ఈ గాయకులు దేశసంచారం చేస్తూ పొట్టపోసుకోవడమే ప్రధాన వృత్తిగా భావిస్తారు. జానపద వృత్తి గాయకులలో ఎన్నో కులాలవారున్నారు. కొందరికి కులనామధేయమే గాయకవృత్తిని సూచించేదిగా ఉంటుంది. పిచ్చుకగుంట్లు, శారదకాండ్రు, వీరముష్టులు, జంగములు, దాసరులు, భాగవతులు, పూసలబలిజలు, జీరన్నలవారు, సుద్దులగొల్లలవారు, గంగిరెద్దులవారు, బుడబుక్కలవారు, చిందుమాదుగులు, జోగులవారు, జక్కులవారు, బవనీలు, పాటదారులు, కొమ్మువారు, మాష్టీలు, దక్కలివారు, బొమ్మలాటవారు మొదలైన భిక్షులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న జానపదగాయకులు.

తెలుగు జానపద గాయకులలో జంగాలవారిని తెలంగాణాలో బుడిగె జంగాలు అంటారు. బుడిగె అన్నది వీరు వాయించే వాద్యం పేరు. తెలుగులో వీరగాథలు సగం పాడేది ఈ వీరజంగములే. బొబ్బిలి వరుసలో ఉండే కథలతో పాటు పద్యాలను కీర్తనలను చేర్చి యక్షగాన ధోరణిలో జంగం కథలను రూపొందించేవారు జంగములు. శారదకాండ్రు తెలంగాణాలో వ్యాపించి ఉన్నా వీరు కథచెప్పే తీరు కూడ దాదాపు జంగాలవారి కథలనే పోలి ఉంటాయి. జంగాలకు 'జంగం రగడ' అనే ప్రత్యేకమైన వరుస ఉన్నట్లే శారదకాండ్రు కూడ శారద వరుస ఉంది. శారదకాండ్రు మున్నూరు, ముతరాశి మొదలైన తెలగ కులాలనుంచి ఉద్భవించారని ఆచార్య బిరుదురాజు రామరాజుగారు తెలుగు జానపద గేయ సాహిత్యంలో చెప్పారు. భిక్షుక గాయకుల్లో వీరే అధికసంఖ్యలో ఉంటారు. సర్వాయి పాపడు, సదాశివరెడ్డి మొదలైన కథలను వీరు చెబుతుంటారు. 'ఒగ్గు' అనే వాద్యాన్ని వాయించే వాళ్ళను 'ఒగ్గోళ్ళు' అంటారు. వీరికే బీరన్నలవారంటారు. వీరి ఆరాధ్యదైవం బీరన్న. శివుని ఢమరుకమైన ఒగ్గు వీరి ప్రత్యేక వాయిద్యం. తెలుగుదేశంలో ఉండే జానపద గాయకుల్లో బవనీలు కూడ ఉన్నారు. వీరినే బైండ్లవారని, పంబాలవారని కూడ అంటారు. క్రీడాభిరామంలో బవనీల పాత్ర ఉంది. జమిడిక వేదా

బవనిక అనే వాద్యం వీరికి ప్రధానమైంది. దీన్నే పంబ అని అంటారు.

వివాహసమయాల్లో పాడుకునే అప్పగింతల పాటలు, పెండ్లి పిలుపు పాటలు, నలుగు పాటలు ఆంధ్రసంస్కృతిని చాటుతున్నాయి. బుర్రకథలు కూడ తెలుగు జానపదులకు ఒక ప్రత్యేక బాటేని చేకూర్చి పెట్టాయి. భారతదేశాన్ని రాజకీయంగా పాశ్చాత్యులు పరిపాలించినా వారు మనదేశానికి సేవ చేసారనుటలో సందేహం లేదు. వీరిలో C.P. బ్రౌన్ తెలుగు సాహిత్యానికి చేసిన సేవ చిరస్మరణీయమైనది. ఆయన శిష్ట సాహిత్యంతోపాటు జానపద గేయాలపై కూడ కృషి చేసాడు. మరొక పాశ్చాత్యుడు, J.A. బోవ్లే (Bovle) M.C.S గారుకూడ జానపద గేయాలపై కృషి చేసారు. జానపద గేయాలపై Bovle తెలుగు బాలెడ్ పొయిట్రీ [Telugu Ballad poetry] అను పేరుతో ఒక వ్యాసం ప్రచురించారు. తెలుగులో జానపద సాహిత్యంపై విశేష కృషి జరిపి ఒక గ్రంథాన్ని అందించినవారు శ్రీ బిరుదురాజు రామరాజు. శ్రీ నందిరాజు చలపతిరావు కూడ స్త్రీల పాటలను సంపుటాలుగా అచ్చువేసారు. వీరి తర్వాత మంగు వేంకట రంగనాథరావు గారు స్త్రీల పాటలను అచ్చువేయించారు. జానపదగేయముల యొక్క వైశిష్ట్యం గమనించి వాటిని వెలుగులోకి

తెచ్చిన పండితులలో కీ.శే పంచాంగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, చిలకూరి నారాయణరావుగారు, తల్లావజ్ఝల శివశంకరశాస్త్రిగారు లేఅడిదము రామారావు ప్రభృతులు అప్పట్లో జానపదసాహిత్యాం గురించి వివిధ పత్రికలలో వ్యాసాల రాసారు. జానపదగేయములను ఎకువగా సేకరించినవారు కీ.శే శ్రీ నేదునూరి గంగాధరం, టేకుమళ్ళ కామేశ్వరరావు, శ్రీశ్రీపాద గోపాలకృష్ణమూర్తి ఎన్నో వ్యాసాలను రాస్తుండేవారు. కీ.శే శ్రీ తూమాటి దోణప్ప రాయలసీమ పాటలను సేకరించి ప్రసిద్ధిగాంచిరి. శ్రీ వారి ఆదిశేషువు గారి "జానపదగేయ వాఙ్మయ పరిచయము" తెలుగు భాషా సమితివారి బహుమతిని అందుకుంది. ఆచార్య తంగిరాల వేంకటసుబ్బారావుగారు తెలుగు జానపద సాహిత్యాం వీరగాథల గురించి పరిశోధనచేసి సిద్ధాంత గ్రంథమును సమర్పించారు. వీరి గ్రంథం వీరగాథలయొక్క వైశిష్ట్యాన్ని అందిస్తున్న అమూల్యమైన గ్రంథం. శ్రీ S.V. జోగారావు, యక్షగాన వాఙ్మయచరిత్ర గురించి పరిశోధన చేయగా, శ్రీ G.S. మోహన్ అనంతపురం జిల్లా స్త్రీల పాటలను గురించి పరిశోధన సాగించి సిద్ధాంతగ్రంథాన్ని సమర్పించారు. శ్రీ R.V.S. సుందరంగారు 'తెలుగు-కన్నడ జానపదగేయములు' గురించి పరిశోధనచేసి సిద్ధాంత

గ్రంథాన్ని పొందడమేగాక 'ఆంధ్రుల జానపద విజ్ఞానం' అనే గ్రంథానికి డి.లిట్ పట్టా పొందారు. నాయని కృష్ణకుమారి గారు జానపదకథాగేయముల గురించి పరిశోధన చేయగా, శ్రీ యెల్లెందల రఘుమారెడ్డి 'తెలుగు పల్లె పదాలలో ప్రజాజీవనం' గురించి పరిశోధనచేసి పట్టా పొందారు. ఈయన పల్లెటూరివారి జీవితమును సామాజిక దృక్పథంతో పరిశీలించి ఎన్నో మౌళిక విషయాలను తెలియపర్చారు. శ్రీ గోపు లింగారెడ్డిగారు గ్రామిక గేయాలమీద విశేషకృషి సల్పిరి.

శ్రీమతులు నాయని కోటేశ్వరి ముద్రిత జానపదగేయము-లందలి నిఘంటువులకు ఎక్కని పదముల గురించి కృషి చేయగా, డా॥ వి. శరత్జ్యోత్స్నారాణి జానపదసాహిత్యంపై 'ఎల్లోరా రచనలు - సమగ్రపరిశీలన' పై పరిశోధనచేసి పట్టా పొందారు. ఆవిధంగానే ప్రేమలతగారు పౌరాణిక గాథలు, వసుంధరగారు మతము ఆచారాలు, కె.సరస్వతిగారు పిల్లల పాటల గురించి పరిశోధనగావించి ప్రసిద్ధికెక్కారు. శ్రీ కసిరెడ్డి. వెంకటరెడ్డి పొడుపు కథలు గురించి, శ్రీ పిరాట్ల శివరామకృష్ణమూర్తి గిరిజనుల పాటల గురించి కృషిచేయగా, తెలుగు అకాడమి వారు త్రివేణి అను జానపద గేయాల సంకలనాన్ని ప్రచురించారు. వీరి బాటలోనే నేడు జానపదసాహిత్యంపై శ్రీ G.S. మోహన్, శ్రీ ఆపదరావు, శ్రీ తంగిరాల

వేంకట సుబ్బారావు, శ్రీ వేట శ్రీనివాసులు రెడ్డి, ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి ప్రభృతులు జానపద సాహిత్యానికి సంఘంలో ఉన్నటువంటి స్థానాన్ని వివరించటంతో పాటు జానపదసాహిత్యానికి ఒక విశిష్టతను చేకూర్చడమే కాకుండా ఎవరి పంథాలో వారు కృషి సాగించి ఆంధ్రసాహితీ ప్రపంచంలో జనపదానికి ఒక సార్థక్యతను తీసుకువచ్చారనుటలో సందేహంలేదు. అందుకే జాతి పునరుజ్జీవనానికి జానపదసాహిత్యం మాతృకగా నిలుస్తుంది.

ఈ విధంగా పల్లె ప్రజలు నిత్యజీవితంలో కష్టాలను మరచి ఉల్లాసం పొందడానికి జానపదగేయాలు పల్లె ప్రజలకు ప్రాణాధారంగా ఉంటాయి. జానపదగేయాలను సేకరించడం ప్రస్తుత తరుణంలో చాల కష్టతరమైనప్పటికి వాటిని సేకరించి మన సంస్కృతిని రక్షించుకోవడం మన కర్తవ్యం.

# మూడవ అధ్యాయము

## తూర్పుగోదావరి జిల్లా కుటుంబ జీవనం

సామాజిక వ్యవస్థలో కుటుంబ వ్యవస్థ కీలకమైన స్థానాన్ని వహిస్తుంది. ప్రతి వ్యక్తిని ఉత్తములుగా తీర్చిదిద్దడంలో కుటుంబం పాత్ర ఎంతో ఉంది. కుటుంబంలోని తల్లిదండ్రులు ఇతర పెద్దలు పిల్లల్ని సక్రమ మార్గంలో నడిపించి చక్కదిద్దడానికి అవకాశం ఉంది. కుటుంబ వ్యవస్థలోనే మనిషి తీర్చిదిద్దబడుతాడని డా|| యెల్దండ రఘుమారెడ్డి గారి అభిప్రాయం. "రక్త సంబంధం, శారీరక సంబంధం, నిరంతర సంబంధములు కుటుంబ జీవన లక్షణము. వ్యక్తి మొదట కుటుంబమునకే చెంది ఉండును. అది అతని వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుటయందనడంలో సందేహం లేదు. వ్యక్తులను సామాజీకరించుటలోనూ కుటుంబం ప్రముఖ పాత్ర వహిస్తుంది."[1]

కుటుంబంలోని తల్లిదండ్రులు, ఇతరుల నడవడి, కార్య నిర్వహణా దక్షత మొదలైన అంశాలన్నీ పిల్లలపై ప్రభావాన్ని చూపుతాయి. పెద్దలను అనుకరిస్తూ పిల్లలు నడుచుకుంటారని మనోవైజ్ఞానిక శాస్త్రవేత్తలు కూడా అంటారు. వ్యక్తికి కుటుంబమే ప్రథమ పాఠశాల. తల్లిదండ్రులే ప్రథమ గురువులు. వ్యక్తి తనను తాను చక్కదిద్దుకోవటానికే గాక తాను

1. రఘుమారెడ్డి, యెల్దండ; పల్లెపదాలలో ప్రజాజీవనం, పుట. 43

ప్రవేశించే ఇతర సామాజిక రంగాల్లో కూడా ప్రభావితం చేయడానికి కుటుంబ వ్యవస్థ ఉపయోగపడుతుంది. వ్యక్తుల ఉద్దేశాలను, అలవాట్లను, సాంఘిక రీతిలో వికసింప చేయడంలో కుటుంబం చాలా ప్రాముఖ్యత వహిస్తుంది. అంతేగాక కుటుంబం ప్రోత్సహించి, నిర్మించే సాంఘిక పునాదిని అనుసరించి ఆ పుట్టిన బిడ్డ యొక్క వికాసం ఉంటుంది. ఆధునిక కుటుంబ వ్యవస్థను పరిశీలిస్తే కుటుంబం అనగా భార్యాభర్తలు మరియు వాళ్ళ పిల్లలతో కూడినదని తెలుస్తున్నది. వివిధ నిఘంటువులు కూడా కుటుంబం అనే పదానికి భార్యాభర్తలు పిల్లలతో కూడినదనే అర్థాన్ని సూచిస్తున్నాయి. 'Family' అనే ఆంగ్ల పదానికి సమానార్థకము 'కుటుంబం' అనే పదాన్ని తెలుగులో చెప్పుకుంటున్నాం.

ప్రాచీనకాలంలో సమిష్టి కుటుంబాలు లేదా ఉమ్మడి కుటుంబాలు బహుళప్రచారంలో ఉండేవి. గ్రామీణ ప్రాంతాల్లో నేను క్షేత్ర పర్యటనలో అక్కడక్కడా చూడటం జరిగింది. కుటుంబ నిర్మాణానికి వివాహం, వంశానుక్రమం, నివాసం, అధికారం, వారసత్వ సంక్రమణం మొదలైనవి కుటుంబం ఏర్పడేందుకు దోహదం చేస్తాయి. "కుటుంబ-మనేది భార్యాభర్తల కలయిక వల్ల ఏర్పడుతుందని, సంతానోత్పత్తి

సంతాన పోషణం, ప్రేమ, సహజమైన కామవాంఛల సంతృప్తి, ఆర్థిక సహకారం, పరస్పర సహాయం మొదలైనవన్నీ కుటుంబవ్యవస్థను ప్రధాన కారణాలు'[2] కుటుంబం అనేది కేవలం భార్యాభర్తల సంతృప్తికే ఏర్పడలేదు. సామాజికపరమైన బాంధవ్యాలన్నీ కుటుంబవ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. వ్యక్తి సాంఘికంగా, మానసికంగా తీర్చిదిద్దబడటానికి కూడా కుటుంబమే ఆధారం.

ఒక వ్యక్తి అతని భార్య వారి సొంత బిడ్డలు లేదా దత్తత చేసుకున్న బిడ్డలు కలసి ఒక నివాసస్థలంలో సమూహంగా ఉండటాన్ని కుటుంబం అంటారు. గృహమునకు యజమాని పురుషుడే అయినప్పటికి గృహజీవనం నందు మాత్రం స్త్రీలదే పైచేయి. కుటుంబ గౌరవమును దానివలన వంశప్రతిష్ఠను నిలుపుటమును భార్యయే ప్రధానపాత్ర పోషిస్తుంది జానపదగేయాల్ని ఆధారంగా చేసుకుని కుటుంబ జీవనంలోని భక్తిపాటలు, ఆటపాటలు, బావా మరదళ్ళు, వాళ్ళ ముద్దు సొగసు శృంగార సంభాషణలు సంబంధాల్ని పరిశీలించటమే ఈ అధ్యాయం యొక్క ముఖ్య ఉద్దేశం.

2. స్త్రీల గేయాలలో సంప్రదాయములు: పుట-67 వసుంధరా రెడ్డి, చింతలపల్లి.

# పరమాత్మ గీతలు

ఈశ్వరాజ్ఞ లేనిదే చీమయినా కుట్టదనే బలమైన నమ్మకం జానపదులకుంది. అందుకే వారు దేవుళ్ళను స్తుతిస్తారు. పూజిస్తారు. తెలిసీ తెలియని వేదాంతమైనా సరే మాట్లాడుతారు. పరమార్థ ప్రాప్తికి భక్తి, కర్మ, జ్ఞాన మార్గాలున్నాయని జానపదులు పుస్తకాల ద్వారా నేర్చుకోలేదు గాని మానవాతీత శక్తులను మంచిగా చేసుకోవడానికి ప్రార్థించడం, కర్మ కాండలను జరపడం, తత్త్వ చింతన చేయడం ప్రాచీన కాలంలోనే ఉంది. అప్పటి నుండి నేటికీ జానపదులు ఆ ఆచార సంప్రదాయాలనే పాటిస్తూ ఉంటారు. పరమార్థమంటే భక్తి, కర్మ, జ్ఞాన మార్గాలని అందరూ విశ్వసిస్తారు. వీరిలో ఒక్కొక్క మతం వారు ఒక్కొక్క దానికి ప్రాధాన్యమిస్తారు. కాని జానపదులకు ఈ మూడు కావాలి. భక్తి కలిగి ఉండడానికి అందరికి అధికారం ఉంది కాబట్టి వీరు దేవుళ్ళందరిని నమ్ముతారు. ఈశ్వరుడు, రాముడు, కృష్ణుడపై వీరు భక్తి భావాలు కలిగి పాటలు పాడుకోవడమే వీరి ప్రధాన దృష్టి. దేవతల దృష్టిలో దేవతలకు కూడా ప్రాధాన్యాలను ఇస్తారు.

శ్రీకృష్ణునిది భారతంలో ప్రధానంగా ఆకర్షణీయమైన పాత్ర. పురాణపురుషుల్లో ఇంతటి సాహిత్యప్రాశస్త్యం గల వారు ఎవరూ లేరు. కృష్ణుని లీలలు, భోగాలు, శృంగారం, ఆటపాటలు మొదలైనవన్నీ జానపదులకు వెన్నతో పెట్టిన విద్య. జానపద గీతాల్లో శ్రీకృష్ణుని జననం దగ్గర నుంచే ప్రత్యేక ముద్ర కన్పిస్తుంది. శ్రీకృష్ణుని జననం పాట పాడుకోని తెలుగు తల్లులుండరన్నది అతిశయోక్తి కాదు.

"కస్తూరి రంగ రంగా నాయన్న కావేటి రంగ రంగా
శ్రీ రంగ రంగా నిను జూచి
కంసుని సంహరింపా సద్గురుడు అవతారమెత్తేనప్పుడు
దేవకీ గర్భంబునా విష్ణువు కృష్ణుడై జనించెను
పుట్టుతలోనే ఆ పసికందు
నన్నేల ఎత్తుకొనవే నా తల్లి దేవకీనందనంబు"[1]

అంటూ తల్లులు తమ పిల్లల్ని ఏడుస్తున్నవారిని ఊరుకోబెట్టటానికి పాడతారు. కృష్ణుని ఉద్దేశించి పాడే పాటను మరొక దాన్ని గమనిద్దాం.

---

1. పాడినవారు : ధనలక్ష్మి, నిమ్మగడ్డల; పానపల్లి ; వయస్సు 60 సం॥, కొత్తపేట మండలం

రంగా నీకిదే మంగళం

కస్తూరి రంగా నీకిదే మంగళం

జగదాప్త రంగా కదుష్ట విభంగ

నవమోహనాంగ వయ్యారి
రంగా నీకిదే మంగళం
హరి ముఖ విహారి
ఉభయ కావేరి తీర విహార
రంగా నీకిదే మంగళం" [2]

అంటూ భక్తి పారవశ్యంలో కృష్ణుని పూజిస్తూ పాడిన పాట ఇది. అదే విధంగా కృష్ణునిపై పాడిన హారతి పాటను ఒకదానిని పరిశీలిద్దాం.

ముత్యాల కృష్ణా ముత్యాల హారతిదే
మా మురిపాల కృష్ణా హారతిగైకొనుమా
కొంటె కృష్ణా వెన్నలు తెచ్చాము
మా చిలిపి కృష్ణా తిరి వెన్నలు ఆరగించవయ్యా [3]

---

2. పాడినవారు: వెంకాయమ్మ, నాగం, హరిజనపురం, ముక్తేశ్వరం, వయస్సు 38 సం.., అయినవిల్లి మండలం.

3. పాడినవారు: సూర్యకాంతం, కొమరగిరి; వయస్సు 50 సం.., మురమళ్ళ గ్రామం, ఐ.పోలవరం మండలం.

అంటూ కృష్ణుడికి హారతులిస్తూ ముత్తైదువులంతా కృష్ణున్ని కొలుస్తారు. అదే విధంగా మరో హారతి పాటను గమనిద్దాం.

'చాలపి కృష్ణునికి కర్పూర హారతి నివ్వరే
చిన్ని కృష్ణునికి నైవేద్యాలు అందించరే
గోపాల కృష్ణునికి గోపికల నివ్వరే ' 4

అంటూ స్త్రీలంతా భక్తి పారవశ్యంతో పాడుతుంటారు. అదే విధంగా శ్రీ కృష్ణునికి సంబంధించి ఒక పాటను గమనిద్దాం

పదునాల్గు లోకముల పగయులనందరిని
పావన మెంచగను , కరుగాలో వేపగ
హరిహర బ్రహ్మలు కైలాస వైకుంఠ
పరబ్రహ్మలోక పదవ్వతే తీయనిగలు సఖి కృష్ణ ,5

అంటూ కృష్ణుని సేవిస్తూ , పరబ్రహ్మ లోక కైలాస మోక్షానికి వెళ్ళేందుకు వేడుకుంటూ పాడిన పాట ఇది. ఈ విధంగానే దేవకి ఉన్నది జైలులో కాబట్టి కృష్ణుని ఏ విధంగానైనా సరే బయటకు పంపించాలనే ఉద్దేశంతో ఉంటుంది. ఈ సందర్భంలో పాడే పాటను పరిశీలిద్దాం.

---

4. పాడినవారు: సూర్యకాంతం , పెద్దపల్లి ; కొమరగిరి పట్నం , పిఠాపురం మండలం వయస్సు:50సం
5. పాడినవారు : సత్యనారాయణమ్మ , గొల్లపల్లి : వయస్సు:30సం॥ , గుడిగిరి పేట , రాజానగరం మండలం .

"దేవకీ నందనం భజామ్యహం
దేవాశిష నందనం భజామ్యహం
శ్రీ వనజ గర్భాండ జననం భజామ్యహం
బాల శశి పాలం భజామ్యహం" 6

అంటూ స్తుతిస్తూ పాడతారు.

రాముని గురించి జానపదములలో చాలా రకాలుగా పాటలు పాడతారు. ఏ పాట పాడినా సీతారాముల కలయికల్లోనే పాడే పాటలు ఎక్కువగా ఉంటాయి. వాటిలో ముందుగా భక్తి పాటలను గమనిద్దాం.

"ఇకనైనా చూపవేమిరా రామయ తండ్రి
లంకా కారుణ్య మకరంద మొలుకు నీ
కన్నులతో చూచి మా సీతను రక్షించవయ్యా
ధైర్య సాహస వీరా ఓ రామయ తండ్రి" 7

అంటూ లంకలో ఉన్న సీతను రావణుని బంధీనుండి విడిపించు రామా అంటూ ప్రార్థిస్తున్న పాట ఇది. అదే విధంగా మరో పాటను గమనిద్దాం.

---

6. పాడినవారు : లక్ష్మన్న, నర్సుల : వయస్సు 52 సం॥, ఉప్పుమడ్డి గ్రామం, కొడవలూరు మం॥
7. పాడినవారు: తిరుమలాంబ, ఓలేటి; వయస్సు 64 సం॥, ఇంజేడు, తోళ్ళకేవు మం॥.

"బంగారు రాజులార రండయ్యో పోదాము

అయోధ్యనగరములో అలనాడె శ్రీరాముడంట

కైక వరముల చేత కారడవులకెళ్ళ వచ్చాడంట

సీతమ్మ పడవ శ్రీరాము చుక్కాని

తాడుబారు తోసి పడవాని లాగించి

రండయ్యో పోదాము బంగారు రాజులార రండయ్యో పోదాం

జనకుండు కూతురంట జానకమ్మ ఇల్లాలంట

భర్తతో యెంట అడవులకే యెళ్ళేనంట

రండయ్యో పోదాము బంగారు రాజులారా రండయ్యో పోదాం"8

అంటూ రాముని మీద భక్తితో పడవనడిపేవారు పాడినపాట. ఆ విధంగానే రాముని వనవాసం మీద పాడిన ఒక పాటను చూద్దాం

"రామా రామా శ్రీరామ రాఘవా రామయ్యా రఘురామ నాయనా

ఏమిరీతి ఉన్నావమ్మా ఆవనములోని నాయనా

తూరుపు దేశాన్నున్నా పంపా విజయనగరం నాయనా

ఆ విజయనగరమున రామ రాఘవుడు ఏలుచున్నాడు నాయనా

---

8. పాడినవారు : నాగభూషణరావు, సచ్చేట ; వయస్సు 48 సం॥, పెద్దాడ గ్రామం, పెదపూడి మండ

కళింగ మా రాజు నాయనా కళింగ మారాజు కుమారుడంగే నాయనా

అనంత మా రాజు మానాయనా ఉండసంపగా కొలుముందున

నాయనా ఏమి జరిగెనది నాయనా

ఒక్కనాడు కొలుముందున అనంతమారాజు నాయనా

చేతి కూడు అన్నం తిన్నాడనంత మారాజు నాయనా

పాలు పరమాన్నాలతో భోంచేసినాడా నాయనా" 1

అంటూ శ్రీరాముని గురించి చింతిస్తూ పాడిన పాట ఇది. ఆ విధంగానే ఒక దేవతను ఉద్దేశించి పాడే పాటను మనం గమనిద్దాం.

"ఎంత చక్కని తల్లివమ్మా అమ్మా దుర్గమ్మ

నీ వెంత కరుణమంతవమ్మా అమ్మా దుర్గమ్మ

కొండమీద వెలసి ఉన్నావమ్మా దుర్గమ్మ

నీ మొక్కు తీర్చేందుకొస్తానమో అమ్మా దుర్గమ్మ

మము నీ బిడ్డని కనులతో చూస్తుండమ్మా అమ్మా దుర్గమ్మా

మా కష్ట కాలము తీరునమ్మా అమ్మా దుర్గమ్మ

ఏయే పూజలు చెయ్యాలమ్మో అమ్మో దుర్గమ్మ

---

1. పాడినవారు : సుబ్బులక్ష్మమ్మ. నాట ; వయస్సు : 36 సం॥, బలుసుతిప్ప గ్రామం.

నీకేమి పూజలు కావాలమ్మా అమ్మా దుర్గమ్మ" 10

అంటూ దుర్గాదేవిని గురించి జానపదులు పాడిన పాట ఇది. విజయవాడ లోని కొండపైనున్న కనకదుర్గమ్మ గుడికి వెళ్ళడం కోస్తా జిల్లాలో జానపదులతో పాటు అందరూ దుర్గమ్మ దర్శనార్థం వెళుతుంటారు. ఈశ్వరునకు పార్వతికి సంబంధించి భక్తులు పాడుకునే పాటను గమనిద్దాం

"ఓకన్యక చూడగండ గౌరమ్మా
ఇత్తానమ్మా నీకు గౌరమ్మా
మమ్ములనూ కరుణించవమ్మా గౌరమ్మా
నీ చల్లని చూపులతో చూడమ్మా గౌరమ్మా
నీ పతి కందించవమ్మా మా మొర గౌరమ్మా" 11

అంటూ భక్తితో వాళ్ళకుండే కష్టాలను పార్వతికి చెప్పుకుంటూ అదే మాటలను ఈశ్వరునకు చెప్పమ్మా గౌరమ్మ తల్లి అంటూ పాడిన పాట ఇది. ఆ విధంగానే గౌరి పాటలు మొదలయ్యే సమయంలో ఆ పాటలు పాడే మనిషి గౌరి చేసే ముందు ప్రార్థనా గీతంతో గౌరి పూజచేయడం మొదలెడతారు. ఆ గీతాన్ని పరిశీలిద్దాం

---

10. పాడినవారు: వీరరాఘవులు, పినిపె ; వయస్సు 42 సం॥, దుగ్గుదుర్రు గ్రామం, కాజులూరు మం॥.

11. పాడినవారు: సుబ్బారావు, పాలనాటి; వయస్సు 55 సం॥, పోలమూరుపాడు గ్రామం, కాజులూరు మం॥

"అమ్మా సత్తెమ్మ తల్లి నీకు వందనం పాదాలకు వందనం
అమ్మా నీ కోరికై నిన్ను సేవించడానికై వచ్చినమమ్మా
ఈరి రాత్రి నీ సన్నిధిలో మా ఆట సాగనియ్యమ్మా
మా అందరి సంతోషింప చెయ్యమ్మా తల్లి" 12

అంటూ ప్రార్థనా గీతంతో మొదలుపెడతారు. అంటే ఆరాత్రికి ఆ జట్టులో ఉన్న అందరికి ఆపదలు లేకుండా చూడమ్మా తల్లి అంటూ వేడుకొంటారు. వారు ప్రార్థించిన వినంగానే రాత్రంతా గౌరి ప్రశాంతంగా జరుగుతుందని వారు నమ్ముతూ ఉండటం వారి ఆచారంగా మారింది.

---

12. ప్రదాతలు: నూకాలమ్మ, మూర్తి: వంగున్న 26 సం॥, బలుసు వారి పేట, యానాం.

# బాంధవ్య గీతాలు

స్త్రీ గృహిణి కాబట్టి గృహజీవిత వాతావరణమునకే అధిక ప్రాధాన్యము ఉన్నది. ఈ బాంధవ్య గీతాలు తల్లిదండ్రులకు, కుమారులకు సంబంధించినవి. మాతాపితరులు ప్రత్యక్షదైవాలు. అయినను వాళ్ళిద్దరిలో తల్లికే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. మాతృమూర్తి ప్రేమస్వరూపము నిత్య జీవితమునకు సంబంధించిన ప్రతి చిన్న సంఘటన జరిగినా మనకు కనిపిస్తూనే ఉంటుంది. పిల్లల పెంపకమప్పుడు తల్లిదండ్రులిద్దరికీను సమానమైన బాధ్యత ఉంటుంది. కొంత వయసు వచ్చేవరకు పిల్లల విషయంలో తల్లికే ఎక్కువ బాధ్యత ఉంటుంది. చదువుకున్న తల్లి అయితే తన పిల్లలను క్రమశిక్షణతో పెంచి సమాజంలో మంచి వారిగా వారిని తీర్చుతుంది. "స్త్రీ జీవితము గులాబి తోట వంటిది. అతి సున్నితము అమితానందకరము. సంఘాభివృద్ధికి మూలకారణం స్త్రీ. పిల్లల భవిష్యత్తునకు మాతృక తల్లియే. ఆమె పిల్లలకు పోసే ఉగ్గు పాలలోనే ధైర్యాం వెల్లివిరుస్తుంది. ఆమె నేర్పే ఆటపాటలలోనే వారి విజ్ఞానం వికసిస్తుంది"1.

---

1 లక్ష్మీ నరసమ్మ, కె.పా. స్త్రీల పాటలు-పరిశీలన.

తల్లీ పిల్లల ప్రేమ ఈ సృష్టి ప్రాశస్త్యానికి చాలా సన్నిహితమైనది. ఎంత సృష్టించినా ఈశ్వర హృదయానికి ఎట్లా తృప్తి లేదో ఆ విధంగానే ఈ ప్రేమలో ఎంతకీ తనివితీరదమనేది లేదు. మాతృత్వము పొందని స్త్రీలకు సంఘంలోను, స్త్రీ లోకములోనూ గౌరవం లేదు. సంతానం లేని స్త్రీని హేళన చేస్తూ పాడే ఒక పాటను గమనిద్దాం.

"కొత్త చింతపండు గోనెల్ల చేసి
గొరాలి గుప్పలు పెట్టెల్ల చేసి
కొడుకుల కననివాళ్ళ కడుపేమి కడుపు" 13

అంటూ పక్కింటి ఇరుగు పొరుగు వారు సంతానం లేని స్త్రీలను హేళన చేస్తుంటే ఆ స్త్రీ పడే వేదన వర్ణించలేము. ఆ విధంగానే స్త్రీకి పిల్లలు పుట్టకుండా ఆమె బజారుకు వెళ్ళేటప్పుడు చక్కటి వస్త్రాలు ధరించి బయలు దేరి వెళ్తే ఆమెను ఓర్వలేని స్త్రీలు

"బిడ్డల పాపకేల వాళ్ళంత సొమ్ముల
చంక బిడ్డలేని చక్కదనమేల" 14.

---

13. పాడినవారు: వరలక్ష్మి, సంతగడ ; వయస్సు 34 సం॥, కూరాడ గ్రామం, రామచంద్రపురం మం॥.

14. పాడినవారు: సావిత్రి, గునపె ; వయస్సు 60 సం॥, పాలివాటి వారి పేట, కరప మం॥.

అంటూ ఆమెను వెటకారంగా పలుకుతూ నవ్వుకుంటారు.

పిల్లలు లేకపోతే స్త్రీలు చాలా బాధలను అనుభవిస్తారు. ఎన్నో నోములు, వ్రతాలు, తీర్థ యాత్రలు చేస్తారు. ద్రాక్షారాము గుడి లోని మర్రి ఊడల దగ్గర సంతానం లేని స్త్రీలు వెళితే పిల్లలు పుడతారనే ఆచారం బాగా ఉంది. పిల్లలు పుడతారనే నమ్మకంతో ద్రాక్షారాము గుడికి వెళతారు.

"భీమేశ్వర సామి గుళ్ళ లోపల
పెట్టారు గావాళ్ళ ప్రాకారాలు
కొడుకుల నియ్యాలని కోరి పెట్టారు.
బిడ్డల నియ్యాలని పెట్టు పెట్టారు
భీమేశ్వర సామికి లంబాలు
గుడి తిరుగ వృక్షాలు నమ్మిడి పండ్లు
గుడిమీద కాబట్టె కొబ్బరి కాయలు" 15

అంటూ సంతానం లేనివారు భీమేశ్వర స్వామి నీకు కావలస్తే నమ్మిడి పండ్లు, కొబ్బరికాయలు కొడతాము గాని, మాకు సంతాన భాగ్యం కల్గించు స్వామి అంటూ వేడుకుంటూ పాడతారు. ఆ విధంగానే మాకు చక్కని అందాల

---

పిల్లల్ని కల్గించు స్వామి అంటూ పాడే వేరొక పాటను గమనిద్దాం.

"చిప్పలు చేసినారు గొడ్డుపోయినారు
చేసిరి అంతర్వేది గంగ స్నానాలు
గంగ స్నానాలు చేసి గట్టుపై కెక్కి
ఎదురున్న సూర్యుని కేమని మ్రొక్కి
సూరన్న నీ వంటి శుభ తనయున్ని
చంద్రన్న నీ వంటి ఇంద్రుని ఇమ్ము" 16

అంటూ సూర్య చంద్రుల వంటి పిల్లలను ప్రసాదించు స్వామి అని వేడుకుంటూ పాడే పాటయిది. వారియొక్క ప్రార్థన ఫలించి పిల్లలు పుడితే వాళ్ళ సంతోషానికి అవధులు ఉండవు. ఆ పుట్టిన పిల్లల్ని రాముడిగానో కృష్ణునిగానో భావించి వాళ్ళు ఏడుస్తుంటే పాటలు పాడుతారు.

"బాలునిచూడ రమ్మా ఈ బిడ్డ లక్ష్మీ విలాసుడమ్మా
పాదమున చక్రమమ్మా ఈ బిడ్డ వేదాంత వేద్యుడమ్మా
వేణు నాదంబుతోను ఈ బిడ్డ వేదములు పాడునమ్మా" 17

---

16. పాడినవారు: సత్యవతమ్మ, బుడితి; వయస్సు 58 సం॥, అనాతవరం, అయినవిల్లి మం॥

17. పాడినవారు: లక్ష్మీకుమారి, ఆకెళ్ళ; వయస్సు 56 సం॥, రాజోలు.

అంటూ సంతోషంగా ఉత్సాహపడుతూ తమ బిడ్డలను జోలలాడిస్తారు. అదే పుట్టిన బిడ్డ ఆడపిల్ల అయితే ఆమెను లక్ష్మీదేవిగా భావించి పాడే ఒక పాటను గమనిద్దాం.

"లాలి నను గన్న తల్లి
ముద్దు కులుకుల కల్పవల్లి
లాలనగ కను వల్లి
అందు శ్రీలక్ష్మి వలె వెలుగొందు తల్లి" 18

అంటూ తన బిడ్డ నిజంగా లక్ష్మీదేవే నాయింట జన్మించిందని తల్లి మురిసిపోతుంది. తల్లిదండ్రులకు కొడుకులంటే కొంత ఆశ. ఎందుకంటే వంశోద్ధారకుడు పుట్టాడని సంతోషిస్తుంటారు. అందువల్ల కొడుకులను కన్న తల్లిని అందరూ గౌరవిస్తూ ఆమె చాలా అదృష్టవంతురాలని కొనియాడుతారు. ఆ సందర్భంలో పాడే ఒక పాటను గమనిద్దాం.

కాకర చెట్టుకు పూలు అందమున్నా
తల్లి పెట్టిన సొమ్ము బిడ్డ కందమున్నా
కాకర చెట్టుకు కాయలందమున్నా

---

18. పాడినవారు: నాగమ్మ, ఈశ్వర.. వయస్సు 44 సం॥, బాలాంత్రం, కె.గంగవరం మం॥

మా అమ్మ తల్లికి కొడుకులందు మమ్మా

కొడుకులు కననట్టి కడుపేమి కడుపమ్మా

కులముద్ధరించని కొడుకేమి కొడుకమ్మా

పిడికెడు విత్తనాలు మడికెల్ల చాలమ్మా

ఒక్కడే కొడుకైన వంశాన చాలమ్మా

లాభము లాభము ఏమేమి లాభము

కొడుకులను కంటేను కోటి లాభమమ్మా

కిష్టయ్య వంటి కొడుకొకడు పుడితే

కష్టాలు కడతేరు కన్నతల్లులకు '' 19

అని కొడుకు పుడితే అంటూ మనసుంచుకొని మన కష్టాలు త్వరగా తీరుతాయనే కోరికతో ఉన్న స్త్రీలు మగసంతానమునే కోరుకుంటారు. తూర్పు గోదావరి జిల్లాలో సాధారణంగా స్త్రీలు తన కుమారుని అన్న యొక్క కూతురుకి ఇచ్చి పెళ్ళి చేస్తే నన్ను కోడలు బాగా చూస్తుందని ఆశిస్తుంటారు. అటువంటి సందర్భములో పాడుకునే ఒక గేయాన్ని పరిశీలిద్దాం.

---

19. పాడినవారు: బుల్లెమ్మ, పొలుగుకాపు; వయస్సు 66 సం॥, పొలమూరుకోట, అనపర్తి మం॥.

"తిండేను తియ్యా దోసపండ్లే తినాల

కండేను కొడుకుల కాన్పే కనాల

అందితే అన్నలోనే వియ్యామందాల

విడితే వదినలోనే జగడమాడాల" 20

అంటూ స్త్రీలు తనవారు, తన కుటుంబములోని వారితో సంబంధము ఏర్పరచుకుంటే కుటుంబం ఏ గొడవలు లేకుండా సాగుతుందనేది జానపదుల గట్టి నమ్మకం. అందుకే పెళ్ళిళ్ళు మేనరికాలు చేస్తారు.

అందరిలోనూ తన కొడుకునకు ప్రత్యేకత కావాలనని తల్లి కోరుకుంటుంది. ఆ విధంగా ప్రత్యేకత కలిగిన ఈ క్రింది పాటను పరిశీలిద్దాం.

"ఆకాశనెందరు ఉన్నా సూరుడే గాల

మబ్బునెందరున్నా కురవదే వాన

నా చిన్న అబ్బాయి వీధిలో నుంచుంటే

మొగల పువ్వుల గాల ముత్యాల వాన" 21

---

20. పాడినవారు: మంగమ్మ, కాపు; వయస్సు 32 సం॥, పసలపూడి, రామచంద్రపురం.

21. పాడినవారు; సత్తెమ్మ, బెస్తలు; వయస్సు 28 సం॥, బాబానగర్, తాళ్ళరేవు మండలం.

అంటూ తల్లి ఎప్పుడూ తన కుమారుడంటే కేవలం తనకు మాత్రమే ప్రేమ కాక అందరూ నా కొడుకుని ప్రేమగా చూడుకోవాలనే తపన తల్లిలో అధికంగా ఉంటుంది. అందుకే ఆ తల్లి తన కుమారుడు వీధిలోనికి వెళ్ళక ముందు వీయని గాలి, తన కొడుకు వెళ్ళగానే ఆ మొగలి పువ్వుల గాలి మల్లెల వానగా మారి తన కొడుకుని అలరిస్తాయని భావించి తల్లి సంతోషిస్తుంది. అదే విధంగా ఆట పాటలలో కొడుకు చదువును నిర్లక్ష్యం చేస్తే తల్లి ఎంతో బాధపడుతుంది. ఆ సందర్భములో ఒక పాటను గమనిద్దాం.

" చదువంటే అబ్బాయి మొండికేశాడు
వాడు చదువు కోవటమే నాకు కావాలి
మీరైనా చెప్పండమ్మా అక్కలారా
నా బిడ్డ బడికెళ్ళేలా చూడండమ్మా
లేదంటే పెద్ద దుడ్డుకర్ర తెచ్చి బుద్ధి చెప్పాలి " 22

అని నెమ్మదిగా బెదిరిస్తూ, తన బిడ్డను సక్రమమైన మార్గములో పెడుతుంది. తల్లి అన్ని వేళలా తన బిడ్డలు లక్ష్మీ సంపన్నులు కావాలని కోరుకుంటుంది.

---

22. పాడినవారు: సుభద్ర, ఎలుప్పై: వయస్సు: 30 సం॥, జార్జిపేట, తాళ్ళరేవు మండలం

ఈ భావంతోనే ఈ క్రింది గేయాలను పరిశీలిద్దాం.

"తూరుపు వీధిలో నున్న పెద్ద బావను చూపమ్మా
పడమట వీధిలో నున్న చిన్న బావను చూపమ్మా
ఉత్తరపు వీధిలో నున్న బుజ్జి బావను చూపమ్మా
దక్షిణపు వీధిలో నున్న బుల్లి బావను చూపమ్మా" 23

అంటూ తన బిడ్డలను ఎల్లప్పుడూ మంచి ఆరోగ్యంతో ఉండాలని తల్లి కోరుకుంటుంది. ఆ విధంగానే తన బిడ్డ చేసే ప్రతి పని నెరవేరాలని తల్లి కోరుకుంటూ ప్రతి రోజు దేవతలను పూజిస్తూ ఉంటుంది.

కొడుకుపై ఆప్యాయత ప్రేమానురాగాలు కురిపించే తల్లి కూతురుపై చిన్న చూపు చూస్తుందంటారు. కాని అది నిజం కాదు. కుమారుడు వంశోద్ధారకుడని అతనిపై అభిమానం ఎక్కువే చూపిస్తుంది కాని కుమార్తె ఇల్లు విడిచి అత్తవారింటికి వెళుతుంటే ఆ తల్లి పడే వేదన వర్ణించలేనిది. అప్పుడు తన కుమార్తెను అత్తవారింట్లో ప్రవర్తించవలసిన విధమును, పనిపాటలు, ఆడపడుచులను, మరిదులను ఏ విధంగా చూసుకోవాలో మెలకువలన్నీ నేర్పి అత్తవారింటిలో

23. పాడినవారు: సుగుణకుమారి. కాకి; వయస్సు: 32 సం॥, కమ్మలవారి పేట, అల్లవరం మండలం

తన మాయురు మాట పడకుండా ఉండేటట్లు తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లిపై ఉన్నది. అందుకే తల్లి కుమార్తెను కొడుకును చూసినంత ప్రేమతో చూడలేకపోవచ్చు. కాని తల్లి తన బిడ్డలనిద్దరిని సమానంగానే చూస్తుంది. తల్లి తన మాయురు అందచందములను వర్ణించి అందరి ముందు ముచ్చటింప వల-సినపుడు తన కుమార్తెను ఈ విధంగా వర్ణిస్తుంది.

"చిక్కుడు పువ్వెరుపు చిలుక ముక్కెరుపు
చిగురెరుపు చింతల్ల దోర పండెరుపు
రక్కెస పండెరుపు రాగి చెంబెరుపు
తానెరుపు అమ్మాయి తన వారిలోన" 24

అంటూ తన మాయురు అందచందములు వర్ణించి తల్లి సహజ సుందరంగా వర్ణించింది పాటలో. అమ్మాయి రంగుతో ధరించిన వస్తువులన్నియు సహజ సుందరంగానే కన్పిస్తాయి. అటువంటి స్వభావ సిద్ధమైన వస్తువులతో తన కుమార్తె రంగును చూసి మురిసిపోతూ తల్లి ఈ విధంగా పాడుతుంది.

చిన్ని నా అమ్మన్న చీరకేసిస్తే

---

24. పా.వా: శ్యామలమ్మ, పల్లి; వయస్సు 35 సం॥, కొరుకొల్లు, ప. పోలవరం మండలం.

నెయ్యి వేలు సొంతవాడ నేత్రంపు పట్టు

వెయ్యి వేలు కంసాలి వెండి జల్తారు" 25.

అంటూ తన కుమార్తెకు అన్ని విధాలా ఏమి కావాలన్నా ఆ పనులు చేయుండని సొంతవాళ్ళకు చీరలు నేయించి, కంసాలి వాళ్ళకు బంగారం, వెండి చేయమని చెబుతుంది. అదేవిధంగా వీధిలో సైకిలు మీద పోతున్న గాజులు అమ్మేవాళ్ళ పిలిచి నా కూతురికి కావలసిన 'గాజులు ఇవ్వు' అనే సందర్భంలో పాడే పాటను గమనిద్దాం.

"చిన్నారి పొన్నారి గాజుల సెట్టి
తేరా బాబు మా అమ్మాయి తేనె గాజులు
పాడుతూ తొడిగిస్తూ పచ్చ గాజుల్లు
నవ్వుతూ తొడిగిస్తూ నల్ల గాజుల్లు
ఏడిరి తొడిగిస్తూ ఎర్ర గాజుల్లు" 26

అంటూ తన కూతురికి గాజులిస్తావు గాజులు చేతులకు తొడుగుతుంటే ఆ తల్లి మురిసిపోతుంది.

---

25. ప్రా.వా: బొట్టెమ్మ, పోకట్ల, వయస్సు 27సం॥, అరటికాయలంక, కే.గంగవరం మం॥.

26. ప్రా.వా: మాలమ్మ, బీర, వయస్సు 34సం॥, మల్లవరం, పిఠాపురం మండలం.

(స్త్రీలకు చీరలు, నగలు, గాజులు, పువ్వులు అన్నీ చాలా ఇష్టం. ఈ వస్తువులన్నియు ఐదవ తనమునకు చిహ్నములు. కావుననే స్త్రీలకు వీటిపై మమకారము ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా తల్లి తన కూతుర్ని వాళ్ళ తమ్ముడికిస్తే నన్ను, నా కూతుర్ని బాగా చూసుకుంటాడనే ఉద్దేశంతో తమ్ముడిని అల్లుడుగా చేసుకోవాలని ఆరాటపడుతుంది. అటువంటి సందర్భంలో పాడే ఒక గేయాన్ని పరిశీలిద్దాం.

"ఆట మాణిక్యమే పాట మాణిక్యం
నట్టింట అమ్మాయి రత్న మాణిక్యం
కావాల నా చిట్టి నా పుట్టింటి కోడలు
దొరకాల నాకు సుఖ సంతోషాలు" 27

అంటూ తల్లి తన కూతురు భవిష్యత్తు ఆలోచిస్తుంది. స్త్రీ సహజంగా పుట్టింటిపై మమతానురాగములు అధికముగా ఉండును. అత్త వారింటిపై అభిమానమున్ననూ పుట్టింటిపై ఆమెకున్న మమకారం ఎనలేనిది. అందుకే పుట్టింటి బాంధవ్యాలను ఎల్లప్పుడూ పెంచుకోవడానికై ప్రయత్నిస్తుంది. అందుకే తన కొడుకును గాని, కూతుర్ని గాని తన అన్నదమ్ముల పిల్లలకు

---

27. స.వా: కనకమ్మ. మరి), వయస్సు: 42 సం॥, ఏలేశ్వరం.

ఇష్టాలని తెలుపుతుంది. అటువంటి సందర్భంలో పాడే పాటను చూద్దాం.

"అన్నా అన్నా రామన్నా ఓ అన్నా
మాయా సున్నం తెలియని ఓ అన్నా
మాయ తేళ్ళు గలవు ఆ లంక లోను
మాకు తమ్ముళ్ళు గలరు విశ్వమంద" 28

అంటూ తన అన్నదమ్ముల గురించి తలచుకుంటూ ముచ్చట పడుతుంది. ఆ విధంగానే కూతుర్ని తన అన్నల ఇంటికి కోడలుగా పంపిస్తున్నప్పుడు ఆ తల్లి తన అన్నదమ్ముల గొప్పదనాన్ని ఏ విధంగా వర్ణిస్తుందో చూద్దాం

అబ్బాయి మామలు ఎటువంటి వారు
నిలువు బొట్ల వారు నియోగి వారు
అంచు పంచెల వారు పాగాల వారు
చికి చికి చేరబోసి పోదున్నారు
పెసర కాయల వంటి పెదమెల్లవారు
కంది కాయల వంటి కనుబొమ్మలవారు

---

28. పా.వా.: భాగ్యలక్ష్మి, అన్నవరపు, వయస్సు 43 సం॥, గోకవరం పాలెం, రాజోలు మం॥.

మిరపకాయలవంటి మీసాల వారు

వారు మా అమ్మాయి మేనమామలమ్మా" 29

అని అన్నదమ్ముల యొక్క అందచందాలు, రూపాలను వర్ణించి వర్ణిస్తూ ముచ్చటపడుతుంది స్త్రీ. స్త్రీలు తన యొక్క అన్నదమ్ములు తన కూతురికి కావలసిన కానుకలను ఇస్తున్నారని వర్ణిస్తూ పాడే పాట ఇది.

" మేనమామ గారు మెప్పించినారు

ముత్తేలు తెప్పించి నత్రంపినారు

చిలకల్లు చేయించి చేరంపినారు

రత్నాలు చేయించి రతికంపినారు " 30

అనుచు కుమార్తె అందచందాలను మెచ్చి ఆమెకు వివిధమైన వస్తువులను ఇచ్చారని తల్లి సంతోషిస్తుంది. ఇదంతా మా అన్నదమ్ములు పెట్టిన సొమ్ము అంటూ తెగ మురిసిపోతుంది. సాధారణంగా తల్లి తన పిల్లలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటుంది. నిజంగా తల్లికి గనుక తన సంతానంనందు అపారమైన ప్రేమలేకపోతే ఈనాటి సృష్టి ఇంతవిధంగా ఉండేది కాదు. కాబట్టి కుటుంబ జీవన విధానంలో తల్లికొడుకుల, భార్యాభర్తల, అన్నదమ్ముల అనుబంధాలు ఎన్నటికి విడదీయరానివి.

---

30. పా.వా: జ్యోతికుమారి, పల్లిపాల .. వయస్సు 35 సం॥, గొల్లగరువు, కొత్తపేట మం॥.

# పిల్లల పాటలు

పిల్లలు గృహజీవనంలో భాగమే అయినా పిల్లల పాటలకు ఉండే ప్రత్యేకతను బట్టి వాటిని విశిష్ట శాఖలుగా పరిగణించ వలసి ఉంటుంది. ఆదిమానవుని భాష మన భాష కంటే ఎక్కువ లయబద్ధంగా పాటకు దగ్గరగా ఉండేదని పెద్దలు చెప్తుంటారు. ఆ విధంగానే పసిపిల్లల మాటలలోనూ ఏదో తెలియని మాధుర్యం ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. పిల్లల పాటలకు విశ్వజనీనత ఉంది. పసిపిల్లల జీవితం పవిత్రమయం, సుమధురగీతామయం. పిల్లల పాటల్లో పెద్దవాళ్ళు పిల్లలకోసం వ్రాసినవే అయినప్పటికీ, పిల్లలు తాము కూడా అల్లుకున్నవి ఉన్నాయి. పెద్దలు పిల్లల కోసం వ్రాసిన పాటలలో వైవిధ్య రహస్యాలు కూడా ఉంటాయి. వీటిలో మళ్ళీ పెద్దలే పాడేవి కొన్ని, పిల్లలు పాడేవి కొన్ని ఉంటాయి.

పిల్లల గేయాలన్నీ లయబద్ధంగా ఉంటాయి. అక్షరాలు, పదాలు మళ్ళీ మళ్ళీ పిల్లలు పలకడం వాటిలో కన్పించే ప్రత్యేకగుణం. ఈ పాటలు కొన్ని సంవాద రూపంలో కన్పిస్తాయి. హాస్య ప్రవృత్తి కొన్ని పాటల్లో కన్పిస్తుంది. పిల్లల కోసం ప్రత్యేకంగా తల్లులే పాడతారు. అదే కాకుండా, పిల్లలే తమ ఆట పాటలలో ఆ పాటలను పాడుకుంటుంటారు. కొన్ని పాటలు పొడుపు కథల

రూపంలో ఉంటాయి. ఇవి పిల్లల బుద్ధి శక్తిని ప్రేరేపించి మానసికమైన కసరత్తుగా పని చేస్తాయి. ఎగతాళి పాటలు కూడా పిల్లల పాటల్లో ఒక భాగమే. పశుపక్ష్యాదుల చేత ఆకర్షితులైన పిల్లలు పాడే పాటలు కొన్ని క్రీడా గేయాలు పిల్లల ఆటలను నేపథ్యాన్నిస్తాయి.

తెలుగులో పిల్లల పాటలు అధికంగా ఉన్నాయి. పసి పిల్లలకు అన్నంకాని లాలపదముల దగ్గర నుంచి పెరిగి పెద్దై పాడే ఆట పాటల వరకూ పిల్లల గేయాలున్నాయి. బాలగేయాలు మేధశక్తి ఇంకా పెంపొందని పసి మనసుల జీవితంలో భాగమైనా వాటి వైశిష్ట్యం ఆంధ్ర జనములో వెలుగులోనే ఉంది. అందుకే జానపద సాహిత్యంలో బాలగేయాలు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి పిల్లలు కథలు చెప్పుకుంటూ పాడే పాటను గమనిద్దాం

జోడీ జోడీ ఎక్కడికెళ్ళిందే ఏంటో
ఎత్తై పోయిందా ఏంటో
ఏమైంది పిల్ల వాడు
ఏడి .. పిల్లవాను

ఇల్లో ముడుకే ఇల్లూ ముడుకే గిలగింత సమ్మాళ
ముడువను పోరా ముడువను పోరా గిలగింత సమ్మాళ

ఏ తన్నులాను చూడూ నల్లనాగ్ గిలగింత సమ్మాలి

అమ్మ చూడకే తన్నులాడంటు గిలగింత సమ్మాలి

ఏరా బాబు కొడదావంటు గిలగింత సమ్మాలి

చెప్పిన మాట వినదే అల్లా గిలగింత సమ్మాలి

చెప్పిన మాట వినుగో తల్లి గిలగింత సమ్మాలి

అన్నం వండవే అన్నం వండవే గిలగింత సమ్మాలి

వండుకోరా వండను పోరా గిలగింత సమ్మాలి

తన్నులాను చూడూ నల్లనాగ్ గిలగింత సమ్మాలి

అమ్మ చూడకే తన్నులాడంటు గిలగింత సమ్మాలి

ఏరాబాబు కొడదావంటు గిలగింత సమ్మాలి

చెప్పిన మాట వినదే అల్లా గిలగింత సమ్మాలి

చెప్పినమాట వినుగో తల్లి గిలగింత సమ్మాలి

కూర వండవే కూర వండవే గిలగింత సమ్మాలి

వండుకోరా వండనుపోరా గిలగింత సమ్మాలి

ఏ తన్నులాను చూడు నల్లనాగ్ గిలగింత సమ్మాలి

అమ్మ చూడకే తన్నులాడంటు గిలగింత సమ్మాలి

ఏరా బాలు కొడుకావంటు గులగుంటా సమ్మక్క

చెప్పిన మాట వినదే అత్తా గులగుంట సమ్మక్క

చెప్పినమాట వినదే తల్లీ గులగుంట సమ్మక్క

అన్నం పెట్టవే అన్నం పెట్టవే గులగుంట సమ్మక్క

పెట్టనోరా పెట్టను పోరా గులగుంట సమ్మక్క

ఏమే తన్నులాను చూడవే నల్లనాగి గులగుంట సమ్మక్క

అమ్మా చూడు తన్నులాడంట గులగుంట సమ్మక్క

ఏరా బాలు కొడుకావంటు గులగుంట సమ్మక్క

చెప్పిన మాట వినదే అత్తా గులగుంట సమ్మక్క

సినిమాకు వెళదామె రావే గులగుంట సమ్మక్క

సినిమాకు రానుపోరా గులగుంట సమ్మక్క "[31]

అంటూ చిన్నపిల్లలు భార్యాభర్తలుగా దెబ్బలాడుకుంటుంటే ఆ భార్యయొక్క తల్లి వాళ్ళిద్దరి మధ్య గొడవలు లేకుండా సర్దుకు పోవాలంటు వాళ్ళిద్దరిని వారిస్తున్న సందర్భంలోనిది. ఇదే విధంగా మరో పాటను గమనిద్దాం.

---

31. పా.వా: దుర్గ, పాలుకుమారి వయస్సు 12 సం॥, లక్ష్మీనరసాపురం, అనపర్తి మండలం.

పల్లెల బంధమా పవిత్ర బంధమా

అనుభవించు ఆలపించు పల్లె పడుచులం

మేము పల్లె పడుచులం

కొక్కొరొకో అని కోడి కూయంగా

పడక లేచి పడక చుట్టేదం

గోడ గడియారం కొట్టుకోక ముందే

మేము లేచి ఉందుము పల్లెల॥

నూటి నీల బరువుగా కుశాలులు ఉండునట

కుండలు, బిండెలు అన్నీ పట్టుకుని బైనుల ఉండును

పొద్దున్న లేవగానే పండు పుల్లతో పండ్లు తోముదాం

ఉప్మా, ఇడ్లీ మరి పెసరట్టు మసాలా తిందాం
పల్లెల॥

పైరు గాలి బరువుగా పేన్ తిరుగునట

జుట్టు జుట్టు పట్టుకుని తిట్టు కుందురట 32
పల్లెల॥

---

32. పా.వా: మనీష, పంతగడ్డ.., వ॥ 12 సం॥
సుమలత, పంతగడ్డ.., 14 సం॥
మణి, పాలుగుమాటు.. 14 సం॥ . పాలమూరు పాడు గ్రామం, కొజ్జుటూరు మండలం.

అందుకు పిల్లలు పొద్దున్నే లేస్తే ఎన్ని సుఖాలు ఉంటాయో, అదే విధంగా ఆలస్యంగా లేస్తే ఏమి కష్టాలు ఉంటాయో అందుకు పిల్లలంతా కలిసి పాడిన పాట ఇది. ఈ పాటలో వారిలోని సుగుణాలు తెలుస్తున్నాయి. అదే విధంగా పిల్లలు ఉదయాన్ని సూర్యుని తల్లి తండ్రి భక్తి గీతాన్ని పరిశీలిద్దాం.

వందనాలు అభివందనాలు
మనిషికి మనిషికి దూరం పెంచిన మూర్ఖుల పదానికి
కులం ఏది కులం అంతా మనుషులే కదా
గంగా యమునా సరస్వతి నదులు వేరైనా జలమంతా ఒకటే
ఏది కులం ఏమిటి కులం
మనిషికి మనిషికి దూరం పెంచిన మూర్ఖుల పదానికి ఏది కులం[33]
వంద॥

అంటూ మానవులంతా సమానులే. ఎవ్వరిని ఎక్కువ తక్కువగా చూడరాదంటు నీతిని బోధిస్తూ పిల్లలు పాడిన పాట. అదే విధంగా ఊరి దొరల నుద్దేశించి పిల్లలు పాడిన పాటను గమనిద్దాం.

---

33. పాడినవారు: సుభాషిణి, నీలం శెట్టి, వయస్సు 17 సం॥, నరేంద్రపాడు, కొడవలూరు మం॥.

"జుంబారే జుజుంబారే
కొండపూలు తెచ్చి కొప్పులోన పెడతా
తేనె పట్లు తెచ్చి అమ్మ నాకిస్తా      జుం॥
కోయారే కొండ పూల భామారే
మా మంచి దొర భామారే 34

అంటూ చిన్న పిల్లలు "జాలులమ్మ" అనే దేవతను ఉద్దేశించి పాడినది. పిల్లలు ఆటలాడుకుంటూ కొన్ని పాటలు పాడుకుంటారు. ఈ క్రింది పాటను గమనిద్దాం.

నా ఊరే సంటూరు
నా పేరే గోంటార
నాజూకు నా అందం ఆకుపచ్చల నా అందం
నా ఊరె తోటపల్లి
నా పేరే తోటకూర
నా జూకు నీ అందం, ఆకుపచ్చల నా అందం
నా ఊరె పాలకొల్లు

---

34. పా.వా: (కరుణాన్), శంకరపల్లి ,, వయస్సు 14 సం॥, కోటనందూరు మండలం.

నా పేరే పాలకూర

నా జూకు నా అందం ఆకుపచ్చల నా అందం

నా ఊరే మెంయూరు

నా పేరే మెంతికూర

నా జూకు నా అందం ఆకుపచ్చల నా అందం

నా ఊరే కోటపల్లి

నా పేరే కరివేపాకు

నా జూకు నా అందం ఆకుపచ్చల నా అందం

నా ఊరే కలకత్తా

నా పేరే కొత్తిమీర

నా జూకు నా అందం ఆకుపచ్చల నా అందం"[35]

అంటూ పిల్లలు వాళ్ళ ఊళ్ళగురించి పేర్లుగురించి చెప్పుకుంటూ పాడే పాట ఇది. ముఖ్యంగా దానిలో వాటియొక్క అందచందాలగురించి పాడినది. సాధారణంగా ఎండలు కాస్తుంటే మనిషి బయటకు వెళ్ళేందుకు భయపడుతుంటారు. అటువంటప్పుడు పిల్లలు ఆడుకోవాలంటే ఎండలు ఉన్నాయని తల్లిదండ్రులు

35. పా.వా: సుబ్రహ్మణ్యమ్మ, పీతల, వయస్సు 16 సం॥, రాజుపాలెం, పెదపూడి మండలం.

వారిని బయటకు పంపరు. అటువంటి సమయంలో పిల్లలు సమూహంగా పాడే పాటను గమనిద్దాం

గడియారం గంట కొట్టింది
బండాలమ్మ చిందులకి
బోపమ్మ కేకలకు లబోదిబో
బుల్లమ్మ చూపులకి
అప్పయ్య అరుపులకి లబోదిబో
పాపమ్మ పరుగులకి లబోదిబో
పాపాల ముసుగులకి లబోదిబో
దీపమ్మ మాటలకు లబోదిబో
దీపన్న సనసనలకు లబోదిబో
సత్తెమ్మ సరదాలకు లబోదిబో
సత్తెయ్య సరిగమలకు లబోదిబో
సూరమ్మ చూపులకు లబోదిబో
సూరన్న మెరుపులకు లబోదిబో
కొండమ్మ కొండలకు లబోదిబో

కొండయ్య కొలనుకు లాలీ లాలీ

జానమ్మ జువ్వలకు లాలీ లాలీ

జానయ్య టప కపలకు లాలీ లాలీ" 36

అంటూ పిల్లలు పాడుకుంటారు. ఈ పాటలన్నీ వారు ఎక్కడో విని ఆట పాటల సందర్భంలో పాడుతుంటారు. నిజంగా ఆ పాటల యొక్క అర్థం వారికే తెలియదు. వాళ్ళు సరదాగా పిల్లల్ని ఏడ్పిస్తూ పాడే పాటను ఒకదాన్ని గమనిద్దాం.

"శీను శీను సిగరెట్లు

శీను పెళ్ళాం బొగ్గట్లు

రాజుగారు రెష్మంపు

సూరికాంతం షాంటెంగు" 37

అంటూ తమ తోటి పిల్లల్ని ఏడిపిస్తూ పాడిన పాట. పిల్లలు అప్పుడప్పుడు దెబ్బలాడుకుని వెంటనే కలిసి మెలిసి తిరుగుతుంటారు. అందులో వారికేమీ కల్మషం లేకుండా ఉంటారు. అదే విధంగా ఎవరింటి లోనైనా

---

36. పా.వా: సత్యవతి, కర్ణం., వయస్సు 14 సం॥, పైన గ్రామం, పెదపూడి మండలం.

37. పా.వా: లక్ష్మి, కరణం., వయస్సు 14 సం॥ దరియాలతిప్ప, ఓనాం.

పెళ్ళిళ్ళు జరుగుతుంటే పిల్లలంతా కూడి పాడిన పాటను గమనిద్దాం

"తారంగం తారంగం కలవారింట్లో తారంగం

ఏమిటమ్మా తారంగం

మొంటె తనుగా తారంగం

చిన్ని కృష్ణా తారంగం

వెన్నల దొంగా తారంగం

చీరల దొంగా తారంగం

మువ్వల కృష్ణా తారంగం

అల్లరి దొంగా తారంగం "38

తారంగం తారంగం కలవారింట్లో తారంగం

అంటూ ఉత్సవాల సందర్భంలో పిల్లలు పాడే పాట ఇది. అదే విధంగా చెట్లు చిగురిస్తున్న సమయంలో వాళ్ళ ఇంటి ముందు ఉన్న చెట్ల ప్రాయం చూసి పిల్లలు పాడే పాటను గమనిద్దాం

గన్నె ఏమ్మా సన్నారి

ఆకులే చింతమ్మా సన్నారి

---

38. పా.వా: నాగలక్ష్మి. బజారు, 5॥ 22 సం॥, ఫరంపేట, ఒసూరు.

పూవులు పూచిరమ్మా సమ్మాడీ

కాయలు కాసిందమ్మా సమ్మాడీ

పండులు పండిందమ్మా సమ్మాడీ

చక్కని పండు పండిందమ్మా సమ్మాడీ

మా కృష్ణమ్మా మా కోటరామ్మా సమ్మాడీ "39

ఇంకా పిల్లలు ఆ చెట్టును చూస్తూ మురిసిపోతూ పాడిన పాట ఇది. పిల్లలు కృష్ణుని ఉద్దేశించి పాడే పాటను పరిశీలిద్దాం

చేత వెన్న ముద్ద

చెంగల్వ పూదండ

బంగారు మొలతాడు కట్టి పెట్టి

రెండు కాళ్లకు సిరిమువ్వ గజ్జెలు

చిన్ని కృష్ణా నీ పేరు తలచి " 40

అని కృష్ణుని బొమ్మగా చేసుకుని పిల్లలు ఆడుకునే సమయంలో పాడుతుంటారు. ఆ విధంగానే రాత్రి వెన్నెల సమయంలో పిల్లలు

---

39. మహాలక్ష్మి, కాశి., వయస్సు 17 సం॥, ముక్తేశ్వరం, ఐనవిల్లి మండలం.

40. పా.రా: భాగ్యవతి, కొండ., వయస్సు 18 సం, బాలాయ్యం, పామర్రు మండలం.

ఆడుతుంటారు. వారంతా చందమామను చూసి పాడే పాటను చూద్దాం.

చందమామ చందమామ చక్కనిది
చందమామ కూతురు నేనేగా
మజ్జిగ చెయ్యి మా యమ్మ
పాలు తీయ్యి పాపమ్మ
అమ్మగారమ్మాయికి దానిమ్మపండు
చిన్నారి మొగుడికి
కాకినాడ కెళ్ళడు కాకి పిల్ల తెస్తుంది
శంభో శంకర నీ మాట వింటా
చందమామ చందమామ చక్కనిది." 41

అంటూ పాడతారు. ఈ విధంగానే కొన్ని పల్లెటూళ్ళలో ఎక్కువగా వింటాయి. కాకిని ఉద్దేశించి పిల్లలు పాడే పాటను గమనించండి.

కాకి కాకి కలవర కాకి
కాకినెత్తి కెళ్ళి గంగలో ముంచి
కాకి నాకు గంధం ఇచ్చి

---

41. పా.స. ఒకే, మున్నా, వయస్సు 12 సం॥, పెదభూపతిపాలెం, పెద్దాపురం మం॥.

గంధం పెట్టికెళ్ళి ఆవుకిచ్చి

ఆవు నాకు పాలు ఇచ్చె

పాలు తీసికెళ్ళి అమ్మకిచ్చి

అమ్మ నాకు జున్ను వండి

జున్ను తీసుకెళ్ళి నాన్నకిచ్చి

నాన్న నాకు రూపాయిచ్చె

రూపాయి తీసుకెళ్ళి పంతులకిచ్చి

పంతులు నాకు చాక్లెట్టిచ్చె" [42]

అంటూ ఆనందంగా పాడుకుంటారు. పిచ్చుకలను ఉద్దేశించి పాడే పాటను గమనిద్దాం.

"పిచ్చుకమ్మా పిచ్చుకమ్మా

మా తోటలోకి రాకు

మా పళ్లు తినకు

మా యమ్మ రాచ్చసి

మానాన్న బోడోడు

నా పేరు పొట్టి" [43]

---

42. పా.వా: నాగమణి, ఊకపల్లి., వయస్సు 16 సం॥, వెంకటాయపాలెం, కె.గంగవరం మం॥.
43. పా.వా: దుర్గాదేవి, నాతి., వయస్సు 14 సం॥, కుందూరు గ్రామం, కె.గంగవరం మం॥

అంటూ పిల్లలు పిచ్చుక మీద ప్రేమతో వాళ్ళతోటలోనికి రావద్దు అంటుంది. ఒకవేళ వస్తే మా అమ్మ రాక్షసిలాంటిది నిన్ను కొడుతుంది. మానాన్న పేదవాడు కాబట్టి చేలోకు రాకు అంటూ ఆ పిల్ల పిచ్చుకను కొడుతుంది. ఆవిధంగానే తాళం కప్పమీద శింబి పాడే పాటను గమనిద్దాం.

మూల మూలల కప్ప
మూల మెరుగోలప్పా
దీని ఘోర మెరుగోలప్ప
మూల మెరుగోలప్పా
గవర్నులు తొమ్మిది పేరు తెరుగోలప్పా
దీని కిటికీ ఒకటుండే కీలెరుగోలప్పా
దీని కలమెర ఒకటుంది ఆ మెరుగోలప్పా
చప్ప తప్పప్ప తీసి వెయ్యప్పా
ఇది తసుల తుండే పోడదప్పా తాళంకప్ప[44]

అంటూ తాళం కొరవళ్ళు అంతా కలిసి పాడే విధంగా పిల్లలు పాడు కుంటుంటారు. ఆవిధంగానే బంతిని ఉద్దేశించి పాడే పాటను చూస్తే

44. పా. వా.: మిర్యాల భవాని, పాలుకువలాట., వయస్సు 11 సం॥, పాలమూరు పాడు, కొండూరుమండలం

సిల సిల బంతి సిలాబు బంతి

బక్కా బంతి లాలీ బంతి

చిన్నీ మాకే మెట్లు

చిలకా మాకే మెట్లు

తామర ముత్యా లేమిట్లో

తామరాకు లేమిట్లో "సిలసిల"

చిన్నీ మేం కాప్రలం

సింగర గిరి కాప్రలం

లాడీ బోడి కాప్రలం

తామర కాడ మొగ్గల్లారా

మా చిన్ని దాన్నిస్తారా చిన్ని చిన్నిలా

చిన్న వాడి వేడనేల పాపిడ ముత్యాల

మా చిన్న దాన్ని ఏమి ఇష్టం చిన్ని చిన్నీలా

మా చిన్న దాన్ని లక్షి పే సెట్టు చిన్ని చిన్నీలా

మా చిన్న దాన్ని బాలా బాబు చిన్ని చిన్నీలా

మా చిన్ని దాన్ని వడ్లం ఎడలాం చిన్ని చిన్నీలా[45] "సిలసిల"

45. పా.వా: ఉన్నమ్మ, కొండ॥ వ॥ 14 సం॥, ధ్యాని గ్రామం, ఆత్రేయపురం మం॥-

అంటూ పిల్లలు పెళ్ళిళ్ళు జరుగుతున్న సమయంలో కట్నకానుకల విషయంలో పెద్దలు ఏమి మాట్లాడుకుంటారో అటువంటివే పిల్లలు అనుకరించి పాడుతుంటారు. పెళ్ళిళ్ళకు సాధారణంగా పందిళ్ళు వేస్తుంటారు. ఆ పందిళ్ళలో పిల్లలు ఆడుకుంటూ పాడే పాటను గమనిద్దాం.

చెమ్మచెక్క చేరడేసి మొగ్గ
అట్లు పొయ్యాలంగా ఆలకించరండి
ముత్యాల పందిట్లో రంగువెయ్యగా
రతనాల చెమ్మచెక్క రంగు వెయ్యగా [46]

అంటూ పాడుతుంటారు. అదే విధంగా చిన్న పిల్లలు అక్కా చెల్లెళ్ళు పాడే పాటను గమనిద్దాం.

తొంటెన కాలెంప
మల్లె పూల కంప
పెట్టె మీద నగలు
పెట్టుకోయే చెల్లెల
లాడెక్క నాడే
ఆడే నీ మొగుడు [47]

---

46. ప్ర.దా: అనంతలక్ష్మి, పత్రిం., వ॥ 9 సం॥, తాటీశ్వరం, వెంకటాపేట మండలం.
47 " : సుబ్రహ్మణ్యేశ్వరి, పాలడుగు, వ॥ 12 సం॥, నాగులవానిపాలెం, కొల్లూరు మండలం.

అంటూ అక్కా చెల్లెళ్ళు ఒకరి నుద్దేశించి మరొకరు పాడుతుంటారు.

అట్ల తద్దికి పాడే పాట ఇది చూడండి.

"అట్ల తద్దోయి ఆరట్లోయి
ముద్ద పప్పోయి మూడట్లోయి
కాలిరిగి పోయె నమ్మా
కొమ్మెక్కి కొట్టుకొని
సూది దారం చుక్కల పట్టు
రాముడిచ్చిన రైక లంపి
ఉట్టు మా దుల్లి పాయె
అందుకోరా గొల్లిగా"48

అంటూ తద్ది సందర్భంగా పిల్లలు చింత చెట్లకు లాడేవి ఉయ్యాల ఊగుతూ పాడే పాట అంది. ఆ విధంగా సుబ్రహ్మణ్య షష్ఠికి పాడే పాటను పరిశీలిద్దాం.

"సుబ్బరాయ షష్ఠి చూసొద్దాం రండే
ఆకుల పాకుల దండ
అర చేతిలో గవ్వ

48. సావిత్రి, కొంచుబూడి., వ॥ 12 సం॥, బాబానగర్, పెదకాకాని మం॥

అమ్మా నాకు బువ్వ

అయిదురూపాయల అప్పు

చెప్పుకుంటే సిగ్గు [49]

అంటూ షష్టి సందర్భంగా ఇళ్లూ సరిగ్గా పిల్లలకు డబ్బులు ఇవ్వక పోతే బాధ పడుతూ పాడు తుంటారు. చిన్న పిల్లలు కూడా అప్పుడప్పుడు పనులు చేస్తుంటారు. అటువంటి పృజ పాడే పాటను గమనిద్దాం.

అక్క చెల్లెళ్ళు చేలోకెళ్ళారు

పావలా దొరికింది

మేడా కట్టారు

అయిదు రూపాయల అప్పు

చుక్కా ముక్కల చీర

చెప్పు కుంటే సిగ్గు [50]

అంటూ పాడుతారు. చిన్న పిల్లలు అక్క పెళ్ళి అయితే బావ నుండి డబ్బులు ఆశిస్తారు. బావగనుక డబ్బులు వాళ్ళకి ఇవ్వక పోతే బావను వెక్కిరిస్తూ వెటకారంగా పాడే పాటను గమనిద్దాం.

---

49. రత్నమ్మ, బండి ,, వ. 12 సం।।, నాగవారిపేట, పల్లంకొండ.

50. భారతి, గోడ ,, వ. 16 సం।।, అవిడి, కొత్తపేట మం।।.

బావగారు రండి మా బుద్ధా యెందుకండి

చిల్లి చెంబులోన నీళ్ళు ఉన్నాయండి

కాళ్ళు కడుగరండి కాస్త బాగుంటాది

కోటు జేబులోన వడవాలున్నాయండి

వెక్క తెలక పోతే అక్క నడగరాదండి

అక్కకి ఆకులు తమలపాకులు

బావకి ఆకులు జిల్లేడాకులు

అక్కకి చీరలు పట్టు చీరలు

బావకి పంచెలు గోనె పట్టలు

అక్కకి పువ్వులు సన్నజాజులు

బావకి బీడీలు ఆకు ముక్కలు [5]

అంటూ బావపై కోపంతో వెక్కిరిస్తూ పాడిన పాట అది. పిల్లలు రాత్రులు ఆటలాడే టప్పుడు గుంపులు గుంపులుగా ఒకరి చెయ్యి ఒకరు పట్టుకుని గుండ్రంగా తిరుగుతూ పాటలు పాడు తుంటారు. దానిలో ఒకదానిని గమనిద్దాం.

జూ జూ లాలనా బేరు లాటెయ్యారా

జూ జూ లాలనా శనక్కాయల లాటరా

5. లక్ష్మి, పంతగడ్డ, వ. 14 సం॥, అరట్లకట్ట, కరప మం॥.

జో జోలారనా ఎండకీ వానకీ

జో జోలారనా బాగా పండించరా

జో జోలారనా ఇంటికి తీసుకెళ్ళు

జో జోలారనా పిల్లలకి పెట్టరా

జో జోలారనా చల్ది కూడు కంక నెట్టి

జో జోలారనా పనికి యెళ్ళరా

అంటూ చేను పండించే రైతును గురించి పాడే పాట ఇది. పల్లెటూళ్ళలో సంతలకు వెళ్ళుతుంటారు. వారంలో ఏదో ఒక రోజున పల్లెటూళ్ళలో సంతలు జరుగుతుంటాయి. తల్లి దండ్రులు సంతకి వెళ్తూ పిల్లలకు తినే వస్తువులు తెస్తారని చెప్తుంటారు. అలాంటప్పుడు సంత నుండి పప్పులు తెస్తారని ఎదురు చూస్తూ పిల్లలు పాడే పాటను గమనిద్దాం

మా యమ్మ సంతకెళ్ళింది

తీయటి బెల్లం తెచ్చింది

బెల్లం కుడుములు వండింది

అక్కకు నాకు పెట్టింది

తమ్ముడు చెల్లికి దాచింది

---

కైవ. సుబ్బలక్ష్మమ్మ, బత్తుల, వ. 13 సం॥, కొప్పులపాలెం, కావూరు మండలం.

అది చూసిన పిల్లి అన్నాది

ఇంట్లో అమ్మ చూసింది

మూలన కర్ర తీసింది

రెండు బాదులు బాదింది

మియావ్ మియావ్ అంటూ పోయింది [53]

అంటూ తల్లి సంత కెళ్ళి తెచ్చిన వస్తువులను చూసి పాడిన పాట అది. పిల్లలు వారాల మీద పాటలు పాడుతుంటారు. అటువంటి పాటను ఒక దానిని గమనిద్దాం.

ఆదివారం నాడు అరటి మొలిచింది

సోమవారం నాడు చిగురేసి పెరిగింది

మంగళవారం నాడు మారాకు తొడిగింది

బుధవారం నాడు బొందంగా అయ్యింది

గురువారం నాడు సడిలా దాగింది

శుక్రవారం నాడు సురకేసి పెరిగింది

శనివారం నాడు చచ్చిని గెలేసింది [54]

అంటూ అరటి చెట్టు నుద్దేశించి పాడిన పాట అది. ఈ విధంగా పల్లెటూళ్ళలో

53. అనిత, బలుసు., వ. 13 సం॥, వెంకటాపురం, యానాం.
54. విజయలక్ష్మి, ఈశెళ్ళ, వ. 12 సం॥, బలరామవరం, [illegible]

పిల్లల పాటలు ఇంకా జానపద సాహిత్యంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించి ఉన్నాయనడంలో సందేహం లేదు. ఎందుకంటే ఎలక్ట్రానిక్ మీడియా ఎక్కువ అవుతున్న ప్రస్తుత రోజుల్లో ఇంకా జానపద సాహిత్యం పఠించి పిల్లలు పాడుతున్నారంటే హర్షించ వలసిన విషయమే.



వివాహాన్ని వేడుకలలో ఒక వేడుకగా తలుపుదగ్గర పాటలు పాడుతుంటారు. ప్రాచీన కాలంలో తలుపుదగ్గర పాటలు దేవాలయాలందు మాత్రమే పాడేవారు. కానీ క్రమక్రమంగా జానపదులు పాడే విధంగా ప్రచారం పొందాయి. సంఘములోని ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను అనుసరించియే ఆనాటి దేవాలయములలో పాటలు పాడుతుండేవారు. ఆ తర్వాత ఆ సంప్రదాయాలన్నీ క్రమక్రమంగా అంతరించి పోతుండడం వల్ల జన సామాన్యానికి దగ్గరలో ఈ పాటలు చేరినవి.

తలుపు దగ్గర పాటలు దేశీయమైనవి కావనియు తమిళ భాష నుంచి అప్పు తెచ్చుకున్నామనియే కృష్ణశ్రీ గారు పేర్కొన్నారు. తెలుగులో 15వ శతాబ్దము వరకు తలుపుదగ్గర పాటలు లేవనియు, తమిళములో 11వ శతాబ్దానికే తలుపుదగ్గర పాటలు ఉన్నాయని ప్రాచీన గ్రంథాలు చెప్తున్నాయి. కాబట్టి తమిళం నందలి తలుపు దగ్గర పాటలను అనుసరించియే తెలుగులో ఈ పాటలు వాడుకలోనికి వచ్చెనని కృష్ణశ్రీ గారి అభిప్రాయం. కాని ఈ పాటల యందు కూడ తెలుగుదనం కన్పిస్తూ ఉంటుంది. కాబట్టి తలుపుదగ్గర పాటలు దేశీయ మైనవని చెప్పొచ్చును.

నెరవేర్చుకొనుట. చివరిది వదినా మరదళ్ళ మధ్య జరిగే సంవాదంగా చెప్పుకోవచ్చు. ఈ పాటలు చాలా వరకు శృంగార ప్రధానంగానే ఉంటాయి. ముందు వధూ వరుల మధ్య జరిగే సంవాదమును ఒక పాట ద్వారా పరిశీలిద్దాం.

"తరుణుల గూడక యుండిన
పూలదండలు ఎక్కడి వోయి
హరి హరి నేనే మెరుగను
భక్తులు అర్పించిరి ఓ చెలియా
సరస భాష్య నీ యధరము నొక్కిన
సారసాక్షి ఎవరోయి
తరుణిరా అది యొక ఫలమని
చిలుకలు తగిలి పోయెనే
సారసాక్ష నీ మేనున
తెల్లని చందన మెట్లదివోయి
పూలతోటలో విహరించగా
యా పుప్పొడి రాలెనే తరుణీ" 55

అంటూ భార్య భర్తను అనుమానించు చుండగా భర్త తానే మా అటువంటి వాడను

55. శాంతి, గుంటూరు., వయస్సు 24 సం. బోయవారిపేట, కొరియం ఊం..

కానని నన్ను నమ్మి అంటూ ఆమెను శాంతింప జేయును. అదే విధంగా మరొక పాటను గమనిద్దాం.

"అత్తవల ఇంట్లోన బతికేదమ్మా
నేనగ్ని సాక్షిగా పతికేనమ్మా
అన్న దేవుళ్ళు ఆత్మ బంధువమ్మా
నీ హస్తమున నువ్వాపే యమన్న
చెలియల ఇళ్ళకు పోలేకమ్మా" 56

అంటూ భర్త భార్యను శాంతింప చేస్తూ పాడే పాట. భార్యా భర్తలు సాధారణంగా వారి పేర్లు కాకుండా వేరే పేర్లతో పిలుచుకుంటూ ఉంటారు. భార్య భర్తనుద్దేశించి పాడే పాటను ఒకదాన్ని గమనిద్దాం.

ఓ కృష్ణా నీ చక్కని దేహము
నల పెరిగిన దేహము
నల్లని వాడని జనులు పొగడగా
కష్టాలంతా నీ యింట పడగా 57

అంటూ భార్య భర్త సౌందర్యాన్ని చూసి ఒక ప్రక్క మెచ్చుకుంటూ, మరో ప్రక్క ఈసూయలతో పాడిన పాట అది. ఆ విధంగా భర్త భార్యను తెలుపు చేయమని

56. అనసూయ, వల్ల.., వయస్సు 32 సం॥, మురమళ్ళ, ముమ్మిడివరం మం॥.
57. బేబి, పెట్ల.., వ. 36 సం॥, వానపల్లి, కొత్తపేట మం॥.

బ్రతిమాలుతుంటే చివరికి తెగిన పలికిన మాటల్లో ఈ పాటలో గమనిద్దాం.

"సైనంటి మీ మాట నోటిలో మాట
కాలానికి మీరు కట్టుబడి వస్తారా
మీ ప్రియురాలు సుఖంగా ఉండంటారా
ఇప్పుడు మీ బిడ్డ కావడి పొంది
చాలు చాలు నీతో సంసార సుఖాలు
తలుపు తియ్యను పోండి మీదారిన మీరు" 58

అంటూ తలుపు తీసి భర్తను తిడుతూ భార్య పలికిన మాటలవి. అప్పుడు భార్యను శాంతింప చేయుటకు భర్త ఆమెను బుజ్జగిస్తూ పాడే పాటను గమనిద్దాం.

"నిన్ను పోలిన భార్య మెవ్వరికి దక్కను
నాలాంటి భర్త ఇంకెవ్వరికి దొరుకును
మనలాంటి సుఖ సంతోషాలు ఎవ్వరికి కలుగును
మనదే అవుతుంది అందరికంటే మంచి కాపురం" 59

అంటూ భర్త భార్యను బుజ్జగిస్తాడు. సీతారాములకు చెందిన తలుపు దగ్గర పాటలందు దశావతారములు నిరూపింపబడినవి. శ్రీరాముడు అనుకూల

58. నాగమ్మ, కొంటె ., వయస్సు 44 సం॥, పెప్పర్తి, కారిపేట, నేదునూరు.
59. సత్యవతి, పిట్ట ., వ. 46 సం॥, పోచెలు, పాకులు మం॥.

నాయకుడు, ఏకపత్నీవ్రతుడు. ఈ క్రింద సీతారాములకు సంబంధించిన ఒక పాటను గమనిద్దాం.

"తలుపు తియ్యవే సీతా తరుణి రామెమ్మ
చేపమత్స్యావతార మెత్తి మడుగులో జొచ్చినావే
చేప మత్స్యవతారు డైతే మడుగులలో ఉండరాదా
మావద్ద పని లేమయ్యా దశరథా పుత్రుడా మావద్దా
కూర్మవతార మెత్తే కుంభని యెత్తినావు
కూర్మవతారు డనే సీతాదేవి కూర్మవతారు డవే
కూర్మవతార మైతే కురుకుగా ఉండరాదా
మావద్ద పని లేమయ్యా దశరథ కుమారా
నరసింహవతార మెత్తి హిరణ్య కశిపుని చంపినావే
నరసింహవతారు డనే సీతాదేవి
నరసింహవతారుడవైతే నవ్వర చిన్నవాళ్ళ
నవ్వుల తెలుసు పోర దశరథ పుత్రు మావద్ద" 60

అంటూ రాముని కున్న పది అవతారముల గురించి వివరించడం జరిగింది.

తల్లీ సంబంధమును తలుపు దగ్గర పాటలలో శివ పార్వతుల సంవాదాన్ని

60. సుబ్బమ్మ, నాటు., వ. 52 సం॥, భైరవపాలెం.

ఎక్కువగా పాడుతుంటారు. అటువంటి ఒక గీతాన్ని పరిశీలించండి.

ఏ కాన్కతెలా భావము చెప్పేద

వాకిలి తీయవే గౌరి తలవాకిలి తీయవే గౌరి

వాకిలి తీసెద భావము చెప్పెద

ఓంకారము తెలపవే స్వామి

సారము తెల్పు

కోరివచ్చును స్వామి నిన్ను కోరివచ్చును

కోరివచ్చిన కామ్యమైతే కూడి ఉండవే

గౌరి నను కూడి ఉండవే గౌరి

చేరితి నీ పాద పద్మములు

దారి చూపుము స్వామి మాకు దారి

దాని మార్గమును చెప్పెద నీ

మనసప్పగించవే గౌరి నీ

హస్తమస్తక సంయోగం నాకప్పగించావని

స్వామి నేనప్పగించానని

ఇది మంచి దిదిగో రహస్యం

పరచే బాటకు దారి నీవు

అంతా మీరే నిండి యుండిన బోలేశ్వర

గలవయ్యా స్వామి బోలేశ్వర గలవయ్యా[61]

అయూ ఈశ్వరుని పాద పద్మములకు చేరు దారిని చూపు మనగ మనస్సును శివుని యందు లగ్నం చేసి జగమంతా నిండి ఉంటాడు నాదేవుడు అని గ్రహిస్తే మోక్షం వస్తుందని శివుడు పార్వతికి బోధించెను.

పౌరాణిక ఇతివృత్తముల తో ఉన్న పాటలే ఎక్కువగా ఉండడం వల్ల జానపదులు పౌరాణిక దంపతుల వలె వధూ-వరులను సుఖ సంతోషాలతో జీవనం సాగించవలెనని విషయం కన్పిస్తూ ఉంటుంది. అదేగాక దేవతలు మానవులు వేరు వేరు కాకుండా ఒకరే అని అభిప్రాయ సమన్వయం దృష్టిలో ఉంచుకుని జానపదులు పాటలు పాడుతుంటారు. ఆధునిక మైన పాటల యందు సాంఘిక ఇతివృత్తాలు కన్పిస్తూ ఉంటాయి. అటువంటి పాటను గమనిద్దాం.

ఎంత సింగార పెళ్ళి కొడుకమ్మో

కళ్ళు చూస్తే వాలకనుల మల్లో

ముద్దులాంటి ఈ బొమ్మను ఇస్తున్నా వమ్మో

61. లక్ష్మి, కూరాటు., వ: 40సం॥, కె.మామిడాడ, పెదపూడి మండలం.

చక్కని చంద్రుడు ఏలుకుంటాడమ్మా

రాబోది రాజులకు రారాజమ్మా

మా బంగారు బిడ్డను చల్లంగా చూస్తాడమ్మా 62

అంటూ సాంఘికాంశాల ఇతివృత్తాలతో కూడిన పాటలు పాడుతుంటారు.

వధూవరులను ద్వారము దగ్గర ఆపి ఆలుమగల పేర్లను చెప్పించుట కూడా జానపదుల ఆచారంలో ప్రధానంగా ఉంది. అటు వంటి పాటను గమనిద్దాం.

శ్రీరామా నీ భార్య పేరేమి చెప్పుమా ఆ

పేరు నీవు చెప్పగ విన కోరితి సుమా

అంత నీ పేరుకై ఎదురు చూస్తున్నా నమ్మా

పేరు చెప్పి ఇంటిలోకడుగ పెట్టమ్మా 63

అంటూ తలుపు దగ్గర భార్యాభర్తల పేర్లు చెప్పిస్తుంటారు. ఈ సంప్రదాయం ఒక్క తెలుగు జానపదుల వారిలోనే గాక భారత దేశమంతటా వ్యాపించి ఉన్నది. వధూవరులచే పేర్లు చెప్పించినప్పుడు ఇద్దరూ సిగ్గుపడుట సహజము. సిగ్గు పడుట అను మధుర భావనతో కూడిన మనోహర దృశ్యమును చూస్తూ పెద్దలందరూ ఆనందిస్తుంటారు. పెద్దలు నిశ్చయించిన పెండ్లి యందు వాత్స్యవేల

62. మంగయ్యమ్మ, పంతగడ.., వ: 32 సం॥, భీమక్రోసిపాలెం గ్రామం.
63. లక్ష్మీబాయి, అడప.., వయస్సు 36 సం॥, మన్యక పల్లి, పామర్రు మం॥

ఈ మధుర భావన కన్పిస్తూ ఉంటుంది. నిద్ర పడుతూ ఒకరి పేరు ఒకరు పలుకుటలో ఇముడి ఉన్న మధుర భావనను వారిద్దరే గాక మిగిలిన వారందరూ అనుభవింపవలయునను తలంపు కొఱకే ఈ సంప్రదాయమును ఈ పాటల ద్వారా ఉద్భవిస్తాయనవచ్చును. ఈ మధుర భావనను మన కన్నులకు కట్టినట్లు చూపుటకును అనుభవించుట కొఱకే ఈ పాటలు నేటికినీ జానపదుల నోళ్ళలో నానుతున్నవి.

తలుపు దగ్గర పాటల యందు అన్నా చెల్లెళ్ళ దెబ్బలాటలు కూడ పేర్కొన వచ్చును. వీనియందు రాబోవు తరమునకు ఇప్పటి నుండియే మేనరికమును స్థిరపరచుకొనుట కన్పిస్తూ ఉంటుంది. వీనియందు వివాహమైన తర్వాత పెండ్లి కూతురు అత్తవారింటికి అడుగు పెట్టగానే పెండ్లి కొమారుని చెల్లెళ్ళుగాని, అక్కలుగాని ద్వారము వద్ద నిలబడి ఉండి వారి కోరికలన్నింటినీ నెరవేర్చుకొనునంత వరకు వారిని లోనికి పోనీయకుండ అడ్డుతగులుతుంటారు. ఇక్కడ ఆడబిడ్డ కోరికలలో ముఖ్యంగా చీరలు, నగలు గాక తన బిడ్డకు మేనరికమును స్థిరపరచుకుంటారు అటువంటి విషయమంతా పాడే ఒక పాటను గమనిద్దాం.

అన్నా నా అన్నా ఓ బాగా గ్రాళ్ళన్నా

తలుపులు మూసిన వారు ఎవ్వరు

ఏ తలుపులు ఆగాగా తెరిచి

బుద్ధ వరు లెన్నా నో చెల్లెలినో అన్నా

ఎందుకు తలుపేసావే చెల్లి

కారణం చెప్పవమ్మా నా బంగారు తల్లి 64

అంటూ అన్న చెల్లెలు తలుపు వేయగా దేనికేమి కావాలి నా చెల్లెమ్మా అని ప్రశ్నించే సందర్భంలోనిది పాట.

ఆ విధంగానే వదినా మరదళ్ళ సంవాదమున కూడ తలుపు దగ్గర పాటలుగానే పేర్కొన వచ్చును. వీనియందు వదినా మరదళ్ళు ఒకరు తలుపును మూయగా, రెండవ వారు తలుపులను తీయుమని బతిమాలుటయు వీరి మాటలలో ప్రధానంగా కన్పిస్తూ ఉంటుంది. ఈ పాటలు అన్నియు హాస్య ప్రధానము గనే ఆహ్లాదమును కల్గిస్తుంటాయి. అటువంటి పాటను ఒకదాన్ని గమనిద్దాం.

మీ యన్న గారితో కూడ మెంగేంబుక నేవచ్చినాను

నన్ను దక్షంగా చూచు కునే బాధ్యత మీది

64. యూసఫ్ రాణి, గాదె., వ: 34 సం॥, అనాతవరం, అయినవిల్లిమం॥.

# హాస్యప్పాటలు

మరదళ్ళంటే పచ్చగా చూసుకున్నా

పతికి అని నిజముగాను తలుపు తీయవే

చెలియ నా పంతము ప్రజ చెల్లించు కొంటె నందు

తలుపు తీసె వదినా మరదళ్ళు రుస బుంజిరి 11

అంటూ వదినా మరదళ్ళ సంవాదము హాస్య భరితంగా ఉంటుంది.

ఈ విధంగా తలుపు దగ్గర పాటలు తూర్పు గోదావరి జిల్లాలో వివిధ ప్రదేశాలలో జానపదులు పాడుతుంటారు. కాలక్రమంలో నేటి సమాజంలో అంతరించి పోతున్న ఈ సంస్కృతిని జానపదుల మనో భావాలను జన సామాన్యంలో నిలుపవలసిన గురుతర బాధ్యత మనపై ఉన్నది.

నవ రసములలో హాస్యము రెండవది. దానికి హాసము స్థాయీ భావము, శ్వేత వర్ణము కలదు. హాస్యమనగా నవ్వు హాసమును కలిగించునది హాస్యము. మన సారస్వతమున శృంగార రసమునకు ఇవ్వబడిన ప్రాధాన్యము మరి ఏ రసమునకు ఇవ్వలేదు. ~~అపారమగు~~ ఈ ఆంధ్ర సారస్వతమున ఇది చాలా కొద్దిగా కలదు. హాస్య రసమును గురించి ప్రాచీనులు చాలా విధములుగా పేర్కొన్నారు. భరతుని నాటక శాస్త్రమున హాస్య సంబంధమగు గద్యములను, ఆర్యలను గలవు వీని యందు హాస్యమునకు హాసము స్థాయీ భావము అనియు, పర వేషాలంకారము వల్లించి చెప్పుట మొదలైన వన్నీ విభావములనియు తెలుపబడినవి.

సాహిత్య దర్పణము ఈ రసవిషయమునే కాక రసాభాసా భేదముల విషయమునను నాట్య శాస్త్రముతో ఏకీభవించుచున్నది. ధనుంజయుని దశరూపకము కూడ నాట్య శాస్త్రముతో హాస్యము విషయంలో ఏకీభవించుచున్నది. కావ్యానుశాసన, నాట్య దర్పణ రసార్ణవ సుధాకర-కర్తలు పై అలంకారికులతో ఏకీభవించిరి. ఈ అలంకారికుల నిర్వచనము ప్రకారము వికృతమైన ఆకార చేష్టాదుల వలన హాస్యము కలుగుననియు,

వికృతాకార చేష్టాదులు గలవి ఆలంబనము కాగా వారి చేష్టలు ఉద్దీప
నముగ ఉంటుననియు, కన్నుల బిగించుట మొదలైనవన్నీ హాస్యములో
స్పష్టంగా కన్పిస్తుంటాయి. హాస్య విషయమై చాలామంది విమర్శకుల
అభిప్రాయములు వేర్వేరుగా ఉన్నాయి. హాస్యరస నిర్వచనము చాలా
కష్టతరము. నిజమైన హాస్యము మెదడునుండి పుట్టినది కాదు. హృదయం
నుండి స్రవించునది. హాస్యమనగా వెకిలితనం కాదు. దాని అసలు స్వరూపమే
ప్రేమ. హాస్యాన్ని పాశ్చాత్యులు మూడు భాగములుగా విభజించిరి.
1. ఉత్తమ హాస్యము 2. చమత్కృతి 3. వ్యంగ్యము అని
శ్రీమతి వేదవల్లి తాయారు గారు తమ గ్రంథంలో పేర్కొన్నారు. ఆ విధంగానే
సంగమేశం గారు హాస్య సృష్టికి మన కవులు అనుసరిస్తున్న కొన్ని మార్గాలను
తెలియజేసారు. 1. శబ్ద సంబంధమగు వికృతి 2. అర్థ సంబంధమగు
వికృతి 3. కథా గాథలలో వస్తు చాతుర్య ఘటనా వికృతిని కల్పించుట.

హాస్యమును అనేక విధములుగా ప్రదర్శింప వచ్చును. పాత్రల
శరీరము యొక్క గాని, అవయవముల యొక్కగాని వైకల్యము చే కలిగించు
హాస్యమొక విధము. ఏదైనా ఘన కార్యము చేస్తే ప్రతిజ్ఞా వాక్యములు
పలుకుతూ హాస్యాన్ని పుట్టిస్తారు. హాస్యము తక్కిన రసముల వలె గాక

కొన్ని కాలములలో స్థాయి నందుకొని ఆనందమును కల్గించును. హాస్యరస పోషణకై కావ్యములందు కవులు నర్మ సచివుని పాత్రను సృష్టించిరి. నాటకములందు హాస్య పాత్ర సృష్టికై విదూషక పాత్రను సృష్టించిరి. కాని ఇతడు తిండి పోతు, స్థూల కాయుడు, భయస్థుడు. ఇతడు నాయకునకు సహాయకునిగా ఉండి అతనికి నాయికా సమాగమమును కల్గించుట యందు సమర్థుడై ఉండును. హాస్య ప్రియుడు విదూషకునిలో భోజన ప్రియత్వమే ఎక్కువగా కన్పిస్తుంది.

జానపద సాహిత్యంలో హాస్యము సహృదయ హృదయ రంజకముగా పోషింపబడినది. జానపదులచే ఈ హాస్యము ఉపయోగింపబడుచుండుటచే ఇది కొంచెం మోటుగా ఉంటుంది. సున్నితమైన హాస్యము జానపదులలో అరుదుగా కనిపిస్తూ ఉంటుంది. శిష్ట సాహిత్యము నందు కన్నా పామర సాహిత్యం నందే ప్రజా జీవనము అధికముగా ప్రతిబింబింపబడుచున్నది. పామర సాహిత్యము జాతి జీవనానికి ప్రతిబింబముగా ఉంది. అట్టి పామర సాహిత్యం నందు గల హాస్యం 'మన జాతి హాస్యము'. ఇది ప్రతిబింబమునిచ్చి ఉండును. ఆయా సందర్భముల కనుగుణంగా పాటలే పాటలు అనేకం తెలుగు భాష యందు పుట్టినాయి. ఈ పాటలన్నియు సమయము

సందర్భము, సంప్రదాయము, సామరస్యము మున్నగు వానిపై ఆధార పడి, సామాజిక జీవితములో నిత్య నూతనముగ చైతన్యమును కలిగించు కావ్యమును అందిస్తున్నాయి.

శుభ కార్యములందు విందునకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. వివాహ సమయంలో జరిగే విందుకు ఎంతైనా ప్రాముఖ్యం ఉన్నది. పెండ్లి కుమార్తె తండ్రి క్రొత్తగా బంధువులైన వియ్యాల వారికి ఏ విధంగా లోపము జరుగనీయక అన్ని సౌకర్యాలను ఏర్పరచి విందు భోజనాలు పెట్టి వారిని సంతృప్తి పరచును. అయినను ఆ వియ్యాలవారు పెండ్లి కుమార్తెకు సంబంధించువారు చేయు విందు వినోదములందు అనేక విధములైన లోపములను ఎత్తి చూపుచూ వారిని హేళన చేస్తుంటారు. ఈ విధంగా ఇరు పక్షాల వారు వ్యంగ్యంగా పరిహాసకరు వేళాకోళము చేసుకొనుచుందురు. కాని ఇరువురునూ మనసునందు ఏమి ఉంచుకొనక పెండ్లిలో ఇదంతా ఒక తంతుగా, వినోదముగా భావిస్తారు.. విందు సమయమున ఆడపెండ్లివారు వడ్డింపని పదార్థములను కోరుకొంటారు. విందునందు వారు కోరిన పదార్థములు లేకపోతే అది లేదు, ఇది లేదు అనుచూ వారిని వెటకారంగా హేళన చేయుదురు. ఇట్లు పెండ్లి కుమార్తె వారిని

హేళన చేయడమే వారిముఖ్య ఉద్దేశము.

"ఈతాకుల యిల్లు గట్టి మొగిలాకుల పందిరేసి
చేసేరే మామగారు తమ కూతురి పెండ్లి"[65] అనుచూ

భోజన సమయం నందు పెండ్లి కుమారుని తరుపువారు ఈ పాటలతో ప్రారంభిస్తారు.

ఏలాగ భోంచేతుమా ఈ పప్పుకూడు
మేమేలాగ భోంచేయుము
బాలా పెళ్ళిళ్ళలో ఈలాంటి విందు
మేమేలాగు భోంచేయుము
విస్తళ్ళు వేసారు చారడేసి చెప్పుకోవండి
హస్తంబు కలుపుటకు అసలే చోటులేదు
ముక్కిన బియ్యం వండిరి వాటిలోకి
ముద్ద పప్పే వేసిరి
చెప్పుకుంటే సిగ్గేయుంది
చెయ్యి కడగను బొట్టు లేదు.[66]

అంటూ వియ్యాలవారు పిసినారి వారని హేళన చేస్తుంటారు.

65. శారద, గుంటు., వ: 32 సం॥, నరేంద్రపురం, కొత్తపేట మండలం.
66. కురిరంపమ్మ, పులిదిండి; వ: 35 సం॥, నాగపల్లి, కొత్తపేట మండలం.

దెబ్బలాట చేయనుచు ఆహార పదార్థములన్నిటి యందు కారము ఎక్కువ వేశారని లబ్బు బిలే తేల పాకములో మట్టి చేరినదనియు వెక్కిరియురు. విందును సరించో గాక వడ్డించే వదిన గారి వడ్డాగము ఉడికి పోయిందని, వడ్డిస్తున్న వదిన గారిని కూడా వేళాకోళం ఆడిస్తూ పాడే పాటను ఒక దానిని గమనిద్దాం.

విందు చేసినారే వియ్యాల వారింట్లో
వారికే దాలకే రమ్మని మట్టి వియ్యాల వారు
గొప్పగా చేరింట్లో అప్పడాలంత్రైరు.
ఒక్క నాకైనాను వడ్డించి ఎరుగరు
పప్పు ఉడక లేదు ఒడియం వేగలేదు
అరటి కాయ కూర అసలే వెయ్యలేదు.
అరసుప వండలేదు వెయ్యాలేదు
లబ్బు ఉండటు వరి బువ్వన ఎరుగరంట
పొట్టి బావగారు కొట్టు పెత్తనంబు
పసరు టూకాతో గాని వద్దా చెయ్యలేదు 67

అందుకే వియ్యాల వారిని మట్టి వారని హేళన చేస్తుంటారు. ఆనాటి విందులో

67. సత్తెమ్మ, దున్న., వ: 39 సం॥, కత్తిగొంది, తాళ్ళరేవు మండలం.

ఉన్న లోపాలన్ని వారు ఎత్తి చూపిస్తారు. అప్పడం వడ్డింప లేదనియు, అరటి కాయ కూర లేదనియు అసలు లడ్డు, జూరు, జిలేబిగాని వేయలేదని వారికసలు ఈ వంటలు తెలియవని హేళన చేసిరి. ఇటువంటి పాటలన్ని వినోదము కొరకు పాడినవే గాని ఆడ పెండ్లి వారిని తప్పు పట్టుటకు కాదు. అటువంటి పాటను ఒకదానిని గమనిద్దాం.

"అప్పడాలు వడియాలు తప్పిపోయెనే
చెప్పుకుంటే సిగ్గు చేటు
పులుసులోన ముక్కా లేదు చక్కా లేదు
ఉన్న పులుసు ఊరసనాయల కంపుకొడుతుంది
బూరులైన వండలేదు ఎంత బుద్ధిమంతులే!"68.

అంటూ చేసిన విందు గురించి అప్పడాలు మంచివి కావని పులుసు లోని సరియైన ముక్కలు లేవని హాస్యంతో కూడిన పాటలు పాడుతుంటారు.

పెండ్లి కుమారుని తరుపువారు పెండ్లి కూతురు తల్లిదండ్రులను, అన్నదమ్ములను. సిద్ధార్థ గంధ వారు అవహేళన చేస్తుంటే వారుకూడా ఊరు కోకుండా పెండ్లి కుమారుని తరుపు వారి యొక్క వేషభాషలను, నడవడికలను ఎత్తి చూపిస్తూ అనేక విధములుగా వారిని వేళాకోళము చేస్తారు. ఇటువంటి

---

68. బుల్లెమ్మ, కమ్మె.., వ: 44 సం॥, ఉప్పంగల, తాళ్ళరేవు మం॥

హేళనయందు వ్యంగ్య సంభాషణ మునందు ఒకరినొకరు తక్కువ కాకుండ సరిసమానంగానే ఉంటారు. అప్పుడప్పుడూ వధువు వారిదే పై చేయి ఉంటుంది. ఆవిధంగానే అప్పుడప్పుడు వరుని తరుపు వారిదే పై చేయి ఉంటుంది. మగపెళ్ళి వారిని హేళన చేస్తూ పాడే ఒక పాటను గమనిద్దాం.

వచ్చిరమ్మ వియ్యాల వారు
అచ్చమైన మర్కటముల బారు
బాగుగా అరటాకు వేయబోతే
చేరనీయక వద్దు పొమ్మని
నారికేళపు బాప బొంపే
బారుగ పరిపించ మనిరి
గొప్పవాడను కొంటె యీ పగిలో
చెప్పనలవి కాదె వింతముగ 69

అంటూ వియ్యాల వారు మర్కటములా ఉన్నారనియు, వారు చేయు పనులు చెప్పనలవి కాదనియు హేళన చేసిరి. అటువంటి పాటను పరిశీలిద్దాం.

కరగాలినా పుట్టా పుట్టుముల
రయముగా మడి కట్టు మారవే

---

69. సీతమ్మ, ఆసవరపు, వ: 46 సం॥, గుంటువారిపేట, కరీంనగరం.

గాంగాలో బొంప్రాలు పుట్టా గోచుల

సవలించు కొనిరో

వారికి మంచి అరిటాకులా

మాటి మాటికీ మేమెయ్య బోతే

సువర్ణదానులు పోసున్నాయని కావాలనడిగితే తెమ్మన్నారు

కమ్మనైన కంది పప్పు తెచ్చి ఘనంగా

మేము వడ్డించ బోతే

కావాలి తేతెమ్మ నేరు

మంచి మంచి ఆవుల పెరుగు

మాటి మాటికి వడ్డించ పోతే వార్చినా

వెర్రుని గంజి ఉప్పువేసి తెమ్మనేరు 70

అంటూ వియ్యాల వారు అనాగరికులని హేళన చేసిరి. ఈ పాటలో వియ్యాల వారికి మంచి రుచికరమైన పదార్థములు వడ్డించినా గాని వారు అవి బాగా లేవు అంటూ వాళ్ళ అతి తెలివిని వారి ఏలియ చేసి కున్నారని ఎత్తి పొడుపు మాటలతో పాడిరి పాట. ఈ విధంగా వాళ్ళను వేళా కోళం చేస్తూ పాడే మరో పాటను గమనిద్దాం.

---

5. సుబ్బమ్మ, జోగి., వ: 47 సం॥, కడియం మండలం, రేకవరం.

ఇక్కడ కూరలు కొత్తవి గాదంట

నక్క దోసతోకాని కార్యము కావు

లచ్చ బీతేళ్లు లావుగాలేవంట

గచ్చు పచ్చడి తెచ్చి వాళ్ళకు పెట్టండి 71

అంటూ వియ్యాలవారికి ఏ వంటకాలు వడ్డించినా నచ్చడం లేదు గచ్చు పచ్చడి పెడితే బాగా తింటారేమో పెట్టండి అంటూ హేళన చేస్తూ పాడిన పాట ఇది. పెళ్ళికి బంధువులు వస్తారు. వాళ్ళంతా ఏకమై అప్పుడప్పుడూ పెళ్ళి కార్యక్రమంలో ప్రారంభమవుతుందనగా పాటలు పాడుతుంటారు. ఆవిధంగా పాడిన పాటల్లో ఒకదాన్ని పరిశీలిద్దాం.

'చక్కని ముక్కు నమ్మా పై చూపులు ఎరగనిది

కనుబొమలు ఎత్తనిది అందాల రాణి

పెండ్లి అయితే పెళ్ళికొడుకు- అన్ని చూపించి

వరుస్ని తన వాళ్ళ చేసుకుంటాదీ సమ్మలాటి

రంభమ్మా చూడ్దాం మన అందాల రాణి పెళ్ళి

మళ్ళీ రాదు మళ్ళీ ఈ సంబరం' 72

అంటూ పెళ్ళి కుమార్తెను ఉద్దేశిస్తూ పాడిన పాట ఇది. అదే విధంగా పెళ్ళి

71. గంగమ్మ, సబ్బేటు., వ: 50 సం॥, రఘుదేవపురం గ్రామం, సీతానగరం మండలం.
72. అనంతలక్ష్మి. బీర., వ: 42 సం॥, రాపాక గ్రామం, సీతానగరం మం॥.

అయిన తర్వాత వధువుని వరుని ఇంటికి తీసుకొచ్చేటప్పుడు పాడే పాటను ఒకదానిని గమనిద్దాం.

సుందరాంగి వదిన రావే
ఎందుకు వేళాయెను
పొందుగాను పిలిచినారు
మందయాన రాగదే
కంది పప్పు వండినారు
దండిగా భోం చేయుమా
ఎంత కొట్టించినా నెయ్యి
అందరినీ అడుగుమా
పచ్చళ్ళైనా తెచ్చుతారే
పార వేయ నను మీ
దబ్బకాయంత ముద్ద వేస్తే
సర్వ కుంభాన వస్త్రా[73]

అంటూ పెళ్ళికూతురు తల్లిని వేళన చేస్తూ పాడిన పాట ఇది. ఆవిధంగానే వియ్యపురాలి ఆకారమును చేష్టలను, ఆకార వికారములను వేళన చేయుట యేగాక

73. కనకమ్మ, నారపగోలు., వ: 30సం॥, దోసకాయలపల్లి, కోరుకొండ మం॥.

ఆమె కులమును కూడ హేళన చేయుట ఈ క్రింది పాటలో గమనిద్దాం.

ఎక్కడిదిరో వియ్యపురాలిది మాటగ

కులమన్నా లేనిది హరిజనకుల మన్నా

ఎరుగనో ఎరుగని వేళలో మేము వియ్యమొందితిమని[74]

అంటూ వియ్యపురాలి కులమును గూర్చి పాడుట పై పాటలో గమనించ దగ్గ విషయం. అదే విధంగానే పెండ్లి కుమారుని తల్లి, బంధువుల కూడ వియ్యపురాలిని ఆమె అక్క చెల్లెళ్ళను అన్నదమ్ములను కూడ హేళన చేయుట ఈ క్రింది పాటలో గమనిద్దాం.

వియ్యపు రాలా జ్జాను

విసరు కొసుడు పచ్చనలకు

అటు ఇటు అరుగు చూ

అక్షర లేని మాట లాడు కొనుచూ

ఆమె అన్నదమ్ముల అంతకంటె

పేరు గట్టు కుంటా వచ్చిరయ్యా[75]

అంటూ వియ్యపురాలి అక్క చెల్లెళ్ళను, అన్నదమ్ములను పరవాగా ఎకిరిస్తాం టారు. ఈ విధంగా ప్రతి పెళ్లి యందు ఏదో ఒక సందర్భములో స్త్రీలు,

74. కొంతకుంతి, కుంబె., వ: 49 సం॥, కృష్ణుని పాలెం, గోకవరం మం॥.
75. సుధాప్రకాంతి, కోలపూడి., వ: 54 సం॥, వెదురేశ్వరం, రావులపాలెం మం॥

పురుషులు , పిల్లలు , వినోదము కొరకు పాటలు పాడు కుంటూ ఉంటారు. ఈ పాటలన్నియు వారిని నొప్పించవు. సరదాగా ఒకరి నొకరు వేళాకోళం చేసుకుంటూ పాడు కుంటూంటారు. ఈ హాస్యపు పాటలతో వారు పగలంతా కష్టపడి పని చేసిన శ్రమను మరిచి పోవటానికి దోహదం చేస్తుంటాయి. దీని వల్ల వారు రాత్రంత నిద్రపోయి తెల్లవారగనే వారి వారి పనులకు వెళ్ళుతుంటారు. ఈ పాటలన్నియు వారియొక్క జాన పదుల జీవన వైభవాన్ని తెలియ చేస్తున్నాయి.

# కన్నీటి పాటలు

స్మృతి గీతాన్ని లేదా స్మృతి కావ్యాన్ని ఆంగ్లంలో 'ఎలిజీ' అంటారు. దీన్ని శోక గీతమని శోక కావ్యమని పిలుస్తుంటారు. 'ఎలిజీ' అనే పదము 'ఎలిగాస్' అనే గ్రీకు పదం నుంచి పుట్టింది. స్మృతి జ్ఞాపకం, తలంపు, ధర్మశాస్త్రం అలంకార విశేషం, స్మరణం, ఎఱుక, అభిలాష, బుద్ధి అనే అర్థాలున్నాయి. ఈ కన్నీటి పాటలు వస్తువును పురస్కరించుకొని అనేక రకాలుగా ఉంటాయి.

తమకు ఆప్తులైనవారు ఇష్టమైన వారు, సన్నిహితులైన వారు మరణించినప్పుడు దుఃఖం రావడం సహజం. వారి శరీరం మట్టిలో కలిసిపోయినప్పటికిని వారి స్మృతి వెంటాడుతునే ఉంటుంది. వారితో వారి కున్న సంబంధాలను గుర్తు తెచ్చుకుని తలచుకొని తలచుకొని ఏడుస్తుంటారు. ఆ సందర్భంలో ఆ ఏడుపులో పాటలు పుట్టుకొస్తుంటాయి. వాటినే మనం కన్నీటి పాటలుగా పేర్కొనవచ్చును. ఈ విధంగా మరణించిన వారి విషయాలను స్మరిస్తూ పాడే పాటలే అల్లుకొన్న కావ్యాలే స్మృతి గీతాలుగా స్మృతి కావ్యాలుగా ప్రసిద్ధికెక్కాయి. ఇలాంటివి జానపద సాహిత్యంలో చాలా ఉన్నాయి. ఈ స్మృతి గీతాలు చాలా విధాలుగా ఉంటుంటాయి.

లాలో లాలో లాలమ్మ లాలి ఓయి రామ రామయ్య

ఏడవకు ఏడవకు ఎర్రి నాతల్లి ఓయి రామ రామయ్య

ఆ పన్నెండు చేతుల్లా దుర్గమ్మ కలదమ్మా ఓయి రామ రామయ్య

ఆ శివి చూస్తే ఎలా ఉన్నదో ఓయి రామ రామయ్య

ఆ వెయ్యి కళ్ళతల్లి ఆడోవి ఓయి రామ రామయ్య

చూడ చక్కని తల్లి ఆడోవి నాదో " "

ఆ కన్నుల్లో ఎత్తేటి కనక దుర్గమ్మా " "

వా ఆకుగా బెజవాడలోన వెలసితివా " "

ఆనో కొండ మురాన నిత్యతోరగమేనా " "

ఏడవకు ఏడవకు ఎర్రి దుర్గమ్మా " "

నీ దుఃఖము చూస్తే మేము పోలేము " "

అంటూ దుర్గమ్మను ఎలా ఊపారో " "

పూల బాదాలపై పరుండ బెట్టి " "

అంతట దుర్గమ్మ ఎలా ఉన్నదో " " 76

ఆ కనుమూసి దుర్గమ్మ కను మూసినదో అమ్మా దుర్గమ్మా అంటూ

దుర్గమ్మ తల్లిని ఉద్దేశించి పాడిన పాట ఇది. ఈ పాటలో భక్తులు దుర్గమ్మతల్లి

76. కోటేశ్వరి, నాతి., వ: 48 సం॥, కట్టుంగ, ఆత్రేయపురం మం॥.

ఆమె పడుతున్న కష్టాలన్నీ వర్ణించినారు. ఈ కన్నీటి పాటలలో చాలాకొ ఇతి వృత్తానికి సంబంధించి ఉంటుంటాయి. అటువంటి ఒక పాటను గమనిద్దాం.

మట్టిలో పుట్టింది మాధ్యాలు ఎల్లమ్మ
అయ్యా గాలినే మును నాపి గాలినే కన్నదా
ఖమ్మనే మును నాసి ఖమ్మన్న కన్నది
ఇద్దరిని కన్నాదమ్మో ఏమి చేసినాది
ఇద్దరినీ కని మేనత్త మేనమామల కిచ్చినది
ఆ మేనత్త మేన మామలు కాకుంటే
ప్రను గొండ పాపకు పోసినారు
ఈ ఇద్దరిని పారోయగుం ఎవరు చూస్తనారంటే
నల్ల నల్లని వాడమ్మో, నామంబు గలవాడు
అయ్యో గోపాల కృష్ణుడు కళ్ళ చూసినాడా
ఏడేడు సముద్రాల ఎలప్పాలు సముద్రాలమ్మో
సముద్రాల ఒడ్డున్న ఊడల మర్రిది
సముద్రాల ఒడ్డున గోపాలకృష్ణుడమ్మో

అయ్యో మళ్ళి మీకు నాకు గోపాల కృష్ణుడు

ఎల్లమ్మ తమాషాని కళ్ళారా చూసేడు

ఎల్లమ్మ దేవి ఏమన్న వాటినల్లా

ఇలా పోరేత్తు ఉన్నాడమ్మా

నేనే పరశురాముని రూపం దాల్చుతుని

ఎల్లమ్మ దేవి కడుపున జన్మించి

ఎల్లమ్మ సంగతి చూస్తాను అంటూ

పరశు రాముడు రూపం దాల్చు కున్నాడ గోపాల కృష్ణ పరమాత్ముడు[77]

అంటూ బాధ పడుతూ ఎల్లమ్మ కు పుట్టిన పిల్లలందర్ని చంపి వేస్తూ ఉంటే చూడలేక పరశురాముడు రూపం శ్రీకృష్ణుడు ధరించి ఎల్లమ్మను నిరోధించ గల్గాడు అంటూ జానపదులు వృత్తాన్ని వ్యక్త పరుస్తుంటారు. ఈ క్రింది పాట పల్లెయులు సముద్రం లోకి వెళ్ళితే గాలి వాన వస్తే వాళ్ళు తిరిగి ఇంటికి రాకపోతే వారి కుటుంబ సభ్యుల రోదిస్తూ పాడే పాటను గమనిద్దాం.

వాల వాల కావు వాల

వాలప్పు కావెళ్ళి ఓలె

ఏడేడు సముద్రాల వాలె

---

77. మహాలక్ష్మి, వాసన చెట్టి, వయస్సు: 48 సం॥, వెంకట కృష్ణాపురం, సామర్లకోట.

ఇల పాల సముద్రాలు వాలే

ఊడల మర్రుంది వాలే

ఊడల మర్రిలో వాలే

ఉగ్గాల పుట్టింది వాలే

ఉగ్గాల పుట్టలో వాలే

జోడు నాగుల మన్న వాలే

జోడు ఏడు కక్కేసి వాలే

ఎలా ఉన్నారు వాలే

గాలివాన వచ్చె వాలే

గౌతమ్మ పొంగింది వాలే

చేలు ఒక్కైనాయి వాలే

ఎరోతి ఉన్నది వాలే

ఎండకే ఉన్న వాలే

ఎండుతూ ఉన్నాయి వాలే

నాదు లెక్క జన్నాయి వాలే [78]

అంటూ వేటక్కై వెళ్ళి సముద్రం మధ్యలో చిక్కుకుపోయిన తన భర్తల గురించి

78. మంగమ్మ. బడుగు., వ: 62 సం॥, మల్లయ్యపేట, రాజమండ్రి రూరల్ మండలం.

ఆ సముద్రం మధ్యలో నాగుపాము వాళ్ళను ఏ విధంగా హింసిస్తుందో నరయ్య బాధపడుతూ పాడిన పాట ఇది. ఆ విధంగానే జానపదులు పౌరాణిక గాథలను ఆధారం చేసుకుని పాటలు పాడుతుంటారు. ఆ పాటలలో వారి యొక్క కరుణ స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది. అటువంటి పాటను పరిశీలిద్దాం.

కలబోది కలబోది కలబోది రాజా అమ్మ నాయనా
కలవాళ్ళు కలవల్లా ఏడుస్తూ ఉన్నారా ,, ,,
దానికే ముత్యాల మేడ అడుగుల్లా ,, ,,
దానికే వజ్రాల ఓవ బల్లల్లో ,, ,,
అంతట ఆ రాజు ఎలా ఉన్నాడో ,, ,,
రేపి వారం నాడు ఏటిగట్టు మీద ,, ,,
ఏ రీతి ఉన్నాను ఆ గట్టు మీదో ,, ,,
ఏ రీతి ఉన్నాను కలబోది రాజో ,, ,,
పొద్దు పొద్దున్న లెగిసి ప్రొద్దున లెగిసి ,, ,,
ముత్యాల రాపెట్టి ముదిపళ్ళు తోమే ,, ,,
నల్లని రాయి మీద నాలుకలు గీసేరు ,, ,,

పువ్వంటి నీళ్ళలో మొకాలు కడిగినో " "

పువ్వంటి నీళ్ళలో తానాలు చేసినో " "

ఇంటికే వచ్చాడు కలబొంది రాజినో " "

తడిబట్ట కట్టేసి పొడిబట్ట కట్టి " "

చద్ది కూడు తిన్నాడ చల్ల తిన్నాడో " "

యేడికూడు తిన్నాడ యెన్న తిన్నాడు " "

గేసుకో పరిచైనా ఏసుకున్నాడో " "

పులి బాష్పలు తాజ కున్నాడో " "

ఉప్పడే మారాజు ఎలా సున్నాడో " "

చేను చుట్టూ తిరిగి సినిమా కెళ్ళో " "

ఎరితి సున్నాడో కలబొంది రాజు " "

నా రాజు తిరిగొత్తుం డో " "

యము కాకులలాగా పడి చంపేసారమ్మో " "

నా రాజా ఓ కల బొంది రాజులు " " 79

అంటూ ప్రతిరోజు వచ్చేదాక నవ్వుతూ ఉండే బిడ్డను వాళ్ళ విరోధులు ఎవరో చంపేసారని విలపిస్తూ తల్లి పాడిన పాట. అదేవిధంగా భర్త మరణిస్తే భార్య ఆరవాపై

79. కౌసల్య, గుంటూరు ,, వ: 44 సం॥, కోలవూరు, రాజనగరం మండలం.

పటి ఒక్క సందర్భంలో ఓ పాటను గమనిద్దాం.

నన్ను విడిచి వెళ్ళి పోయావా నా మొగుడా
నాకు ముద్దవ చెత తారు రానా మొగుడా
నా పిల్లలకి దిక్కెవరు నా మొగుడా
నేను పిల్లలతో జీవనం గడిపేదెలా నా మొగుడా
నేను తల్లి లేని విధవనురా "
నేను తండ్రి లేని విధవనురా "
కొంపా గోడ లేని దిక్కులేని దానిరా "
నేను బొవలేని దిక్కుమాలిన దానిరా " [80]

అంటూ చని పోయిన భర్తపై ఒక భార్య ఆవేదనను వ్యక్తపరుస్తున్న సందర్భములోని ది పాట. భర్త లేక పోతే భార్య కష్టాలు ఎలాగుంటాయో ఈ పాట ద్వారా గమనించవచ్చును.

జానపదులు భారత భాగవతాలను ఆధారంగా చేసుకొని పాటలలో ఉండే సారాన్ని గ్రహించి, ఆ కథలు విని, ఆ కథలలో వారు పడే కష్టాలను వారి బాధను వ్యక్తపరస్తూ పాడే పాటను చూస్తే

80. కలగాకమ్మ, నర్సి., వ: 32 సం॥, నరేంద్రపురం, మలికిపురం మండలం.

నారావగా బాగాలో చెబునా పల్లాల ఏమన్నాలాల

ఏ తాతి సన్నారు ఆరన్న దమ్ముళ్ళు " "

రావగా బాతే రాముడే భీముడే అన్నదమ్ములుగా "

ఒక్క కొండ దాటి వెళ్ళే భీమన్న " "

రెండు కొండలు దాటి వెళ్ళే భీమన్న " "

మూడు కొండలు దాటి వెళ్ళే భీమన్న " "

అయిదు కొండలు దాటి వెళ్ళే భీమన్న " "

ఆరు కొండలు దాటి వెళ్ళే భీమన్న " "

ఏడు కొండలు దాటి వెళ్ళే భీమన్న " "

అంతలో భీమన్నకి మాయా జాలం కన్పించె " "

విప్ప పళ్ళు విప్ప యించుండే " "

ఒక్క పువ్వు కోసి వాసన చూసె " "

రెండు పువ్వులు కోసి రెట్లోనే ముడిసా " "

మూడు పువ్వులు కోసి జేబులో వేసా

ఇంతలో భీమన్న మీద కొండ పడెను

ఆకొండను పగిలించుటకై భీమన్న 81

---

81. రామయ్యమ్మ, తాటి., వ: 48 సం॥, శంకరగుప్తం, మలికిపురం మం॥

ఏమేమి కష్టాలు పడుతున్నారో ఓయన్నా వల్లాల ఓ యన్నలాలో అంటూ పాండవుల వనవాసంలో మారువేషంలో ఉండగా వాళ్ళకు వస్తున్న కష్టాలను ఎలాగా అధిగమిస్తున్నారో బాధ పడుతూ పాడిన పాట. ఆవిధంగానే వీరులైన నాయకులు వీర మరణం పొందిన సమయంలో లేదా తమ నాయకుని దొంగచాటుగా ఇతరులు చంపిన సందర్భంలో ప్రజల హృదయాలు దుఃఖ పడుతుంటాయి. ఆదుఃఖంలో తమ నాయకుని గొప్పదనాన్ని సాహసాన్ని గుర్తుకు తెచ్చు కుంటూ పాటలు పాడు కుంటుంటారు. ఆపాటల్లో పాడు కుంటూ బాధను ఓదార్చు కుంటుంటారు. అటువంటి పాటను ఒకదానిని గమనిద్దాం.

కష్ట జీవుల పల్లె కుంటూరు గ్రామంలో
చిన సింగయ్య అన్నదమ్ముల వారు
సాయంకాల మొబ్బు అన్నలు ఉన్నారు
బహిరంగ సభయని బయట కెళ్ళారు
అంతా కలసి మాటింటలో ఉన్నారు
జైజైలు అంటా అంటున్నారు
మహాసభకు జై కొట్టినారో
కాకి బట్టల్లో పోలీసోళ్ళు

కెలవర పళి కల్లసారా బాగా తాగి
కైపులో మత్తులో కండ్ల కావర మెక్కి
సరి చూచి సంపస్తై తూట తుపాకెత్తి
కాళ్ళగా కాళ్ళగా కాళ్ళకు తగినావొళ్ళను
కాళ్ళకు తగిలాయి, చేతులకు తగినావొళ్ళను
చేతులకు తగిలాయి కాని చిన సింగయ్య
జాకెట్లో దూరింది తుపాకి బల్లెం. 32

అంటూ ఆగ్రామ ప్రజలంతా చిన సింగయ్య కోసం పరితపించి ఏడ్చే సందర్భం లోనిదీ పాట. తెలుగు తల్లి బంధాలు తెంచి వేయడానికి ప్రాణాలు అర్పించాడని ప్రభుత్వం చేస్తున్న పనులన్నీ బట్టబయలు చేస్తున్నాడని తమ నాయకుని చంపిన నీచుల అంతు చూస్తామని ప్రతిజ్ఞ చేస్తూ పాడినదే పాట. ఆ విధంగానే అగ్ని సాక్షిగా వివాహమాడిన భార్య అన్యోన్యంగా మెలగుతూ, నిన్న మొన్నటి వరకు తనను ఆనంద సాగరంలో తేలియాడించిన భార్య మరణిస్తే భర్త దుఃఖించకుండా ఉండలేడు. అందుకే దాంపత్య జీవితాన్ని తలచుకొంటూ తన భార్య మరణానికి దుఃఖిస్తూ పాడుతున్న పాటను గమనిస్తే ఆ భర్త పడే ఆవేదన ఈ పాట ద్వారా తెలుస్తుంది.

---

32. ప. కొమురాయి, దంగేటి., వ: 46 సం॥., చలితేంద్రపాడు, కొణిజర్ల మండలం.

ఎక్కడున్నావే నా అందాల చిలకా
నన్ను మరిచి యెళ్ళి పోయేవంటే
బత్తి కూడు కాడ సిలకా సింగారి సిలకా
ఈ దేవు కింత పాపమ్ము చేస్తే సిలకా
సముద్రపై నీవు కొకుందే సత్యభామవందురే సిలకా
పెళ్ళి కూతుర్వై నీవు పందిట్లో కూకుండిదే సీతాదేవందురే సిలకా
ముత్తైదువై నీవు మూలకు కూకుండిదే ముద్దబంతి పూవందురే సిలకా
ఇద్దరము అనేటి ఓ బొజ్జ గిన్నెలా సిలకా
ఇంకను నేనొక్కడినే అనాలా సిలకా
మనమిద్దరము కప్పుకునే దుప్పటి
నేడు నాకే మిగిలి పోయిందే సిలకా
ఎంత ఘోరము చేసి యెళ్ళి పోయావే చిలకా [83]

అంటూ తన భార్య గురించి ఏడుస్తూ భార్యలో సత్యభామను సీతాదేవిని ముద్దబంతిని చూసుకొని బాధపడుతున్నాడు. వారిద్దరు ఒకే కంచంలో తినేవారట. కాని తన భార్య లేక పోవడం వల్ల ఆ గిన్నె నాకు మాత్రమే పరిమితమైందని బాధ పడుతున్నాడు. తమ దాంపత్య జ్ఞాపకాలు తనను వెంటాడుతున్నాయి

83. రత్నమ్మ, పోలిశెట్టి, వ: 64 సం॥, వెల్ల గ్రామం, రామచంద్రపురం మండలం.

కాబట్టే ఇద్దరూ కప్పుకునే దుప్పటి ప్రస్తుతానికి తనకు మాత్రమే మిగిలిపో యినదని ఏడుస్తున్నది. ఈ పాటలో జానపదుని ప్రేమ ... వారి అన్యోన్య దాంపత్యం ప్రత్యక్షంగా కన్పించకపోయినా మనము గ్రహించవచ్చును.

ఆవిధంగానే స్నేహితులంతా ఉన్నంత కాలం బాలా ఆనందంగానే జీవిస్తారు. తన మిత్రులు తమతో పాటే నిన్న మొన్నటి వరకు కలసి మెలసి ఉన్న వారు మరణిస్తే, ఆమరణించే వ్యక్తికి తమకు ఉండే సన్నిహితత్వాన్ని తలచుకుంటూ పాడే పాటలు కూడా జానపద సాహిత్యంలో ఉన్నాయి. ప్రతిరోజు తనతో ఆడుకొనే చిలకను చనిపోతూ, ఆ జ్ఞాపకాలు స్మృతి తెచ్చుకుంటూ తన మిత్రుడు పాడే ఒక పాటను పరిశీలిద్దాం.

గోటి బిల్ల దెబ్బ నా చిన్నో ఎక్కడికెలో
గోలీ కాయ లాడెట్టి నా చిన్న నువ్వెక్కడరో
గచ్చ కాయలా దెబ్బ నా చిన్న నువ్వెక్కడరో
కబాడీ ఆడేటి నా చిన్నో నువ్వెక్కడరో
ఉప్పాట ఆడే నా చిన్నో నువ్వెక్కడున్నావురో
పూసల పిల్లలాగటి చిన్నో నువ్వెక్కడరో
దొంగాటాడదామంటే నాకు తోడెవ్వరు మా [84]

84. వీరమ్మ, అడబాల, వ: 56 సం॥, పైకేలు గ్రామం, పామర్రు మండలం.

అంటూ నిన్న మొన్న వాళ్ళు పడుతున్న పాటల్ని గుర్తు తెచ్చుకుని వారు పడుతున్న ప్రాంతాల వైపు వెళుతుంటే మరువలేని క్షణాలను గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తున్న వారు సహృదయులకు కంట తడి పెట్టిస్తుందనటంలో సందేహం లేదు.

జానపదుల రామాయణం ' పాడుతూ రాముని వనవాసంలో పడుతున్న కష్టాలను గుర్తుకు తెచ్చుకుంటూ పాడే ఒక పాటను గమనిద్దాం.

"రామ రామ శ్రీ రామ రాఘవా రామయ్య రఘురామ నాయనా
ఏమి లీల సుద్దిజె ఆవనములో నాయనా
తూరుపు దేశమున్నాదంటే విజయనగరమండీ నాయనా
ఆ విజయ నగరమును రామరాఘవుడు ఏలుతున్నాడే నాయనా
కళింగ మారాజు నాయనా, కళింగ మారాజు కుమారుడంటే
అనంత మారాజు నాయనా ఉండమండగ కాలమందు నాయనా
ఏమి జరిగిందంటే నాయనా
ఒక్కనాడు కాలమందున అనంత మారాజు నాయనా
వేడికాడు అన్నం తిన్నాడు సంత మారాజు నాయనా
పాలు పరమాన్నాలతో పెంచే సాదా నాయనా"
ఆ పరమాన్నాలతో తిని నాయనా బయట కెళ్ళగా

మాయలేడి కనిపించి నాయనా శ్రీరామచంద్రుడ్ని

తిప్పలు పెట్టగా దానితోనే వెళుతున్నావా నాయనా[85].

అంటూ శ్రీరామ చంద్రుడు యొక్క పూర్వ వైభవం ఎలా ఉండేదో ఆ వైభవం గురించి తలుచుకొంటూ ఆయన ప్రస్తుతం పడుతున్న కష్టాలు గురించి బాధపడుతూ పాడే పాట ఇది. ఈవిధంగా జానపదులు పెళ్ళిళ్ళకు ప్రాధాన్యత ఎక్కువ ఇస్తుంటారు. అల్లుడు తన కూతుర్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఎప్పుడు కోరుకుంటుంటారు. అయితే అత్తవారింట్లో కోడలు సరిగా పని చేయడం లేదని, వాళ్ళ కొడుక్కి వాళ్ళు పట్టుకు రాలేదని సైకిలు కొనలేదని కోపంతో కోడల్ని ఏడ్పిస్తుంటారు. కోడలు తల్లిదండ్రులు వచ్చినా గాని వాళ్ళను సరిగా చూడకుండా నీకూతురు ఆపనులు ఈపనులు చేస్తుంది అంటూ నేరాలతో ఆమెపై చెప్పి బయట పంపించే సందర్భంలో కోడలు యొక్క తల్లిదండ్రులు విలపిస్తూ పాడే పాటను గమనిద్దాం.

" ఓ అమ్మలో మంగయ్యమ్మ

నీ కుదురైన కాపురం ఇస్తారమ్మా

నీకు ఏ వేరు కాపురం పెడతానమ్మా

నామాట వినుమా నామాట గానుమా ॥ ఓ అమ్మలో॥

---

85. బాలకమ్మ, సనపాలు, వ: 49 సం॥, బలపాక.

పుత్రుడు పుట్టినప్పుడు తల్లిదండ్రులు పొందే ఆనందం వర్ణనాతీతం. అలాగే ఆ పుత్రుడు మరణిస్తే వారు పొందే దుఃఖం చూడలేము. ముసలితనంలో తమను ఆదుకుంటాడు ఆదరిస్తాడు అని ఎదురు చూసే తల్లిదండ్రులకు తమ కోరిక తీరకముందే తమ చేతుల మీద పెరిగిన కొడుకు, తమ కళ్ల ఎదుట మరణిస్తే ఆ బాధను తట్టుకోవడం కష్టం. ఈ విధంగా కొడుకు మరణాన్ని జ్ఞాపకం తెచ్చుకుంటూ తల్లిదండ్రుల పాడే పాటను ఒకదాన్ని పరిశీలిద్దాం.

బంగారు బుల్లోడా నా ఎంకయ్యా
నీ కిలలో రోజులు సరిపోయాయా ఎంకయ్యా
మల్లె పంచెకట్టుకుని నల్ల కోటేసుకుని
పల్లెటూళ్లో నడుస్తుంటే బండ మీద వెళ్తుంటే
కలకటేరు వచ్చాడనుకున్నాను ఎంకయ్యా
నున్నంగా తలదువ్వి పక్కపాపిడి తీసి
శిరమ్మోట వెళుతూ ఉంటే
సందమామను పోలి కొడుకా ఓ ఎంకయ్యా
వచ్చి పోయే దోవలోన నిద్రగన్నేరు చెట్టుకాడ
నిన్ను చూసి తలచుకుంటే ప్రేగం ఊరుకుంటా లేదు ఓ ఎంకయ్యా[86]

86. బుల్లెమ్మ, కడవాసుల, వయస్సు 66 సం॥, ఎన్.టి.ఆర్.నగర్, బొల్లంరి, తాళ్లపల్లి.

అంటూ తల్లి తన కొడుకులాగే కలెక్టరుని చూసుకొని మురిసిపోయిన తల్లి ఆ మురిపెం కాస్త జ్ఞాపకం గానే మిగిలి పోయింది. అలాంటి కొడుకు తమ మధ్య లేక పోయే సరికి ఆ తల్లి దండ్రుల ఆవేదన వర్ణనాతీతం. ఆ విధంగానే పట్నం కుర్రాడు పల్లెటూరి అమ్మాయిని నమ్మించి ప్రేమించి నట్లు నటించి మాయ మాటలు చెప్పి ఆ అమ్మాయిని మోసం చేస్తే తనకు ఏమి చేయాలో దిక్కు తోచక ఏడుస్తుంటే తనను ఓదార్చుతూ ఓ అన్న పాడే పాట గమనిద్దాం.

ఊరి బయటా పెద్దరావి చెట్టుకాడ ఏడుస్తు కూసున్న చెల్లెమ్మా
ఎందుకమ్మా ఏడుస్తూ కూసున్న వెందుకమ్మా " "
పొట్ట కోసం కూలి పనికి పోయినావా " "
ఆ పని లో ఒక పట్నం మోడు నీకు మాయమాటలు చెప్పినాడా "
మాయమాటల మత్తులోన చెల్లెమ్మా ఓ చెల్లెమ్మా
మన సంతా దోచినాడా చెల్లెమ్మా ఓ చెల్లెమ్మా
ఒకటో మాసం దాటి పోయే - వస్తాడని చూసినావా
రెండో మాసం దాటి పోయే రేతిరంతా చూసినావా
నా ఆలి నీవని దోసేసినా చెల్లెమ్మా ఓ చెల్లెమ్మా
సూటిపోటి మాటలన్నీ నీకు సూదులై గుచ్చుకుంటూటే

నీరు గాలి పోకమ్మా నీకు మంచి జరుగును చెల్లెమ్మా

నినుమను వాడ తిరువాడ చెల్లెమ్మా ఓ చెల్లెమ్మా[87]

అంటూ ఏడుస్తున్న ఆడపడుచును ధైర్యం చెప్పి ఓదార్చిన సందర్భంలోనిది పాట.

జానపదులు అతి సున్నితమైన హృదయం కలవారు. వారు ప్రేమగా చూసుకునే మనుషులే కాకుండా జంతువులను పక్షులను కూడా చాలా ప్రేమగా చూసుకుంటూంటారు. ఆ విధంగా ప్రేమతో పెంచిన ఒక కోడి పుంజు ఆ ఇంటి యజమానికి కన్పించక పోతే ఆ జానపదులు ఏడుస్తూ పాడే పాటను పరిశీలిద్దాం.

కోడిపుంజమ్మలార కోడి పుంజే

కోడిపుంజమ్మలార కోడి పుంజే

నువ్వు ఎవరింట్లో కోపావే కోడిపుంజో కోడిపుంజ

మూడొందలు పెట్టి కొన్నానే కోడి పుంజ

నేను గంటు వేసి మేపానే కోడిపుంజ

నేను కొంట్లు వేసి మేపానే కోడిపుంజా

నేను బియ్యం వేసి పెంచానే కోడిపుంజా

నేను మెరుక వేసి మేపానే కోడిపుంజా

---

87. పురుషోత్తమ్మ, కోంపల్లి, వ: 56 సం॥, బాబానగర్, పెదగాడిమొగ, తాళ్ళరేవు మం॥.

నేను ప్రేమతోటి కొన్నాను కోడిపుంజో కోడిపుంజా

నా ప్రేమైనా తీర లేదే కోడిపుంజా కోడిపుంజా

నువ్వెవరొత్తే కోసావే కోడిపుంజా

మీ యమ్మవత్తే కోసావా కోడిపుంజా

మీ బాబు వత్తే కోసావా కోడిపుంజా

మీ అన్నొత్తే కోసావా కోడిపుంజా

మీ తమ్ముళ్ళొత్తే కోసావా కోడిపుంజా

మీ అక్కొత్తే కోసావా కోడిపుంజా

మీ చెల్లొత్తే కోసావా కోడిపుంజా

నేను ప్రేమతో పెంచానే కోడిపుంజా

నా ప్రేమలన్నా తీరలేదే కోడిపుంజా ॥ 8

అంటూ భర్త భార్యను నిందిస్తూ ఆ కోడిపుంజు సంగతి ఏకరుస్తూ పాడిన పాట. ప్రేమతో ఆ పుంజును పెంచితే నీవు నీ బంధువులందరికీ ఆ పుంజును కోసి కూర వండి పెట్టావా అంటూ రోదిస్తూ భార్యను తిడుతూ కోడిపుంజును గురించి తలచుకుంటూ పాడారు.

ఈ విధంగా తూర్పుగోదావరి జిల్లాలో నివసించే జానపదుల కన్నీటి పాటలు పల్లెపాటలు మనకు ఆర్ద్రతను కల్గిస్తాయని అనడంలో సందేహం లేదు.

8. జపాను, బాల, వయస్సు: 58 సం॥, పాలమూరుపాడు గ్రామం, కాజులూరు మండలం.

# నాల్గవ అధ్యాయము

## తూర్పు గోదావరి జిల్లా చారిత్రక గేయాలు

జానపదగేయ వాఙ్మయమున చరిత్రము సంబంధించిన గేయ-ములకు ప్రత్యేక స్థానము ఉంది. చరిత్రము సంబంధించిన గేయములు వస్తువు యందు, శైలి యందు, కథాకథన పద్ధతి యందును ఇతర జానపదగేయముల కన్నా భిన్నముగా ఉంటుంటాయి. ఈ చారిత్రక గేయాలను ఆంగ్లంలో 'Historical Ballads' అంటారు. వీరుల పోరాటముల ఆధారముగా పాడుచుండటం వల్ల ఈ గేయాలు వీరరస సంభరితముగా ఉండి వీరగీతములు అనబడుచున్నవి. ఎప్పుడో అస్తమించిపోయిన ఇట్టి చారిత్రక గేయములయందు అసలైన చరిత్ర లభిస్తుంది అంటుంటారు. కేవలం మౌఖిక ప్రవాహమందున్న గీతములందు కొంత మార్పు కలిగినను వాటికి ఆధారమైన చారిత్రక గాథలను ఒకో విస్తృతుడు గ్రహించు-టకు వీలుపడుచుండి. ఇటువంటి గీతాలు రాను రాను పూర్తిగా మారిపోయి గ్రహిం-చుటకు వీలుగాక అస్పష్ట చారిత్రకములుగా పరిణమించి మరికొన్ని దినము-లకు పూర్తిగా పురాణములుగా కల్పిత కథలుగా మారిపోయుంటాయి. జానపదులు చెప్పే కథలయందు సత్యమైన చారిత్రక, ఇతివృత్తములుగల కథలు మరుగున పడిపోయినవో తెలియదు. పురాణములైపోయిన వానినుండి, అస్పష్ట చారిత్రక ఇతివృత్తములు గల కథల నుంచి నిజమైన చరిత్ర త్రవ్వితీయుట కష్టంగానే ఉంటుంది. కొన్ని సమయములలో పూర్తిగా అది అసాధ్యం అవుతుంది.

చారిత్రక గీతములందు లౌకిక జానపద గేయములందున్నంత ప్రకృతి పరిశీలనమో, వర్ణనమో, అలంకార ప్రాబల్యమో ఉండదు. కొన్ని కొన్ని చరణములు మాత్రము పదేపదే పునరావృతమవుతూ శ్రోతలను ఆకర్షిస్తుంటాయి. ఈ లక్షణాలన్ని చారణానువర్తనము (Ballad common places) అంటారు. వీరగాథలు ఎక్కువగా కథాగమనమున ఏకసూత్రత పాటింపబడును. ప్రతి వీరగాథ ఏదో ఒక నీతిని ధ్వనిస్తూనే ఉంటుంది. వీరగాథలను హిందీలో 'రాసో' అంటారు. పంజాబీలో 'వార్' అని, మరాఠీలో 'పొవాడ' అంటారు. వీరగీతములు అన్ని భాషలలో ఉండినను వీరపూజ, వీరగీతమునకు కూడా ప్రశస్తి మాత్రము మనదేశముననే కలదనది. వీరగీతములు దేశభాషలందే కాదు సంస్కృతములో కూడ ఉన్నాయి. చారిత్రక గీతములలో ఈ క్రింది గేయాన్ని పరిశీలిద్దాం.

రావగాల చందనాలో ఓయనా వల్లాల ఏమున్నలాల
రావగాల చందనాలో పొద్దు పొద్దున్నే లేచి పొద్దున్నే లేచి
రావగాల చందనాలో కొముదే నాగరాజు పాలమొల్లనాడు
రావగాల చందనాలో కొముదే పాలమొల్ల నేలకొడుకం తెచ్చి
రావగాల చందనాలో యూరుప్పు నాకొళ్ళ లూల యుదిబొండ్
రావగాల చందనాలో పదుకుటె నాకొళ్ళ పారయుదిబానా

రావగాల చందనాల్ ముత్యాల కల్లాపు ముంతెక్క చేసే

రావగాల చందనాల్ పోచూరు కల్లాపు పంచల్ల చేసే

రావగాల చందనాల్ బిందెపట్టుకెళ్లి నీళ్లకెళ్ళిందే

రావగాల చందనాల్ మనసా రచ్చల్ల బిందతోకడిగే

రావగాల చందనాల్ ముంచింది బిందె మూలగవ్వల బావి

రావగాల చందనాల కెరలింది ఆ బిందె కలుగ పువ్వుల తోట

రావగాల చందనాల ఘల్లు ఘల్లుమంటూ ఇళ్ళకొచ్చెనె

రావగాల చందనాల అప్పుడు ఆడది ఏమిచేసెను

రావగాల చందనాల వచ్చేటి బాలల్ని మంగలిచ్చి

రావగాల చందనాల బిందె పట్టుకెళ్ళిన ఆడది ఎనకొచ్చింది

రావగాల చందనాల గంగలింటి కాడ గంగరావి చెట్టు

రావగాల చందనాల మంగలింటి కాడ ఏమున్నాదో

రావగాల చందనాల ఓయమ్మా బిడ్డల ఏమున్నవాల

రావగాల చందనాల చూస్తానే ఓలమ్మ చూస్తానే గాజె

రావగాల చందనాల చూస్తావురా బావ చూచావురా

రావగాల చందనాల ఎప్పుడు ఆడది నీళ్ళకెళ్ళినాదో

రావగాల చందనాలో నాకోటి బాలుని కేకతోనేను

రావగాల చందనాలో అప్పుడు ఆ అప్పను ఆ తల్లి పేరుచేసెను

రావగాల చందనాలో నూనేసి కత్తులు నున్నంగా నూరి

రావగాల చందనాలో పాతేసి కత్తులు పదునుగా పట్టించి

రావగాల చందనాలో రాతిరాడ ఆ శిరస్సు కత్తిరించినది

రావగాల చందనాలో అప్పుడు ఆ జాతి పేరు చేసినాదే

రావగాల చందనాలో ఆ శిరస్సు పట్టుకెళ్ళి దాకలోపెట్టి

రావగాల చందనాలో నూను మసాలతోని కూరతో వండినా

రావగాల చందనాలో పాలబుత్తి రాముడు శ్రీ కొట్టినా

రావగాల చందనాలో అప్పుడు ఆ జాతి పేరు చేసినాది

రావగాల చందనాలో వన్నాలు వక్కలు పెట్టుచున్నాది

రావగాల చందనాలో ఆ వన్నాలు రాజింక భోంచేసినాది

రావగాల చందనాలో అలుమంచ మప్పుటెని అలకపోయెనా

రావగాల చందనాలో మలవుద్ద కొలిసెను పడిపోయెనా

రావగాల చందనాలో అప్పుడా బాలుడు లేవ మెట్టెనా

రావగాల చందనాలో బాలు వీపే బాల బాలు వీపే బాలా

రావణాల చందనాలో వంటికి బాబడు వెళ్ళిపోయాడా

రావణాల చందనాలో ఎప్పుడు ఆ శిరస్సు గిన్నెన వచ్చేనా

రావణాల చందనాలో గిన్నె కాడికి ఆ శిరస్సు వచ్చేనా

రావణాల చందనాలో అప్పుడు ఆ చిన్నదానికి చిటుకు బాదేను

రావణాల చందనాలో అప్పుడు చిన్నది ప్రాణాలు తీసుకొనేను.[1]

అంటూ గ్రామాలలో స్త్రీలు అందరూ ఒకచోట సమావేశమై పూర్వకాలంలో చరిత్రకు సంబంధించి ఆనాటి సమాజ పరిస్థితులలో కుటుంబ వ్యవస్థ ఏ విధంగా ఉండేదో తెలియపరుస్తూ భార్యా భర్త కుమారుల సంబంధ బాంధవ్యాలు ఏ విధంగా ఉండేవో తెలిపే పాట ఇది. ఈ క్రింది పాటను గమనిస్తే దేవుళ్ళను పూజించే పద్ధతి ఏ విధంగా ఉందో తెలుస్తుంది.

" చదువుల పండితుల వాసవమ్మ దేవమ్మ

పతివ్రత లలిత కోరలకు గోత్రములో నిలుస్తుంటావు

అక్కరలతో నిలుస్తావు భక్తుల మనస్సున నిలుస్తావు

మా కన్నుల కాంతినీవి కన్నులబసవమ్మ

మా యందు దయ చూపవమ్మ

1. పాడినవారు: సత్యనారాయణమ్మ, మెంట్; వయస్సు 46 సం॥, కొప్పుల పాలెం గ్రామం, అల్లవరం మం॥
రంగమ్మ, కోట; వయస్సు 54 సం॥, " "
రంగమ్మ, పెదమల్ల; వయస్సు 50 సం॥, " "

మా చదువుల సంగీత రాణివమ్మా
చిత్రరూపము వలన కొలిచితివమ్మా
నిన్ను శిలారూపమున ధ్యానింతునమ్మా
నీ వర్ణనందు నా ప్రాణము చేయుచూ
నా పాట నీదంటూ పాడించవమ్మా
వాల్మీకి బోయని కవిగా చేసి
కాళిదాసుకి కీర్తి నొసగి
రామాయణము మెల్లచే వ్రాయించు ఘనురాలవమ్మా
నీ పాట నేవలచెదమా తెలిసి చూడదనమ్మా" 2

అంటూ చదువుల రాణి సరస్వతి ఏ రీతిలో ఉంటే జనులు ఏ విధంగా కొలుస్తుంటారో తెల్పుతూ చదువుకు చారిత్రక నేపథ్యం ఉందని నిరూపిస్తూ పాడే పాట ఇది. ఈ క్రింది పాటను గమనిస్తే శ్రీరామ చంద్రుని చారిత్రక నేపథ్యం తెలుస్తుంది.

నీలమేఘ శ్యాముడు నా మూల నిలిచెను
కొలమిల్ల తనలో దాచుకుంటూ తలమెరసెను రాముడు

---

2. పాడినవారు: రాంబాబు, విద్యార్థి; వయస్సు, 47 సం॥, కొమ్మలపాడు, పల్లంమర్రు మం॥

మెరుపే చిరునవ్వుగా , హరివిల్లే ధనువ్వుగా

కన్నులు కురియు కరుణించగా

చినుకుల మనువ్వుగా నీలమేఘ శ్యాముడు

నెమలులన్నీ పురివిప్పి ప్రమద నాట్యమాడాయి

వానకారు వచ్చినట్లు తోచెను

మరిమరి మబ్బులు మనసులు దోచ సూర్యుడే నీలమై భాసించెనో

రవిని పడిపడి మూసివేయగా ప్రభవించెనా " 3

అంటూ శ్రీరామచంద్రుని రూపురేఖలను గురించి వివరించడం జరిగింది.

ఇది వినగా గ్రామంలో రాముడు, సీతల గురించి పాడే పాటను గమనిద్దాం

శ్రీరామ చంద్రుడే మా తండ్రి

సీతమ్మ వారే మా తల్లి

ఏ యోగ్యమైనా ఇంట అంటగా, బ్రతుకంతా పండగ

మనమంతా భయపడటం దండగ

భరత, లక్ష్మణ, శత్రుఘ్నులు బంధువులు మాకు

విభీషణ, సుగ్రీవులు స్నేహితులు మాకు

---

3. పాడినవారు: కనకమ్మ, బెస్త; వయస్సు 54 సం॥, పాల ఇంటరం గ్రామం, వి.పోలవరం మం॥.

ఆంజనేయుడే ఆదర్శ భక్తుడు మాకు
సత్యాధర్మాలు మాకు సాయమ్ము చేసెను
ఓర్పు ఓదార్పు మా వెంట ఉండెను.
శాంతి ప్రేమల అహింసల సాధనల మనం
ఆది లక్ష్యమంటే మనకు ఆదర్శప్రాంగం
రామ నామమే మాకు రక్ష
శ్రీ రామ కథలు పాడుతూ దీక్షలతో
ఒక మాట ఒక పత్ని ఒక బాణం
అని ఆచరించు ఆదర్శమే మనకు శ్రీరామరక్ష " 4

అంటూ గ్రామాలలో రాముడు, సీత, లక్ష్మణుడు, భరతుడు, ఆంజనేయుడు మొదలగు దేవుళ్ళ ఇతివృత్తాల ఉద్దేశించి పాడిన పాటలు ఇవి. ఈ క్రింది పాటలో ఆంజనేయుని ఉద్దేశించి పాడే పాటను గమనిద్దాం.

అంజన పుత్రుడవయ్యా నీ వాయు జనపుత్రుడవయ్యా
ఓ ఆంజనేయ జై ఆంజనేయ
నీ చరిత్ర మాకు తెలిస్తే ఎంతో సంబరమయ్యా

---

4. పాడినవారు: పద్మావతి, స్త్రీ/ఒంటరి; వయస్సు 48 సం॥లు, వానపల్లి గ్రామము, కొత్తపేట మండలం.

జయమంగళం హారతి దయచూపవా మారుతి
అంజన ॥

చైత్రశుద్ధ పున్నమిలో పుణ్యఫలముగా

ఈ భూమి మీద నీవు పుట్టినావు

శివుని తేజము పవన దేహము

జన్మ వరముగా అవతరించగా ఓ ఆంజనేయ

నీ పావని సంజీవని మమ్ములను కాపాడేందుకు

ఈ భూమి మీద వెలసితివయ్యా

తమలపాకు పూజ చేసి నిన్ను కొలిచామయ్యా

మా బాధలన్నీ తీర్చే మా పాలిట వెలసిన ఓ అంజనీపుత్రుడా ॥[5]

అంటూ ఆంజనేయస్వామి పుట్టుక వల్ల ఈ లోకానికి మేలుకలుగుతుందని పల్లెటూరి వారి ఆశ. అందుకే జానపదులు ఆంజనేయుని గురించి పాడటం జరుగుతుంది. ఈ క్రింది పాటలో శ్రీరామచంద్రుని గురించి జానపదులు పాడిన పాటను గమనిద్దాం.

శ్రీరామ రామ రామ ఓ రామ రామ

హరి రామ రామ అయోధ్యలోన

---

5. పాడినవారు : రామసత్యవతి, మల్లి ; వయస్సు 35 సం॥లు, కొలంక గ్రామము, కాజులూరు మండలం.

శివధనస్సు ఫింపెత్తి అమ్మన్నను తెలిచె
అలా తెలిసి అయోధ్య రాముణ్ణి తలచె
పవిత్ర రాముణ్ణి మనసైనా తలచి
ఏ పాటి రాముడికి ఏమున్న బాల
కలగన్న పుణ్యాలు తెలుసుకొలాయ
కరవాచ్చి శేషుడు కాడికి మళ్లేనా
పట్టొచ్చి భూదేవి కొట్టిలచ్చేనా
అయోధ్య నగరాన ముత్యాల కొలువు
అయోధ్య నగరాన కొలువుతీరి ఉన్నారా
మానవుడి రూపులు యాదవుడు గాయగా
మానవుడు మర్త్యలో అవతారమయ్యెను
కొలువుతీరి ఉన్నాడే కోదండ రాముడు
వెనక మెరుస్తూ రామచంద్రులా " 6

అంటూ శ్రీరామచంద్రుడు ఏమే అవతారమెత్తి ఎన్ని విధాలుగా జనులకు ఉపయోగపడ్డాడో కొలుస్తూ జానపదులు పాడేపాట ఇది. ఈ పాటలో

6. పాడినవారు: అనంతలక్ష్మి, [illegible]; వయస్సు, 59 సం॥లు, [illegible]పాలెం, సీతానగరం మండలం.

రాముడికి ఏ శక్తి ఉన్నా ఉపయోగపడదు అని బొత్తిగా నైరాశ్యంలో పాడినారు.

ఆ విధంగానే ఈ క్రింది పాటను కూడా గమనిస్తే

నా రామ రామ రామ ఓ రామ రామ
హరి రామ రామ అయోధ్యవాసా
కోటపల్లె మోమున్న గోపన్నటంటారు
కోరి పాపన్నారి కొమ్ముల్లో తెలువా
ఘన పాలెట్లు పెట్టి పొంగబాలే ఓ రామ
వేళకి తెలుసునమ్మ నొప్పి వచ్చినా
గణపతి చేసినా గొల్లైనా
గణపతిని కొలిచేరా గద్దెపై పెట్టి
నా రామ రామ రామ ఓ రామ రామ ॥ 7

అంటూ శ్రీరాముడిని కొలుస్తారు.

ప్రతి గ్రామంలోనూ ఒక దేవతను ఆరాధిస్తుంటారు. ప్రజలు దేవతను ఆరాధిస్తూ ప్రతి సంవత్సరం కాలంలో ఆ దేవత పేరున సంబరాలు చేస్తుంటారు. ఆ గ్రామంలో ఉన్నటువంటి ఆ దేవతా మహిమ

7. పాడినవారు: బోడసు బిక్కమ్మ, కొమరి; వయస్సు, 62 సంవత్సరాలు, బుర్రనారిపేట, కోమనపల్లి మండలం.

పుట్టు పూర్వోత్తరాలు ఈ వేళ పెద్దలందరికి తెలుసు. వారు ఇలాంటి సంబరాలలో పాడే ఒక పాటను పరిశీలిద్దాం.

"తల్లి పుట్టింది పెనుకొండ
తల్లి పెరిగింది ధనకొండ
తల్లి అత్తవారు ధనకాపల్లి
తల్లి అమ్మవారు ఎమురుపాక
తల్లి పొద్దు పొడ్వన్న లేచి పొడ్వన్న లేచి
తల్లి ముంతెడు నీళ్ళతో తల్లి ముఖ్యాలు కడిగింది
తల్లి కడవెడు నీళ్ళతో తల్లి కాళ్ళూరు కడిగింది
తల్లి ఏడుకడవల నీళ్ళతో తల్లి జలకమాడింది
ఒక ఏరువా కాలయన్న నాకు ఏన్నొండు గజాలు
నాకు పట్టు చీరల్లాల నీవు చీరమీద చిత్రముల నేతలే తెమ్మాల
తల్లి పోతి మీదయు నాకి సౌర్యం లేచింది
అమ్మో సౌర్యంతో చూడబడనాడు ఏలుపలికినాడు
అమ్మో గబగబా కాలయన్న వనగులున్నాడు.
అమ్మో అప్పుడే ఈ కాలయన్ననాకు మూర్చిల్ల పడగొట్టె

అక్కల్లి నేత నేసి చీరమీద చుక్కలు నేత నేసినారు

ఏన్నూటది గజాల పట్టు చీరత్తారు

ఆ చీరల్లు చూసి ఆ ఏడుగడియలు వల్ల

మూర్ఛపోయింది భళ భళ " 8.

ఈ పాటను గ్రామపెద్దలంతా కలిసి పాడుకుంటారు. ఎందుకంటే ఆ సంబరం రోజున ఆ దేవత ఒక స్త్రీ వలె యుండునని నమ్మకంతో స్త్రీలంతా పాడుతారు. ఆ దేవత ఎక్కడ పుట్టింది, ఎక్కడ పెరిగింది, తల్లి దండ్రులు ఎవరో, అత్తగారు ఎవరో, ఆ తల్లి యొక్క అలంకారాలు, ఆభరణముల పేర్లు, ఆమె వాహనము, రూపాలు, ఆగ్రహాల పేర్లు మొదలైన అంశాలను దృష్టిలో ఉంచుకుని పాటలు పాడుతూ ఆ దేవతను విగ్రహ శక్తిలోనికి తీసుకొస్తారు. అంటే ఆ గ్రామప్రజలు ఆ దేవత యొక్క చరిత్రను తెలిపే విధంగా పాడటాన్ని ఈ పాటవల్ల మనకు తెలుస్తుంది.

ఈ క్రింది పాట పాండవుల నుద్దేశించి పాడినది.

" అమ్మా భారతి అమ్మా నిను వేడితి

నను బ్రోవవా అమ్మా భారతి

---

8. పాడినవారు: అన్నపూర్ణమ్మ, పసుపు; వయస్సు 56 సం||లు, నాయనపాలెం, కొడుమూరు మండలం.

అమ్మ మాలెల్లకి మాద్దెమ్మగా
ఎరుకలెల్లకి ఎరుకలదేవతవని ఇన్నాళ్లు తల్లీ
అత్తనా ప్రెర పెట్టగమును
ఏలిన పాండవులు ఆ పంచపాండవులేమి
ధర్మజ, భీమజ అర్జున నకుల సహదేవ సోదరులు
అయిదుగురన్నదమ్ములూ పంచపాండవులమ్మ " 1

అంటూ పాడతారు. ఈ పాటలో పంచపాండవులైన ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుల గురించి పాడారు. ఎందుకంటే జానపదుల హృదయాలలో పాండవులు ధర్మమూర్తులుగా ఆదర్శప్రాయం నాయకుల స్థానం వల్ల వారి గురించి చారిత్రకంగా పాడుకుంటారు. ఈ క్రింది పాటను కూడా పరిశీలిస్తే పాండవుల చరిత్ర గురించి వర్ణించే విధము తెలుస్తుంది.

గొబ్బిల్లో ఉయ్యాలా కన్నెల ఉయ్యాలగా
గొబ్బిల్లో ఇన్నాళ్ళు కొడుకులా ఉయ్యా కొడుకులు
గొబ్బిల్లో ఏలికలన్నాళ్ళు ఉయ్యా పాండవులు

---

1. పాడినవారు: చిన్న లచ్చులమ్మ, గౌడ; వయస్సు 55 సం॥లు, పిల్లకొత్తపాలెం, కోడపల్లి, తి. గంగవరం మండలం.

గొబ్బిళ్లో ఏమంటూ పలకాలి ఓయమ్మ కొడుకులు

గొబ్బిళ్లో రాముండే నిలువ పొందవ్వగా

పాలలో రాముండే ఏమి పొందవ్వగా

గొబ్బిళ్లో ఏమి ఏలిత్సమ్మ కోరికోరమ్మ

గొబ్బిళ్లో రాజ్యాలు ఏలడానికి బయలుదేరారమ్మ

గొబ్బిళ్లో ఆ రాజ్యపాలనే స్వర్గధామారమ్మ

గొబ్బిళ్లో ప్రజల మన్ననే పొందారమ్మ

గొబ్బిళ్లో రాజ్యమున్నంత వీరి పాలనలో విలసిల్లినాయమ్మ" [10]

పై పాటలో పాండవుల విజయాలను వర్ణిస్తూ వారు రాజ్యపాలనలో కూడా ఎటువంటి ఆదర్శమూర్తులో, వారి నడవడిక ఎట్లా ఉంటుందో తెలుపుతున్నట్లు వర్ణిస్తూ పాడిన పాట.

ఈ విధంగానే శ్రీరాముని పాటను గమనిస్తే సముద్రంలో వారధి కట్టిన విధము పలికేవారు సీతారాములనుద్దేశించి పాడిన సందర్భంలోనిది.

ఏడువారు రాజులారా రంగయ్యా పోదాము

అయోధ్యానగరములో అతడే శ్రీరాముడంట

10. పాడినవారు: వెంకాయమ్మ, ఎరుకల; వయస్సు 56 సం।।లు, పాలకూరు పోస్ట్ గ్రామం, కొమ్మూరు మండలం.

కైక వరముచేత కారడవ్వుల కొచ్చె పంట

సీతమ్మతో వదిన శ్రీ రామ చంద్రుని

తాడు బారు చేసి పడవను లాగించి

రండయ్యా పోదాము పడవకు రాజులారా

జనకుండు మామయంట జానకమ్మ ఇల్లాలంట

భర్తతో వెంటాడి అడవులకి వెళ్ళెనంట

రండయ్యా పోదాము పడవకు రాజులారా " 11

అంటూ చెప్పినారు సముద్రంలోకి వేటకు వెళుతున్న సమయంలో వారి యొక్క భార్యలు సీతారాములను తలుచుకుంటూ పాడేవారు. ఎందుకంటే శ్రీరాముని తలచుకుంటే సముద్రంలో తమ భర్తలకు ఏ ప్రమాదం సంభవించదని భావం వారిలో ఉండటం వల్ల ఆ సీతారాములను తలుచుకుంటూ క్షేమంగా తమ తమ భర్తలను వేటకు సాగనంపుతారు. అంటే వేటను నడిపించటం కష్టమైన పని అయినప్పటికి ఆ కష్టమైన పనిని మర్చిపోవటానికి వీరంతా పాటలు పాడి ప్రోత్సాహంతో తమ భర్తలను వేటకు పంపుతారు.

---

11. పాడినవారు: ధనలక్ష్మి, కెనకెళ్ళ; వయస్సు 80 సం॥లు, పెద్ద గ్రామం, రామచంద్రపురం మండలం.

ఈ క్రింది పాటలో హనుమంతుని స్మరించి పాడిన పాట గమనిద్దాం.

"వీర హనుమా వీర హనుమా
దాస హనుమా దాస హనుమా
తెలిసినా పిలిచినా తరలివచ్చె హనుమా
శ్రీరామ భక్తుడైన హనుమ
హనుమా నీకు శ్రీరామ రక్ష ఊపిరి
ఊపిరి ఉన్నది ఉండగానే తెలుసుకోరా రామనామా వీర ॥
రామబ్రహ్మ అంత జన్మానికి ఆలయ తాను మహిమ
అందుకే బ్రహ్మ అంతవాడు తప్పు రాసెను తలసి
ఇరువుల్ని కలిగినా చెరగని పేరి రామనామము " 12

అంటూ ఆంజనేయుని స్మరించి జానపదులు పాడారు. అదేవిధంగా పార్వతిని స్మరించిన పాటను గమనిద్దాం

మంగళ గౌరీ దేవి దీవెనలు
మాకీవే మనవి మాంగల్యమున్న
పార్వతీ పాద పరాగము

12. పాడినవారు : సత్యవతి, పాలడుగుపాటి; వయస్సు 62 సం॥లు, వసుక్తేశ్వరం గ్రామం, ఆమనగల్లు మండలం.

పసుపు పసుపు కుంకుమల సౌభాగ్యం
శివుని భార్యవైనావమ్మా పార్వతమ్మా
వేలవేల దేవుని శిరస్సుంచిన
చూపే శివుని మనోహరము
సృష్టి సగముగా నిలచె
వెలుగ ఆకారమె సత్యం సుందరం
అపురూప తల్లివమ్మా పార్వతమ్మా " 13

ఇంతకు పార్వతి దేవి సంబంధిన పాట ఇది. ఇదే విధంగా తిరుపతిలో వెలసిన శ్రీనివాసుని సంబంధిన పాటను పరిశీలిద్దాం.

అన్నారా విన్నారా వెంకట రమణుని చూశారా
మీరు వెంకట రమణుని చూశారా
ఏడు కొండల వెంకట రమణా
వెంకట రమణా సంకట హరణా
దయానిధి వెంకట రమణా
అనాథ నాథ వెంకట రమణా

---

13. పాడినవారు: సూరమ్మ, కాపు; వయస్సు 48 సం॥లు, పల్లెపాడు గ్రామం, ముసునూరు మండలం.

అఖండ రూపా వెంకటరమణా

అనంత రూపా వెంకటరమణా

అనంత వైభవ వెంకటరమణా

ఆపద్బాంధవ వెంకటరమణా

శేషాద్రి నిలయ వెంకటరమణా

పురాణ పురుషా వెంకటరమణా

పంకజ లోచనా వెంకటరమణా " 14

ఇంతేకాక ఏడుకొండల స్వామి కీర్తిని గురించి జానపదులు కొనియాడుతుంటారు. ఇదే విధంగా విజయవాడలో వెలసిన కనకదుర్గమ్మ గురించి చాలా పాటలు పరిశీలిద్దాం.

కొండెక్కిన తల్లి దేవి దుర్గాంబా

కొండపై ఉన్న తల్లి దేవి దుర్గాంబా

హంస నడకలతోటి దేవి దుర్గాంబా

కాళ్ళగజ్జెల తోటి దేవి దుర్గాంబా

ఘల్లు ఘల్లుమనుచును దేవి దుర్గాంబా

---

14. పాడినవారు: సుబ్బులమ్మ, మాల్గంటి; వయస్సు 60సం॥లు, మాల్గంటి గ్రామం, ఆత్మకూరు మండలం.

యెంత కీర్తిప్రసన్నురాలి దేవి దుర్గాంబా
క్రిష్ణా నదిలోని దేవి దుర్గాంబా
జలకాలు ఆడేదాని దేవి దుర్గాంబా
పట్టు చీరలు కట్టి దేవి దుర్గాంబా
బిడ్డల రక్షకుల ప్రాణి దేవి దుర్గాంబా
పులి వాహనమెక్కి దేవి దుర్గాంబా
మూడు లోకములకు దేవి దుర్గాంబా
మూలమైన తల్లి దేవి దుర్గాంబా ॥ 15

అందుకే భక్తవత్సల్య తల్లి పేరుతో జానపదులు పాడుకుంటారు.
అదేవిధంగా లక్ష్మీదేవి పేరుతో పాడిన పాటను పరిశీలిద్దాం

రారండి రారండి అష్టలక్ష్ములు రారండి
మిము పూజించెదము ధ్యానించెదము దయచూపరో
ఆదిలక్ష్మి అందరికి అమ్మవై ఉండగా
ధాన్యలక్ష్మి ధాన్యరాశులై కడుపు నింపగా
ధైర్యలక్ష్మి దయతో ధైర్యం చూపగా

15. పాడినవారు: సత్యం, పిట్ల; వయస్సు 45 సం॥లు, పెదేరు గ్రామం, K.గంగవరం మండలం.

గజలక్ష్మి గజ్జెలతో ఘల్లు ఘల్లుమనగా
సంతాన లక్ష్మి సంతానం కాపాడగా
విజయలక్ష్మి విజయమును ప్రసాదించగా
వినయమునకై విద్యాలక్ష్మి విద్యనీయగా
ధనలక్ష్మి ధనరాసులే కురిపించగా
ప్రజలంతా సుఖసంతోషాలతో తులతూగుతారు" 16

అంటూ లక్ష్మి దేవికున్న వివిధ రూపాల పేర్లతో పాడుకుంటారు. ఈ విధంగానే మరొక జానపద గేయాన్ని పరిశీలిద్దాం

తూర్పున పుణ్యపురమై కొమ్మలవాడ దగ్గర
నెలకి పెద్ద అప్పలరాజుగారు దానధర్మమునకి అలవాటా
ఆ లక్ష్మీనారాయణన్న వారికి అన్నదానములు ఇచ్చినట
ఆ సుబ్బరాయుడి వన్న వారికి గోవులదానం చేసినట
ఆ యనమన్న ధనమంతా ఎండబంగారం బండ్లుకట్టి తోలించినట
పైకమంతా పేదసాదలకు దానధర్మాలు చేసినట
పదిమంది ఎక్కడనుంచి వచ్చినోరు కట్టినట
పెద అప్పలరాజు ఇంటికెళ్ళి మంచినీళ్ళయినా అడిగినట

---

పాడినవారు: మంగమన్న, బండి; వయస్సు 40 సం॥లు, పోల్నాటి వారిపేట, కామవరపుకోట మండలం.

పెదబుల్లిరాజుగారు తనభార్య పెద్దమ్మను పిల్లని అడిగినాడు
ఆ పెద్దమ్మను పిల్ల లేదని ఇటు పలికినాడు
అంతట ఆ బాపనీడు ఏమిటి పిల్ల నీరసంగా ఉన్నావని అడిగినాడు
ఇంతలో పెదబుల్లిరాజు ఇంటికి వచ్చినాడు
ఆ దేవరకొండ నాయుడు కొమ్ముల్తుగా పెదబుల్లిరాజును చూసినాడు
అయ్యా మహాప్రభువు నాకు నీరాక్ష ఇవ్వ లేనయ్యా
నీవు దానధర్మములు చేసి ధర్మరాజువవు
అటువంటి బాపనీకు ఈ కొంటెతో చూడవయ్యా
ఇంతలో ఆ అంతఃపుర పెదబుల్లిరాజు కనుల పురిగా చూసినాడు
ఓరి పెదబాపన్నా నీకు ఏమికావలెనో ఇట్టి చెప్పుడి
నీకు కావలసినదన్ని నా ఇనభార్య ఇన్నమ్మను ఇమ్మనుగదా
అంతట తనభార్య ఇన్నమ్మను బాపనయ్యకు ఇచ్చినాడు
ఇంటిలోకి తీసికెళ్ళి పళ్ళు ఫలహారములు పెట్టినాడు
ఇంతలో ఆ మహారాజు శీఘ్ర పరుగున బాపనయ్య వెంటబడినాడు
ఆ సంకల్పంలోనే రాజుగారు లోపలికి వెళ్ళి వచ్చినాడు
ఆ వెంటనే రాజుగారు ప్రతిజ్ఞ చేసినాడు
ఆ నాడు తిరిగి పెద్దమ్మను ఇన్నమ్మను మార్చుకున్నాడు

అమ్మో నా ప్రభువా అంటూ ఊరి ప్రజలంతా గగ్గోలు పెట్టినారు

అమ్మో మా ప్రభువు వస్తాడని తరతరాలుగా తలచినాము "17

అంటూ ఆ ఊరిలో వెనకాలనుండి శిష్యుడుగా ఉంటున్న పెదబుల్లిరాజు గారు ఎటువంటి దానకర్ణుడో, ఎవరికి లేకున్నా లేదనకుండా ఇచ్చే గుణము కలవాడు. అటువంటి రాజు కీర్తిని ఎల్లగా ప్రజల భక్తింపబడని, అటువంటి మహారాజును కీర్తించిన ప్రజలను ఆశ్చర్యపరచిన విషయంగా పాడిన పాట ఇది. ఆ విధంగానే మరొక జానపదాన్ని గమనిద్దాం.

" అమ్మో అమ్మో బలరామా ఎక్కడున్నావయ్యా నా బిడ్డ
సుభద్రమ్మ పెండ్లిరోజమ్మో మనకు వచ్చినది మాధవమ్మో
నీ వారి అన్నయ్య సుభద్రను చూడటానికి వచ్చినాడా
ఆ ఊరికి పెళ్ళికి శ్రీకృష్ణుడు తెచ్చినాడని విన్నానమ్మో
నీవు కానకున్నా బంగారం ఉండా ఓ బలరామయ్యో
బలరామయ్యగారి బుద్ధిమంతుడవంటారమ్మో
శ్రీకృష్ణుడంటే కొంటెవాడంటమ్మో
ఎందుకైనా సుభద్రకు పెళ్ళి చేయ్యాలమ్మో
ఆ చక్రి పేరుడు అన్నకు చెప్పినాడయ్యో

17. పాడినవారు : కనకమ్మ, పాలరాలు; వయస్సు 42 సంవత్సరాలు, కనకపురం, కొత్తపల్లి మండలం.

పంచపాండవుల్లో మూడోవాడైన అర్జునుడిలా
అమరంటి వీరున్ని కాసిపెట్టుకొని పుత్రున్ని
ఉర్కి నివాసం ఉండగతో మారింగా పండగేసుకోవాలి" 18

అంటూ బలరామకృష్ణుల సోదరు జానపదులు పాడుతూ ఉంటారు.

బతకంగానే మరో జానపద గేయంలో పదకొండం

చందనా బతుకమ్మ చందనా ఓ దీనదయాళ
బతుకమ్మ ఏదైనా అయితే తెలిసిల్లన వన్నె లేపద్యగం
బతుకమ్మ చుక్కల చుక్క నీ దగ్గ పూలదండలు, చుక్కల పూనలు
బతుకమ్మ బంగారాలు తను మెట్టినవాకిడు కలదు ఇరవైపట్టుగాన
బతుకమ్మ ఈ బంగారాలు మాయమ్మల్లో మాయమ్మలందరు
బతుకమ్మ బాసలు ఆడలు తెలియని కొడుకు ఎవ్వరు
బతుకమ్మ పాపకల్ల ఎత్తినాడు పురుమందుకు
బతుకమ్మ నాడని ఆడపిల్ల పుట్టనివాని కాసుమోపుపుట్టినవాడు లేదు
బతుకమ్మ మొదలు మూడు గద్దెగా కొలువు కొలుమూడు కొబ్బరికాయ
బతుకమ్మ మల్లెపువ్వుతోన మా మండపం మీద భూమి గెలిచి ఎత్తేలు
బతుకమ్మ బంగారాలను పెట్టుకుంటే దసరాలో పాటపాడుదాం

---

18. సేకరణ: మల్లమ్మ, పాలకుర్తి; వయస్సు 58 సం||లు, పాలకుర్తి మండలం, వరంగల్ జిల్లా.

అమ్మో రాములాడు తెలిపెనంటే కన్నులు కాలితినంట

అమ్మో ఇంటికి కాల్చుకొస్తిరి మగ్గవాళ్లే వస్తిరమ్మ " 19

దొరలు జానపదులు గ్రామాల్లో జరిగే హత్యలు మానభంగాలను

భయంకరంగా చూసి వారు పాడిన పాట.

తెలంగాణా లో క్రిందటి నాయకుల

పల్లెటి జానపదులు వ్యక్తపరిచిన భావాలను గమనిద్దాం

" తందాన తందాన తందాన తందానా

సంఘమూర్తి మన కరుణామయుడు నేతాజీ

స్వాతంత్ర్యం సిద్ధించినాక మన ప్రధానమంత్రి

పరిశ్ర దేశాలతో స్నేహసంబంధములు కోరాడు

అణ్వస్త్రాలు వద్దన్నాడు విశ్వశాంతిని తెలిపాడు

సోషలిజమన్నాడు అందరూ కలిసుండాలన్నాడు

పిల్లలందు ప్రేమలున్నోడు పిల్లలతో ఆడుకున్నాడు

అట్టి దయామయుడు పంచాయతి వంటి

అట్టి నాయకుని కలంబోసిన కరుణామయుడు " 20

---

19. పాడినవారు: నిర్మల మన్నెం, గొల్లపల్లి; వయస్సు 35 సం॥లు, మద్దూరు గ్రామం, [illegible] మండలం.

20. పాడినవారు: మారెమ్మ, కుంట; వయస్సు 40 సం॥, చిన్నతిమ్మాపురం, నైపురం గ్రామం, ఆలూరు మండలం.

అందుకే జానపదులు వీరనాయకుల మీద పాటలను పాడుకుంటారు.

ఈ విధంగానే కథలకు సంబంధించిన ఒక బాలల క్రీడాగీతాన్ని గమనిద్దాం

"ఒకటోనాడు ముత్యాలమ్మ ఒక్కలు పెట్టుకొమ్మంది
రెండోనాడు ముత్యాలమ్మ రెక్కలు పెట్టుకొమ్మంది
మూడోనాడు ముత్యాలమ్మ ముక్కలు పెట్టుకొమ్మంది
నాల్గోనాడు ముత్యాలమ్మ నక్కలూరు కోరలు కొమ్మంది
ఐదోనాడు ముత్యాలమ్మ అడవిలో ఆకుగొన్ని కడుపునిండింది
ఆరోనాడు ముత్యాలమ్మ అరటి పెట్టుకొమ్మంది.
ఏడోనాడు ముత్యాలమ్మ ఏడుపు మొహమెట్టింది
ఎనిమిదోనాడు ముత్యాలమ్మ ఏనుగు వెళ్ళింది
తొమ్మిదోనాడు ముత్యాలమ్మ తోరణం వాడెళ్ళింది
పదోనాడు ముత్యాలమ్మ పట్నం వెళ్ళింది" 21

అందుకే గ్రామాల్లో దేవతల సరదాకి పాడుకుంటారు. ఈ విధంగా చూస్తే జానపదులు రాముడు, కృష్ణుడు, బలరాముడు, సీత, పాండవులు, మరియు వీరనాయకులు, వారి వారి గ్రామాలను పాలించిన రాజుల సరదాకి పాడుకుంటారని మనకు ఈ పాటల ద్వారా తెలుస్తుంది

21. పాడినవారు: అనగనుమూరి, పెద్ద; వయస్సు 52 సం॥లు, వనపర్తిగ్రామం, కొత్తపేట మండలం.

# పదవ అధ్యాయము

## తూర్పుగోదావరి జిల్లా
## శృంగారగేయాలు

మానవుడు సంఘజీవి. సంఘానికి తొలిసోపానం కుటుంబం. మానవజీవితంలో అత్యంత ప్రాధాన్యత వహించిన శృంగారం గురించి వివరంగా తెలుసుకోవడం ఎంతైనా అవసరం. మన నిత్యజీవితంలో శృంగార శబ్దం విరివిగా వినిపిస్తూ ఉంటుంది. దీనితోపాటు అట్లాంటి భావాలు గల పదాలుకూడ బహుళ ప్రచారంలో ఉన్నాయి.

ప్రేమ విశ్వవ్యాప్తమైనది. అది కేవలం మనుషుల్లో కాకుండా పశుపక్ష్యాదుల్లో కూడ బహిర్గతమవుతుంది. ప్రేమ మనస్సుకు సంబంధించిన విషయం. ప్రేమ అనే పదం సాధారణంగా స్త్రీ,పురుషుల మధ్యగల అనుబంధాన్ని గూర్చి చెప్పేందుకు ఉపయోగించడం జరుగుతుంది. అయితే విస్తృతమైన ఈప్రేమ అనే పదాన్ని తల్లి దండ్రుల మీద, అక్కాచెల్లెళ్ళ మీద, అన్నదమ్ములమీద, ఇరుగుపొరుగువారి మీద, గురుశిష్యుల మీద. వివిధ వస్తువుల, జంతువుల, దేశాల, సమస్త ప్రపంచం మీద ప్రయోగిస్తుంటాం. ఆకర్షణే ప్రేమ. ప్రేమకు జాతి మత కుల విభేదాలుండవు. ప్రాణమంటే నిర్వచించడం ఎంత కష్టమో, ప్రేమంటే నిర్వచించడం కూడ అంతే కష్టం. 'ప్రేమన్' అనే సంసకృత శబ్దానికి ఇంగ్లంలో "Love, Affection, Kindness, Tender, Regard, favour, fondness, Joy, Joke, sport[1] అనే అర్థాలు చెప్పబడ్డాయి. వ్యక్తి, స్థల, వస్తు, క్రియ, ఉద్దేశ్య నిర్దేశితమైన

అతిశయాభినివేశానురాగమోహానులంపట భావవృత్తియే ప్రేమ' అని నిర్వచించారు.

మనస్తత్వ పరంగా 'మానవుని సమస్త భావనాత్మక సృజనాత్మకమనే లక్షణాలే ప్రేమ'[1] అని సిగ్మండ్ ఫ్రాయిడ్ చెబుతాడు. జానపదుల్లో కూడ ఈ ప్రేమ అనే పదానికి బహుళార్థాలున్నాయి. వీరు మనసుపడ్డం, మోజు పడ్డం, ఇష్టపడ్డం అనే పదాలను ప్రేమించడం అనే అర్థంలో వాడతారు. లైంగికవాంఛ స్త్రీ పురుష ప్రేమయొక్క ప్రధాన అంతర్భాగమైనా అది ప్రేమకు ముఖ్యమైనది కాదు. ప్రేమ వేరు, కామం వేరు. ప్రేమకు ముఖ్యాంశాలైన మోహం, సుకుమారం, పరితాపం లేకుండానే కామం కలుగవచ్చు. ప్రణయ పదానికి అర్థాలు నేడు ఎన్నో రకాలుగా ఉన్నా నేడు మాత్రం స్త్రీ పురుషుల మధ్యగల సంబంధాలకే ప్రణయం అనే పదం వాడబడుతోంది. ప్రణయం స్త్రీ పురుషుల మధ్యగల శారీరక సంబంధాన్నే కాకుండా స్నేహమనే అర్థాన్ని కూడ తెలియజేస్తుంది.

ప్రణయ అనే సంస్కృత శబ్దానికి ఇంగ్లీషులో Affection, Confidence, Love, Attachment, friendship, favour[2] అనే అర్థాలు ఇవ్వడం జరిగింది. సూర్యాంధ్ర నిఘంటువులో ప్రణయం అనే పదానికి 'సౌహార్దము, వాత్సల్యము, మక్కువ, నెయ్యము, స్నేహము, హర్షము, డబ్బు'[3]

1. The New Caxton Encyclopaedia: Edited by Bernard A. Workman.
2. A Sanskrit - English dictionary
3. సూర్యరాయాంధ్ర నిఘంటువు.

అనే అర్థాలు చెప్పబడ్డాయి. కాళిదాసు శాకుంతలములో, కుమారసంభవంలో ప్రణయమును స్నేహార్థమును, స్త్రీ పురుషుల ప్రేమయను అర్థంలోనూ వాడటం జరిగింది.

నవరసాల్లో శృంగార రసం ప్రధానమైనది. కవులు అనేక కావ్యాల్లో శృంగారరసానికి పట్టంకట్టి కీర్తించారు. భోజుడు 'శృంగార ఏవ ఏకో రసః' (శృంగారమొక్కటే రసం)[4] అని సిద్ధాంతీకరించాడు. శృంగార ఏవ మధురః పర ప్రహ్లాదనో రసః (శృంగారమే మిక్కిలి మధురమును, ఆనంద జనకమును నగు రసము)[5] అని ధ్వన్యాలోకంలో చెప్పబడింది.

శృంగారం అనే శబ్దానికి ఇంగ్లీషులో Love, sexual, passion or desire or enjoyment; the erotic sentiment (one of the eight or ten Rasas, it has Vishnu for its tutelary Deity and black for its colour. According to most authorities it is of two kinds viz Sambhogha, mutual enjoyment and Vipralamba, deception, disappointment to which some is added as third a-Yoga, Separation)[6] అని చెప్పడం జరిగింది. సూర్యరాయాంధ్ర నిఘంటువులో శృంగారం అనే పదానికి

---

4. కావ్యాలంకార సంగ్రహము, రామరాజభూషణుడు ; పుట - 307.
5. " " " ; పుట - 314
6. A Sanskrit-English dictionary by Sir Monier Williams.

కామం, వలపు, శృంగారవేషం, సొగసైన వేషము, రతి, సురతము, అలంకారము, చిహ్నము గుఱుతు"[7] అనే అర్థాలు చెప్పబడ్డాయి.

శృంగారమంటే "శృంగారోహినామ విశిష్ట, ఇష్ట, దృష్ట, చేష్టాభివ్యంజకానాం ఆత్మగుణ సంపదాం ఉత్కర్షబీజం బుద్ధి సుఖ దుఃఖేచ్ఛా ద్వేష ప్రయత్న సంస్కారాద్యతిశయ హేతు రాత్మనోऽహంకార విశేషః"[8] అని లాక్షణికులు అన్నారు. శృంగారం రెండు రకాలు. మొదటిది సంభోగ శృంగారం కాగా, రెండవది విప్రలంభ శృంగారం. సంభోగ శృంగారాన్ని సంయోగ శృంగారమని, విప్రలంభ శృంగారాన్ని వియోగ శృంగారమని కూడా అంటుంటారు.

జీవులకు తిండి, నీరు ఎంత ముఖ్యమో సంభోగం కూడా అంతే ముఖ్యం. ఇది జీవధర్మం. కొన్ని కొన్ని జీవులు కొన్ని కొన్ని ఋతువుల్లో మాత్రమే సంభోగిస్తాయి. కాని మానవులు అన్ని ఋతువుల్లోనూ సంభోగస్థాయి కలిగి ఉంటారు. ఈ సంభోగాన్ని పొందు, రతి, కూడటం, అనుభవించడం, సంయోగం, రమించడం, మైథునం, క్రీడించడం, రతికేళి అని అంటారు. 'సంభోగ' అనే సంస్కృత శబ్దానికి ఆంగ్లంలో "complete enjoyment, pleasure, sexual enjoyment"[9] అనే అర్థాలు ఇవ్వబడినాయి.

సూర్యరాయాంధ్ర నిఘంటువులో కూడా సంభోగం అనే పదానికి "అనుభవము, సురతము, మంచిసుఖం, శృంగారభేదము" అనే అర్థాలను చెప్పడం

7. సూర్యరాయాంధ్ర నిఘంటువు.
8. కావ్యాలంకార సంగ్రహం; రామరాజ భూషణుడు - పుట:-308.
9. A Sanskrit - English Dictionary By Sir Monier Williams.

జరిగింది. ప్రేమ, ప్రణయం, శృంగారం, సంభోగం అనేవి వేరువేరు అర్థాలను కలిగి ఉన్నాయి. వీటి భావాలలో కొంత సామ్యం కన్పించినా ఇవి దేనికదే స్వీయ ప్రతిపత్తిని కలిగిఉన్నాయి. ఆదిమ మానవులు మొదట కట్టుబాట్లు, వావివరుసలు లేక విచ్చలవిడిగా కలిసి ఉండేవారు. కొన్ని గిరిజన తెగల్లో నేటికీ కన్పిస్తున్న విచ్చలవిడి సంభోగాలు ఆదిమానవుని స్వైర విహార అవశేషాలే. నాగరికత ఆవిర్భవించిన తర్వాత స్వైరవిహారం దైవకార్యంగా భావించడం అలవాటైంది. పవిత్రమని భావించిన దేవాలయాల్లో కూడా ఈ కార్యాలు జరుగుతుండేవి. ఎందుకంటే అది దైవకార్యం, దైవం పేరుతో పొత్తు స్వర్గానికి మెట్టు. అందుకు ప్రత్యేకంగా భోగం వారు ఉండేవారు. నాగరికత పెరిగేకొద్దీ సంఘంలో కట్టుబాట్లు ఏర్పరచుకుని, విచ్చలవిడి సంభోగానికి సంకెళ్ళు వేశారు. ఎన్ని కట్టుబాట్లు ఉన్నా కొంతమంది తమకు నచ్చిన వాళ్ళతో శారీరక సంబంధాలను పెట్టుకోవడం జరుగుతూనే వుంటుంది. ఇది అధర్మ కామము గా జనజీవనంలో సామాన్యమైన విషయంగా పలువిధాలుగా ప్రవహిస్తోంది.

మానవునిలో అంతర్భాగమైన శృంగారం గురించి తెలుసుకోవడానికి వాత్స్యాయనుడు వ్రాసిన "**కామసూత్రాలు**" ప్రధానమైనది.

కావ్యాల్లో శృంగార రసాల ప్రాబల్యం :-

రసాలు తొమ్మిదిగా ప్రసిద్ధి పొందాయి. అవి శృంగార, హాస్య, కరుణ, వీర, భయానక, భీభత్స, రౌద్ర, అద్భుత, శాంత రసాలు. వీటిలో శృంగార, హాస్య, కరుణ, వీర రసాలకే ఎక్కువ ప్రాముఖ్యం కావ్యాల్లో ఇవ్వడం జరిగింది.

శృంగారం వల్ల మానవునికి శారీరక పరమైన కోర్కెలు తీరి సుఖశాంతులు, ఆరోగ్యం లభిస్తుంటాయి. మనసుకు ఆనందాన్ని కలిగించేది హాస్యం. ఈ హాస్యం వికృతమైన సంభాషణలవల్ల, వికృతమైన ఆకారాలు, చేష్టలవల్ల కలుగుతుంది. అందువల్లే నవరసాల్లో తక్కిన రసాలకంటే శృంగార, హాస్యరసాలకే ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడింది. మానవజీవితంలో ఇంతగా ముడిపడి ఉన్న శృంగారం మాటలరూపంలోనూ, హావ భావాలలోనూ, గంధాలలోనూ వ్యక్తం కావడం మనం చూస్తూనే ఉంటాం. మానవుడు ప్రతిరోజు జీవితంలో జరిపే సంభాషణల్లో చమత్కారమైన అనేక శృంగార పదాలు వస్తూనే వుంటాయి. హాస్యం కోసమో, మానసిక ఆనందం కోసమో అప్పుడప్పుడు శృంగార పదాలు వాడుతూ సరసంగా సంభాషిస్తుండడం . మనం చూస్తూనేఉంటాం. మానవునికి శృంగారం మీద మక్కువ అనేది సర్వసాధారణమైన విషయం. అందుకే ప్రాచీన కావ్యాల్లో కూడా శృంగారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. మానవులు శృంగారంలోని మాధుర్యాన్ని అనుభవించి తృప్తిని పొందుతారు. కొందరు తాము అనుభవించిన శృంగారాన్ని కావ్యరూపంలో వ్యక్తం చేస్తారు. మరికొందరు చిత్రలేఖనం ద్వారా శృంగారాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. ఇంకా కొందరు విగ్రహ శిల్పరూపంలో కూడా శృంగారభావాన్ని బహిర్గతం చేస్తూ ఉంటారు.

తెలుగుసాహిత్యం అనువాదరూపంగా ఆంధ్రమహాభారతంతో ప్రారంభమైంది. ఆనాటినుంచీ వచ్చిన కావ్యాల్లో, పురాణాల్లో, ప్రబంధాల్లో

శతకాల్లో, యక్షగానాల్లో ద్విపదల్లో ఉన్న శృంగారాన్ని గురించి వర్ణించడం జరిగింది. తెలుగులో వెలసిన వివిధ రామాయణాల్లో ప్రసిద్ధమైనవి, ప్రముఖమైనవి రంగనాథ రామాయణం, భాస్కర రామాయణం, మొల్లరామాయణం. ఈ రామాయణాలే కాకుండా చాలా రామాయణాలు తర్వాత కాలంలో వచ్చాయి. ఆ విధంగానే దశమస్కంధం శృంగార రసానికి భాండాగారం. ఇందులో సంయోగ, విప్రలంభ శృంగార వర్ణనలు అధికంగా కన్పిస్తాయి. కావ్యాలలో ఉండే శృంగా-రానికంటే పురాణాల్లో ఉండే శృంగారం కొంచెం భిన్నంగా ఉంటుంది. పురాణాల్లో నాయకుడు భగవంతుడు. అటువంటి భగవంతుని మీద ఉన్న శృంగారానికి కామవాసనలు లేవు. నాయకుడైన శ్రీకృష్ణుని మీద కలిగే విరహం, రతిక్రీడలు, మన్మథలీలలు అన్ని శృంగారమైనా వాన్ని శృంగారంగా గాక మధురభక్తిగా భావి-స్తున్నారు. ఇందులోని శృంగారం భక్తితో మిళితమై ఉంది.

గోపికల విరహవేదనలు, గోపికాకృష్ణుల క్రీడా ఘట్టాలు, భ్రమరగీతాలు, రుక్మిణీకళ్యాణం మొదలైన సన్నివేశాలలో సంయోగ, విప్రలంభ శృంగారం సాక్షాత్కరిస్తుంది. ఇందులో దివ్యమైన శృంగార వర్ణనాలు ఎన్నో ఉన్నాయి. భ్రమరగీతంలో గోపికలను ఓదార్చడానికి శ్రీకృష్ణుడు ఉద్ధవుని రేపల్లెకు పంపినపుడు, గోపికలు ఉద్ధవునితో వియోగ వేదనలను చెప్పుకునే సందర్భంలో విప్రలంబ శృంగారం కన్పిస్తుంది. నన్నెచోడుని కావ్యం "కుమారసంభవము" లోని

తెనుగు ప్రబంధంగా భావించబడుతుంది. ఈ కావ్యంలో శృంగారరసం ప్రధానంగా పోషింపబడింది. నాయికా నాయకులైన సతీశంకరుల, పార్వతీపరమేశ్వరుల సంయోగశృంగారాన్ని, విప్రలంభ శృంగారాన్ని ఎక్కువ మోతాదులో వర్ణింపడం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఎఱ్ఱన రచించిన 'హరివంశము' పూర్వ భాగం, అష్టమాశ్వాసంలో శ్రీకృష్ణుడు గోపికలతో రతిక్రీడలు సల్పే సన్నివేశంలో సంభోగశృంగారం వర్ణించబడింది. శ్రీనాథుడు రచించిన 'శృంగారనైషధము'లో కూడా శృంగార వర్ణనలు అధికంగానే కన్పిస్తున్నాయి. నలదమయంతుల విహార సన్నివేశాలన్నీ సంభోగ శృంగారం వర్ణించబడింది.

శ్రీకృష్ణదేవరాయలు రచించిన "ఆముక్తమాల్యద"లో, ముక్కు తిమ్మన రచించిన "పారిజాతాపహరణము"లో, తెనాలి రామకృష్ణుని పాండురంగ మహాత్మ్యములో శృంగార వర్ణనలు కన్పిస్తున్నాయి. అల్లసాని పెద్దన రచించిన "మనుచరిత్రము", 'మాదయగారి మల్లన', "రాజశేఖర చరిత్ర", ధూర్జటి రచించిన "శ్రీకాళహస్తి మహత్మ్యము", అయ్యలరాజు రామభద్రుని "రామాభ్యుదయము", రామరాజ భూషణుని "వసుచరిత్రము" కందుకూరి రుద్రకవి రచించిన 'నిరంకుశోపాఖ్యానము', చింతలపూడి ఎల్లన రచించిన "రాధామాధవము", సంకుసాల నృసింహకవి రచించిన 'కవికర్ణరసాయనము', సారంగు తమ్మయ రచించిన "వైజయంతీ విలాసము", ఏడపాటి ఎఱ్ఱన రచించిన "మల్హాణ చరిత్రము", మట్ల అనంతరాజు రచించిన "కకుత్స్థ విజయము" మొదలైన ప్రబంధాలన్నీ

సంభోగ శృంగారం వర్ణించబడింది.

పదసాహిత్యం లో శృంగారానికి ప్రాధాన్యత ఇవ్వబడింది. "పదకవితా పితామహుడు" గా ప్రసిద్ధికెక్కిన తాళ్ళపాక అన్నమాచార్యులు రచించిన శృంగార సంకీర్తనల్లో మధురభక్తి మిళితమైన సంభోగ శృంగారాన్ని వర్ణించాడు. ఆయన కుమారుడైన పెదతిరుమలాచార్యుడుకూడా శృంగార సంకీర్తనల్ని రచించాడు. వీరి తర్వాత పేర్కొనదగ్గ వాగ్గేయకారుడు క్షేత్రయ్య. ఇతని పదకవితలు సంగీత,సాహిత్యాలకే కాకుండా అభినయానికి కూడా అనుకూలమైనవే. క్షేత్రయ్య పదాల్లో విచ్చలవిడి సంభోగ శృంగారం వర్ణించబడింది.

తెలుగు సాహిత్యం లో పేర్కొనదగిన మరొక ప్రక్రియ 'యక్షగాన వాఙ్మయము'. ఈ యక్షగానం గానప్రధానంగా ఉండి నటన నృత్యాలతో కూడిన నాటకాలు. తెలుగులో మొట్టమొదటి నాటకాలు యక్షగానాలే అని చెప్పవచ్చు. ఈ యక్షగానాలు ఆంధ్రదేశంలో పుట్టి తర్వాత తమిళ, కన్నడ భాషల్లోకి ప్రవేశించాయి. యక్షగానమనే పేరు క్రీ.శ. 1430 లో శ్రీనాథుడు రచించిన "భీమేశ్వరపురాణము" లో "కీర్తింతు రెవ్వాని కీర్తి గంధర్వులు గాంధర్వమున యక్షగాన సరణి"[10] అని చెప్పబడింది. అప్పటి నుండి వీని ఉనికిని గుర్తించవచ్చు. ఈ యక్షగానాలు అంచెలంచెలుగా ఎదిగి దక్షిణాంధ్ర యుగం లో దేదీప్యమానంగా వెలుగొందాయి.

యక్షగానాల్లో శృంగారప్రధానమైన యక్షగానాలే అధికంగా ఉన్నాయి. దక్షిణాంధ్ర యుగంలో వచ్చిన యక్షగానాలు శృంగారభూయిష్టమైనవి.

10. భీమేశ్వర పురాణం – శ్రీనాథుడు, ఆశ్వాసము-3, పద్యం: 65.

తంజావూరు రాజయిన విజయరాఘవ నాయకుడు ఇరవైమూడు యక్షగానాలు రచించాడు. లభ్యమయిన వాటిలో "విప్రనారాయణ చరిత్రము", రఘునాథాభ్యుదయము శృంగార ప్రధానమైనవి. కంకంటి పాపరాజు రచించిన "విష్ణుమాయా విలాసం", కామరసు వెంకటపతి రచించిన "విజయరాఘవ చంద్రికా విహారము", పసుపులేటి రంగాజమ్మ రచించిన "మన్నారుదాస విలాసము", నిమ్మకవి రామయ్య రచించిన "జలక్రీడా విలాసము", శేషము రంగాచార్యులు రచించిన "భావనారాయణ విలాసము", "రతి మన్మథ విలాసము", శివవెంకమల్లనారాధ్యుని "వీరభద్ర విజయము" మొదలైనవన్నీ శృంగార ప్రధానమైనవే. ద్విపద సాహిత్యంలో శృంగార రసగ్రంథాలు అంతంత మాత్రమే. తాళ్ళపాక తిమ్మక్క "సుభద్రాకళ్యాణము" అనే ద్విపద కావ్యాన్ని శృంగార రసోపేతంగానే రచించింది.

ఆధునిక సాహిత్యంలో కవిత్వం కొత్తదారులు తొక్కింది. రాయప్రోలు సుబ్బారావు ఆధునిక కవులకు ఆద్యులు. ఆయన తనకావ్యాలలో "అమలిన శృంగారం" అనే కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అమలిన శృంగారమంటే సంభోగ వాంఛలు లేని వియోగ శృంగారం. వియోగ శృంగారంలో పవిత్రతను దృష్టిలో ఉంచుకుని రాయప్రోలు ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ప్లేటో ప్రతిపాదించిన "ప్లేటోనిక్ లవ్" రాయప్రోలు వారి అమలిన శృంగారం రెండూ ఒకటేనని కొందరు ఆధునిక విమర్శకులు పోల్చి చూపారు."[11] కానీ రెండింటికీ కొంత సామ్యమున్నా రెండూ ఒకటి కావని కొందరు

11. ఆధునికాంధ్ర కవిత్వం – సంప్రదాయములు : ప్రయోగములు; డా॥ సి. నారాయణరెడ్డి, పుట: 274.

అభిప్రాయ పడ్డారు. రాయప్రోలు సుబ్బారావు గారి లలిత, 'తృణకంకణము', 'కష్టకమల' "స్వప్నకుమారము" మొదలైన కావ్యాల్లో ప్రణయమే ప్రధానవస్తువు. 'తృణకంకణం' అమలిన శృంగారం ప్రధానంగా కలకావ్యం. పవిత్రమైన ప్రేమబంధానికి చిహ్నంగా రాయప్రోలు వారు "తృణకంకణము" రచించారు. రాయప్రోలు తర్వాత ఈ అమలిన శృంగార సిద్ధాంతాలు అంతగా ఆదరింపబడలేదు.

"గోదావరిలా ప్రవహించే ఆధునిక కవిత్వం రెండు పాయలుగా వేరుపడి భావకవిత్వం, అభ్యుదయ కవిత్వాలుగా తలా ఒక దిక్కు పరవళ్ళు తొక్కాయి. భావ అభ్యుదయ కవిత్వ ఉద్యమాల్లో భావకవిత్వ ఉద్యమం 30 సంవత్సరాలు తన ఆధిక్యతను నిలబెట్టుకుని, అభ్యుదయ కవులనుసైతం ఆకర్షించి తనవైపుకు తిప్పుకుంది."[12] అభ్యుదయ కవిత్వంలో శృంగారానికి స్థానం లేదు. అభ్యుదయ యుగ కర్త శ్రీశ్రీ కూడా తొలిరోజుల్లో ఎన్నో భావకవిత్వ రచనలు చేసారు. ఆంగ్లసాహిత్యంలో 19 శతాబ్దంలో ప్రారంభంలో వచ్చిన కాల్పనిక కవిత్వం (Romantic Poetry) ప్రభావం భావకవిత్వం మీద ఉంది. భావకవుల్లో ప్రధానమైన వారు విద్యాభ్యాసకాలంలో ఆంగ్లకవుల ప్రేమగీతాలను పాఠ్యాంశాలుగా చదువుకున్నవారే. అందుకే భావకవులు ఆంగ్లకాల్పనిక కవిత్వంలోని ప్రణయతత్వం వైపు ఆకర్షింపబడ్డారు. భావకవిత్వంలో ఒక శాఖగా ప్రణయకవిత్వం చోటుచేసుకుంది. ఆధునికయుగంలో స్త్రీ వంటింట్లో వదిలి

---

12. ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు: ప్రయోగములు;
డా॥ సి.నారాయణరెడ్డి, పుట: 301.

బయటి ప్రపంచంలోకి అడుగుపెట్టింది. విద్యా ఉద్యోగ వంటి సమస్త విషయాల్లో పురుషులకు దీటుగా నిలబడింది. ఈ పరిణామం వల్ల భావకవులు తమకు రోజూ తారసపడే యువతుల మీద, అందగత్తెల మీద, ఊహాసుందరాంగుల మీదా ప్రేమ గీతాలు అల్లసాగారు. వాళ్ళు దక్కకపోతే భగ్నహృదయంతో విషాదగీతాలు ఆలపించారు. ఇది వియోగ శృంగారాత్మకమైనది. ప్రణయకవిత్వం సాధారణంగా యుక్తవయసులో ఉన్నప్పుడే రాస్తుంటారు. భావకవిత్వంలో సంయోగ శృంగారం కన్నా, వియోగ శృంగారానికే ప్రాధాన్యం ఇవ్వబడింది.

ప్రణయకవిత్వం రెండు విధాలుగా రచింపబడింది. ఒకటి ఆత్మాశ్రయరీతిలో, ఇంకొకటి వస్త్వాశ్రయరీతిలో ఉంటుంది. వస్త్వాశ్రయరీతిలో చాలా తక్కువగా కావ్యాలొచ్చాయి. అందుకు కారణం భావ కవిత్వం భావకవిత్వంలో వస్తువుకు ప్రాధాన్యత లేకపోవడమే. వస్త్వాశ్రయ కవిత్వంలో రాయప్రోలు "తృణకంకణము", అబ్బూరి రచించిన "మల్లికాంబ", దువ్వూరి రామిరెడ్డి "కడపటి వీడ్కోలు", వెంకట పార్వతీశ్వరులు "జలజమాలిక" లను పేర్కొనవచ్చును.

ఆత్మాశ్రయరీతిలో ప్రణయకవిత్వం ఎన్నో ఖండకావ్యాలరూపంలో వచ్చినవి. వాటిలో ప్రముఖమైనది నాయని సుబ్బారావు గారి "సౌభద్రుని ప్రణయయాత్ర" "ఫలశ్రుతి", దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి "ఊర్వశి", తల్లావఝ్ఝల వారి "పలుకుమాలిక"

అడవి బాపిరాజు గారి 'శశికళ', విశ్వనాథ సత్యనారాయణ గారి రచనలు 'కిన్నెరసాని పాటలు', "గిరి కుమారుని ప్రేమగీతాలు", నండూరి సుబ్బారావు గారి "ఎంకిపాటలు" వంటి వాటిల్లో సంయోగ, వియోగ శృంగార వర్ణనలు హృద్యంగా వర్ణించబడ్డాయి. ఆధునిక కాలంలోనే వచ్చిన దిగంబర కవిత్వం కంటే శృంగార కవిత్వంలో బూతుకు ఎక్కువ ప్రాధాన్యత లభించింది. దిగంబర కవులు సంఘంపై కసితో అశ్లీలాన్ని, జుగుప్సను ఆయుధాలుగా ధరించి బూతు పదాలను ప్రయోగించారు. అటు తర్వాత వచ్చిన విప్లవ కవిత్వంలో అభ్యుదయ కవిత్వంలోలాగా శృంగార ప్రస్తావనే రాదు. కానీ తిలక్, శేషేంద్ర శర్మ వంటి భావాభ్యుదయ కవులు కొన్ని ప్రేమగీతాల్ని, ప్రణయ కవితల్ని తమ కవితా సంపుటాల్లో రచించారు. ఆంగ్ల సాహిత్య ప్రభావంతో ప్రకాశించి, తెలుగు సాహిత్య ప్రక్రియల్లో చోటు చేసుకున్న ఆధునిక సాహిత్య ప్రక్రియ నవల. నవలా సాహిత్యంలో పౌరాణిక, చారిత్రక, రాజకీయ నవలలతో పాటు శృంగారాత్మకమైన నవలలు ఎన్నో వచ్చాయి. చలం రచించిన "మైదానం", "అరుణ", "బ్రాహ్మణీకం" 'దైవమిచ్చిన భార్య', 'నవ యవ్వనం' వడ్డెర చండీదాసు రచించిన "హిమజ్వాల" "అనుక్షణికం" వంటి నవలల్లో సంభోగ శృంగారమే ఎక్కువగా చెప్పబడింది. లత రచించిన "మోహనవంశీ", 'పాంచాలి', 'మహాకూన్నాం' లోనూ మల్లాది.వసుంధర రచించిన 'పాటలి' లోనూ యర్రంశెట్టి.సాయి రచించిన "జీవితం మైనస్-

సెంటిమెంట్" లోనూ ప్రణయం గురించి ప్రత్యేకంగా చిత్రించారు. బుచ్చిబాబు రచించిన "చివరకు మిగిలేది" లో సంభోగశృంగారం అక్కడక్కడ కనిస్తుంది. కొడవటిగంటి కుటుంబరావు గారి "నీకేం కావాలి" అనే నవలను ముంగర శంక-రరాజుగారి "అతడు ఈ కథ వినిపో" అనే నవలను పరిశీలిస్తే శృంగారం కన్పిస్తుంటుంది. రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారి "రత్తాలు - రాంబాబు" నవలలో వేశ్యలకు సంబంధించిన శృంగారం కన్పిస్తుంది.

కథానిక కూడా తెలుగు సాహిత్య చరిత్రలో ప్రముఖమైన ప్రక్రియ. చలం వ్రాసిన జెలసీ, సావిత్రి వంటివి శృంగార ప్రధానమైన కథాసం-పుటాలు. వడ్డెర చండీదాస్ రాసిన "చీకట్లోంచి చీకట్లోకి" కథాసంపుటం, బుచ్చిబాబు వ్రాసిన "అరకులోయలో కూలిన శిఖరం", "ఎల్లోరాలో ఏకాంతసేవ", "నిరంతర త్రయం" వంటి కథానికల్లో స్త్రీ,పురుషుల మధ్య ఆకర్షణలో ఉండే విలక్షణమైన శృంగారం చెప్పబడింది. ఆ విధంగానే మునిమాణిక్యం వ్రాసిన "కాంతం కథలు", ప్రొ.నం సుబ్రహ్మణ్యశర్మ గారి "యామ" వంటి కథల్లో హాస్య శృంగారం కన్పిస్తుంది.

ఆధునిక నాటకాల్లో కూడా శృంగారం కొంత చోటుచేసుకుంద-నటానికి గురజాడవారి కన్యాశుల్కం లో గిరీశం, మధురవాణి, రామప్ప పం-తులు పాత్రల్లో శృంగారం కనిపిస్తుంది. ఇకపోతే చలం రాసిన

నాటకాలు కూడా శృంగారం తో కూడుకుని ఉంటాయి. ఉదాహరణకు శశాంక, పురూరవ, జయదేవ, సావిత్రి, సత్యం, శివం, సుందరం వంటి నాటకాల్లో శృంగారమే ప్రధానమైంది. కాళ్ళకూరి నారాయణరావు గారి చింతామణి నాటకం లో కూడా శృంగారం అధికంగా కనిపిస్తుంది.

జానపద సాహిత్యాన్ని అనేకమంది అనేక విధాలుగా విభజించారు. డా|| ఆర్వియస్ సుందరం గారు శృంగారగేయాల గురించి ప్రధానంగా వ్రాసారు. ఈ జానపద గేయాల్లో అధిక భాగం శృంగారరస ప్రధానమైనవే. కథాగేయాల్లో గద్యభాగాల్లో సామెతల్లో, పొడుపు కథల్లో శృంగారం అంతగా కన్పించదు. జానపదులు శృంగారానికి పెద్దపీట వేయడానికి కారణం వారికి శృంగారం మీద గల మక్కువే. ఇది వాళ్ళ మనసులకు ఆహ్లాదం కల్గించేదిగా ఉంటుంది. కొన్ని ఈ గేయాలే బహుళ ప్రచారం లో ఉన్నాయి. నేటి సాహిత్యం లో సంభోగశృంగారం, విప్రలంభ శృంగారం ప్రధానస్థానాన్ని ఆక్రమించాయి.

నేడు ఏ రంగానికీ లేని ప్రాముఖ్యత, ప్రచారం ఒక్క సినిమారంగానికే ఉంది. జానపదుల మనస్సుల పై సినిమా ప్రభావం ఎంతైనా ఉంటుంది. సినిమా సాహిత్యంలో ప్రధానంగా చెప్పుకోదగ్గ సాహిత్యం సినిమా పాటలు. ఈ పాటలు పాడుకోని జానపదులంటూ ఉండరు. ప్రతిమారుమూల పల్లెల్లోనూ

జానపదగేయాలు మరుగున పడిపోయి సినిమా పాటలు వాళ్ళ నోళ్ళలో నాని యున్నాయి. పల్లెటూళ్ళలో జానపద గేయాలు ఈ తరంవారు నేర్చుకోలేక పోవడానికి ప్రధాన కారణం సినిమాపాటల ప్రభావము. సినిమా పాటల్లో శృంగారమే ప్రధానంగా పోషింపబడుతుంది. దీనికి కారణం ప్రేక్షకుల మొదటి అభిరుచే. పాత సినిమా పాటలును పరిశీలిస్తే సభ్యతతో కూడిన శృంగారాన్ని వ్రాసేవారు. కాని నేటి సినిమా పాటల్లో అసభ్య శృంగారాన్ని పొందుపరుస్తున్నారనడంలో సందేహం లేదు.

పాత సినిమా పాటల్లో ఎందరో రచయితలు హృదయానికి ఉల్లాసంగా ఉండే శృంగారాన్ని రచించేవారు. ఉదాహరణకు దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు "మల్లీశ్వరి" చిత్రంలో వ్రాసిన పాటల్లో శృంగారం హృదయోల్లాసంగా ఉంటుంది. ఇంకా సీనియర్ సముద్రాల, ఆత్రేయ, ఆరుద్ర, శ్రీశ్రీ, డా॥ సి. నారాయణరెడ్డి, వేటూరి సుందరరామమూర్తి వంటి రచయితలు శృంగార పాటలను వ్రాస్తుండేవారు. నేడు చంద్రబోస్, వెన్నెలకంటి శృంగారపాటలను ఎక్కువ వ్రాస్తున్నారు. ప్రస్తుత తరుణంలో సినిమా పాటల్లోనికి ఎన్నో జానపదగేయాలు ప్రవేశిస్తున్నాయి. ఎక్కువ ప్రచారంలో వున్న జానపదగేయాలను తీసుకుని సినీకవులు కొంత మార్పుచేసి పాటలు వ్రాస్తున్నారు. సంగీత దర్శకుడు యస్వీ. కృష్ణారెడ్డి

జానపద బాణీలోకి సంగీతం కొడుతున్నారు. ఇప్పుడొస్తున్న సినిమా పాటల్లో ద్వంద్వార్థాలతో కూడిన సినిమాపాటలే ఎక్కువ వస్తున్నాయి. ఈ విధంగా శృంగారం అంటే ఏమిటో వివరించి తెలుగు సాహిత్యంలో చోటు చేసుకున్న శృంగారం గురించి కొంతవరకు నేను వివరించడం జరిగింది. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా పల్లెటూళ్ళలో జానపదులు ఉల్లాసం కోసం పాడుకొనే శృంగార గేయాల్ని పరిశీలిద్దాం.

ప్రతి రచనకు ఏదో ఒక ఇతివృత్తం ఉండటం సహజం. ఇతివృత్తం లేని పాటలు జానపదుల నోళ్ళలో రాణించవు. జానపదులు అభిరుచిని బట్టి శృంగార పరమైన పాటలు పాడుతుంటారు. అటువంటి పాటను ఒకదాన్ని పరిశీలిద్దాం.

అత్తవారింటికి కొత్తగా వెళ్ళాలి
గుత్తంగా నాకైకి కట్టాలి
వస్తాను సంపాలకపాలి అత్త॥
చంకలో పడిపెట్టి బారముట్టిపెట్టి
తాలపట్టు సులువుగా ఎక్కాలి
నా తాటాకుళ్ళు మెచ్చుకుని చూడాలి అత్త॥
కొత్త చారల గుడ్డకొని తెచ్చుకున్నాను
కాలపెట్టి అందంగా కట్టాలి

నాకు ఒదులు, బిగులుగా ఉండాలి అత్త॥

నడుం వదులుపెట్టి, మెడకు బొత్తం పెట్టి

వన్నె చిన్నెలు పువ్వు చెయ్యాలి

వాటంగా నా రైకె కుట్టాలి

చిలోటి కొనిపెట్టు బావోయి బావోయి

వారానికో మాట్లు రావోయి రావోయి

కట్టు కుంటే చీర కరువు తీరుండాలి

పట్టుపట్టు సప్పు కొని కొనిపెట్టినట్టుండాలి

పట్నంలో జనమంతా పైబడి చూడాలి

నానేసి కొట్టినా నాడిమ్మై ఉండాలి

చిలోటి కొనిపెట్టు బావోయి బావోయి

వారానికోసారి రావోయి రావోయి"[1]

అంటూ లక్ష్మి తన బావతో తన మనసులో ఉన్నభావాన్ని చెప్తుంది. ఎందుకంటే అతను లక్ష్మి మేనత్త కొడుకు. అనుకోకుండా ఆమెకు పెళ్లి నిశ్చయమవడంలో బావను వదిలేసి వెళ్ళిపోతున్నాననే భావం ఆమెలో ఎక్కువై బావను మంచి చీర, జాకెట్టు కొని తెమ్మంటుంది. ఆ చీరను అందరూ

1. పాడినవారు: పద్మ, పంతగడ; వయస్సు, 38 సంవత్సరాలు, పాలమూరుపాడు గ్రామం, కొజ్జబారి మండలం.

మెచ్చుకుంటే బావను మామిడిమాడికి గుర్తుకు తెచ్చుకోవమ్మ అని ఆమె అభిప్రాయం. అంతేకాకుండా ప్రతీవారానికోసారి నన్ను చూసేందుకు రాబావా అంటూ బావ మీదున్న ప్రేమను పై పాటద్వారా వ్యక్తపరిచింది. ఆవిధంగానే స్త్రీ, పురుష సంబంధాల గురించి స్త్రీలు పాడే పాటను మరొకదానిని గమనిద్దాం.

ఇత్తరించేది ఈతకల్లు
బద్దకించేటి తాటికల్లు
ఇద్దరిని విడగొట్టినాది సారమ్మైన ఈ సారాచుకర
ఎంత చక్కోని దానికే నీ తలబెంగా
చెప్పకుండా ఇంకు పోతివే
అత్తకొట్టే, మామకొట్టే
మక్కా మద్దిన మరిది కొట్టె
సందాలుడితే మొగుడు కొట్టె
చీకటింట్లో తేలు కుట్టె
ఎంతా చక్కోని దానికే నీ తలబెంగా
ఇంత మొగుడుకి ఈతకల్లు
రంకు మొగుడుకి తాటికల్లు

మద్దె నన్న లాలా గాడికి తాటిచెట్టు తాటిచిగురు
ఎంతా చక్కని దానివే నీ తల దొంగా
ఇంటి మొగుడుకి ఈతచాప
రెండు మొగుడుకి తాటిచాప
మద్దె నన్న లాలా గాడికి పట్టెమంచం పరుపువేసి
ఎంతా చక్కని దానివే నీ తల దొంగా
ఇంటి మొగడికి నూనె మిఠాయి
రెండు మొగుడుకి నేతి మిఠాయి
మద్దె నన్న లాలా గాడికి పంచదార పాల మిఠాయి
ఎంతా చక్కని దానివే నీయంగ దొంగా"[2]

అంటూ భర్త భార్యను తిడుతూ ఇంట్లో ఉన్నవన్నీ నాకు తెలియ కుండా పరాయి మొగుడికి పెడుతున్నావు. మధ్యలో మీ ఇద్దరికి సమాచారం అందిస్తున్న కుర్రగాడికి కూడా సకల సౌఖ్యాలు సమకూరుస్తున్నావు. నేను ఇంత యజమానిన్నై ఉండి కూడా **ఏమీ** తినడానికి నోచుకోలేక పోతున్నాను అంటూ భర్త భార్యను తన ఇష్టం వచ్చినట్లు తిడుతూ పాడే

2. పాడినవారు: నర్సింహమూర్తి, పులిబిండి; వయస్సు, 48 సంవత్సరాలు, వానపల్లి గ్రామం, కొత్తపేట మండలం

సందర్భం లోనిది పాట.

జానపద స్త్రీ ఆశ్రమంలో ఇష్టపడే అబ్బాయి గురించి శృంగారం ఉట్టిపడేలా పాడే ఒక పాటను పరిశీలిద్దాం.

"నూనూగు మీసాలోడా వీరన్నా
పెసర చేలో చిలకా
పెసలు తిన్న చిలకా
రావే రావే చిలకా రవ్వా తిన్న మానికా
పెసర చేలో చిలకా పెసలు తిన్నచిలకా
కొర్ర చేలో చిలకా
కొర్ర చేలో చిలకా కొర్రలు తిన్నా చిలకా
మినపా చేలో చిలకా
మినపా చేలో చిలక మినుములు తిన్న చిలక
ఆనపే చేలో చిలకా
ఆనప చేలో చిలకా అనుములు తిన్న చిలక
కంది చేలో చిలకా
కందులు తిన్న మాలకా

ఉలవ చేలో చిలకా

ఉలవ చేలో చిలకా ఉలవలు తిన్న మాలికా"[3]

అంటూ వ్యక్తి పేరు చెప్పకుండా చిలకపేరు మీద ఆ స్త్రీ పాట పాడుతుంది. ఎందుకంటే పల్లెటూళ్ళలో సాధారణంగా తప్పుచేస్తే పెద్దలు చూసి తిడతారనే భయంతో ఈ విధంగా చిలక పేరు మీద వంకపెట్టి పాడింది స్త్రీ.

ఊడ్పుల సమయంలో ఆ పనుల్లో రైతులు స్త్రీలను వ్యంగ్యపదజాలంతో పిలుస్తుంటారు. ఆ విధంగా పిలవడం వల్ల ఆ స్త్రీలు ఆ రైతుమాటలకు ఆకర్షితురాలవుతుంటారు. ఆ విధంగా ఆకర్షితులైన సందర్భంలో స్త్రీ పాడే పాటను ఒకదానిని గమనిద్దాం.

"ఏమందే ఏమందమ్మో ఏమందో దొరగారు
ఏమందో ఏమందో ఏమందో
నేనేమందున్నా మాట మరువలేనందో
ముంతలు కాదు ఎట్లు పరమొక్క బత్తాలయ్యెను దొరగారు
మొక్క బత్తాలు అమ్మనేసి దొరగారు
నేను మువ్వలు పట్టాలు చేయించాను దొరగారు
ఏమందో ఏమందో దొరగారు

3. పాడిన వారు: నిర్మలకుమారి, గొల్లపల్లి; వయస్సు, 31 సంవత్సరాలు, మొరముంచ గ్రామం, కడియం మండలం.

నేను ఏమంటున్నా మాట మరువలేనండోయ్ దొరగారు

అటు ఇటు తడిసిన కళ్ళం దొరగారు

అరవై బత్తాలయ్యిందండీ దొరగారు

అరవై బతాలమ్మివేసి దొరగారు

నేను అంజలు. కడిమాలు చేయించాను దొరగారు

ఏ అవసరానికైనా తెలుసుకుంటాం దొరగారు

ఏ ఆపద మిమ్మల్ని ఆదుకుంటానండి దొరగారు

పైన పైన తడిసిన కళ్ళాలు దొరగారు

నాకు పాతిక బత్తాలయ్యిందండి దొరగారు

ఆ పాతిక బస్తాలమ్మివేసి దొరగారు

నేను చెవుల దుద్దులు కొన్నానండి దొరగారు" [4]

అంటూ ఆ స్త్రీ గ్రామ రైతునుద్దేశించి పాడింది. ఈ పాటలో వ్యవసాయకూలీ అయిన స్త్రీ తాను పనిచేస్తున్న పొలంలో రైతుని పొగిడితే ఎక్కువ ధాన్యం ఇస్తాడనే ఉద్దేశ్యంతో ప్రేమపూర్వకంగా పాడిన పాట. క్రింది పాటలో ప్రియుడిపై స్త్రీకి ఉండే వ్యామోహాన్ని గమనిద్దాం.

"మాపిటికి వస్తావురా, మల్లెపూల దండే తేరా

---

వారు: చక్రమ్మ, నాగాబత్తుల; వయస్సు, 40 సంవత్సరాలు, అచ్చన్నపేట, పిఠాపురం మండలం.

వండి తెచ్చి మెత్తో ఏసి దాలిన నువ్వు పోరా బాబు  సై రాజన్నా!!

వత్తా పంతా ఉందికాదా, వాకిటిలోకి వత్తేకాదా

కూరా కెళ్ళి కురుమలు తేరా

పల్లీలు తెచ్చి బుట్లోన్నైనా ఉడకబెట్టి

ఆటని మిల్లికి తీసుకుపోరా  సై రాజన్నా!!

బంటి తంభం మేడిగట్టి

రోటి తేరా రోకలు తేరా

రోలు తెచ్చి రోకలి తెచ్చి

రోటికాడ నన్నెత్తి కెళ్ళురా"5  సై రాజన్నా!!

అంటూ పరాయి పురుషుని ఆస్తికి కావాలసిన కోరికలన్నియు తీర్చమని, తీర్చమేగా ఇంట్లోకి కావలసిన సామగ్రిని కూడా తీసుకురమ్మని ఆ తర్వాత నన్ను నువ్వు ఏమి చేసినా ఫర్వాలేదు అంటూ అతనిపై ఉన్న ప్రేమని శృంగార రూపంగా తెలియజేసింది. ఈ క్రింది పాటలో పల్లెటూళ్ళలో ఊళ్ళన్నీ తిరిగి చిన్న,చిన్న వ్యాపారాలు చేస్తుంటారు. అయితే ఆ విధంగా ప్రతిరోజూ ఊళ్ళకు వెళ్ళవద్దు, ఈ రోజు అస్తమానూ నా తోనే గడుపుతూ ఉండు అంటూ పెళ్ళి కట్టిన పురుషుని ఉద్దేశించి ఓ స్త్రీ పాడిన పాటను ప్రక్కపేజీ నందు గమనిద్దాం.

5. పాడినవారు: పాపాయమ్మ, గిన్ని; వయస్సు, 36 సంవత్సరాలు, లక్ష్మీనరసాపురం గ్రామం, తనపర్తి మండలం.

ఏమే మధ్యాహ్నమా ఎండ గాస్తున్నవు

గుడు గుడు మధ్యాహ్నము గుంజలమ్మ పాలెమా ఏమే॥

పాలో పాలోయని పాలమ్మ కుంటుంటె

పాలమ్మ నివ్వడే నన్ను పోనివ్వడే ఏమే॥

పెరుగో పెరుగోయని పెరుగమ్మ కుంటుంటే

పెరుగమ్మ నివ్వడే నన్ను పోనివ్వడే ఏమే॥

పళ్ళో పళ్ళోయని పళ్ళమ్మ కుంటుంటే

పళ్ళమ్మ నివ్వడే నన్ను పోనివ్వడే ఏమే॥

పూలో పూలోయని పూలమ్మ కుంటుంటే

పూలమ్మ నివ్వడే నన్ను పోనివ్వడే ఏమే॥

దుంపో దుంపోయని దుంపోయని దుంపమ్మ కుంటుంటే

దుంపమ్మ నివ్వడే నన్ను పోనివ్వడే ఏమే॥

ముంజులో ముంజులోయని ముంజులమ్మ కుంటుంటే

ముంజులమ్మ నివ్వడే నన్ను పోనివ్వడే"[6] ఏమే॥

అంటూ ఆస్త్రీ పురుషుడు తనపై వ్యక్త పరుస్తున్న ప్రేమను బట్టి

6. పాడినవారు : నాగమణి, కటారి ; వయస్సు, 44 సంవత్సరాలు, వెలంపాలెం గ్రామం, [illegible]

ఆమెకు పురుషుని పై ఉన్న ప్రేమను, వారిద్దరి యొక్క అన్యోన్యతను ఈ పాట ద్వారా ఆమె తెలియజేస్తున్నది.

గోదావరి జిల్లాల్లో సాధారణంగా పల్లెవారు (బెస్తవారు) వేటకు వెళుతుంటారు. వారు వేటకు వెళ్ళేటప్పుడు ఇంటిలో ఉన్న అందరి తో పాటు మరదళ్ళు కూడా వారిని సాగనంపుతూ ఆట పట్టిస్తూ పాడే పాటను ఒకదానిని పరిశీలిద్దాం.

అద్దిరి బన్నా ఆగింది నావ
ఎక్కాలి నావ ఆ ఊరి దాక అద్దిరి॥
ముసి ముసి నవ్వుల మావ గుర్తొచ్చి
మాటాడి రావాలి ఇయ్యాల నేను అద్దిరి॥
ఎక్కేను నేను ఆ ఊరి నావ
ఆ ఊరి జాతరలో నేను మా బావతో తిరగాలి అద్దిరి॥
కెరటాల నీడల్లో నా మోము చూసుకొని
మురిసి పోతాడే నా ముద్దుల మామ అద్దిరి॥
ఒంపు సొంపుల నడకను చూసి
నిర్ఘాంతి పోవాలి ఆ ఊరి బావ అద్దిరి॥

మకిలోని చంద్రయ్య అప్పాల మామ

గిరిగిరి మీసాలు గింగిర్లు మెట్టి 2

రైతు బిడ్డలా తలపాగ చుట్టి

నన్ను చూసి నవ్వుకావాల నా అందాల మామ"7

అంటూ ఆమెకు బావపై ఉండే ప్రేమాను రాగాలను ఈ పాట ద్వారా తెలియపర్చింది. పడవ పాటలలో దాదాపు అన్ని ప్రేమ, శృంగారభరితం గానే ఉంటాయనడం లో సందేహం లేదు.

ఈ క్రింది పాటలో కోడలునుద్దేశించి అత్తగారు పాడిన పాటను గమనిద్దాం.

అరడజను కాజాలు అబ్బాయి పంపాడే

అది తీసుకోమంటే తీసుకోదమ్మా స్నేహితులకిచ్చింది

లేత ముంజకాయలు పరకమామిడికాయలు

ఏరుసెనగకాయలు నేతి మిఠాయిలు

వద్దంటే తెచ్చాడమ్మా కమ్మాలబ్బాయి

అవి చూసి మురిసిపోయిందమ్మా నా కోడలు

వేడి వేడి తేలి జిలాబీలు గాటుగా పకోడీలు

తెచ్చిచ్చాడమ్మా మాలోల్ల కుర్రోడు

1. పాడినవారు : లక్ష్మి, నాతి ; వయస్సు, 46 సంవత్సరాలు, కుందూరు గ్రామం, పామర్రు మండలం

ఆ జిలేబీలు చూసి తెగ మురిసిపోయిందమ్మా నా కోడలు

కానీ నా కొడుకు తెచ్చిన కాజాలు

తీసికోమంటే తీసుకోదమ్మా స్నేహితులకిచ్చింది నా కోడలు[8]

అంటూ కోడలిని తిడుతూ, కోడలికి కొడుకుపై ప్రేమ లేదని ఆమెకు పరాయి పురుషుడైన కమ్మకులానికి చెందిన వ్యక్తి, మాలకులానికి చెందిన వ్యక్తులపై మోజు పడుతుందని కోడలిని నిందిస్తూ అత్తగారు పాడిన పాట ఇది.

సాధారణంగా శృంగార పాటలన్నీ పరాయి వ్యక్తుల మీద పాడిన పాటలే అధికంగా ఉంటాయి. అటువంటి దానిని పరిశీలిస్తే

అత్తర సాయిబో రారా

నా అందాల మారాజో రారా

అత్తర సాయిబు మంచోడని అత్తరమే సూసానురో

అది చింతపల్లి లాకుల కాడ బిక్కోడి పోయిందిలే అత్తర॥

అందరు మొగుళ్ళు గుళ్ళో కెళ్ళి పళ్ళు తెచ్చారు లే

నా మొగుడు గుళ్ళో కెళ్ళి పళ్ళికిలించాడే అత్తర॥

8. పాడినవారు: సాయిలక్ష్మి, జుబ్బు; వయస్సు, 48 సంవత్సరాలు, ఎర్రపోతవరం గ్రామం, పామర్రు మండలం.

తెల్లచీరకట్టుకుని మల్లెపూలు పెట్టుకుని
నడిరోడ్డు మీద నేనెళ్తుంటే నారాజా
నను చూసి కన్నేసావా నారాజా
సినిమాకి రమ్మని టికెట్టైనా పంపావా
మా అత్త చూసిందంటే నారాజా
నన్నైనా తిడుతుందయ్యో అత్తర !!
సివాలు జడ, తొలి పిల్ల భలేగుందయ్యో
నువ్వు కాలవ కాడ గట్టు మీద నాకోసం కూర్చోవయ్యో అత్తర !!

అంటూ (బహుశ) ఆమె పాట్లు పడుతున్న వ్యక్తి గురించి వాగుతూ అతను చేసిన చేష్టలన్నీ ఈ పాట ద్వారా తెలియపరిచిందామె. అంటే ఆమెకు అతని దగ్గరకెళ్ళేందుకు ఇష్టమే, కానీ తన అత్తవారింట్లో ఉన్న కట్టుబాట్ల వల్ల నేను బయటికి పోలేకపోతున్నాను నారాజా అంటూ ఎంతో ప్రేమతో పాడింది పాట.

ఈ క్రింది పాటను గమనిస్తే గ్రామాల్లో జానపదులు పనులకు వెళ్ళే సందర్భాలలో పాడే పాటను పరిశీలించవచ్చు.

ఓలమ్మో ఓలమ్మో మొత్తి మంగమ్మో
పనిలోకి అయినాసు వెళ్తావంటే

---

పాడినవారు : దుర్గాదేవి, పులిదిండి ; వయస్సు, 37 సంవత్సరాలు, సాయన్నపాలెం, పెద్దాపురం.

ఏమండి ఏమండో ఎంకన్న కాపో
కూలెంత రేటెంత ఇత్తారండో
ఆలు కలుపుతీసినోళ్ళకి ఆరణాలే
కప్పా పైకి ఎగ్గొట్టునోళ్ళకి నాలుగణాలు
ముబ్బల మూడు ముడులేసినోళ్ళకి మూడణాలే
పడుచు పడుచు పిల్లలకి పదణాలే చిలుమ్మా॥
ఆడేలుంగరాలు పెట్టుకుని వత్తాడు కాపోలు
ఆడసలే మీ అల్లుడికి అనుమానమమ్మో
ఆడు చేతి కాపలు వేసుకుని వత్తాడు కాపోలు
ఆడు గుబ్బ గొడుగు వేసుకుని వత్తాడు కాపోలు
ఆడసలే మీ అల్లుడికి అనుమానమమ్మో
ఓలి రోడ్డోర కొట్టకి రావే పిన్నమ్మా
ఆడసలే మీ అల్లుడికి అనుమానమమ్మో
ఆడు కాపింగులు చుట్టుకుని వత్తాడు కాపోలు
ఆడు సిగరెట్లు కాల్చుకుంటూ వత్తాడు కాపోలు
ఆడసలే మీ అల్లుడికి అనుమానమమ్మో॥[10]

10. గాయని: నాగమ్మ, గ్రామం: వయస్సు 42 సం॥లు, గొత్తికోయలవారి పాట, పాపికొండలు.

అంటూ స్త్రీలు పనికి వెళ్తూ ప్రత్యేకించి ఒకే రైతు చేలోకి పనిచేసేందుకు వెళ్తితే ఇంటిలో వున్న భర్త అనుమానిస్తాడనే సందేహంతో పాడిన పాట ఇది. అదే విధంగా ఒక మరదలు తన బావనుద్దేశించి పాడే పాటను పరిశీలిద్దాం.

కూర మా చమురుగుంది బావయ్యో
మా పాకిట్లోకి రాకయ్యో లవంగాల బాసయ్యో
గుమ్మడు కూర మా గుమ్మగుంది బావయ్యో
మా గుమ్మాలోకి రాకయ్యో లవంగాల బాసయ్యో.
మా కాపులమ్మన కట్టి నాకటేసి కొట్టా
నే కొట్టాపోతే ఒట్టేనయ్యో లవంగాల బాసయ్యో
సింహాచలం కొండమీద బొలకమాలింది
ఆ కొముటోలు కొట్లో ఎటామిలట్రీ దిగింది
ఏక్ దో తీన్ చార్ పాంచ్ బజానా
దానింటి మొగుడు సంతకెళ్తే రంకు బజానా
తురకవాడి గుండు మీద తేలుకుట్టింది
మన రాజుగారి కోటలోన దొంగలు పడ్డారు.
ఏక్ దో తీన్ చార్ పాంచ్ బజానా

దానింటి మొగుడు సంతకెళ్తే రంకు బజానా

మన కమ్మోళ్లరు వీధిలోకి చూడ్డాలొచ్చారు

రా బావా చూడ్డానికి పోదాం

ఏక్‌దోతీన్‌బార్ పాంచ్ బజానా

దానింటి మొగుడు సంతకెళ్తే రంకు బజానా"॥

అంటూ ప్రేమించిన బావ రానందుకు కోపగించుకుని బావనుద్దేశించి పాడిన పాట ఇది. ఆ విధంగానే ఒక యువతి ప్రేమించిన వ్యక్తి తిరస్కరిస్తుంటే నీవెందుకు నా ప్రేమను కాదంటున్నావు అంటూ ఆమె ప్రేమను అతనిపై వ్యక్త పరుస్తూ పాడే పాటను గమనిద్దాం.

కిట్టమ్మా గోపాల బాలకిట్టమ్మా

బజనంద కుమారా రారా కిట్టమ్మా గోపాలకిట్టమ్మా

నందకుమారా రారా నవ్వానిక మార పోరా

అటుకో పక్క ఆనపకాయ కోసి కోరొండే పిల్లా

కిట్టమ్మా గోపాల బాలకిట్టమ్మా

అన్నీళ్ళకుంగరాలు చేతివేళ్ళకి గోరింటాకు

దాని మొగుడు లేకుండా మఖానికి పోముకు రారా

---

నారమ్మ, నాగాబత్తుల; వయస్సు 62 సం॥లు, కాపులపాలెంగ్రామం, తాళ్ళరేవు మండలం.

గోపాల బాలా కట్టువొయ్యా

చింతకాయ చిట్కీ చేప నువ్వైనా నంజుకోరా

మంటుడు బారు తోటి మూడు ముద్దలు గెంటికరారా

కట్టువొయ్యా గోపాల బాలా కట్టువొయ్యా

బెత్తెడు గోసికింద బెల్లం ముక్క పెట్టుకుని

మెత్తేటి బోటీలు చూసి కట్టిందిరా నిను

కట్టువొయ్యా , గోపాల బాలా కట్టువొయ్యా

బజ నందకుమారా రారా కట్టువొయ్యా గోపాల బాలా కట్టువొయ్యా"12

ఇది ఆమె ఇష్టపడుతున్న వ్యక్తి గురించి చాలా ప్రేమతో పాడిన పాటిది. ఈ విధంగానే మరొక పాటను పరిశీలిస్తే ప్రేమికుల అన్యోన్యత మనకు తెలుస్తుంది.

ఆ వంతెన పైన నువ్వేరారా

ఈ వంతెనపైన నేనొత్తా

వంతెనిరిగి మధే పడితే

బ్రహ్మరాసిన రాతేకదా నా సామీ

---

పాట: కాంతమ్మ, కాం: వయస్సు 52 సంవత్సరాలు, ప్రత్తిపాటి వారి పాలెం, అవిరిగ్రామం, కొత్తపేట మండలం.

నన్ను మంతలించబోకురా నా నాథా

నా బాలకృష్ణా నన్ను అడ్డు చెయ్యబోకురా

ఆకులెత్తానట్టుకు పోరా చెక్కలెత్తాన్నవిలిపోరా

నన్నుమరిగో గొంతువిద చెక్కలవిగో బల్లవిద

నను మంతలించబోకురా నా బాల కృష్ణా

నను అడ్డు చేయబోకురా నా నందకుమారా"[13]

అంటూ ఆ ప్రేమికురాలు తన బాధను వ్యక్త పరుస్తుందెందుకంటే వారిద్దరు కలుసుకోవాలంటే మధ్యన ఒక కాలువ వుంది. అది దాటి వస్తున్న సమయంలో ఆ తాటి చెట్టులో వేసిన వంతెన గనుక విరిగిపోతే స్వర్గంలోనైనా మనమిద్దరం కలుసుకుందాం నారాజా అంటూ తన ప్రేమను వ్యక్తపరిచింది. ఆ విధంగానే ఒక పురుషుడు ఒకామెని ఇష్టపడుతుండగా ఆమె తన కోరికను అంగీకరించక పోతే ఆమెను బతిమాలుతూ పాడే పాటను గమనిద్దాం.

కూకోమే సభినేత కూకోమే రంభా కూకోమే రంభా

కూకుంటె కుర్చీలు పీటలు తెత్తాగ రంభా

నువ్వూ పట్నగాన్ని వైదేవివైతే వుంటే రంభవై ఉంటే

---

13 పాడు: రమణమ్మ, వయసు: వయస్సు 38 సంవత్సరాలు, వరంపేట, యానాం.

కూకుంటే పీటలు కావవే

నువు కూసేపు నుంచవే రంభా నుంచోవే రంబా

నుంచోయె సభనేత నుంచోయె రంభా

నేనే వైకుంఠం పడుకొన్న మంచాలె కావవా

నా కాల్లెంత చూపిమ్మా రంబా

పక్కనా బాలుడున్నాడు చూపిమ్మా రంబా

బొట్టు కాడంత చూపిమ్మా రంబా చూపిమ్మా రంబా

కాళ్ళ కాడంత చూపిమ్మా రంబా చూపిమ్మా రంబా

కాళ్ళ కాడ కంత మెట్లున్నాయె రాజా నా రాజా

బొట్టు కాడ బంగారం పూలున్నాయె రాజా నారాజా

తలకాడ కొంతంత చూపిమ్మా రంబా

తలకాడ తామర బద్దలున్నాయె తామరబద్దలున్నాయె నారాజా

ఎలతానే రంబా ఎలతానే రంబా

ఎల్లు నా రాజా నా వాడ్లో ఎల్లు తెనట్టే రాజా

పోతానే రంబా పోతానే రంబా

పోవాయె ఓ రాజా పొగ బోయినట్టు"[14] కూకోవే॥

వారు: పోచన్న, పంతగాడు; వయసు 50 సంవత్సరాలు, నామవానిపాలెం, కాజులూరు మండలం.

అంటూ వారిద్దరి మధ్యా ఈ విధంగా సంభాషణ జరిగింది. ఆ విధంగానే ఒక ప్రియురాలు తాను కోరుకుంటున్న ప్రియుడిని మెప్పించే ప్రయత్నంలో పాడే పాటను పరిశీలిద్దాం.

నీలా నీలా కూరా నెల్లకూరా వీరన్నా ఆహాహా
పాలా పాలా కూరా బలుసుకూరా వీరన్నా ఆహాహా
వండి పెడితే వలపు తీరే వీరన్నా ఆహాహా
ఆలుగుమ్మలు చెంతచేరే ఆహాహా వీరన్నా ఆహాహా
మంచి పేరు మున్నావా వీరన్నా ఆహాహా
ముద్దుల మేనత్తకొడుకా వీరన్నా ఆహాహా
ఎలపాలాన్నాళ్ళు దబ్బకాలాన్నాళ్ళు వీరన్నా ఆహాహా
దాపతెచ్చు దప్పికేసి వీరన్నా ఆహాహా
ఎల్లిపోయె దారిలోన వీరన్నా ఆహాహా
వేసే కొడుకులు గాయాలేసె వీరన్నా ఆహాహా
కొన్ని గాయాలు కొంచెం ఉంటాయి వీరన్నా ఆహాహా
కొంటె బుద్ధులు మానేయమన్నా వీరన్నా ఆహాహా
ఏటి గట్టు వేపచెట్టు వీరన్నా ఆహాహా

ఎక్కి చూస్తే ఒల్లికోట వీరన్నా ఆహాహ
ఒల్లికోట చల్లగుంటే వీరన్నా ఆహాహ
చిల్లారప్పులు చల్లగా తీరె వీరన్నా ఆహాహ
అప్పులు తీరితే నీ కోసం వీరన్నా ఆహాహ
ఇలుబడి వేసుకు నా కోసం వీరన్నా ఆహాహ
వెళ్ళపిసాన్ను నే.దైనా వీరన్నా ఆహాహ
పట్టుకు ముద్దాడుతాను వీరన్నా ఆహాహ
నా మాట పెడ చెవిని పెట్టకు! వీరన్నా ఆహాహ
నన్నా పాటేసుకోరా వీరన్నా ఆహాహ[15]

ఈ విధంగా అంటూ ఆ ప్రియురాలు తన ప్రియుడి గురించి ఎన్ని గొప్పలు చెప్తుతూ, ఆ గొప్పగా చెప్పిన మాటలకంటే నీవే నాకు ముఖ్యం వీరన్నా నువ్వు నాతోటే కలకాలం ఉండిపో వీరన్నా అంటూ ఆమె ప్రేమను వ్యక్తపరిచింది. ఈ క్రింది పాటలో కూడా ఇదే విధమైన ప్రేమను వ్యక్తపరచడం గమనిద్దాం.

ఆవనిత్తా నమ్మకోరా సూరయ్యా! అవునోనా
దూడనిత్తా దున్న కోడా సూరయ్యా! అవునోనా

---

15 వారు: సూరమ్మ, చిన కోటి; పోలమూరుపాడు, వయసు 62 సంవత్సరాలు, కాజులూరు మండలం.

పిల్లనిత్తా పెంచుకోరా సూరయ్యా అవునౌనా

ఏటిగట్టు నెత్తిన ఈతచెట్టు అవునౌనా

నూతిలోకి పుత్తేసినాడు అవునౌనా

పుల్ల సరికౌనిపుడు పులుసో నాసామి అవునౌనా

నా పల్ల కాదు మళ్ళి పోరా నాసామి అవునౌనా

అవునే నా చిన్నదానా నాకు నువ్వే కావాలి

అల్లుడొస్తే పంపకోకు నా అత్తగారు అవునౌనా

ఎల్లిపోయె దారిలోన సూరయ్యా అవునవునా

ఏడు పిడకల దాయి తేసినారు అవునౌనా

కొన్ని కాలి కొన్ని వుంటే నాసామి అవునౌనా

కాలు తేరా నాలి తేరా నాసామి అవునౌనా

రోలు తేరా రోకలి తేరా నారాజా అవునౌనా

రోటి కాడికి నన్ను ఎత్తికి పోరా నారాజా అవునౌనా

గట్టు మీద పాలకిట్టు కొట్టబోతే తేలు కుట్టె అవునౌనా

మాత్ర వేయించినా గాని మందు మంచిచేయలేదు అవునౌనా

రాజా నా రాకుమారా ఓ రాజా అవునౌనా

చెక్క కొట్టే చిన్నవాడా నాసామి అవ్వనేనా

చెక్క వంచి నా చెంపనత్తే నాసామి అవ్వనేనా

సంబరాలు చెయ్యావచ్చె నాసామి అవ్వనేనా

ముతకరాయికి ముక్కు తడిసే నాసామి అవ్వనేనా"16

అంటూ ఒక మేనత్త మేనల్లుణ్ణి ఉద్దేశించి పాడిన పాట. ఎందుకంటే తన కూతుర్ని అతనికిచ్చి పెళ్ళి చెయ్యాలంటే కూతురికి అన్ని కట్నకానుకలిస్తాను కానీ నా కూతురికి కావలసిన పనులు కూడా నువ్వు చేస్తుండాలి అనే అర్థం తో పాడిన పాట ఇది. ఆ విధంగానే ఈ క్రింది పాట ఒకామె అత్త వారింటికి వెళ్లేముందు తనకు ఆ ఊరిలో పరిచయమున్న వ్యక్తితో మాట్లాడే సందర్భంలోనిది.

ఆకాశాన్నంటే తోటే ఓ రాజా

హంసలోడి మల్లెతోట ఓ రాజా

పరుచుకున్న లంజలకే ఓ రాజా

పక్క మల్లెతోట రారా నా ముద్దులగుమ్మా

రాజులమ్మ చెరువుకాడికి రా ఓ రాజా

ఈ మాపేరా పోతేనే రేపే ప్రయాణం

పాడు: మంగమ్మన్నప్ప, స.వి.పే; వయస్సు 30 సంవత్సరాలు, పోతినాటి వారి పేట, వేములవాడ, కరప మండలం.

రారా ముద్దుల గుమ్మ నా రాజా    ఆకాశా॥
ఇంతెనకాల ఉల్లితోట ఓ రాజా
ఉల్లి తోటలో మల్లెతో ఓ రాజా
ఆ మల్లె చెట్టు కింద కలిసి మాట్లాడుకుందాం
రారా నా ముద్దుల గుమ్మ నా రాజా
సంతకెళ్లి కొంటె తేరో ఓ రారాజా
సన్న బియ్యం తేరా ఓ రారాజా
వత్తా వత్తా వంచెలో గోంగూర కోసుకు రారా
రారా ముద్దుల గుమ్మా రాజులమ్మ కొడుకా[17]

అంటూ ఆమె అత్తవారింటికి వెళుతూ ముందు పరిచయమున్న ప్రియుణ్ని ఏ విధంగానైనా ఈ రోజు కలుసుకోవాలనే ఉద్దేశ్యంతో తన మనసులో ఉన్న మాటలన్నీ ఆ ప్రియుడికి చెప్పిన సందర్భంలోనిదీ పాట. పల్లెటూళ్ళలో గ్రామీణులు ఇటువంటి శృంగార పాటలు పాడుకోవడంలో ముందంజలో ఉంటారు. ఈ క్రింది పాటలో వదినామరదళ్ళు సాగించే సంభాషణను మనము పరిశీలిద్దాం.

వంకర కాళ్ళది మా వదిన
కాళ్ళకు కడియాలు నేను తెస్తే

---

17: గౌరవ్వ, పులుగు మాలతి; వయస్సు 32 సంవత్సరాలు, పైనగ్రామం, పెద్దపల్లి మండలం

ఏం చేస్తునో వదినా నా వదినకు కాళ్ళందం లేదు

పుసుక కళ్ళది మా వదిన

కళ్ళకు కాటుక నేను తెత్తే వదినా

ఏం చెప్పునో వదినకు కళ్ళందము లేదు

ముక్కా ముక్కాల వదినకు

ముక్కు పుడక నేను తెత్తే

వదినకు ముక్కు అందం లేదు"[18]

అంటూ మరదలు వదినను వ్యంగ్యంగా వర్ణిస్తుంది. ఈ పాటలో నిజంగా వదిన వంకర కాళ్ళది కాదు వంకర ముక్కుది కాదు. కాని మరదల్ని బయట కి వెళ్ళకుండా కట్టుదిట్టం చేస్తుండటం వల్ల వదిన మంచిది కాదనే అభిప్రాయం మరదల్లో కలగడం వల్ల వదినను వ్యంగ్యంగా వర్ణిస్తూ పాడింది పాట. ఇ విధంగానే మరొక పాటను గమనిద్దాం.

గట్టు మీద రెండు గానుగ చెట్లు రాణీ

కల కమ్మలల్లాడి కాయలల్లాడు దేవకుమారుడు రాణీ

చిన్నమ్మని సిరి బంతి లాడాడు దేవకుమారుడు రాణీ

పూనమ్మ లాడేటు పూల లల్లాడో రాణీ

---

పాడినవారు: పద్మావతి, రాతి బండల; చోడవరంగ్రామం, రామచంద్రపురం మండలం.

చిన్నమ్మ పల్లకిని సిరిబంతిలాడాడు

పెద్దమ్మ పల్లకిని కుచ్చిలల్లాడో దేవకుమారుడు రాణీ

కన్నమ్మకు కన్నెత్తి కొట్టాడు దేవకుమారుడురాణీ

బుల్లమ్మకు బూందిలిచ్చాడు దేవకుమారుడురాణీ

లబో దిబో మంటూ లాక్కున్నాడు దేవకుమారుడు రాణీ"[19]

అంటూ శృంగార భరితంగా గ్రామాల్లో స్త్రీలందరూ ఒక చోట కూర్చుని కాలక్షేపంగా కబుర్లు చెప్పుకుంటూ వారివాళ్లమీద పాటలు పాడుకోవడం పల్లెటూళ్ళలో అలవాటే! ఆవిధంగానే గ్రామాల్లో ఉదయాన్నే పనులకెళ్తుంటారు, ఆ ఉదయాన్నే బద్దకం పోవాలంటే వారు పాటలు పాడుకుంటూ ఉంటారు. అటువంటి పాటను ఒకదానిని గమనిద్దాం.

జో జోలాలి జోలాలె అన్నా

ఏరు తోటి వ్యారా జోలాలే అన్నా

పడవట నియ్యారు జోలాలోయన్నా

సల్ది కూడు సంకపెట్టి జోలాలె అన్నా

---

పాడినవారు: లక్ష్మమ్మ. బత్తుల; వయసు 46 సంవత్సరాలు, గంగవారిపాలెం, రాజనగరం మండలం.

నల్లకోడు వచ్చిపోయె జోలారేయన్నా

జో జోలారన్నా ఏరు తోటెయ్యరా జోలారన్నా

జో జోలారన్నా ఎండెక్కి పోతుంది

జో జోలారన్నా ఎర్రంగ పొద్దొడిచె

జో జోలారన్నా ఏడుగాళ్ళయ్యెను

జో జోలారన్నా పచ్చంగ పొద్దొడిచె

జో జోలారన్నా పదిగంటలయ్యెను

జో జోలారన్నా నీకు న్యాయం కాదన్నా

జో జోలారన్నా నావ దాటెయ్యగావా

జో జోలారన్నా పడవ దాటెయ్యవా

జో జోలారన్నా ఏరు తోటెయ్యరా నీకు న్యాయంకాదు

జో జోలారన్నా అవతలి గట్టు మీద నా మొగుడు

జో జోలారన్నా ఆవురావురు మంటున్నాడు

జో జోలారన్నా మొగుడు ప్రేమని పొంది

జో జోలారన్నా మొగుడిపై పడి కసి తీర్చుకోవాలి

జో జోలారన్నా రాత్రి మొగుడొక్కడు నేనొక్కడ

జో జోలారన్నా ఎలా గడిచిపోయిందో రాత్రి భరంగా

జో జో లాలన్నా అందుకే చూడాలి నా మొగుణ్ణి మీద పడాలి

జో జో లాలన్నా నన్ను నా మొగుడి వాళ్ళు ఏడేవయ్యా

జో జో లాలన్నా నన్ను దాటెయ్యావయ్యా"[20]

అంటూ రాత్రి నుండి ఆమె పడిన బాధను మర్చిపోయేందుకు బావని చూస్తే తిరిగి ఏమి చేసుకోవచ్చనే అభిప్రాయంతో నావను త్వరగా దాటెయ్యావయ్యా జోలాలన్నా అంటూ పాడిందామె. ఆ విధంగానే గ్రామాల్లో ఆడపిల్లలను ఆట పట్టించేందుకు స్నేహితులు నీ బావ ఎవరు ఎక్కడుంటాడు ఎలాగుంటాడు అంటూ ప్రశ్నిస్తున్న సందర్భంలో పాటను గమనిద్దాం.

బలాయి లింగందేపిల్లా

నీ మావ పూలు జల్లి నీ బావెవరే పిల్లా

మంచి నాజూగ్గా ఉంటాడా పిల్లా

దిట్టంగా ఉంటాడా పిల్లా నీ బావ

మట్టి గడసలు పచ్చిపులుసు తింటాడే పిల్లా

సుందరంగా తయారై ఉంటాడా పిల్లా

సరదాల్లో నిన్ను హత్తుకుంటాడా పిల్లా

పూల పాన్పుమీద పరుండపెడతాడే పిల్లా

---

20. పాడిన వారు: సుగుణ, కుంచె; వయస్సు 32 సంవత్సరాలు, విప్పర్తి వారి పేట, నేరానూరు, క్రింబాలీ పేట మండలం.

నీ మత్తంత తీరుత్తాదా పిల్లా

మంచి భలే మొగుడే నీ బావ పిల్లా"21

అంటూ స్నేహితులు పాడిన పాట ఇది. ఈ క్రింది పాటను పరిశీలిస్తే ఒకామెకు పరాయి పురుషుడంటే చాలా ఇష్టం కానీ వారిద్దరూ కలుసుకోవాలంటే అవకాశం కుదరడం లేదు. చివరకు ఒక రోజు అవకాశం దొరకగా-అతనితో ఆ రోజు గడిపి, ఆ గడిపిన విశేషాలన్ని వేరే స్త్రీతో చెప్పేసందర్భంలో పాడే పాటను గమనిద్దాం.

మందులోడా ఓరి మాయలోడా

మామా రారా గోపి చిన్నవాడా

అనారు కొండపల్లి మద్దిలో సింగపల్లె

దొడ్డి గట్టు గుంటదాకా నడచిరావే గుంటా

రాకాసి మేత్రి నాకోసం చూస్తుందే

కేకేసి ఎంతకెత్తే కూకూని తింటూన మందులోడా॥

ఊలపల్లి గత్తంటు కొంకుదురు పెయ్యాంటు

బంగారమ్మంటి కాడ బొగమాటంటూ

చిలాకు పచ్చ రైకె చిరిగి పోయిందమ్మో మందులోడా॥

---

21. పాడిన వారు: విజయలక్ష్మి, ఈరెళ్ళ; వయస్సు 31 సంవత్సరాలు, బాలాంతరం, పామర్రు మండలం.

ఆరొందలు నంబరు బిళ్ళ అరిగిపోయిందప్పో

తొట్టిని నిలబెసి తొట్టిలోన నిను బొత్తే

చెప్పుల కొక్కా తోటి తొక్కేసాడప్పో      మందులోడు।

సోలడు బోకు పిండి తెమ్మన్నాడా మేస్త్రి

ఇసిరింది రెండే సిల్లు తక్కువేసాడప్పో

బొమ్మి ముక్కల కూరొండి రాతిరికి ముంతెడి తె

కంపినీకొద్దని కబురంపాడే అప్పో

సరదాగ సైకీలు అద్దేకి తెచ్చాడప్పో

ఎక్కి దిగడం కానీ తొక్కడం రాదప్పో"[22]

అంటూ అతనితో గడిపిన విశేషాలన్ని పై పాటలో చెప్పిందావె. ఇ విధంగానే ఈ క్రింది పాటను గమనిస్తే భార్యా భర్తపై అలిగి ఉండగా భర్త ఆమెకు నచ్చజెప్పుతూ నీకు ఏమేమి కోర్కలున్నా అవన్ని తీరుస్తాను కానీ నీవు జాతరకు తప్పకుండా రావాలి అంటున్న భార్యా భర్తల సంభాషణను పరిశీలిద్దాం

రావే రావే జాతరకి కోలంక ఎళదాము
నాకు చీర తెరవెయ్యా నేను రాను పోవయ్యా

---

22. పాడిన వారు: దిలక్ష్మి, ఇసుకపట్ల; వయస్సు 43 సంవత్సరాలు, పెదగాడి మండ, తాళ్ళరేవు మండలం.

నీకు చీరకొంటానే ఇంజరం సంతలో

నాకు పట్టీలు తేవయ్యో నేను రాను పోవయ్యో

నీకు పట్టీలు తెత్తానే బంగారు పట్టీలు తెత్తానే

నాకు వడ్డాణం తేవయ్యో నేను రాను పోవయ్యో

నీకు వడ్డాణం తెత్తానే అమ్మవారి జాతరకి

నీ సన్నని నడుముకి దగదగలాడే వడ్డాణం తెత్తానే

నాకు చెవి రింగులు తేవయ్యో నేను రాను పోవయ్యో

నీకు రింగులు చేయిత్తానే కాకినాడ సంతలో

పదా పదా జాతర కోలంక ఎలదామే"[23]

అంటూ తన భార్యని ఒప్పిస్తూ ఆమె అడిగినవన్నీ కొనిపెడతానంటూ జాతరకు ఆమెను తీసుకెళ్ళాడు. ఈ పాటలో వాళ్ళ అన్యోన్యతను మనం గమనించవచ్చు.

ఆ విధంగానే పొలాల్లో పనిలోకి వెళ్ళిన స్త్రీలను ఆ రైతు పాటలు పాడితే డబ్బులిస్తానని ఆశ పెడతాడు. దానికి కారణం ఏమంటే సరదాగా పాటలు పాడితే పని త్వరగా అయిపోతుందని ఆ రైతు అభిప్రాయం. అటువంటి సందర్భంలో స్త్రీలు పాడిన పాటను పరిశీలిద్దాం.

---

23. పాడిన వారు: చిన్న ప్రసాద్, గొల్లపల్లి; వయస్సు 23 సంవత్సరాలు, మురమండ గ్రామం, కడియం మండలం.

నల్ల నల్లని ఏమి నల్లానో · ఏమి నల్లానో

నల్లని వారికే నడుమందనాలో నడుమందనాలో

నా రాస కాపులకే కురులందనాలో కురులందనాలో

కొల్లేరు చేను కాడ మరులొగ్గినారో మరులొగ్గినారో

పరియేల ఒగ్గేతివమ్మా మారలాడేవో మారలాడేవో

పులిహోర చేయించవమ్మా గొల్లవారికో గొల్లవారికో

గొల్లవాడు కాదవెమ్మో గొప్పుల కట్టెమ్మో గొప్పుల కట్టెమ్మో

నేతంగాడు కాదవెమ్మో నా మేనమామ నా మేనమామ

తినమని తియ్యందాక గెలంపినాడో గెలంపినాడో

ఆ పళ్ళు పంపిన ఆరునెల్లకో ఆరునెల్లకో

నా పళ్ళు నాకియ్యి నా త్రిరిసుందరో నా త్రిరిసుందరో

నీ పళ్ళు ఎవడెరుగు నిన్నెవరెరుగు నిన్నెవరెరుగు

అత్త కూతురు వని అందునే మాట అందునే మాట

మామ కోడలు వని నేతిరొట్టెని పళ్ళు నేతిరొట్టెని పళ్ళు

అవ్వా గుట్టకి రమ్మని మరి గుంజుకెళ్ళు మరిగుంజుకెళ్ళు

అవ్వా గుట్ట పువ్వులు కోసి దోసిళ్ళు పోసె దోసిళ్ళుపోసె

మండాకి రమ్మని మరి వాడికెళ్ళు మరి వాడికెళ్ళు

మందయావుల పాలు మనసార బోసారో మనసార బోసారో
రాజులన్నా కూతున్నా సిరిబావల మీదో సిరిబావల మీదో
రాగాలు తీసేరు భోగపాటోరో భోగపాటోరో
భోగపాటోరు చేత బొట్లుంపినారో బొట్లుంపినారో
బొట్టుకి పెద్దగను చీరంపినారో చీరంపినారో
చీరకే బిలకన్న రైకంపినారో రైకంపినారో"[24]

అంటూ బావామరదళ్ళ సంభాషణను ఉదహరిస్తూ ఒక స్త్రీ పనిచేస్తూ పాడుతుంటే మిగిలిన వారంతా ఆమెకు కోరస్ అందిస్తూ ఆ రైతుకి సంతోషాన్ని కల్గించడమే కాకుండా పని త్వరగా పూర్తి చేసి ఊళ్ళకు తీసికొంటారు. పల్లెటూళ్ళలో సాధారణంగా ఈ పాటలన్నీ శృంగార భరితంగానే సాగుతుంటాయి.

ఈ విధంగా జానపద శృంగార గేయాల్లో సాంఘిక జీవనం ప్రతిబింబిస్తూ ఉంటుంది. ఈ జానపద శృంగార గేయాలను పాడిన గాయకుల్లో పురుషుల కంటే స్త్రీలే ఎక్కువగా పాడుతుంటారు. ఈ శృంగార గేయాల సేకరణలో అసంపూర్ణ గేయాలను చాలామంది పాడారు. నేను సేకరించిన గేయాలు అసంపూర్తిగా కొన్ని ఉండటంతో ఈ అధ్యాయంలో చేర్చలేదు. ఈ గేయాల్లో స్నేహ ప్రవృత్తితో పాటు జానపదులకే కాకుండా గేయాలు చదివేవారిలో కూడా మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని భావించవచ్చు.

---

24. పాడినవారు: లక్ష్మీకాంతమ్మ, నందన వరప్పు; వయస్సు [illegible] సంవత్సరములు, [illegible] మండలం, [illegible] జిల్లా, [illegible].

# ఆరవ అధ్యాయము

## తూర్పు గోదావరి జిల్లా
## గిరిజన గేయాలు

మానవుడు అనాగరికుడుగా నిలిచిపోయిన కాలాన్ని ప్రాచీన శిలాయుగం అంటారు. ఈ యుగంలో మానవునికి, జంతువుకి జీవన విధానంలో భేదం ఉండేది కాదు. క్రమంగా మేధాశక్తి, ఆలోచనా బలం పెరిగి మానవుడు చెట్లతొర్రల్లోనూ, కొండ గుహల్లోనూ నివసించి, చిన్న, చిన్న శ్రమాలు నిర్మించుకొని తెగలు, తెగలుగా 'మధ్య శిలా యుగం' లో జీవనం సాగించేవాడు. నవీన శిలాయుగంలో మానవుడు నాగరికత నేర్చుకొని ఆహారం ఉత్పత్తి చేయడం, రాళ్ళతోను, ఇటుకలతోను ఇండ్లు నిర్మించుకోవడం, పాడి పంటలను అభివృద్ధి చేయడం, చనిపోయిన వారిని సమాధి చేయడం నేర్చుకొని, సాంఘిక వ్యవస్థను ఏర్పరచుకొని సాంఘిక జీవనం ప్రారంభించాడు.

అటువంటి దశలో కూడ తూర్పుగోదావరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ఆది మానవులుగా వ్యవహరింపబడుతున్న గిరిజనులు కన్పిస్తుంటారు. అటువంటి గిరిజన సమాజాల్లో ఎకువగా సంఘీభావం, సహకార భావం కన్పిస్తుంటాయి. వారు నాదనే భావం కన్నా సామూహిక భావమే ప్రధానంగా కలిగి ఉంటారు. గిరిజనులు జానపదులంత భావజీవులు కారు. కాబట్టి వీరి గేయాల్లో దేవతలు, వృక్షులు, పశ్వులు, చెట్లు మొదలైన వాటి పేర్లతో పాడే పాటలు ఎకువగా కన్పిస్తుంటాయి. వీరి పాటలు

ప్రధానంగా పెళ్లి, పండుగల సందర్భాలలోనే ఉంటాయి. గిరిజనులు అడవిలో దొరికే తేగ దుంపలు, చిలకడ దుంపలు, పిండి దుంపలు తెచ్చుకొని ఉడక బెట్టుకొని తింటారు. వెదురు కొమ్ములు కూర చేసుకొని తింటారు. ఈ విధంగా తినడం నా క్షేత్ర పర్యటనలో పలుచోట్ల గమనించాను. అదే విధంగా చోడంబలి, జొన్నంబలి త్రాగడం, పనస, జామ, బొప్పాయి, తాటి పండు, మామిడి పండు మొదలైన పండ్లను ఆహారంగా తీసుకోవడం కూడా నేను గమనించాను.

అటవీ సంపదపై గిరిజనులు అందరికీ సమాన హక్కులు ఉంటాయి. వారు అడవి దుంపలు, తేనె, నేరేడు, రేగు మొదలైన పండ్లను అడవి నుండి సేకరిస్తారు. గిరిజనులలో ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం లేదు. కాబట్టి వీరి పంటలన్నీ వర్షాధారమైనవే. నేలను పరిశీలించి ఏ కాలంలో పంట వెయ్యాలనే విషయం మరియు రసాయన ఎరువులు వాడే విధానం వారికి తెలియదు. 'పెంటకొద్దీ పంట' అని ఎరువుగా పెంటను ఉపయోగిస్తారు.

'కోయ' ఈ జిల్లాలో ముఖ్యమైన తెగ. వీరే గాక కొండరెడ్డి, కొండకమ్మరి, ఎరుకుల, వాల్మీకి మొదలైన తెగలున్నాయి. వీరు పోడు వ్యవసాయాన్ని చేసినా ఎక్కువగా మెట్ట వ్యవసాయాన్ని చేస్తారు. ఫిబ్రవరి,

మార్చి నెలల నుండే పోడు నరుకుతుంటారు. నరికిన చెట్లకు అగ్గి పెడతారు పోడు చేయడానికి బూడిద ఎక్కువగా ఉపయోగ పడుతుంది. కొండపోడు దున్నడానికి అనువుగా ఉండదు కాబట్టి దున్నకుండానే విత్తనాలు చల్లుతారు మొలకెత్తిన పైరులోనే పండే పంట ఎంతో తెలుస్తుంది.

పోడును నరికేటప్పుడు స్త్రీ, పురుష భేదం లేకుండా కష్ట పడతారు. సహకార పద్ధతిలో కూలికొరకు కాకుండా వ్యవసాయపు పనులను సాముహికంగా చేసుకొని ఒకరికొకరు సహకరించుకొంటారు. ఈ విధంగా సహకరించినందుకు చేనుగల వ్యక్తి ఆ పని చేసిన వారికి ఆరోజు సారాయిగానీ, పందిని గానీ, మేకను గానీ ఇస్తారు. ఆ మాంసాన్ని, సారాయిని అందరూ పంచుకుంటారు. దీన్నే మెట్టి పనులు అంటారు. పోడు చేస్తున్న గిరిజనులు పంట వేసిన దగ్గర్నుంచి పండే వరకూ అక్కడే పాకలు వేసుకొని ఉంటారు. ఈ పాకలను చేను పాకలు అంటారు. 'కొండపోడు చెయ్యేవలె - చేను పాక వెయ్యేవలె' అనే నానుడి కొండపోడు, చేనుపాకల అవినాభావ సంబంధాన్ని తెలియజేస్తుంది. కొండపోడు చెయ్యడానికి కారణమేమంటే వర్షాకాలంలో కొండ ప్రాంతాల్లో వర్షం ఎక్కువగా కురుస్తుంది. కొండలు ఏటవాలుగా ఉండి, రాళ్ళు, రప్పలతో దట్టమైన వృక్షాలతో ఉండడం వల్ల వర్షం పడిన వెంటనే క్రిందికి జారిపోకుండా నెమ్మదిగా నీరు క్రిందకి వస్తుంది. అందువల్ల

వర్షం లేకపోయినా కొండల్లో నీటిసెలలు ఊరతాయి. నీరు కావలసినంత ఉండడం వల్ల పంట బాగానే పండుతుంది. కొండపోడులో జొన్న, మొక్కజొన్న, సాము కొండ మిరప, పప్పు ధాన్యాలు మొదలైన పంటలు పండిస్తారు. పంట వంకి పట్టిన తర్వాత పొలాల ప్రక్కన ఎత్తుగా పందిరి వేసి దాని పైన పాక వేస్తారు. పంటను పశువులు, పక్షుల బారినుండి రక్షించుకోవడం కోసం గిరిజనులు ఆ చేలల్లో వెదిశెలలో రాయిపెట్టి ఎత్తైన చెట్టుకు కడతారు. అది గిరగిర తిరుగుతూ శబ్దం రావడం వల్ల పక్షులు పంట చేను దగ్గరకు రావు. ఇంకా ఇనుప రేకులు వాయించడం వంటి పద్ధతులను అవలంభిస్తారు.

గిరిజనులు ఎక్కువగా ఒంటి నిట్రాడు, రెండు నిట్రాళ్లతో ఇళ్ళు నిర్మించి తాటాకు, ఈతగడ్డితో కప్పుతారు. చుట్టూ వెదురు తడికెలు కట్టి మట్టితో మెత్తుతారు. గిరిజన గ్రామాల్లో అక్కడక్కడ పెద్ద ఇళ్ళు ఉన్నప్పటికీ ఎక్కువగా పాకలే గుంపులు గుంపులుగా కన్పిస్తాయి. కొండరెడ్లు ఇళ్ళు అన్నీ పాకలే. కొండపోడు సమయంలో ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి వెళ్ళవలసి వస్తుంది కాబట్టి వారు స్థిరమైన నివాసాలు ఏర్పరచుకోరు. కోయలు ఇంటి గోడలపై రకరకాల ముగ్గులు వేసి అలంకరిస్తారు. గిరిజనులు పెళ్ళి అయిన తర్వాత ఒకే కుటుంబంలో జీవించరు.

నేటి గిరిజనుల వృత్తి వేట. క్రమంగా ఆహారం కోసం గిరిజనులు జంతువులను వేటాడడం అలవాటు చేసుకున్నారు. వేసవికాలంలో వేటాడడానికి గిరిజనులకు వీలుగా ఉంటుంది. భూమి పండుగ రోజు ప్రతి గ్రామంలోని గిరిజనులు వేటకు వెళతారు. ఆ సమయంలో పాడే ఒక పాటను గమనిద్దాం.

"ఓ చందమామయ్యో పొద్దయ్య యిళ్ళాడు[1] యేట[2]
ఓ చందమామయ్యో శరభయ్య దుప్పిని తునతాల్[3]
ఓ చందమామయ్యో దేశయ్య యిళ్ళాడు యేట
ఓ చందమామయ్యో శరభయ్య కనుసును తునతాల్
ఓ చందమామయ్యో రాజయ్య యిళ్ళాడు యేట
ఓ చందమామయ్యో శరభయ్య పందిని తునతాల్
ఓ చందమామయ్యో భూమయ్య యిళ్ళాడు యేట
ఓ చందమామయ్యో శరభయ్య గొర్రెను తునతాల్"[1]

ఈ గేయం వల్ల దుప్పి, కనుజు, అడవిపంది, గొర్రె మొదలైన జంతువుల్ని వేటాడుతున్నట్లు తెలుస్తుంది. ఇవేగాక ఇతర జంతువులను కూడా గిరిజనులు వేటాడుతారు. కాజు పిట్టలు, అడవికోళ్ళు, నెమళ్ళు, పావురాయిలు మొదలైన పక్షులను కూడా వేటాడుతారు. వేటకు

1. వెళ్ళాడు 2. వేట 3. పట్టుకొచ్చాడు

1. పాడినవారు, ధర్మారావు చందా: గోపిళ్ళపురం, అడ్డతీగల మండలం: వయస్సు,

వీరు విల్లంబులు, నాటు బాంబులు, ఈటెలు వాడుతారు. వైయక్తికంగా, సామూహికంగా కూడా వేటాడుతారు. వేటాడిన మాంసాన్ని అందరూ సమానంగా పంచుకుంటారు.

వైద్యం సామూహిక జీవనంలో ప్రధానమైనది. సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందని రోజుల్లో గిరిజనులు మూలికా వైద్యాన్ని, నాటు వైద్యాన్ని ఉపయోగించేవారు. ఇప్పటికీ కొన్ని ఏజన్సీ ప్రాంతాలలో గిరిజన వైద్యం ఉంది.

గిరిజనులు ప్రధానంగా చింతపండు, తేనె, జీగురు, కొండ చీపుళ్ళు, పూచిక చీపుళ్ళు, మైనం, శీకాయ, కుంకుడుకాయలు మొదలైన అటవీ ఉత్పత్తులను సేకరిస్తారు. ఈ క్రింది గేయంలో గిరిజనులు తేనె సేకరించడం, ఆహారంగా ఉపయోగించడం గురించి గమనించవచ్చు.

"తెగ తెగ మరిగేటి తేనె గుండంలో
తేనె తెమ్మంటాడమ్మా - నా మరిది తేనె తెమ్మంటాడమ్మా
అమ్మా వినవమ్మా ఓసి నామల్ల నాముద్దు సెల్లిలా[1],[2]

అంటే తన మరిది కాగుతున్న తేనెను తేసుకు రమ్మన్నాడంటూ

---

1. చెల్లెలు

పాడినవారు, నీలమ్మ. ధర్మాచారి ; కన్నవారిపాలెం, రంపచోడవరం ; వయస్సు, 48 సం॥లు

తన చెల్లెలికి అంటే తోటికోడలుకి పెద్దతోటికోడలు చెబుతుంది. అంటే నువ్వే తేనెను తీసుకెళ్ళి నామరిదికి ఇవ్వాలన్న అని అర్థం.

గిరిజనులు ఆహారం సేకరించుకోవడం, వారియొక్క ఆహారపు అలవాట్లు గురించి ఈ క్రింది గేయాన్ని పరిశీలిద్దాం.

"కేలు కేలు కేలో నాసామి
భామలిద్దరు జోడుగూడి నామీద దయతప్పినావా
నన్ను కిల్లాడి సేసినావా నా సామీ
నేల నేల సెల్లిగూర[1]
పాల పాల బలుసుకూర
వాళకమ్ముల చింతగూర నాసామీ
వంటపెడితే వలప్పుడిర"[3]

అంటూ స్త్రీలు పాడుతుంటారు. ఈ గేయంలో గిరిజనులు సెల్లిగూర, బలుసుగూర, చింతకూరల్ని తింటారని తెలుస్తుంది. ఈ విధంగా గిరిజనులు ఆకుకూరలకు కూడా ప్రాధాన్యత ఇస్తారని పై గేయం వల్ల తెలుస్తుంది.

గిరిజనులకు పశుసంపద ఉంటుంది. అప్పుడప్పుడూ

---

1. కూర
3. పాడినవారు, చుక్కమ్మ. నేస్తం; తరిగొప్పులపాడు, అడ్డతీగల మండలం, వయస్సు, 46 సం॥లు

ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో పశువులను కొనుక్కొని, బండ్లు కూడా కొంటుంటారు. పశువుల పేడ[1]ను పిడకలు చేసే విధానం కూడా గిరిజనుల్లో ఉంది. ఈ క్రింది గేయాన్ని గమనిద్దాం.

"పేడ పేడ యెయ్యవే పెంటాలమ్మా
ఏడు సెలకల పిడకలు ఏరిపెట్టింది
ఏరిన పిడకలు మరి గంప సెత్తింది
పిడకలు తీసుకెళ్లి అయ్యగారికిచ్చింది
అయ్యగారు సొమ్ములివ్వగా తీసుకొంది"[4]

అంటూ గిరిజనులు పాడుతారు. పశువు పేడ వెయ్యగానే దాన్ని ముద్దలు ముద్దలుగా చేసి ఇంటిగోడలకుగాని, తడికెలకు గాని, తాటిచెట్లకు లేదా కొబ్బరి చెట్లకు గానీ వాటిని చరుస్తారు. అవి ఎండిన తర్వాత కొందరు ఇంటివంటపనికి ఉపయోగించుకోగా, కొందరు అక్కడ రైతులకు అవి అమ్ముకుని డబ్బులు సంపాదించుకుంటుంటారు. అదే విధంగా కూరగాయలు ఎంత ప్రాధాన్యత వహిస్తాయో ఈ క్రింది గేయాన్ని పరిశీలిద్దాం.

"బెండకాయ కూరలో సెల్లో ఎన్నెల్లా

---

1. పశువుల మలం
4. పాడినవారు, కుండం. జయలక్ష్మి ; ఎర్రంపాలెం, గంగవరం మండలం, వయస్సు, 38 సం॥లు

ఆనబుకూరలో సెల్లో ఎన్నెల్లా

నువ్వుండా లేకపోతే నీ సెలియ లేదా ఎన్నెల్లా

తోటకూర కూరలో నువ్వుండ లేదా ఎన్నెల్లా

మురిసి మురిసి తినవయ్యా ఎన్నెల్లా"[5]

అంటూ పాడుతుంటారు. ఈ గేయాన్ని బట్టి గిరిజనులు బెండకాయలు, సొరకాయలు, తోటకూర వంటి వాటికి ప్రాధాన్యమిస్తారని తెలుస్తుంది.

గిరిజనుల్లో కొంతమంది 'చుట్టు పాకలు' మరికొందరు 'నిట్రాళ్ళ పాకలు' వేసుకుంటారు. పాకల్లోకి బాగా వంగి తలవంచి వెళ్ళాలి. ఆ విధంగా వెళ్ళకపోతే వెదురు కర్రలు పొడుచుకుంటాయి. పాక చూరు చుట్టూ మట్టితో గోడ పెట్టుకుంటారు. చుట్టూ దడి కట్టుకుంటారు. వాననీళ్ళు నిలవకుండా చిన్న కాలువ ఏర్పాటు చేసుకుంటారు. వారు తమ ఇంటిముందు పేడ కళ్ళాపు చల్లి, ముగ్గులు వేసుకుంటారు. పండుగలు, జాతరలు సమయంలో ఇళ్ళు అలకడం, సింగారించడం చేస్తుంటారు. అలాంటి సందర్భాలలో గిరిజనులు పాడుకునే ఒక గేయాన్ని పరిశీలిద్దాం.

"రావే మంగసెల్లో మా మంగసెల్లో

ఇంతాటి మంగమ్మా అంతటి పెరుగు

---

5. పాడిన వారు; నాగులు. కారం; కొత్తాడ గ్రామం, గంగవరం మండలం, వయస్సు, 45 సం॥లు

పెరిగింది పెరిగింది మంగమ్మ తాటాకిళ్ళలోన

రావే మంగాపెల్లో మా మంగాపెల్లో

అలికేరు పెద్దిళ్ళు సిలుకు వేసేరు

పెట్టారు ముంగిటు ముగ్గెళ్ళు

కలకల లాడుతుంటే రావే పెల్లో మా మంగాపెల్లో" 6

అంటూ పాడుతుంటారు. ఈ గేయంలో పండుగ సమయాల్లో ఆ ఊరి గ్రామ దేవత పేరు చెప్పుకుంటూ ఆ దేవత పాటపాడుతూ ఉంటారు. ఇది అంతా కలసి చాలా ఆనందంగా పాడుకుంటారు. దీన్నిబట్టి గిరిజనులు పెద్దిళ్ళు కట్టుకుంటారనీ, ఇల్లు అలుకుకుంటారనీ, చిన్న చిన్న అరుగులు ఏర్పాటు చేసుకుంటారని తెలుస్తుంది.

అదే విధంగా పండుగలకు, జాతరలకు, వేసవికాలాలలో పందిళ్ళు వేసుకోవడం అక్కడక్కడా నా క్షేత్ర పర్యటనలో గమనించడం జరిగింది. అటువంటి ఒక పాటను గమనిద్దాం.

"పండంటి పందిరి కింద రతనాల రాముడి పెళ్ళి

తాటాకు పందిరి కింద సీతమ్మను కూచోబెట్టి

తడిచితే తడవరాదా తడి బట్ట విప్పరాదా

---

6.పాడినవారు; బోడి. లచ్చమ్మ : గెద్దాడ , మారేడుమిల్లి మండలం, వయస్సు : 44 సం॥లు

తలుపెట్టా తీద్దునయ్యా తగుప్పబెట్టా ఉన్నాయా
కొండా కొండా కోదండరామా కోదండ రామా చందమామయ్యా
కొండా దిగిరావయ్యా మా కొలువులోకి చందమామయ్యా
నీపేరు సెప్తే తలుపు తీస్తాను చందమామయ్యా"[7]

అంటూ రాముని గురించి, సీతను గురించి పాడుకుంటూంటారు. అదే విధంగా ఇళ్ళ ముందున్న పందిళ్ళకు సంబంధించి మరొక గేయాన్ని గమనిద్దాం.

"పదహారు సంబళ్ళ[1] పందిట్లోన
పెద్ద పెద్ద పీటల్లోన కూర్చుండబెట్టి సీతారాముళ్ళ
వైభవముగా జరగాలమ్మా వారిపెళ్ళి
కలకలలాడాలి పదహారు సంబళ్ళ పందిరి"[8]

అంటూ సీతారాముల గురించి పాడుకుంటూంటారు.

గిరిజనులు ఆహార సంపాదనలో ప్రముఖంగా వేట మీదనే ఆధారపడేవారు. గుంపులు, గుంపులుగా వెళ్ళి రాత్రిపూట మాటేసి వేటాడుతారు. అమావాస్య రోజులు వేటకు అనుకూలంగా ఉంటాయి.

---

7. పాడినవారు, గంగ. సవలం : ఓజుబంద గ్రామం, గంగవరం మండలం, వయస్సు, 46 సం॥లు

1. స్తంభాలు

8. పాడినవారు, గొరప్ప నూకరాజు బృందం; కొత్తాడ గ్రామం, గంగవరం మండలం.

నేడు అడవులు తగ్గిపోతుండడం వల్ల వేటాడడం కొంత తగ్గి వారు కాయగూరలపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. అడవి పందులు, కొండ గొర్రెలు ఎక్కువగా దొరుకుతుంటాయని వారు నా క్షేత్ర పర్యటనలో చెప్పేవారు. కుందేళ్ళ వంటి చిన్న చిన్న జంతువులను కూడా వేటాడుతుంటారు ఈ విధంగా వేటాడి సంపాదించే విధానాన్ని తెలిపే ఒక గేయాన్ని పరిశీలిద్దాం.

"పరుగెత్తాలి ఉరుకెత్తాలి లంగరు తైటో
పండుగతే చేసుకోవాలి లంగరు తైటో
ఎలా యేటకెల్తున్నారే సెల్లి లంగరు తైటో
ఏమి యేటకెల్లారే సెల్లి లంగరు తైటో
ఏలగ యేటకెల్లిరి సెల్లి లంగరు తైటో
పరుగెత్తాలి ఉరుకెత్తాలి లంగరు తైటో
ఏమి యేటకెల్లిరి సెల్లి లంగరు తైటో
కుందేలేట కెల్లిరి సెల్లి లంగరు తైటో
పిల్లియేట కెల్లిరి సెల్లి లంగరు తైటో
పంది యేటకెల్లిరి సెల్లి లంగరు తైటో"[9]

---

9. పాడినవారు, అప్పయమ్మ, సావిత్రమ్మ, గంగాలమ్మ; భీంపల్లి గ్రామం, దేవీపట్నం మండలం.

అంటూ గిరిజనులు వేటాడడానికి వెళ్ళినప్పుడు వారివారి భార్యలు అంతా ఒకచోట కూర్చుని ఏయే జంతువుల్ని ఈరోజు వేటాడడానికి వెళ్ళారో ఆ జంతువుల పేర్లు చెప్పుకొంటూ ఇలాంటి పాటల్ని పాడుకొంటారు. ఈ పాటను దాదాపు వేడుక వలె పాడుకుంటారు.

అదేవిధంగా కోయదొరలు మాటు వేసి, కాపుకాసి జంతువుల్ని వేటాడడం కూడా వారి పాటల ద్వారా విన్పించారు.

"దొరెడమ్మా దొరెడమ్మా మరపల దండ
దొర ఎక్కడికెల్లినల్లు మరపల దండ
మాటుకాప్ర కెల్లినాడు మరపల దండ
ఏమిదైన కొట్టినాడు మరపల దండ
పందిసైన కొట్టినారు మరపల దండ
దుప్పియేట కెల్లినాడు మరపల దండ
దుప్పిసైన కొట్టినాడు మరపల దండ
కడుసు మాటుకెల్లినాడు మరపల దండ" 10

అంటూ గిరిజన స్త్రీలు కోయదొరలు వేటాడే విధానాన్ని వర్ణిస్తుంటారు. ఈ విధంగా ఆనందాన్ని పొందే గిరిజనులు కాలాన్ని అమావాస్య, పౌర్ణమిలతో

---

10. పాడినవారు, రామయమ్మ. గన్నేటి : మూలపాడు గ్రామం, దేవీపట్నం మండలం; వయస్సు : 51 సం॥లు

విభజించుకుంటారు. కొత్త అమావాస్య, గంధమావాస్య, నేరెళ్లమావాస్య, మరిదమ్మ అమావాస్య, దీపావళి అమావాస్య, కార్తీక పున్నమి, పలకల నెల (కార్తీక పున్నమి పోయిన తర్వాత నెల), సంక్రాంతి నెల మరియు శివరాత్రి నెలలుగా విభజించుకుని ఆ కాలాల ప్రకారం వారి యొక్క జీవన విధానాన్ని సాగిస్తూ ఉంటారు.

## సాంస్కృతిక జీవనం :-

ఆది మానవుని సాంస్కృతిక జీవనం మనకు తెలియదు. ఆది మానవులు కలసి జీవించిన నాటినుండే సాంస్కృతిక జీవనం ప్రారంభమై ఉండవచ్చు. అదికూడా పాత రాతియుగం తర్వాత నుండే ఉంటుందని చెప్పవచ్చు. ఆది మానవులు ప్రకృతి ఆరాధకులు. ప్రకృతిలోనే అతీతమైన శక్తి దాగి ఉందనే నమ్మకం వల్లనే గిరిజనులు ప్రకృతినే ఆరాధించారు. "మానవ నాగరికతా పరిణామం ఆహారం, గృహం, లైంగిక వాంఛ వంటి ముఖ్య అవసరాలను అనుసరించి సాగింది. ఆహారం వెదకడం కష్టమైన కొద్దీ గిరిజనుని సంస్కృతి అభివృద్ధి చెందాయి."[11]

ఒక జాతిని మరొక జాతినుండి వేరుచేసే వాటిలో జాతి, మతం, ఆచారం, విశ్వాసం, వేషం, భాష, నివాసం అనేవి ముఖ్యమైనవి.

---

11. రెడ్డి, మునిరత్నం; సామాజిక మానవశాస్త్ర పరిచయం. పుట : 207

కళలు, వినోదాలు, విలాసాలు, ఆటలు మొదలైనవి కూడా ఒక తెగ నుండి వేరొక తెగను వేరుచేస్తున్నాయి. గిరిజన గేయాల ద్వారా వారి సాంస్కృతిక జీవితాన్ని మతం-పూజా విధానం, విశ్వాసాలు, ఆచారాలు, బలులు, పండుగలు, వివాహం, వినోదాలు, అలంకరణ అనే అంశాల క్రింద పరిశీలించవచ్చు.

## I. మతం - పూజా విధానం :-

మానవునికి, దేవునికి మధ్య ఉన్న సంబంధమే మతం అని చెప్పవచ్చు. మనిషిలో సహజంగా ఉన్న దైవత్వాన్ని అభివ్యక్తీకరించేదే మతం. మతం అంటే జ్ఞానం అనే అర్థం కూడా ఉంది. ఆదిమానవుల్లో మత సిద్ధాంతానికి సర్వాత్మవాదం పునాది రాయి వంటిది. వారి చుట్టుపట్ల ఉన్న స్థలాలు వృక్ష, జంతు సముదాయాలు, నదీనదాలు అన్నీ కూడా వారి దృష్టిలో శక్తిరూపాలు. 'మతంలోని ప్రాథమిక రూపాల్లో వస్తుపూజ ఒకటి. భౌతిక వస్తువుల్లో ఏదో శక్తి దాగి ఉంటుందనే ఆలోచన వస్తుపూజకు దారితీసింది'.[12] గిరిజనుల్లో ఒక మతమంటూ ఏదీ లేదు. తమ నివాసాలను కొన్ని శక్తులు రక్షిస్తాయని, కొన్ని శక్తులు ఆపదలు, రోగాల నుండి కాపాడతాయని, కొన్ని దుష్ట శక్తులు ఆపదలు కల్పిస్తాయని గిరిజనులు

12 సుందరం. ఆర్వియస్; ఆంధ్రుల జానపద విజ్ఞానం, పుట: 283.

భావించి కొంతమంది దేవతలను పూజిస్తారు. కొన్ని గ్రామాల్లో చెట్టే గ్రామ దేవత. కొన్ని గ్రామాల్లో రాళ్లను 'జాజులమ్మ తల్లి' అనే పేరుతో పూజిస్తారు. ఆ పూజా విధానంలో పాడుకునే ఒక పాటను గమనిద్దాం.

"పదా పదా జాతర పచ్చింపల్లి జాతర
నాకు చీర లేదయ్యో నేను రాను పోవయ్యో
పదా పదా జాతర పచ్చింపల్లి జాతర
నీకు చీర తెత్తానే పట్టుచీర తెత్తానే
నాకు పట్టీలు లేవయ్యో నేను రాను పోవయ్యో
నీకు పట్టీలు తెత్తానే బంగారు పట్టీలు తెత్తానే
నాకు వడ్డాణం లేదయ్యో నేను రాను పోవయ్యో
నీకు వడ్డాణం తెత్తానే వజరాల వడ్డాణం తెత్తానే" 13

అంటూ భర్త తన భార్యను జాతరకు రమ్మంటూ జాజులమ్మ దేవతను పూజ చేసేందుకు పిలిచే సందర్భంలోనిది పాట. ఆ జాతర సందర్భంలో జాజులమ్మ పై పాటను పాడతారు. గిరిజనులలో కృష్ణుడు, రాముడు, సీత, ఆంజనేయుడు, శివుడు మొదలైన దేవుళ్లను గురించి పాటలు పాడడం నా క్షేత్ర పర్యటనలో గమనించాను.

---

13. పాడిన వారు : నారాయుడు, చినగంతుల : కొత్తాడ, గంగవరం మండలం
వయస్సు 37 సంవత్సరాలు

II. విశ్వాసాలు :-

కార్యకారణ సంబంధం లేకుండా ఒక విషయాన్ని విశ్వసిస్తే అది విశ్వాసం. ఈ విశ్వాసాలే ఆచారాలుగా సంక్రమిస్తాయి. ఈ విశ్వాసాలు మనస్తత్వానికి సంబంధించినవి. విశ్వాసాలకు గిరిజనులలో అత్యంత ఆదరణ ఉంది. మానసిక, సుఖ, దుఃఖాల సంఘర్షణ వల్లకూడా విశ్వాసాలు ఏర్పడతాయి. సమాజం నిలబడేందుకు విశ్వాసాలు ఎంతో అవసరం. గిరిజనుల్లో మానవాతీత శక్తుల వల్ల విశ్వాసాలు ఏర్పడి ఉంటాయని ఒప్పిస్తుంది. ఎందుకంటే వారు పూజా విధానం, విశ్వాసాలను గమనిస్తే అది స్పష్టం అవుతుంది. దేవతల్ని కొలవక పోతే రోగాలు వస్తాయని, పంటలు పండవనీ వారి నమ్మకం. వానలు రాకపోతే కొంతమంది గిరిజనులు ఊళ్ళోతిరిగి గొంతెమ్మ పాటలూ, కప్పలపై పాటలూ పాడుకుంటూ, బియ్యం, పసుపు, కుంకుమ మొదలైనవన్నీ ప్రోగుచేసి, దగ్గరలో ఉన్న కొండ ఎక్కి అక్కడ పొంగళ్ళు పొంగిస్తారు. ప్రసాదాన్ని అందరూ కలసి తింటారు. ఆ విధంగా చేస్తే వానలు కురుస్తాయని వారి నమ్మకం. వానలు కురవాలని అందరూ ప్రార్థించే సమయంలో పాడే ఒక పాటను పరిశీలిద్దాం.

"వాలా వాలా కామ వాల

ముప్ప కాపెల్లి ఓటె

ఏడేడు సముద్రాలు వాతే
ఇలపాల సముద్రాలు వాతే
ఊడల్ల మర్రుంది వాతే
మర్రిపై నుండి కేకేసె వాతే
కేక కేకకి వానదేవుడు ఆలకించేవాతే
కావలసిన నీళ్ళు దేవుడిచ్చె వాతే" 14

అంటూ అందరూ కలసి ప్రార్థిస్తుంటారు. ఈ ప్రార్థన వల్ల వానదేవుడు వాళ్ళ మొర ఆలకించి వాన కురిపిస్తాడేమోనని వాళ్ళు ప్రార్థన చేస్తారు.

వానలు కురవడం మరీ ఆలస్యమైతే వానకోసం గిరిజనులు ఇద్దరు చిన్న పిల్లల్ని నిష్ఠతో ఉపవాసం ఉంచి, వాళ్ళ చేతికి ఒక కప్పను ఇచ్చి, ఊరంతా తిరిగి ఉప్పు, బియ్యం, పప్పు, పసుపు, కుంకుమ, కూరగాయలు మొదలైనవి సేకరించుకుని ఊరు బయట ఉన్న చెరువు వద్దకు చేరుకొని పొంగళ్ళు పెట్టుకుని, ఆ ప్రసాదాన్ని అందరూ తిని, కప్పను చెరువులో వదిలేస్తారు. అలా చేస్తే వానలు కురుస్తాయని వారి విశ్వాసం.

గిరిజనులకు దెయ్యాలపై కూడా నమ్మకం ఉంది. దెయ్యం

---

14. పాడినవారు:- కమలమ్మ, అరికి: వయస్సు 48 సంవత్సరములు, రాప్పారం, గంగవరం మండలం.

పట్టిన మనిషికి మిరపకాయలతో పొగపెడతారు. ఆ దెయ్యం నిజంగా మనుష్యులతో మాట్లాడుతున్నట్లు ఆ దెయ్యం పట్టుకునే మనిషినే మాట్లాడేట్లు చేస్తుంది. అందరూ నిజంగా దెయ్యం పడిందనే భావనతో ఉంటే 'గునపాలతో పొడుస్తాం, నీవు గనుక మా మనిషిని వదిలి వెళ్ళకపోతే' అంటూ బెదిరిస్తారు. వెల్లుల్లి పాయ, పేడ ముంప నూరి దయ్యం పట్టిన వ్యక్తిని పూజిస్తారు. రక్షతాడు కూడా కడతారు. మంత్రిస్తే దెయ్యాలు పారిపోతాయని వారు బలియంగా నమ్మి మంత్ర ప్రయోగాలు చేస్తుంటారు. శకునాలపైన కూడా వారికి నమ్మకం బలంగా ఉంటుంది. పిల్లి ఎదురొచ్చినా, భర్త చనిపోయిన స్త్రీ ఎదురొచ్చినా అశుభ సూచకాలుగా వారు భావిస్తారు. నీటి బిందెతో మనిషి ఎదురొచ్చినా, చేతిలో ఏదో ఒక వస్తువుతో మనిషి ఎదురొచ్చినా కుక్క, ముత్తైదువ ఎదురొచ్చినా శుభ శకునంగా భావిస్తారు.

గిరిజనులు బిడ్డలు పుట్టిన తర్వాత వాళ్ళకు జాతకం చూపిస్తారు. ఈ గిరిజనుల పూజార్లను 'ఉపమంతులు' అని పిలుస్తారు. ఈ ఉపమంతుల వద్దకెళ్ళి జాతకాలు చూపించి, జాతకాన్ని బట్టి పేరు పెడతారు. కొళ్ళ పెద్దల పేర్లు కూడా పిల్లలకు పెడతారు. ఈ విధంగా నామకరణం చేసే సందర్భంలో పాడుకునే ఒక పాటను పరిశీలిద్దాం.

"చక్కని చిన్నోడయ్యో నా బాల

కనురెప్పల అందగాడమ్మో నా బాల

ముసి ముసి నవ్వుల చిన్నోడమ్మో నా బాల

పోలికంతా వాళ్ళ తాతపోలికే నా బాల

చూడ చక్కని వాడమ్మో నా బాల"[15]

అంటూ తన బిడ్డను చూస్తూ మురిసిపోతూ ఆ బిడ్డ తల్లి పై విధంగా పాడుతుంది.

## iii. ఆచారాలు :-

ఒక సంఘంలోని ప్రజలు తరతరాలుగా పాటించే పద్ధతులను ఆచారాలు అనవచ్చు. ఆచారాలు ప్రజల్లో అధికమైన ప్రాబల్యాన్ని కలిగి ఉంటాయి. ఆచారాల్ని ఉల్లంఘించడానికి ప్రజలు సాహసించరు. గిరిజనుల్లో ఆచారాల విషయంలో పట్టుదల కన్పిస్తుంది. ఆచారాల్లో నమ్మకం, తంత్రం, మంత్రం ప్రధాన పాత్ర వహిస్తాయి. గిరిజనులు దేవతలకు పూజ చేసే సమయంలో అగ్నిగుండాన్ని తొక్కుతారనే విషయాన్ని ఈ క్రింది గేయం ద్వారా తెలుసుకుందాం.

"అయ్యో వినవయ్యో నా బాలగోపాల

కణ కణా తాశేటి ఆ అగ్ని గుండములో

---

15. పాడిన వారు:- సీతమ్మ. పొన్నంటి : 46 సంవత్సరములు ; మూలయ్యపాకలు, అడ్డతీగల మండలం

మంటలే తొకర మనగా నాతమ్ముడు

మంటలే తొకర మనగ

పాదాలు పల్లి కాలుతుండగ

దేవి మహోత్స్యం నడిపిస్తుంది

వినవయ్యా నా బాలగోపాల"[16]

అంటూ అగ్నిగుండం తొక్కుతున్న తన తమ్ముని గురించి ఓ తల్లి తన కుమారునికి వివరిస్తున్న సందర్భములోనిది పాట. దేవతలకు సంబరాలు జరిపేటప్పుడు గిరిజనులు రెండు మీటర్ల లోతున గొయ్యి త్రవ్వి, అందులో కాలుతున్న నిప్పులు వేస్తారు. ఆ దేవత పూనుతున్న సమయంలో కాళ్ళు కాలుతున్నాగాని అవి దేవత కాళ్ళే అనుకుంటూ భక్తితో ఆ అగ్ని నిప్పులను త్రొక్కుతారు.

మరణించిన వారిని పూడ్చడం గిరిజనుల ఆచారం. ముత్తైదువగా మరణించిన స్త్రీని పాడెలో కూర్చోబెట్టుకొని తీసుకెళ్ళి ఖననం చేస్తారు. విధవగా మరణిస్తే పాడెల్లో పరుండబెట్టుకుని తీసుకెళ్ళి ఖననం చేస్తారు. అటువంటి సందర్భాల్లో పాడే పాటను గమనిద్దాం.

"కైలాస నగరిలోనా కల్ప వృక్షము క్రింద

---

పాడినవారు: సీతమ్మ. పొన్నంటి: వయస్సు, ౫౨ సంవత్సరములు; మూలయ్యపాకలు గ్రామం, అడ్డతీగల మండలం.

ప్రమదాది గణములు కొలువగాను

పార్వతీ పరమేశ్వరులు బాగుగా కూర్చుండె

పరమేశ్వరుడనడిగె పార్వతప్పుడు నెమ్మదిగా"[17]

అంటూ మరణించే సమయంలో పాడుతుంటారు. అంటే దేవతల్ని కొలిస్తే చనిపోయిన మనిషి స్వర్గానికి వెళతాడనే నమ్మకం వాళ్లది.

వ్యవసాయానికి సంబంధించి వారికి కొన్ని ఆచారాలు ఉన్నాయి. పంటను వేసేటప్పుడు కోడిని లేదా మేకపోతును కోస్తారు. గిరిజనులు పండుగ, జాతర సమయాల్లో కూడా కోడిని లేదా మేకపోతును బలి ఇస్తుంటారు. ఈ బలులు గిరిజనుల్లోనూ, జానపదులలోనూ ఉన్నాయి. బలులు ఇవ్వడంలో ఆచార వ్యవహారాలు ప్రముఖస్థానాన్ని ఆక్రమిస్తాయి. జీవితంలో ముఖ్య ఘట్టాలకు సంబంధించి పండుగలలో ప్రకృతిని తృప్తిపరచడానికై బలులిస్తారు. బలి రక్తం విత్తనాలపై చల్లితే పంట బాగా పండుతుందని వారి నమ్మకం. పూర్వకాలంలో నరబలులు కూడా ఇచ్చేవారు. ఇప్పుడు నరబలులు ఎక్కడా కన్పించటలేదు. బలులు సాధారణంగా జాతర సందర్భాల్లోనే ఎక్కువగా ఉంటాయి. అటువంటి సమయంలో పాడుకునే ఒక పాటను గమనిద్దాం.

---

17. పాడినవారు:- అప్పలమ్మ. మాచవరప్పు: వయస్సు, 45 సంవత్సరములు; ఎల్లవరం గ్రామం, అడ్డతీగల మండలం.

" రాయె గంగా సెల్లో ఏడేడు సంద్రాలు ఏడ సంద్రాలు

రాయె గంగా సెల్లో పాల సంద్రాల పైన

ఊడల మర్రిలో ఉగ్గళ్ళ పుట్టు

రాయె గంగా సెల్లో మా గంగ సెల్లో

ఉగ్గల పుట్టలో జోడు బలిసెల్లు

రాయె గంగా సెల్లో మా గంగ సెల్లో

జోడు బలిసెల్లో బాల గంగమ్మ

రాయె గంగా సెల్లో మా గంగ సెల్లో

పుట్టింది గంగమ్మ పుట్టింది గంగమ్మ భూమండలంలో

రాయె గంగా సెల్లో మా గంగ సెల్లో

ఇంతాటి గంగమ్మ ఎంతాటి పెరుగు

రాయె గంగా సెల్లో మా గంగ సెల్లో

పుట్టింది పుట్టింది గంగమ్మ భూమండలంలో

రాయె గంగ సెల్లో మా గంగ సెల్లో

నీలాయ్యా నొక దాడ నిలుపనొక దాడ

రాయె గంగ సెల్లో మా గంగ సెల్లో

ఊగాట్ల నొక దాడ ఊపనొక దాడ

పాలేయ్యానాక దాద   పట్టునాక దాద

రాయే గంగా సెల్లో   మా గంగ సెల్లో

బొమ్మా పోత్తుల్లోన   బొగ్గా లేడే

రాయే గంగా సెల్లో   మా గంగ సెల్లో

పసుపు పోత్తుల్లోన   పాకి లేడాయే

రాయే గంగా సెల్లో   మా గంగ సెల్లో

తేమ పోత్తుల్లోన   తెగిసి లేడాయే

రాయే గంగా సెల్లో   మా గంగ సెల్లో

ఇంతాటి గంగమ్మా   అంతాటి పెరుగు

మంచాలు పట్టుకుని   మసిలే వేడాయే

రాయే గంగా సెల్లో   మా గంగ సెల్లో

ఇంతాటి గంగమ్మా   అంతాటి పెరుగు

గాలగాలు చింపేటి   గోసి తెప్పేడాయే

రాయే గంగా సెల్లో   మా గంగ సెల్లో

ఇంతాటి గంగమ్మా   అంతాటి పెరుగు

పెరిగింది పెరిగింది   గంగమ్మా పెద్దిళ్ళలోన

రాయే గంగా సెల్లో   మా గంగ సెల్లో

అలికేరు పెద్దిళ్ళు సిలికులేసేరు

రాయే గంగా సెల్లో మా గంగ సెల్లో

సిలుకుకు చిత్తారి గద్దె నిలిపేరు

రాయే గంగా సెల్లో మా గంగ సెల్లో

గద్దెకురా గంగమ్మా గద్దెకురా గంగమ్మా గద్దెకరావమ్మా

రాయే గంగా సెల్లో మా గంగ సెల్లో

మావలున్నారని మన్నింపకమ్మా

రాయే గంగా సెల్లో మా గంగ సెల్లో

గద్దెకురా గంగమ్మా గద్దెకురా గంగమ్మా గద్దెకరావయ

రాయే గంగా సెల్లో మా గంగ సెల్లో

బావలున్నారని భావించకమ్మా

రాయే గంగా సెల్లో మా గంగ సెల్లో

గద్దెకురా గంగమ్మా గద్దెకురా గంగమ్మా గద్దెకరావమ్మా

రాయే గంగా సెల్లో మా గంగ సెల్లో

అత్తలున్నారని వరినించకమ్మా

రాయే గంగా సెల్లో మా గంగ సెల్లో

మరుదులున్నారని మన్నించకమ్మా

రాయే గంగా సెల్లో మా గంగసెల్లో

గద్దెకుర గంగమ్మా గద్దెకుర గంగమ్మా గద్దెకరవమ్మా

వదినెలున్నారని మరుగించవకమ్మా

ముత్యాల నీ గద్దె గద్దెకరవమ్మా

రాయే గంగాసెల్లో నా గంగసెల్లో

ఎక్కింది గంగమ్మా ఎక్కింది గంగమ్మా రతనాల గద్దె" 18

అంటూ స్త్రీలంతా జాతర సమయంలో కలసి పాడుతారు. ఈ జాతరను సంవత్సరమునకొకసారి చేస్తారు కాబట్టి ఆ జాతరకు అంత ప్రాముఖ్యత ఉంది.

## ౫ పండుగలు :-

పండుగలు మానవ జీవితంలో తొణికిసలాడే చైతన్య విలాసాలు, అనుభవ విశేషాలు. పండుగలు నవోత్సాహ దీపికలు, సంప్రదాయ పోషకాలు. గిరిజనుల్లో పండుగలు ప్రకృతిలో ఏర్పడే మార్పుల్ని బట్టి, ఆ ప్రాంతాల్లో పండే పంటలకు అనుగుణంగానూ ఏర్పడ్డాయని చెప్తారు. గిరిజనులు కొత్త అమావాస్యను మామిడి పండుగ అనికూడా అంటారు. గంగాలమ్మ పండుగ ఆఖరున భూదేవి పండుగను చేస్తారు. శివరాత్రి పండుగనే రాజుల పండుగ అనికూడా అంటారు. కొన్ని పండుగల వివరాలను చూద్దాం.

---

18. పాడినవారు: బోర్రమ్మ. మడకం : వయస్సు, 63 సం॥లు ; వరసమ్మ. మిర్యాల; వయస్సు, 49 సం॥లు ; రమణి. తాటి : వయస్సు, 51 సం॥లు ; కొత్తాడ గ్రామం, గంగవరం మండలం.

**ముత్యాలమ్మ పండుగ :-**

గిరిజనులు ఎక్కువగా ముత్యాలమ్మ తల్లి పండుగలు జరుపుకుంటారు. అటువంటి సందర్భాలలో పాడుతానే ఒక పాటను పరిశీలిద్దాం.

"నీవెళ్ళే వనములో ముత్తమ్మ
ఎన్నాళ్ళకొస్తావే తల్లి ముత్తమ్మ
నీ ఆటపాటలే ముత్తమ్మ తల్లి చిన్నబోయె ముత్తమ్మ
ఎన్నాళ్ళకొస్తావే తల్లి ముత్తమ్మ"[19]

అంటూ ముత్యాలమ్మ తల్లిని ఉద్దేశించి పాడుతారు. కేవలం స్త్రీ దేవతలే కాకుండా పురుష దేవతా మూర్తుల పేర్లతో కూడా పాటలు పాడుతారు. అటువంటి పండుగను 'పోతురాజు పండుగ' అంటారు. ఈ పండుగలో పాడే పాటను పరిశీలిద్దాం.

"శ్రీరామా జయరామా సీతామనోహర
కరుణ శృంగారపు కృష్ణా కరుణ నీదయ
ఇది ఏమిటో శౌరమ్మ ఊరుకునే తలచితిని
తలఎత్తి చూడవయ్యా మాటాడవయ్యా

---

19. పాడినవారు:- ముత్తమ్మ. కసునూరి: వయస్సు, 55 సం॥లు ; ఎర్లపాడు, ఎల్లవరం మండలం.

ముత్యాల హారతిలో పడపుల మీరెవరయ్యా
ముద్దుల రామయ్యా మే మొదటు సీతమ్మా
వజరాల హారతిలో వడతల మీరెవరయ్యా
వలపుల రామయ్యకు వదకు సీతమ్మా"[20]

అంటూ రాముడ్నీ, సీతనూ స్తుతిస్తూ పాడుతారు. అంటే గిరిజనులు రాముడు, సీతలను దేవుడు, దేవతలుగా భావించి పూజిస్తారని తెలుస్తుంది.

## వివాహం :-

వివాహ వ్యవస్థ ఒకొక్క ప్రాంతంలో ఒకొక్క రకంగా ఉంటుంది. వివాహ సంబంధిత ఆచారాల్లో 'కులం' ప్రముఖ స్థానం వహిస్తుంది. గిరిజనులు వర్ణాంతర వివాహాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరు. వారి కులం, తెగలోనే వివాహాలు చేసుకుంటారు. గిరిజనుల్లో మేనరికాలు ఉన్నాయి. మేనత్త, మేనమామ బిడ్డల్ని పెండ్లాడమే మేనరికం. పెళ్ళిలో వావి వరుసలు చూస్తారు. దూర ప్రాంతంలో సంబంధం కుదుర్చుకొనేటప్పుడు కులం చూస్తారు. గిరిజనుల్లో పెళ్ళిళ్ళు పెద్దలు నిశ్చయించి వారి అంగీకారంతో చేయబడతాయి. వివాహం పెళ్ళికుమారుని ఇంటిలోనే జరుగుతుంది. పెళ్లి అయిన తర్వాత వధూవరుల్ని ఇంటిలోనికి పంపేటప్పుడు తలుపు వద్ద

---

20. పాడినవారు:- సూరమ్మ. పనసతాయిల : వయస్సు, 42 సం॥లు ; రంపచోడవరం.

అడ్డగింపులు ఉంటాయి. ఇక్కడ వధువు పేరును వరుడు, వరుని పేరుని వధువు చెప్పాలి. పేర్లు చెప్పకపోతే పేరంటాళ్ళు యింటిలోనికి పోనివ్వరు. పెళ్లి సందర్భాల్లో ఆడపడుచుల పైటచెరుగు పరిస్తే వాళ్లకు చీరలు, సారెలు పెట్టాలి. ఈ సందర్భంగా పాడే ఒక పాటను గమనిద్దాం.

"శోభనా బియ్యినా వల్లాలా ఎవన్నలాలోయి
శోభనా మావాటి తాపన్న బోడి చేసేనే
శోభనా ఏటేశ్వరం పెద్దోడా కెంద్రో జెలాయ్యో
శోభనా పసుపు పారాణితో వెలగాలి ఎవన్నలాలోయి"[21]

అంటూ పెళ్లి సందర్భములో వధూవరులనుద్దేశించి పాడుతారు.

వివాహం అయిన తర్వాత పెళ్లి పందిరిలో ఒక బిందెపెట్టి వధూవరులను కూర్చోబెడతారు. అప్పుడు ఆ బిందెలో నీళ్లు పోసి, దానిలో ఒక ఉంగరం వేసి, ఆ ఉంగరాన్ని పెళ్లికొడుకు, పెళ్లికూతురు చేత వెదికిస్తారు. ఎవరు ముందుగా ఉంగరాన్ని తీస్తే వాళ్ళు గొప్ప అన్నట్లు భావిస్తారు. ఆ సందర్భంలో పాడే ఒక పాటను గమనిద్దాం.

"అరడజను కాజాలు అబ్బాయి పంపాడే
అది తీసుకోమంటే తీసుకోదమ్మో

---

21. పాడినవారు :- గున్నమ్మ. సారప్ప : వయస్సు, 50 సం||లు ; దారమామిడి గ్రామం, గంగవరం మండలం.

సేమి తులకిచ్చింది లేత ముంజు కాయలు పరత మామిడి కాయలు
వేరుశనకాయలు వద్దంటే తెచ్చాడమ్మా ఈ పెళ్ళికొడుకు
ఎవరమ్మా ముందు ఆ ఉంగరాన్ని తీసేది"[22]

అంటూ కంకణాలు తీసేటప్పుడు వధూవరులనుద్దేశించి పాడుతారు.

అదే విధంగా పెళ్ళి అయిన తర్వాత ఆడపడుచులకు ఎంతో కొంత డబ్బు ఇస్తారు. లేకపోతే శోభనం గదిలోనికి వారిని వెళ్ళనివ్వరు. ఆ సందర్భంగా పాడిన పాటను గమనిద్దాం.

"కొండా కొండా కోదండరామా చందమామయ్యా
కొండ దిగి రావయ్యా మా కొలువులోకి చందమామయ్యా
నీ పేరు చెప్పితే తలుపు తీత్తాను చందమామయ్యా
నా పేరు రాజుదార అమ్మా రాణి చందమామయ్యా
ఆ మాట విన్నాది తల్లి రాణమ్మ చందమామయ్యా
పకపక నవ్వింది తలుపు తీసింది చందమామయ్యా"[23]

అంటూ ఆడపడుచులు పాడుతారు. ఆ వధూవరులు వందగానీ, రెండువందలు గానీ ఇస్తే తలుపు తీస్తారు. గిరిజనుల పెళ్ళి బ్రాహ్మణుడే ఉన్నట్లుండి ఆచార

---

22. పాడినవారు:- కనకమ్మ. కొరెంపల్లి : వయస్సు, 38 సం॥లు ; ఏలేశ్వరం.

23. పాడినవారు:- చెలి బృందం : ఏలేశ్వరం.

సాంప్రదాయాల ప్రకారంగా జరుగుతుంది. జాతకాలు, రాశులు అన్నీ వధూవరులిద్దరికీ సరిగా సరిపోతున్నాయో లేదో జాగ్రత్తగా చూసుకుని మరీ వివాహం నిశ్చయిస్తారు.

వివాహ సమయంలో 'అరివెళ్ళు' అంటే ఏడు లేదా పద్నాలుగు కుండలు చుట్టూ అమర్చి అలంకరించి రంగులు వేస్తారు. ఎరుపు, తెలుపు, పసుపు రంగులతో ముగ్గుల్లాగా (త్రికోణం గుర్తులాగ) అలంకరణ చేస్తారు. అవి పెళ్ళి జరిగే వారి యింటి ముందు కాకుండా దూరంగా వేరే వారి ఇంటి వద్ద అమర్చిపెడతారు. పెళ్ళి అయిన తర్వాత పట్టపగలే వధూవరులకు ఆకాశం వైపు చూపించి, నక్షత్రం కన్పిస్తుందని బ్రాహ్మణుడు చెప్పగా వధూవరులు అక్కడ ఆ చుక్క ఉన్నా లేకపోయినా కన్పిస్తుందని ఆనందంగా చెబుతారు. అటువంటి సందర్భాలలో పాడుకొనే ఒక పాటను పరిశీలిద్దాం.

"ఏడమ్మో ఏడమ్మో చూడాల చుక్క
కనుల మేర కన్పిస్తుందా లేదమ్మో
మా బల్లని కనులకు ఎప్పుడూ కన్పిస్తూనే ఉంటాది
తనవి తీర ఆ చుక్కను చూడండయ్యో"[24]

---

24. పాడినవారు:- లక్ష్మి. కుంజం : వయస్సు, 40 సం॥లు ; ఏతేశ్వరం

అంటూ వధూవరుల వెంట ఉండే వారు పాడుతారు.

## VI వినోదాలు - విలాసాలు - ఆటలు :-

పగలంతా కష్టపడి పని చేసిన వారికి వారి శ్రమను, అలసటను మరిపింప చేసి మళ్ళీ మరుసటి రోజు పనికి వారిని సిద్ధం చేసే దివ్యౌషధమే వినోదం. గిరిజనుల వినోదాల్లో ముఖ్యమైన వాటిని గురించి తెలుసుకుందాం.

**కోడి పందాలు :** గిరిజనుల వినోదాల్లో కోడి పందాలు ముఖ్యమైనవి. సంక్రాంతి రోజులలో అన్ని ప్రాంతాల్లోలాగే గిరిజనులు కూడా కోడి పందాలు ఆడతారు. కోడి పందాల విషయంలో వారు జానపదులలాగే కోడి పుంజులకు ఏవో పేర్లు పెట్టడం, ఏయే సందర్భంలో ఏ కోడి గెలుస్తుందో చూసి పందెం వేస్తారు. పందెం గెలిచిన కోడిని మేలు పుంజనీ, ఓడిపోయిన తోంస కోడని పిలుస్తారు. నల్ల పుంజుని కాకి అనీ, నలుపు ఎరుపు రంగులు గల కోడిని కాకి డేగ అనీ, పొల్లపొల్ల ఈకలున్న దాన్ని కకెర్ర అనీ, నలుపు తెలుపు రంగులతో ఉన్న కోడిని సవలనీ, కోడిపెట్ట వలె తోక తక్కువగా ఉండే కోడి పుంజును 'పెట్టమార్' అనీ, ఎరుపు తెలుపు పువ్వులు, నెమలి రంగులతో ఉన్నదాని 'పింగల కోడి' అనీ అంటారు. కోడి పందాలపై గిరిజనులు పాడుకునే ఓ పాటను గమనిద్దాం.

"చూడండయ్యో చూడండయ్యో మా ఫ్రంజు టైగరే
కట్టుండోయ్ కట్టుండోయ్ పందాలు మా టైగర్ పైన
తెస్తుందయ్యో తెస్తుందయ్యో మీకు బోలెడన్ని డబ్బులు
అదృష్ట జాతక ఫ్రంజు మా టైగర్" [25]

అంటూ పందెం వేసేవాళ్ళు చూసేవారికి తమ ఫ్రంజు మంచి బలమైన ఫ్రంజు అని, మీరు పందెం కడితే తప్పకుండా మీరు పందెం గెలుస్తారు అంటూ తమ ఫ్రంజు గురించి గొప్పగా చెప్పుకుంటారు.

<u>భజనలు</u> :- నేటి గిరిజన గ్రామాల్లో రామాలయాలున్నాయి. రాత్రివేళ గుడి వద్దకు చేరి డోలకులు, తాళాలు వాయించుకుంటూ భజన పాటలు పాడుతారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అంతా గుడి వద్ద చేరి ఈ పాటల్ని పాడుతారు. ఒక భజన పాటను గమనిద్దాం.

"రామ రామ రామ చిన్నవాడే
అయ్యో అయ్యో రాజో మా అందాల రాజో
ఆ పట్టమందు ఆరెల గున్నారండో
ఏమి చిత్రమే జరుగుతున్నదా ॥ రామా ॥
ఆ అందాల పట్నమే ఎలాగున్నాదో

---

25. పాడిన వారు :- నీలాలయ్య. జబ్బతి : వయస్సు, 32 సం॥లు ; ఏలేశ్వరం

ఆ ఏలిన మాసినా పురం

ఏమి చక్కగా వారున్నారు

ఏమంటా వారు పలుకు తున్నారు ॥ రామా ॥

అన్నా విన్నావన్నా ఓయి బలరామా

నీ చిన్న కూతుర్ని నాకియ్యరన్న ॥ రామా ॥

అమ్మా విన్నావమ్మా చెల్లి సుభద్ర

చెల్లెలా నీకంటే నాకెవరున్నారే

ఏమంటావే నా చెల్లి సుభద్ర

ముమ్మాటికి నేను ఇస్తాను ॥ రామా ॥

చెల్లీ విన్నావమ్మా నా కూతుర్ని నీకిస్తాను

అయ్యో ముద్దుల అల్లుడికి నేనిస్తాను

అన్నా ఓయి బలరామా ప్రేమ పెళ్ళిళ్ళు నేను చేస్తాను"[26] ॥ రామా ॥

అంటూ ఉల్లాసం కోసం అందరూ భక్తితో పాడుకుంటారు.

<u>విలాసాలు</u> :-

గిరిజనుల విలాసాల్లో ముఖ్యమైనది మద్యపానం. తాటికల్లు, జీలుగు కల్లు గిరిజనుల కిష్టం. గిరిజనులే విప్ప పువ్వులతో విప్ప సారాను,

---

26 పాడినవారు :- సత్యవతి మొకాడ : వయస్సు, 45 సం॥లు ; నేతివారి పాలెం, రంపచోడవరం మండలం.

కొప్ప సారాను తయారు చేసుకుంటారు. స్త్రీలు, పురుషులు కలసి మద్యం సేవిస్తారు. గిరిజనుల్లో వచ్చిన తగాదాల పరిష్కార సమయంలోనూ, పెళ్ళిళ్ళ, పండుగలు, జాతరల్లోనూ కల్లు, సారా ప్రముఖ పాత్ర వహిస్తాయి. గిరిజనుల ఇళ్ళలో కల్లుపంటి తప్పకుండా ఉంటుంది. వారు మద్యపానమే కాక ధూమపానం కూడా చేస్తారు. చుట్టల్ని ఆడా, మగా తేడా లేకుండా త్రాగుతారు. బీడీలు కూడా వారు అధికంగా కాలుస్తారు. గిరిజనులు ఎక్కువగా అడవికి దగ్గరగా ఉండే ప్రాంతాలలో నివసిస్తారు కాబట్టి బీడీలకు ఉపయోగించే 'తునికి ఆకులు', సారా కొరకు వాడే విప్ప పువ్వులు, తాటికల్లుకి అవసరమైన తాడి చెట్లు విరివిగా లభ్యమవుతాయి. సారాయి త్రాగేటప్పుడు, బీడీలు కాల్చుకొనేటప్పుడు పాడుకొనే ఒక పాటను గమనిద్దాం.

"కలబోది కలబోది కలబోది రాజో సందడి మామో
కలవాల్చి కలవల్లా చిందులేసా సందడి మామో
దానికే మత్తేలు మూడు అరుగుల్లా సందడి మామో
దానికే పదరాలు ఓడి వల్లల్లో సందడి మామో
అంతటి ఆరాజో ఎలాగున్నాడో సందడి మామో
గనివారం నాడు ఏటిగట్టుమీద సందడి మామో
ఏరీతిగున్నాడు ఆ గట్టుమీద సందడి మామో

ఏరీతి గున్నాడే కలబోది రాజో సందడి మామో

పొద్దు పొద్దున్న లేచి పొద్దున్న లేచే సందడి మామో

ముత్యాల రాయిట్టి మాది పళ్ళుతోమే సందడి మామో

నాల్లని రాయిట్టి నాలుకలు గీసే సందడి మామో

పువ్వంటి నీళ్ళలో మొకాలు కడిగే సందడి మామో

ఇంటికే వచ్చాడు కలబోది రాజో సందడి మామో

తడి బట్టు ఇప్పేసి పొడి బట్టు కట్టే సందడి మామో

చల్ది కూడు తిన్నాడు చల్లి తిన్నాడే సందడి మామో

యేడి కూడు తిన్నాడు యిన్న తిన్నాడే సందడి మామో

గేసుకో పంచైనా ఏసుకున్నాడే సందడి మామో

పులి బొప్పులు తొడుకున్నాడే సందడి మామో

ఉప్పుడే మారాజు ఎలాగున్నాడే సందడి మామో

చేను చుట్టూ తిరిగి సినిమాటు తెల్లే సందడి మామో

ఏరీతి గున్నాడో కలబోది రాజో సందడి మామో"[27]

అంటూ ఆ మత్తులో ఉన్న సమయంలో ఆడ, మగా తేడా లేకుండా రాజుని ప్రతీకగా తీసుకొని పాడుకుంటారు.

---

27. పాడినవారు :- అనసూయ. కన సూర్యురు ; వయస్సు, 48 సం॥లు : మరియు చిన్నయ్య బృందం ; పుల్లంగి గ్రామం, ఏతేశ్వరం మండలం.

ఆటలు :-

గిరిజనులు వెన్నెల రాత్రుల్లో ఆటలాడుకుంటారు. పురుషులు, స్త్రీలు కొమ్ములు ధరించి నృత్యం చేస్తారు. స్త్రీలు ఒకరి నడుము వేరొకరు చేతులు వేసి పట్టుకుని వలయాకారంగా తిరుగుతూ, అడుగులు లయ బద్ధంగా వేస్తూ 'రేలా రేల' అంటూ పాడుతూ ఆడతారు. పురుషులు ఒకరి భుజం మీద ఒకరు చేతులు వేసుకుని పాటలు పాడుతుంటారు. ఆ ఆటలు ఆడే సమయంలో పాడుకునే ఒక పాటను గమనిద్దాం.

"గుడుగుడు గుంచం గుండే రాగం
పాముల పటకం పటికే బెల్లం
నిన్నే పెళ్ళాడతా పిల్లా నాపిల్లా
ఓ అందాల పిల్లా నా సిరిసిరిమువ్వ"[28]

అంటూ అబ్బాయిలు అమ్మాయిలను ఆటపట్టిస్తూ పాడతారు. ఈ దొంగాటలో కొందరు గుండ్రంగా కూర్చుంటారు. ఒక గుడ్డను ఒక వ్యక్తి పట్టుకుని తిరుగుతూ ఎవరికైనా ఒకరి వెనక వేస్తాడు. ఆ గుడ్డ పడిన వ్యక్తి చూసుకుంటే, దానిని తీసుకుని గుడ్డ వేసిన వ్యక్తిని కొట్టడానికి పరుగెడతాడు. అతను వలయాకారంలో తిరుగుతూ ఆటపట్టించిన తర్వాత కూర్చుంటాడు. ఈ విధంగా గిరిజన గ్రామాల్లో దొంగాటలు సాగుతాయి.

28. పాడిన వారు :- సూరయ్య. బుడితి : వయస్సు, 44 సం॥లు ; గణపవరం, వై. రామవరం మండలం.

**అలంకరణ** :- వస్త్రభూషణా అలంకరణాలు వైయక్తికంగా, సాంఘికంగా సాంస్కృతికంగా ఉంటుంది. గిరిజనుల యొక్క స్థోమతని బట్టి బట్టలు ధరించడం, నగలు ధరించడం ఉంటుంది. కులాన్ని బట్టి బట్టలు, నగలు ధరించడం, అలంకరణ చేసుకోవడం కొన్నిచోట్ల నా క్షేత్ర పర్యటనలో గమనించాను. కొన్ని కులాల వాళ్ళు కుడిపైట వేయడం, కొందరు ఎడమకొప్పు కూడా వేస్తుంటారు. గిరిజనుల్లో పురుషుడు సాధారణంగా గోచితో ఉంటాడు. సంతలలో తక్కువ ధరకు లభించే పాత గుడ్డల్ని గిరిజనులు సాధారణంగా కొనుక్కుంటారు. ఈ మధ్య-కాలంలో తలక్షవరం చేయించుకుంటున్నారు. అంతకుముందు పురుషులు స్త్రీల వలె జుట్టు పెంచుకునేవారు. పురుషులు పాతచొక్కాలని, బనియన్లని ధరిస్తున్నారు. స్త్రీలు ఎక్కువగా పాతచీరల్నే ఎక్కువగా ధరించేవారు. సాధారణంగా గిరిజనులు గోచితో, తలపైన గుడ్డతో, చేతిలో కర్రతో కన్పిస్తారు. కాని ఈ మధ్య కొంత మార్పు వాళ్లలో కూడా కన్పిస్తున్నది. స్త్రీలు ఇప్పుడు మంచి చీరలే కట్టుకుంటున్నారు.

గిరజన స్త్రీలు మంగలసూత్రాన్ని (శతమానలు) ధరిస్తారు. ఇది సాంస్కృతిక అలంకరణ. గిరిజనుల 'హరిశ్చంద్ర' కథాగేయంలో కాటికాపరి, చంద్రమతుల సంభాషణ గేయంలో

"సూత్రము తెగనమ్మ సుంకమియ్యావా దేవి
అంతలోన సెంద్రువతి గొల్లుమన్నాదోయ్ సామి
నా మెడలోన సూత్రమైన ఎవరికైనా కనిపించదు
నా నాథుడైన పాలన్సుంద్రు తప్పింకెవరికైనా కనిపించదు సామి" 29

అంటూ పాడుతారు. పై పాటను బట్టి గిరిజన స్త్రీలు తాళిబొట్టు ధరిస్తారని తెలుస్తున్నది. ఈ శతమానాలకు కటికర్రాయి, నల్లపూసలు కలిపి గిరిజన స్త్రీలు వేసుకుంటారు. అదే విధంగా గిరిజనులు మెడలో గొలుసులు వేసుకుంటారు. ఆ సందర్భంలో పాడే పాటను గమనిద్దాం

నా కూతురో మంగియ్యమ్మ.
నీకు కుదుర్తైన కాపురం ఇస్తారమ్మా
నీకు ఏరేరు కాపురం ఇస్తారమ్మా
నా మాట వినుము నా మాట గొనుము
ఓ కూతురో,,

నా ముద్దుల కూతుర ఓ ముద్దుల కూతుర
నీకు మెడలో కాసుల పేరు పెడతానమ్మా
నడుముకి వడ్డాణం పెడతానమ్మా

రు: ముత్యాలమ్మ, ఎలుబాటి, వయస్సు, 52 సంవత్సరములు, రాజవొమ్మంగి మండలం.

నీవు కాళ్లకి కొట్టుక పెట్టావే అమ్మా.

నీవు కాంతలాగ తయ్యారవ్వా గలవా యేవమ్మా

ఓ కూతురో..

అమ్మా నా ఓ కన్నా తల్లీ.

మేము ఏమి పెట్టినా కరువు తీరదాయె.

మా కూతురో మంగియమ్మా.

నీకు వదిలైన కాపురం కావాలమ్మా.

నీ బ్రతుకు అప్పుడు కుదుట పడునోయమ్మా

ఓ కూతురో మంగియ్యమ్మా నా కూతురో మంగియ్యమ్మా" [30]

అంటూ ఒక తల్లి తనకూతురుకి బుద్ధులు చెప్పుతూ నీకు కావలిస్తే. వద్దాణం మెడలో కాసులు పేరు పెడతానమ్మా కాపురానికి వెళ్లమ్మా అంటూ నచ్చచెప్పుతున్న సందర్భంలోనిది.

గిరిజనులు ఉంగరాలు ధరిస్తారు. ధరించే సమయంలో ముచ్చట్లాడుకుంటూ చిన్న గేయం పాడుతారు.

మెరిసే మెరిసే ఉంగరం అయ్యో

భలే భలే గుందయ్యో నీ ఉంగరం

---

30: అప్పులమ్మ, మాచవరపు, 45 సంవత్సరాలు, గుర్తేడు.

సంతలో కొన్నావేటయ్యో ఆ ఉంగరం

ఎంతలో వచ్చిందయ్యో నీ ఉంగరం

నీ అందాల ముద్దుటుంగరమయ్యో."[31]

అంటూ ఉంగరం కొన్న వ్యక్తిని పొగడుతూ వారు పాడుతుంటారు. ఆ విధంగానే అలంకరణకు సంబంధించి గిరిజనులు పాడే మరో గేయాన్ని పరిశీలిద్దాం

ఓహో వయ్యారి భామా చందమామ

నీ వన్నె చిన్నె లేమి చూడు చందమామ

నీ చిందర వందర వేమి చూడు చందమామ.

నా కళ్ళ కాటుకేమి చూడు చందమామ

ఓహో వయ్యారి చందమామ

అది పొద్దు పొద్దున్న లేగిసి చందమామ

అది వేడి నీళ్ళు తానాలు చందమామ

అది యేలకైన చేసేను చందమామ

అది 'బెర్లిన్' చీర కట్టి చందమామ

అది చమ్కీల జాకెట్ వేసి చందమామ

---

31: వెంకట సుబ్బమ్మ, అలకా; వయస్సు: 56 సంవత్సరాలు, వై. రామవరం మండలం.

అది కళ్ళకు కళ్ళజోడేసింది చందమామ
నీ వయ్యారమంతా చూసి చందమామ
నే నెన్నడైనా ఓర్వలేనే చందమామ"[32]

అంటూ స్త్రీలు ఆనంద ఉత్సాహాలతో పాడుతుంటారు. గిరిజనస్త్రీలు చేతులకు పెద్ద పెద్ద గాజులేసుకుంటారు. కాళ్ళకు కడియాలు పెట్టుకుంటారు. డబ్బున్నా లేకున్నా కడియాలు కోసం కష్టపడి పనిచేసి డబ్బులు సంపాదించి కాళ్ళకు కడియాలు కొనుక్కుంటారు. కడియాలు కాళ్ళకు అందాన్ని తెస్తాయని వారి నమ్మకం. ఆ ఆచారం ఇంకా గిరిజన ప్రాంతాల్లో కొనసాగుతూనే వుంది. అటువంటి ఆభరణాలకు సంబంధించి వారు పాడే పూల పాటను గమనిద్దాం.

గుమ్మడి పూలు పూసేటి యేలాయే.
మా సీత తలమాలు పెట్టేటి యేలాయె.
శృంగారమైనా చూసి శతనంబు
కాకారి పూలు పూసేటి యేలాయే
మాసీత తలమాలు పెట్టేటి యేలాయే.
ఆ బీరపూలు పూసేటి యేలాయే.
మా సీత తలమాన పెట్టేటి యేలాయే.

రు: ఎల్లమ్మ, బాలకలపూడి; వయస్సు, 39 సంవత్సరాలు, ఎల్లవరం, అడ్డతీగల మండలం

ఆ మల్లెపూలు పూసేటి ఏలాయే
మా సీత తలమాలు పెట్టేటి ఏలాయే
శృంగారమైనా చూసి రతనంబు
వైభవంగా పెట్టిందమ్మా చిన్నమ్మా"[33]

అంటూ పువ్వులు పెట్టుకునే సందర్భంలో ఏ కాలంలో ఏ పూలు పూస్తాయో ఆ పువ్వులన్నీ మా సీతమ్మ పెట్టుకుంటుందమ్మా అంటూ సీతాదేవిని ప్రతీకగా తీసుకొని గిరిజన ప్రాంతాల్లో పాడుకుంటుంటారు.

ఇవే కాకుండా గిరిజనులు చెవులకు దిద్దులు, బుట్టలు జాలర్లు, తమ్మెలు, కొమ్మలు, సాదుర్లు, బేసర్లు, కవలాలు పెట్టుకుంటారు. ఇవన్నీ బంగారు వస్తువులే. కొందరికైతే బంగారం కొనే ఆర్థిక స్తోమత లేకపోవడం తో బయట బజార్లలో దొరికే వస్తువులతోనే సర్దుకుపోతారు ఈ విధంగా వారి సాంస్కృతిక జీవనాన్ని పరిశీలిస్తే వారి యొక్క జీవన విధానం ప్రతిబింబిస్తుంది

---

[33] రు: కాంతమ్మ, సారెపు ; వయస్సు, 42 సంవత్సరములు, కొత్తాడగ్రామం, గంగవరం మండలం

# ఏడవ అధ్యాయము

# భాషా విశేషాలు

"జానపద గేయాలను పాడేవారు సహజకవులని మనకు తెలుసు. అయితే ఈ పాటలను కూర్చిన వారు ఒక ఊరికి గాని, ఒక ప్రాంతానికి గాని చెంది ఉండవచ్చు లేదా చెంది ఉండకపోవచ్చు. ఒక ప్రాంతానికి చెందిన ప్రజలు కూర్చిన గేయాలలో వాడుకలో ఉన్న పదాలను, నుడికారాలను వ్యవహారిక భాషను వాడడం జరుగుతుంటుంది. ఆ ప్రాంతంలో పాడే పాటలు మరో ప్రాంతం యొక్క ప్రజల నోళ్ళలో పడితే వారు తమ ప్రాంతాలకు చెందిన వ్యవహారిక పదాలను అందులో కూర్చి వారి యొక్క శైలిలో పాటలు పాడుతూ ఉంటారు. దీనికి కారణమేమంటే ఈ జానపద గీతాలు ఏ గేయ లక్షణాలనో చదివి వ్రాసినవి కావు. ఎన్ని లక్షణాలు చెప్పినా అవి అన్నీ ఒక గేయానికి సరిపోవు. కొన్ని లక్షణాలను మాత్రమే చెప్పవచ్చు."[1]

"జానపదుల వాక్కు అసంస్కృతమైనది. వ్యాకరణాంశాలను అనుసరించవలసిందేగాని వారు వాటి పంథిలో ఇమడలేరు."[2]

సహజకవులైన జానపదులు వాడే భాష కృత్రిమ అలంకారాలనుగాని, అతిశయోక్తులను గాని తగిలించుకొనక సహజ సుందరమైనదిగా ఉంటుంది. జీవద్భాషలో మార్పులు అనివార్యాలు. నిత్య వ్యవహారంలో నలిగే భాషలోని పదాల్లోనే రూపభేదాలు కనబడుతూ ఉంటాయి. నేటికి భాషలోని ఈ

---

1. జానపద సాహిత్య స్వరూపం, ఆర్వీయస్. సుందరం ; పేజీ. 15
2. జానపద గేయ వాఙ్మయ పరిచయం, హరి ఆదిశేషు ; పరిచయం

భేదాలు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి జిల్లాకు విభేదిస్తూనే ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో పదాలు దీర్ఘాలు ఎక్కువగా కన్పిస్తూ ఉంటాయి. ఒకానొకప్పటి ఈ జిల్లా భాషలో కూడా కొన్ని వింత పలుకుబడులు లేకపోలేదు. మారుమూల పల్లెటూళ్లలో వ్యవసాయం చేసే జానపదుల హృదయంలోంచి అసువుగా పొంగివచ్చే పదాల కూర్పుకు జానపదులకు వ్యాకరణ అలంకారాలతో పనిలేదు. వీరి గేయాలలో శిష్టసాహిత్య లక్షణాలు కన్పించవు. స్వభావోక్తి ఒక్కటే వీరికి మెచ్చిన అలంకారం. ఈ గేయాలలో వినిపించే లయబద్ధమైన సంగీతం, సహజమైన పదాలు, వింతపలుకుబడులు, అందమైన వారి ఊహాశక్తిముందు వ్యాకరణ దోషాలు అంతగా కన్పించవు. జానపదులకు కావలసిందేమంటే వారి యొక్క కష్టసుఖాలను ప్రకటించుకొనే పదాలు, వాటిని తమ యిష్ట ప్రకారం పాడుకొనే తీరు మాత్రమే వారికి కావాలి.

ఈ జానపదగేయాల్లో ఒకనాడు వాడుకలో ఉండి నేడు మారుమూల చేరిన పదాలు ఎన్నో ఉన్నాయి. నలుగురి నోళ్లలో పడి అర్థాలు మారిపోయిన పదాలు, క్రొత్తగా కల్పించబడిన మాటలు ఎన్నో ఉన్నాయి. వీటన్నిటిని పరిశీలించడమే ఈ గేయాల భాషా స్వరూపాలను పరిశీలించడమవుతుంది. జనుల సంస్కృతికి దగ్గరగా ఉన్న తరహా పాటలలో ఈ భాషా స్వరూపాన్ని బాగా గమనించవచ్చు. వివాహం ద్వారా ఏర్పడే కుటుంబ సంస్కృతిని ప్రతిబింబించే

జానపద పెళ్లిపాటలు చాలా విలువైనవి.

"నాగరికుని భాషకూ, చదువు సంధ్యలు లేని జానపదుల భాషకూ మధ్యగల అంతరం చాలా ఎక్కువ. భాష యొక్క ప్రాచీన స్వరూపాన్ని తెలిపే అంశాలు పామరుల భాషలో నిలకడగా ఉన్నట్లు వ్యవహారిక భాషలోనైనా ఉండవు."[3]

<u>సామెతలు</u> :-

సామెత అంటే నానుడి, లోకోక్తి అనే అర్థాలు వస్తుంటాయి. లోకోక్తులు చెప్పే మాట (పదిమంది ఉద్దేశ్యం), లోకుల నోళ్ళలో నానిన మాట (వ్యవహారంలో నలిగిన మాట) అని చెప్పుకోవచ్చు. ప్రతి సామెత వెనుకా లోకుల అనుభవం, వ్యంగ్యం, హాస్యరసం అన్నీ దాగి ఉన్నాయి.

సామాన్య జీవిత విషయాలను, నిత్య వ్యవహారంలో మన దృష్టికి వచ్చే ప్రతి విషయాన్ని కూడా ఈ లోకోక్తులు మనకు చెబుతుంటాయి. "సామెత అనేది 'సామ్యత' నుండి వచ్చిందనడానికి సామెతకున్న సామ్యత చెప్పేగుణం ఒక కారణం కావచ్చు."[4] పెద్దలు తమ అనుభవానికి లోకంలో జరిగే విషయాలను జోడించి తమ తర్వాతి తరాల వారికి వారి పనులతో, ఆలోచనలతో తమ అనుభవ జ్ఞానాన్ని పోల్చి చెప్పడం జరుగుతుంది. ఈ సామ్యం

---

3. తెలుగు జానపద గేయగాథలు ; నాయని కృష్ణకుమారి ; పేజీ : 335
4. జానపద సాహిత్య స్వరూపము, సుందరం . ఆర్వియస్ ; పేజీ : 61

చెప్పే గుణం ఉండడం వల్ల సామ్యత సామెతగా మారి ఉండవచ్చని తెలుస్తుంది. పండితుల అభిప్రాయాలు కూడా చాలావరకూ ఈ వాదననే సమర్థిస్తున్నాయి.

"ఆకారమున స్వల్పమైన పరిమాణం వలె ఉన్నా సామెతకున్న శక్తిమాత్రం అనంతం."[5]

"సంప్రదాయం, ప్రాచుర్యం కలిగి ఉండడం సామెతకుండే లక్షణాలని చెప్తూ, అందులోని భాష సంకేతాత్మకంగానూ, రూపకాలు, ఉపమానాలు, దృష్టాంతాలు మొదలైన అలంకారాలు కూడా తరచూ కన్పిస్తుంటాయి."[6]

సామెతలు సాధారణంగా జనసామాన్యం నుండి పుట్టుకొని వస్తాయి. వారి అనుభవాలూ, అభిరుచులు వారిలో ప్రతిబింబిస్తూ ఉంటాయి. శిష్టసాహిత్యం నుండి జానపద సాహిత్యంలోనికి వచ్చిన సామెతల కంటే జానపదుల నుండి వెలువడిన సామెతలే ఎక్కువగా శిష్టసాహిత్యంలోనూ చోటు చేసుకొన్నాయని చెప్పవచ్చు. ఈ సామెతల రూపంలో ఎన్నో అనుభవాలు నిక్షిప్తమై ఉన్నాయి. సామెతలు చిన్న వాక్యాలుగా ఉంటాయి. కాబట్టి జానపదులకు సులభంగా గుర్తుంచుకొనే అవకాశం ఉంటుంది. ప్రతి సందర్భానికి వీలైనంత వరకూ అన్వయించుకోవచ్చు. కొన్ని సామెతలను పరిశీలిస్తే వాటిలో కన్పించే ఆచారాలు, సాంప్రదాయాలు మనకు తెలుస్తుంటాయి.

'అందరి కాళ్ళకు మొక్కి అత్తవారింటికి పోక తప్పదు'

---

5. తెలుగు జానపద గేయ సాహిత్యం, డా. రామరాజు. బిరుదురాజు; పేజీ: 726
6. జానపద సాహిత్య స్వరూపం, డా. సుందరం. ఆర్వీయస్; పేజీ: 64,

అనే సామెతలో ఆడపిల్ల అత్తవారింటికి పోవడం తప్పదనే హిందూ సంప్రదాయం కన్పిస్తున్నది. పెద్దల కాళ్ళకు నమస్కారం చేయడం వల్ల పెద్దల యందు మనకున్న భక్తి గౌరవాలు తెలుస్తుంటాయి.

దేశీయ భాషా సంప్రదాయమైన సామెతల వాడుక పాశ్చాత్య భాషా సంప్రదాయాల వల్ల, పాశ్చాత్య సంస్కృతి వైపు మనం మొగ్గుతుండడం వల్ల ఈ సామెతకున్న ప్రాధాన్యత అంతరించిపోతున్నది. ప్రతి వృత్తికి సంబంధించిన సామెతలే కాకుండా వివాహ సమయాల్లో వాడే సామెతలే ఎక్కువగా మనకు కన్పిస్తుంటాయి. దేశీయ సారస్వతం సామెతలకు నిలయం. ఉదాహరణకు 'అడవి కాచిన వెన్నెల', ముదిమిని చేసిన పెళ్ళి అంటే తెలిసీ తెలియని వయసులో ఉన్న ఆడపిల్లలను ముసలివారికిచ్చి పెళ్ళి చేసే కాలం నాటిది సామెత. ఆడపిల్ల యవ్వనం అంతా అడవిని కాచిన వెన్నెల వలె వృథా అవుతుందని దీనర్థం.

ఈ విధంగా సామెతలను పరిశీలిస్తే జానపదుల ఆచార వ్యవహారాలు కూడా దీనిలో మనకు తెలుస్తుంటాయి.

ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాలో భాషా స్వరూపాన్ని పరిశీలిస్తే జిల్లాలో నివసిస్తున్న జానపదుల నిత్య వ్యవహారిక భాషా స్వరూపం, వారి పలుకుబడులు మనకు తెలుస్తుంటాయి. నేను సేకరించిన ఈ పల్లె పాటల్లోని

ధ్వని మార్పులను గమనిస్తే ఈ పదాల ధ్వనులలో క్రొత్తదనాన్ని తెచ్చుకున్నట్లు తెలుస్తాది.

| అసలు పదాలు | ధ్వనిలో మార్పులు |
| --- | --- |
| సంక్రాంతి | సంకురేత్రి |
| దసరా | దెసరా |
| రాత్రి | రేత్రి |
| సాయంకాలం | సందకాడ |
| మంచం వేయు | పక్క వేయు |
| తోరణాలు | తోర్నాలు |
| సింహాద్రమ్మ | సిమాద్రమ్మ |
| స్నానం | తానం |
| జ్ఞాపకము | గేపకం |
| గుర్తు | గురుతు |
| విసుక్కొను | ఇసుక్కొను |
| సంవత్సరము | సమచ్చరం |
| మధ్యాహ్నం | మద్దేనం |

ఈనాటి నాగరికుని వ్యవహారంలో లేని పదాలు ఒకప్పటి

వాడుకలోనే అయినప్పటికీ క్రొత్తగా కన్పిస్తుంటాయి. అటువంటి పదాల్ని కొన్నిటిని పరిశీలిద్దాం.

మనుగుడుపు – పెండ్లికుమారుడు పెళ్లి అయిన తర్వాత క్రొత్త పెళ్లికూతురుతో కలసి అత్తవారింటికి వెళ్లడం

సంబురం – ఊరిలో ఉండే దేవతకు ప్రతి ఏడాది జరిగే ఉత్సవం లేదా జాతర

కలుపు – వరి చేలో పిచ్చిమొక్కలు ఏరి వేయుట

ఊడ్పు – వరి నాట్లు నాటడం

పట్టుబడి – ధాన్యం బస్తాలలోకి వేయుట

ఎదర – ముందు

చెలక – చేను

కంకణాలు దేవ్వటం – పెళ్లి జరిగే సమయంలో బిందెలో నీళ్లు పోసి, వాటిలో వేసిన ఉంగరాన్ని వధూవరుల చేత వెతికించడం

ఆకుమడి – నారుమడి

ఎగరబోత – ధాన్యాన్ని తూర్పారబట్టడం

ఆనపకాయ – సొరకాయ

చల్లచేయు – మజ్జిగ చేయు

చెడీలు — మెట్లు

గారడే — జాతరలలో కాళ్ళకు గజ్జెలు కట్టుకొని పురుషులు ఆడే ఆట

కోడిపెట్ట అణుగుట — కోడిపెట్ట గుడ్లపై పొదుగుట

గేదె చిముడుకొను — గేదె కడుపుతో (చూలుతో) ఉండుట

సూడుదులు — అమ్మాయి గర్భవతిగా ఉన్నప్పుడు ఏడు నెలలు వచ్చిన తర్వాత పుట్టింటివారు ఆమెకొరకు తీసుకొని వచ్చే పండ్లు, తీపిపదార్థములు, తమలపాకులు మొదలైనవి

కడుగు — బియ్యం కడిగిన నీరు

లచ్చుంచారు (లక్ష్మీచారు) - బియ్యం కడిగిన నీటిని (కడుగును) నాలుగురోజులపాటు పులియబెట్టిన తర్వాత పసుపు, ఉప్పు వేసి తాలింపు వేసుకొనగా తయారైన చారు

బాప్ప — అత్తయ్య లేదా మేనత్త

బాడి — మట్టి

బండ - బురద

బోదెలు తీయుట — వ్యర్థమైన నీరు పోవుటకు చిన్న చిన్న కాలువలను త్రవ్వుట

జానపదుల భాషలో నుడికారాలకేమీ కొదువలేదు. జానపదుల కల్పనాశక్తే తెలుగు భాషలో నుడికార పదాలను ఎక్కువగా కల్పించిందన్నా అతిశయోక్తి కాదు. ఉదాహరణకు 'అమ్మా బేగారావే' అంటే 'అమ్మా నీవు త్వరగా రామ్మా' అని అర్థం. ఈ జిల్లాలో దీర్ఘాలకు ఎక్కువగా ప్రాధాన్యత నిస్తుంటారు.

ఉచ్చారణ సౌలభ్యం కోసం కొన్ని పదాల మధ్య సంధి జరుగక పోయినా సంధికూర్చి పాటపాడుతోవడం జానపదుల భాషలో కన్పిస్తుంటుంది. తూర్పుగోదావరి జిల్లా పల్లెపాటలలోని భాషను పరిశీలిస్తే వారు ప్రయోగించిన పదాలను తీసుకొంటే వాటిలో పదాది సంయుక్త రేఫలోపాలను, పదాదిలో 'అ'కారం ఉన్నచోట్ల 'హ'కారంగా ఉచ్చరించడాన్ని, పదాదిలో 'హ'కారం ఉన్నచోట్ల 'అ'కారంగా ఉచ్చరించడాన్ని, పదాది 'చ'కారం 'స'కారంగా మారడాన్ని, లోప పరిహార దీర్ఘత రావడాన్ని, అల్పప్రాణులు మహాప్రాణులుగా మారడాన్ని, పదాది 'వ'కారం కొన్నిచోట్ల లోపించి 'ఎ'కారంగా రావడం, పదాది, పదమధ్య పదాంత 'వ'కార స్థానంలో 'య'కారం ఆదేశంగా రావడం, పదాది, పదమధ్య, శ్వాసాక్షరాలు నాదాక్షరాలుగా మారడం, పదాది, పదమధ్య పదాంత 'క్ష'కారం 'చ'కారంగా ఉచ్చరించడం ఈ పల్లెపాటల యందు

నేను క్షేత్ర పర్యటనలో గమనించాను. ఈ భాషా భేదం కనపడడానికి కారణం జానపదులలో ఉండే నిరక్షరాస్యత, శబ్ద జ్ఞానం లేకపోవటం, తప్పుగా ఉచ్ఛరిస్తున్నామనే ఆలోచన లేకపోవడం, అశ్రద్ధ మొదలైన కారణాలు కావచ్చు.

I పదాది సంయుక్త రేఫలోపం ఉన్న పదాలు :-

ప్రతివిషయం - పతివిషయం

ప్రగల్భాలు - పగల్భాలు

ప్రజలు - పెజలు

ప్రతిష్ఠ - పతిష్ఠ

త్రాగుట - తాగుట

క్రిందపడి - కిందపడి

ప్రేమిస్తున్నాడు - పేమిత్తున్నాడు

ప్రాణం - పేనం

ప్రతిజ్ఞ - పతిజ్ఞ

ప్రస్తావన - పెస్తావన

II పదాదిలో 'వొ'కారం ఉన్నచోట 'ఒ'కారంగా ఉచ్ఛరించుట :-

వొత్తుకొనుట - ఒత్తుకొనుట

హరివిల్లు – అరివిల్లు

హంస – అంస

హకుర – అకుర

హడలిపోవ్వటు – అడలిపోవ్వటు

హాలు – ఆలు

III పదాదిలో 'అ'కారం ఉన్నచోట 'హ'కారంగా మారడం :-

అమ్మో బాబోయ్ – హమ్మో బాబోయ్

అమ్మొయ్యో – హమ్మొయ్యో

IV పదాది 'చ'కారం 'స'కారంగా మారడం :-

చిరునవ్వు – సిరునవ్వు

చిలక – సిలక

చీర – సీర

చేను – సేను

చెమట – సెమట

చెమ్మ – సెమ్మ

చెట్లు – సెట్లు

చిట్టి – సిట్టి

చుక్కలు — సుక్కలు

చాప — సాప

చావు — సావు

v. పదాది 'వ'కారం 'ఎ'కారంగా మారడం :-

వెయ్యేళ్ళు — ఎయ్యేళ్ళు

వెటకారం — ఎటకారం

వేపుడు — ఏపుడు

వేడుక — ఏడుక

వేపచెట్టు — ఏపచెట్టు

వెలగపండు — ఎలగపండు

వెంకట్రావు — ఎంకట్రావు

వెర్రి — ఎర్రి

వెచ్చదనం — ఎచ్చదనం

vi. పదాది, పదమధ్య, పదాంత 'వ'కార స్థానంలో 'య'కారం ఆదేశంగా కన్పించే పదాలు :-

వేట — యేట

విగురు — యిగురు

విస్తరాకు - యిస్తరాకు

రావిచెట్టు - రాయిచెట్టు

బావి - బాయి

vii పదాది, పదమధ్య 'క్ష' కారం 'చ' కారంగా మారడం :-

క్షీణించుట - చీనించుట

క్షత్రియుడు - చత్రియుడు

ఉరిశిక్ష - ఉరిశిచ్ఛ

అక్షరాలు - అచ్ఛరాలు

రాక్షసి - రాచ్ఛసి

కక్ష - కచ్ఛ

భిక్షం - బిచ్ఛం

లక్షాధికారి - లచ్ఛాధికారి

క్షోభ - చోబ

viii పదాది, పదమధ్య శ్వాసాక్షరాలు నాదాక్షరాలుగా మారడం :-

పెద్ద చెఱువు - బెద్ద చెరువు

పెద్ద గట్టు - బెద్ద గట్టు

నాగుపాము - నాగుబాము

పెళ్ళం - బెళ్ళం

ix అల్పప్రాణులు మహాప్రాణులుగా మారడం :-

బంధించుట — భంధించుట

బూటకము — భూటకము

బ్రాంతి — భ్రాంతి

బంధువులు — భంధువులు

x మహాప్రాణులు అల్పప్రాణులుగా మారడం :-

భర్త — బర్త

భాగ్యం — బాగ్యం

ధూళి — దూళి

ధూపము — దూపము

ఫణి — పణి

భవిష్యత్తు — బవిషత్తు

భద్రత — బద్రత

భవిత — బవిత

భారతదేశం — బారతదేశం

xi వర్గ సమీకరణ :- ఒక అచ్చు లేక హల్లు దాని ప్రక్క అచ్చు లేక హల్లు లక్షణాలకి అనుగుణంగా మారడం.

కాస్త — కాత్త

చూస్తాను — చూత్తాను

ప్రస్తావించు — పెత్తావించు

పుస్తకం — పుత్తకం

కష్టపడు — కట్టపడు

వస్తువులు — వత్తువులు

5॥ లోప పరిహార దీర్ఘత :- పదాల మధ్య ఒక అక్షరం లోపించగా ఆ విధంగా లోపించిన అక్షరం యొక్క స్థానాన్ని పూరించడానికి తత్పూర్వ స్వరం దీర్ఘమవుతుంది. దీనినే 'లోప పరిహార దీర్ఘత' అంటారు.

బండరాళ్ళు — బండ్రాళ్ళు

కట్టురాడు — కట్ట్రాడు

విపరాలు — వెప్రాలు

గుణవంతురాలు — గుణవంత్రాలు

బుద్ధిమంతురాలు — బుద్ధిమంత్రాలు

గొడ్డురాలు — గాడ్రాలు

బాలింతరాలు — బాలింత్రాలు

ఈ విధంగా తూర్పుగోదావరి జిల్లాలోని పల్లెటూళ్లలో

జానపదులు పాడే పాటలలో భాషా విశేషాలను నా క్షేత్ర పర్యటన ద్వారా గుర్తించాను.

# ఉపయుక్త గ్రంథ సూచిక

రచయిత | గ్రంథం - ప్రచురణసంస్థ, స్థలం - సం:

1

1 ఎల్లోరా ; : జానపద సాహిత్యం, విశ్వ పబ్లికేషన్స్, 1977.

2 కేశవాచార్యులు, కె ; : నల్లగొండ జిల్లా తెలంగాణ- జానపద విజ్ఞానం.

3. కృష్ణారావు, వై.వి ; బాలాంత్రపు? బలరామమూర్తి, ఏటుకూరి ; (సంపా) : ఆంధ్ర ప్రదేశ్ దర్శిని, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్ - 1981

4. గంగాధరం, నేదునూరి ; : జానపదగేయ వాఙ్మయ వ్యాసావళి : సెలయేరు : "మిన్నేరు" ప్రాచీన గ్రంథావళి.

5. కృష్ణకుమారి, నాయని ; : తెలుగు జానపద గేయగాథలు, హైదరాబాదు - 1977.

5. గోపి, ఎన్.; వసంతకుమార్, వాసిరెడ్డి ; స్వామి, ననుమాస ; (సంపా) : తెలుగు పరిశోధన, త్రైమాసిక ప్రచురణ, మే - జూన్, 1988.

7. జోగారావు, యస్వీ; : ఆంధ్రయక్షగాన వాఙ్మయ చరిత్ర,
ఆంధ్రకళాపరిషత్ (ప్రకాశితము — 1961.

8. దోణప్ప, తూమాటి; : జానపద కళాసంపద,
నిర్మల పబ్లికేషన్స్,
విశాఖపట్టణం - 1975.

9. పద్మరాజు, పాలగుమ్మి; [తెలుగుసేత] : బీహార్ జానపద గాథలు,
సాహిత్య అకాడమి,
న్యూఢిల్లీ - 1972.

10. ప్రతాపరెడ్డి, సురవరం; : ఆంధ్రుల సాంఘిక చరిత్ర,
ఆంధ్రసారస్వత పరిషత్,
హైదరాబాద్ - 1949.

11. మోహన్, జి. యస్; : జానపద విజ్ఞాన వ్యాసావళి,
శ్రీనివాసా పబ్లికేషన్స్,
మలయనూరు - 1981.

: స్త్రీల పాటలు - అనంతపురం మండలం

: శ్రీనివాసా పబ్లికేషన్స్,
మలయనూరు.-

12. వసుంధరారెడ్డి, చింతపల్లి; : తెలుగు జానపద సాహిత్యం-
స్త్రీలగేయాలలో సంప్రదాయం,
హైదరాబాదు - 1986.

13. లక్ష్మీనరసమ్మ, శిష్టా ; : స్త్రీలపాటలు - పరిశీలన,
పి.హెచ్.డి సిద్ధాంతగ్రంథం,
దేవాలయం వీథి,
కాకినాడ - 1986.

14. రామాచార్యులు, బి ; : శిష్టసాహిత్యంలో జానపద-
విజ్ఞాన ధోరణులు,
హిమాయత్‌నగర్- 1990.

15. రామరాజు, బిరుదురాజు; : తెలుగు జానపద గేయసాహిత్యం,
జానపద విజ్ఞాన ప్రచురణలు,
హైదరాబాదు - 1990
: తెలంగాణా పల్లెపాటలు-
ప్రథమ భాగం,

జానపద విజ్ఞాన ప్రచురణలు,
హైదరాబాదు - 1990.

16. రఘుమారెడ్డి, యెల్లంద ; : పల్లెపదాలలో ప్రజాజీవనం,
శ్రీనివాసా ప్రింటింగ్ ప్రెస్,
జడ్చర్ల - 1979.

17. లింగారెడ్డి, గోప ; : తెలంగాణా శ్రామిక గేయాలు,
సుషమా పబ్లికేషన్స్,
కరీంనగర్ - 1982.

18. శరజ్జ్యోత్స్నా రాణి, యస్ ; : ఎల్లోరా రచనలు - సమగ్ర పరిశీలన,
విశాలాంధ్రా పబ్లికేషన్స్ హౌస్,
హైదరాబాదు - 1991.

19. సుందరం, ఆర్వీ యస్ ; : ఆంధ్రుల జానపద విజ్ఞానం,
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ - 1992.

: జానపద సాహిత్యం,
యువభారతి - ఆంధ్రసారస్వత పరిషత్,
హైదరాబాదు - 1982.

20. సుబ్రహ్మణ్య శాస్త్రి, పిరాట్ల ; : మారేడు మిల్లి మండలం గిరిజన గేయాలు – సామాజిక పరిశీలన (యమ్. ఫిల్. సిద్ధాంత వ్యాసం) - 1990

21. హరి ఆదిశేషువు ; : జానపద గేయ వాఙ్మయ పరిచయం, రాజ్యలక్ష్మి ప్రింటర్స్, గుంటూరు - 1967.

22. సాంబశివరావు, ఉ ; : జానపద గేయాలు - జనంపాటలు (పరిశీలనా వ్యాసాలు) మైత్రీ బుక్ హౌస్, విజయవాడ - 1983.

23. విశ్వనాథ రెడ్డి, కేతు ; (సంపా) : రాయలసీమ రాగాలు, తెలుగు అకాడమి, హైదరాబాదు - 1992.

24. శ్రీనివాసులు రెడ్డి, పేట ; : జానపద శృంగార గేయాలు, (చిత్తూరు జిల్లా) విష్ణువంశీ ప్రచురణలు, తిరుపతి - 1989.

25. Richard M. Dorson; (Editor) : Folk lore and folk life, The University of Chicago Press, Chicago, London - 1972

26. Alen Dundes ; : The Study of folk lore.

27. Gummere, F. B; : The popular Ballad.

28. Ramaraju, Birudurâju; : The folk Lore of Andhra Pradesh, National Book Trust, New Delhi.

29. Vidyardhi, L. P; (Editor) : Essays in Indian folk lore - Indian publications, Calcutta - 1973.